

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి
16
శుక్రవారం 5 జనవరి 2018



నరసాపురంలో నగదు కోసం క్యూ

తాడేపల్లిగూడెంలో నగదు లేక ఒకటి మూతపడితే.. మరొకటి నగదు లేకున్నా తెరిచారు

నో.. క్యాష్

బ్యాంకులు, ఏటీఎంలలో నగదు కొరత

- మళ్లీ నోట్ల కష్టాలు ప్రారంభం
- బ్యాంకుల్లో తగ్గుతున్న నగదు
- పెద్ద మొత్తాల చెల్లింపులకు వాయిదాలు

సంక్రాంతి పండుగ ముంగిట క్యాష్ కష్టాలు కనిపిస్తున్నాయి. బ్యాంకుల్లో నగదు నిల్వలు తగ్గుముఖం పడుతుండటంతో జనంలో ఆందోళన మొదలైంది. ఒక్కొక్కటిగా ఏటీఎంలు మూత పడుతున్నాయి. పలుచోట్ల నో క్యాష్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఉన్న ఏటీఎంల వద్ద జనం క్యూ కడుతున్నారు. బ్యాంకుల్లో చెల్లింపుల్లో నిబంధనలు విధిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా కొద్ది రోజులుగా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. రెండు వేలు, ఐదు వందల నోట్లు చెలామణి తగ్గిపోతోంది. చిన్ననోట్ల మారకం పెరిగింది. రానున్న పండుగ వేళ ఈ కొరత తీవ్రమైతే మరిన్ని తిప్పలు తప్పవు. అధికారులు తక్షణం నగదు కొరత కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. 15లో

- డబ్బుల కోసం తాడేపల్లిగూడెంలో ఏటీఎంకు వెళ్లిన రామారావుకు నిరాశే ఎదురైంది. వరుసగా నాలుగు ఏటీఎంలు తిరిగినా ఒక్కటి పనిచేయలేదు. మరికొన్ని చోట్ల తిరిగి ఖాళీ చేతులతో ఇంటికి చేరుకున్నాడు.
- రేలంగి ఆంధ్రా బ్యాంక్‌లో తమ డబ్బు తీసుకునేందుకు వెళుతున్న ఖాతాదారులకు డబ్బుల్లేవు అని సమాధానం ఎదురవుతోంది.


దొడ్డిపట్లలో మూతపడిన ఏటీఎం



నేడు మంత్రి నారా లోకేష్ జిల్లాకు రాక

- పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో పర్యటన
- పాలకొల్లు జన్మభూమి సభకు హాజరు
- నరసాపురంలో సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్
- సెప్టిక్ ట్యాంకుల కాలుష్యానికి చెక్
- రాష్ట్రంలోనే తొలి ప్లాంట్

■ 9,13ల్లో..

కార్డుల్లో కోత

- ఊరించి ఉసూరుమన్పించారు
- జన్మభూమిలో లబ్ధిదారుల పరిస్థితి
- వచ్చిన రేషన్ దరఖాస్తులు 33,044
- కొత్తగా ఇస్తున్న కార్డులు 11,790
- మిగిలినవి మ్యుటేషన్స్‌గా గుర్తింపు
- నియోజకవర్గానికి రెండు వేల పింఛన్లతో ఊరట ■13లో..



కోడి పందాలు నై

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు
పందెం రాయుళ్లకు తగిలిన షాక్
మరింత పట్టు బిగించనున్న అధికారులు
సుప్రీంను ఆశ్రయిస్తామన్న రఘురామకృష్ణంరాజు

కోడి పందాల రాయుళ్లకు హైకోర్టు షాక్ ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ సంక్రాంతికి పందాలు నిర్వహించేందుకు వీలు లేదని తీర్పు చెప్పింది. అవి జరగకుండా చర్యలు తీసుకోవాలని ఈ మేరకు ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు గురువారం రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీచేసింది. కోడి పందాలు జరిగే ప్రాంతాలలోని 43 మంది తహసీల్దార్లకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు ప్రభుత్వం కోర్టుకు నివేదిక సమర్పించింది. అయితే తీసుకున్న చర్యలు ఏమిటో నివేదిక రూపంలో ఇవ్వాలని కోరింది. మరోవైపు సంప్రదాయ కోడి పందాలు నిర్వహించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతి కోరతామని పారిశ్రామికవేత్త రఘురామకృష్ణంరాజు ప్రకటించారు. మెయిన్‌లో

ప్రత్యేకం

సప్త వర్ణాల శోయగం

నీటి విడుదల క్యూసెక్కుల్లో			
పశ్చిమ డెల్టాకు	4600	జీవన్వీ కెనాల్‌కు	554
సెంట్రల్ డెల్టాకు	1720	నరసాపురం కెనాల్‌కు	1567
తూర్పు డెల్టాకు	2650	ఉండి కెనాల్‌కు	1136
సముద్రంలోకి విడుదల చేసిన నీరు : 00		ఏలూరు కెనాల్‌కు	775
		అత్తిలి కెనాల్‌కు	363



సంక్షిప్తంగా..



శ్రీవారి ఆలయానికి కూరగాయల వితరణ

ద్వారకాతిరుమల, జనవరి 4 : శ్రీవారి అన్నదాన ట్రస్టుకు ఇద్దరు భక్తులు మూడు టన్నుల కూరగాయలను అందజేశారని ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు తెలిపారు. గుంటూరుకు చెందిన శ్రీ లక్ష్మీ బాలాజీ స్వీట్స్ అండ్ బేకరీ యజమాని కనపర్తి ప్రసాద్ రెండు టన్నులు, కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌కు చెందిన దీనవల్లి వెంకట రామయ్య టన్ను కూరగాయలను గురువారం అందజేశారని ఈవో తెలిపారు. దాతలకు శ్రీవారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో అన్నదాన, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



రోగులకు అప్యాయతను అందించాలి

ఏలూరుక్రైం, జనవరి 4 : ఎన్నో బాధలు,ఆశలతో రోగులు ఆస్పత్రికి వస్తుంటారని, అలాంటి వారికి ఆప్యాయత పలకరింపుతో ఆత్మస్థయిర్యాన్ని కల్పించి వైద్య సేవలందించాలని ఏలూరు ప్రభుత్వాస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్,ఇన్‌చార్జి జిల్లా ఆస్పత్రి సేవల సమన్వయ అధికారి డాక్టర్ ఎ.వి.ఆర్.మోహన్ సూచించారు. జిల్లాలో ఉన్న ఆస్పత్రుల సూపరింటెండెంట్లకు, పీహెచ్‌సీలకు చెందిన మెడికల్ ఆఫీసర్లకు ఏలూరు ప్రభుత్వాస్పత్రిలో ఒక రోజు శిక్షణ నిర్వహించారు. రోగులను ఆస్పత్రి అధికారులు, సిబ్బంది పలకరింపు వల్ల ఓదార్పు కల్పించి ఉపశమనం చేయవచ్చని మోహన్ తెలిపారు.వైద్య సేవలు వారికి అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, దీనివలన వారికి ఎలాంటి ఒత్తిళ్ళు ఉండవన్నారు. కార్యక్రమంలో జిల్లా క్వాలిటీ మేనేజర్ కోడి మనోజ్ కుమార్, ఏలూరు ప్రభుత్వాస్పత్రి క్వాలిటీ మేనేజర్ ఝాన్సీ, ఏలూరు ప్రభుత్వాస్పత్రి చీఫ్ గైనకాలజిస్ట్ ఎం.పద్మ పాల్గొన్నారు.



ఎందరో నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్న ప్రభుత్వ పింఛన్ ఇకపై హిజ్రాలకు కూడా అందజేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.. సమాజానికి దూరంగా దుర్భర జీవితాన్ని గడుపుతున్న తమను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందజేయడంతో ఆనందం వెల్లివిరుస్తోంది.. ఈ పింఛన్ తమ జీవితాలకు ఎంతో కొంత ఆసరాగా నిలుస్తుందని భావిస్తున్నారు. ఎన్నాళ్ల నుంచో హిజ్రాలు ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణం, ఆరోగ్యరీత్యా ప్రోత్సాహం, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు అందరిలాగే అందించాలని హిజ్రాలు ఎప్పటి నుంచో కోరుతున్నారు. వీరి తరపున ఏర్పాటు చేసుకున్న అసోసియేషన్ ప్రభుత్వాలపై ఏళ్లతరబడి పోరాటాలు చేస్తున్నా ఫలితం లేకుండాపోయింది.. ఇన్నాళ్లకు పింఛన్ సౌకర్యం కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఒక సమస్య తీరిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత తరుణంలో హిజ్రాలకు ప్రభుత్వం పింఛన్ ఇవ్వడం వల్ల తమ జీవితాలు కొంత మెరుగుపడతాయని పేర్కొంటున్నారు. 18 ఏళ్లు నిండిన హిజ్రాలకు నెలకు రూ.1500 పింఛన్ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం.. జిల్లాలో భీమవరం, పాలకొల్లు, చేబ్రోలు, నిడదవోలు, దువ్వ, దూబచర్ల, తాడేపల్లిగూడెం, ఏలూరు, పిప్పర, తణుకు ఇలా అన్ని ప్రాంతాల్లోను హిజ్రాలు సుమారుగా 2వేల వరకు ఉన్నారు.. 18 ఏళ్లు నిండిన హిజ్రాలే పింఛన్ పొందే అవకాశం ఉంటుంది. ఆరోగ్య శాఖ ద్వారా కూడా మెడికల్ సర్టిఫికెట్లు, ఐడీ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. దీనితో హిజ్రాల్లో కొంత వరకు ఆనందం వ్యక్తమవుతోంది.. ఇంకా విద్య, ఉద్యోగం, సొంతిల్లు ఏర్పాటుకు కూడా ప్రభుత్వం సహకరిస్తే ఎంతో మేలు చేసినవారవుతారని వీరు భావిస్తున్నారు. ప్రభుత్వం కల్పించనున్న పింఛన్ సౌకర్యంపై హిజ్రాల వాయిస్ ఈ వారం 'ప్రత్యేకం'లో..

\- భీమవరం రూరల్



తీపి కబురు..

» హిజ్రాలకు పింఛన్ సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వ నిర్ణయం » సర్వత్రా వ్యక్తమవుతున్న హర్షం

మా కష్టాలు గుర్తించడం ఆనందదాయకం..



సరైన జీవనాధారం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.. అన్ని ధరలతో పాటు ఇంటి అద్దెలు కూడా పెరిగిపోయాయి.. ఆదాయం తక్కువ.. ఖర్చు ఎక్కువ అన్నట్టుగా మారింది. ప్రభుత్వం ప్రకటించిన విధంగా పింఛన్ ఇస్తే హిజ్రాలకు ఎంతో అండగా ఉన్నట్టు ఉంటుంది.. ఇంకా మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది. ఇప్పటికైనా ప్రభుత్వం మా కష్టాలు గుర్తించడం ఆనందదాయకం..

సురేఖ, భీమవరం, మెంటేవారితోట

మరిన్ని అవకాశాలు కల్పించాలి



చిన్నప్పటి నుంచి చదువంటే చాలా ఇష్టం.. ఇంటర్ వరకు చదివాను. ముందుకెళ్లలేక ఆగిపోవాల్సి వచ్చింది. ప్రభుత్వం హిజ్రాల బాధలను గుర్తించి పింఛన్ విధానాన్ని తీసుకురావడం ఆనందదాయకం.. అలాగే చదువను ప్రోత్సహించడంతో పాటు ఉద్యోగాలు కల్పించడంలో ప్రభుత్వం దృష్టి పెడితే మా బతుకు మెరుగుపడే అవకాశం ఉంది. పెన్షన్ విధానం తీసుకొస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు..

పల్లవి, మెంటేవారితోట

మా బాధలు ఇప్పటికి గుర్తించారు



ఏళ్లతరబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.. ఆదాయం లేదు. ఎక్కడికైనా వెళ్లి భిక్షాటన చేద్దామన్నా పోలీసులతో ఇబ్బంది పడుతున్నాం. బయటకు వెళ్లి ఏ పనీ చేయలేని దుస్థితి.. ఇటువంటి పరిస్థితుల్లో మాజీవనం దుర్భరంగా మారింది. ఇన్నాళ్లకు ప్రభుత్వం మా బాధలు గుర్తించింది. ఈ పింఛన్ మా జీవితాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుంది. హెల్త్‌కార్డులు కూడా ఏర్పాటు చేస్తే ఆరోగ్యరీత్యా ఎంతో భరోసా కల్పించినట్టు అవుతుంది.

మల్లిక, భీమవరం, దుర్గాపురం

ఇళ్ల స్థలాలు ఇస్తే బాగుండు..



అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని ఒకరికొకరం సాయం చేసుకుంటున్నాం. అయితే రేషన్, ఆధార్ కార్డులు లేక పోవడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నాం. ప్రస్తుతం ప్రభుత్వ పింఛన్ విధానాన్ని తీసుకొచ్చింది.. ఇది ఆనందకరమైన విషయం. ఏ ప్రభుత్వం చెయ్యనిది ఈ ప్రభుత్వంలో చేసింది. ఇళ్ల స్థలాలు కూడా ఇస్తారని ఆశిస్తున్నాం. చాలాసార్లు వినతి పత్రాలు కూడా అందించాం.

సిమ్రాన్, భీమవరం, దుర్గాపురం, అసోసియేషన్ ప్రెసిడెంట్

విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి కృషి

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు ప్రభుత్వం చేపడుతోంది.. వీరి కోసం ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు, ఆర్థిక పునరావాస పథకాలు, వివాహ ప్రోత్సాహక బహుమతులు, వసతి గృహాల నిర్వహణ, ఉపకరణాలు / సహాయ పరికరాల సరఫరా, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ, తదితర కార్యక్రమాలు చేపట్టాం.. ఏడీ ప్రసాదరావు తెలిపిన పథకాల వివరాలు 'ఆంధ్రజ్యోతి' ఇంటర్వ్యూలో...

\- ఏలూరు కార్పొరేషన్

ఎలాంటి ఉపకరణాలందజేస్తున్నారు?

శారీరక వైకల్యం కలిగినవారికి మూడు చక్రాల సైకిళ్లు, రెండు చక్రాల కుర్చీ, క్యాలీపర్స్, కృత్రిమ అవయవాలు, అంధులకు చేతికర్రలు, బ్రెయిలీ పలకలు, డైజీప్లేయర్స్, ల్యాప్‌టాప్, బధిరులకు వినికిడి యంత్రాలు, విద్యార్థులకు స్మార్ట్ ఫోన్లు,వయోవృద్ధులకు చేతికర్రలు, ఎంసీఆర్ చెప్పులు, వినికిడి యంత్రాలు, వీల్‌చైర్లు అందజేస్తున్నాం. కాళ్ళల్లో 80 శాతం పైబడి వైకల్యం కలిగి నేలపై పాకే పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు/ వృత్తిపరమైన కోర్సులు చదివేవారికి, స్వయం ఉపాధి యూనిట్లు నిర్వహించేవారికి మూడు చక్రాల స్కూటర్లు ఇస్తున్నాం. కాళ్లు, చేతులు లోపం ఉన్నవారికి వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరానికి 809 మందికి 50 లక్షల విలువచేసే ఉపకరణాలు పంపిణీ చేయాలని లక్ష్యం పెట్టుకున్నాం.ఇప్పటి వరకు 610 మందికి 30 లక్షల విలువైన ఉపకరణాలు అందించాం.

ఉపకార వేతనాలు ఇస్తున్నారా?

ఒకటి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు అందిస్తున్నాం. 2017-18 ఆర్థిక సంవత్సరానికి 676 మందికి రూ.8 లక్షల స్కాలర్‌షిప్‌లు అందించాలని టార్గెట్ నిర్ణయించగా ఇప్పటి వరకు 646 మందికి రూ.8.46 లక్షల స్కాలర్‌షిప్‌లు అందించారు. ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్, ఇంజనీరింగ్, మెడిసిన్, ఎంబీఏ, ఎంసీఏ, పీజీ, ఎంఫిల్, పీహెచ్‌డీ, సీఏ, నర్సింగ్ కోర్సులు చదివేవారికి పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరానికి 75 మందికి రూ.7.55 లక్షల ఉపకార వేతనాలందించాం.

ఆర్థిక పునరావాసం పథకాలేమిటి?

స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు బ్యాంకు ద్వారా 50శాతం సబ్సిడీతో రుణాలందిస్తున్నాం. విభిన్నప్రతిభావంతులను సకలాంగులు వివాహం చేసుకుంటే రూ.లక్ష ప్రోత్సాహక బహుమతి ఇస్తున్నాం. ఇప్పటివరకు 86 మందికి ప్రోత్సాహకాలు అందించాం. 2015-2016 సంవత్సరం వరకు భర్తీ చేయకుండా మిగిలిపోయిన 126 ఖాళీపోస్టులను బ్యాక్‌లాగ ద్వారా భర్తీచేశాం. బాలురకు, బాలికలకు విడివిడిగా వసతిగృహాలు నిర్వహిస్తున్నాం.



వి.ప్రసాదరావు, అసిస్టెంట్ డైరెక్టర్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ

సంక్షిప్తంగా

రేపు 'ఆంధ్రజ్యోతి' ముత్యాల ముగ్గుల పోటీ

ఏలూరు సిటీ, జనవరి 4 : 'ఆంధ్రజ్యోతి-ఏబీఎన్' నిర్వహిస్తున్న టాటా జెమిని టీ ముత్యాల ముగ్గుల పోటీలు.. టేస్ట్ పార్ట్‌నర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్ హెల్త్ పార్ట్‌నర్ అమృత బిందు ఆధ్వర్యంలో ఈ నెల 6, 7 తేదీల్లో భీమవరం, ఏలూరులో నిర్వహిస్తారు. భీమవరం కేజేఆర్ఎల్ కళాశాలలో శనివారం, ఏలూరు అశోక్‌నగర్‌లోని కేపీడీటీ హైస్కూలులో ఆదివారం నిర్వహిస్తారు. ఆసక్తి గల మహిళలు భీమవరం 99854 11550, ఏలూరు 99854 01668 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

టెన్త్ పరీక్ష ఫీజు గడువు పెంపు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 4 : ఈ ఏడాది మార్చిలో జరగనున్న ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకు ఆలస్యపు రుసుం రూ.500లతో ఈ నెల 5వ తేదీలోగా ట్రెజరీ కార్యాలయంలో చెల్లించేందుకు చివరి గడువు ఇస్తున్నట్లు డీఈవో సి.వి. రేణుక తెలిపారు. నామినల్ రోల్స్‌ను 6వ తేదీన ఏలూరులో అందజేయాలన్నారు.

11 నుంచి కబడ్డీ పోటీలు

యలమంచిలి, జనవరి 4 : మండలంలోని కలగంపూడిలో ఈ నెల 11 నుంచి రాష్ట్రస్థాయి చెడుగుడు పోటీలు నిర్వహించనున్నామని కలగంపూడి యూత్ కమిటీ సభ్యుడు, సర్పంచ్ పొత్తూరి బుచ్చిరాజు తెలిపారు.పోటీలను మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు తండ్రి సత్యనారాయణరాజు జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నామన్నారు.ఈ నెల 11న ప్రారంభమై 14వ తేదీన ముగుస్తాయన్నారు.విజేతలకు రూ. 2 లక్షలు బహుమతులుగా పంపిణీ చేస్తామన్నారు.




ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయినులు ఎస్.శ్యామల, కిరణ్మయి

ఉత్తమ టీచర్లకు అభినందన

ఏలూరు ఎడ్యుకేషన్ / లింగపాలెం, జనవరి 3 : సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం జిల్లాకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయినులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్నారు. విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీలో నిర్వహించిన కార్యక్రమంలో జి.పోశమ్మ, జె.కృపారాణి,సీహెచ్ తెరివాయమ్మ, వీఎన్ కిరణ్మయి, ఎస్.శ్యామలకు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు పురస్కారాలను అందజేశారు. దీనిలో భాగంగా ఏలూరు కోటదిబ్బలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రం భవిత ఐఈఆర్‌సీలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న ఎస్.శ్యామల, లింగపాలెం మండలం మఠంగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎం.కిరణ్మయి అవార్డులను అందుకున్నారు. ఎస్ఎస్ఏ జిల్లా ప్రాజెక్టు అధికారి వి.బ్రహ్మానందరెడ్డి, ఐఈఆర్‌టీ జిల్లా కోఆర్డినేటర్ షేక్ మీర్జావలి సాహెబ్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఉమావీరభద్రరావు అభినందనలు తెలిపారు.

నాసాకు రవీంద్ర భారతి విద్యార్థులు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 4 : యువ శాస్త్రవేత్తలను ప్రోత్సహించే క్రమంలో ప్రతిష్ఠాత్మక సంస్థ నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ ఏజెన్సీ (నాసా) సందర్శనకు ఏలూరు ఎన్ఆర్‌పేటలోని నెల్లూరు రవీంద్ర భారతి స్కూలు విద్యార్థులకు ఆహ్వానం అందినట్టు స్కూలు ప్రిన్సిపాల్ ఏవిజిఎన్ శాస్త్రి తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన వివరాను వెల్లడించారు. విద్యార్థులను సృజనాత్మక ప్రాజెక్టులతో హాజరుకావాలని సూచించిందన్నారు. భూమిపై ఉన్న సౌకర్యాలను అంతరిక్షంలో ఏర్పాటు చేసుకునే విధానాలపై స్కూలు విద్యార్థులు పలు ప్రాజెక్టులను రూపొందించి నాసాకు పంపారు. వీటిలో 27 ప్రాజెక్టులను నాసా గుర్తించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్ఆర్ కళాశాల ఫిజిక్స్ అధ్యాపకుడు డాక్టర్ ఎ.వీరభద్రరావు, స్కూలు జోనల్ ఇన్‌ఛార్జి ఎ.శ్రీనివాస్, డీన్ సీహెచ్ సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.



నాసాకు ఎంపికైె విక్టరీ సింబల చూపుతున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు



ఉప్పేరు గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు

మా రుణాలు మాఫీ చేయండి

ఉప్పేరులో అమలు కాని రుణమాఫీ - అన్నదాతల ఆందోళన

కుక్కునూరు, జనవరి 4 : ప్రభుత్వం నుంచి రుణమాఫీ జరిగిందంటూ మాఫీ పత్రాలు ఇచ్చారు కానీ బ్యాంకర్లు మాత్రం మీ అప్పులు మాఫీ కాలేదంటూ నోటీసులు ఇస్తున్నారని ఉప్పేరు రైతులు గురువారం జన్మభూమిలో ఆందోళనకు దిగారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఉప్పేరు, దామరచర్ల గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. తెలంగాణలో ఉన్న మా బ్యాంకుల అప్పులు మాత్రం తీరలేదని రైతులు అధికారుల దృష్టికి తెచ్చారు.తమకు న్యాయం చేయాలంటూ కోరారు. అలాగే ఆర్ అండ్ఆర్ ప్యాకేజీని చెల్లించాలంటూ పెద్ద ఎత్తున నిర్వాసితులు అధికారులను కోరారు. స్థానికంగా ఉంటున్నప్పటికీ తమ పేర్లను జాబితా నుంచి తొలగించారని.. పునరావాస పరిహారం అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దామరచర్లలో ఉపాధ్యాయులు పాఠశాలకు వచ్చిన నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అలాగే వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులు చెల్లించలేదని పలువురు ఆరోపించారు. మా బిల్లులు ఎప్పుడవుతాయంటూ అధికారులను నిలదీశారు. బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలపవద్దని డిమాండ్ చేస్తూ ఆదివాసీలు ఆందోళనకు దిగారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో దుర్గాప్రసాద్, తహశీల్దార్ రామాంజనేయులు, జేఏసీ నాయకులు పొడియం వేణు, నడపాల సోమరాజు, పైదా పరమేష్, పైదా చినబాబు, రమేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

ఏలూరు సిటీ
స్పెషల్

బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్‌పై ఫుల్‌టాక్‌టైం

ఏలూరు టూటౌన్, జనవరి 4 : బీఎస్ఎన్ఎల్ ప్రమోషనల్ ఆఫర్‌గా ప్రీపెయిడ్ సెల్ టాప్‌అప్‌పై ఫుల్‌టాక్‌టైం అందిస్తున్నట్లు జనరల్ మేనేజర్ కేఎస్ వరప్రసాద్ తెలిపారు. రూ. 110 టాప్‌అప్‌పై, రీచార్జి కూపన్లపై ఫుల్ టాక్‌టైం పొందవచ్చన్నారు. ఫిబ్రవరి 3వ తేదీ వరకు ఈ ఆఫర్ ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు సమీప కస్టమర్ సర్వీస్ సెంటర్‌లో సంప్రదించాలన్నారు.

అపోలోలో వైద్యం ఫ్రీ

- నగరంలో ఆరు అర్బన్ హెల్త్ సెంటర్లు
- అందుబాటులో 70 రకాల పరీక్షలు



టైటస్ నగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్


రోగులకు పరీక్షలు


ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న టెక్నీషియన్లు

ఏలూరు ఫైర్‌స్టేషన్, జనవరి 4 : ప్రభుత్వ ఆసుపత్రులంటే ప్రజలకు సరైన నమ్మకం లేదు. ఇక్కడ మంచి మందులు, సరైన డాక్టర్లు ఉండరనే అభిప్రాయం ఉంది. దీనికి తగ్గట్టుగానే ప్రభుత్వాసుపత్రిలో నొప్పులు, జ్వరాలకు సంబంధించిన మందులు తప్పితే వేరేవి ఉండేవి కావు. దీంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించేవారు. ఇవన్నీ ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. అందుకే ప్రభుత్వం విధాన లోపాలను గుర్తించింది. ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలని తలపెట్టింది. ఏ ఒక్క పేదవాడు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలవ్వకూడదని తలంచింది. అందుకే ఎన్టీఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లను దేశంలోనే ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రులైన అపోలో సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.

నగరంలో ఆరు హెల్త్ సెంటర్‌లు :

లంబాడీపేట, గజ్జలవారి చెరువు వీధి, కొత్తపేట, టైటస్ నగర్ కాలనీ, ఆముదాల అప్పల స్వామి కాలనీ, తంగెళ్ళమూడిలలో ఎన్టీర్ అర్బన్ హెల్త్ సెంటర్‌లు ఉన్నాయి. ఇక్కడ ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 8 గంటల వరకు వైద్యసేవలు అందిస్తారు. ఒక్కో సెంటర్‌కు సుమారుగా 50 మంది రోగులు ప్రతీరోజూ వస్తారు. 10 నుంచి 20 మంది రోగులకు అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారు.

అందుబాటులో నాణ్యమైన మందులు :

ఈ హెల్త్ సెంటర్‌లలో అన్నిరకాల వ్యాధులకు నాణ్యమైన మందులు అందుబాటులో ఉన్నాయి. హైక్వాలిటీ యాంటీబయోటిక్స్‌తో సహా అన్నిరకాల ఇంజక్షన్లు, కుక్కలు కరిచినప్పుడు రేబిస్ వ్యాధి సోకకుండా ఇంజక్షన్లు, పాము కాటుకు గురైన వారికి మందులు అందుబాటులో ఉన్నాయి.

అత్యాధునిక వైద్యాన్ని సద్వినియోగించుకోవాలి..



హెల్త్ సెంటర్లలో అన్నిరకాల మందులతోపాటు, అత్యాధునికమైన వైద్యాన్ని అందిస్తున్నాం. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కార్పొరేట్ వైద్యాన్ని ఈ ఆసుపత్రిలలో సమకూర్చింది. అన్నిరకాల పరీక్షల కోసం అత్యాధునికమైన ల్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ప్రతీ చిన్న అనారోగ్యానికి ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి అప్పులపాలు కావద్దు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో ఉన్న సౌకర్యాలన్నీ కల్పించాం. వైద్యులకు రోగి పరిస్థితి అర్థం కాకపోతే హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో స్పెషలిస్టులచే సలహాలతో వైద్యాన్ని చేస్తున్నాం.

- డాక్టర్ మద్దేశ్వరరావు, సీనియర్ మెడికల్ ఆఫీసర్, అర్బన్ హెల్త్‌సెంటర్, తంగెళ్ళమూడి

'అపోలో' అందించే సేవలు :

అర్బన్ హెల్త్ సెంటర్లలో అపోలో ఆసుపత్రి నిర్వాహకులు అధునాతనమైన లేబొరేటరీలను ఏర్పాటు చేసింది. వీటిలో 70 రకాల రక్త, మల, మూత్ర, తదితర పరీక్షలను నిర్వహిస్తుంది. హెచ్ఐవీ, ఎయిడ్స్ పరీక్షలు, హిమోగ్లోబిన్, ఈఎస్ఆర్, బ్లడ్‌గ్రూప్, షుగర్ పరీక్షలు, మూత్ర పరీక్షలు, కిడ్నీ సంబంధిత, కఫం తదితర పరీక్షలను నిర్వహిస్తారు. పరీక్షల అనంతరం అవసరమైతే అపోలో ఆసుపత్రిలో వైద్యం అందించే స్పెషల్ డాక్టర్ల ద్వారా సంప్రదించి మందులు అందిస్తారు.

కంప్యూటర్‌లో రోగుల వివరాలు..

ప్రతీరోగి వివరాలు మొదటిసారి వచ్చినప్పుడు కంప్యూటర్‌లో పేర్లు నమోదు చేస్తారు. రోగికి వచ్చిన అనారోగ్యం, ఏ మందులు వాడుతున్నారు, ఎటువంటి పరీక్షలు జరిగాయో పొందుపరుస్తారు. రోగి ఆధార్ నెంబరుతో సాయంతో కంప్యూటర్‌లో ఉన్న ఫైలును ఓపెన్ చేస్తారు. దీంతో డాక్టరు రోగి పట్ల అవగాహన ఏర్పడి ఖచ్చితమైన మందులు ఇస్తారు.


గర్భిణులకు వ్యాధి నిరోధక టీకాలు :

గర్భిణులకు 12 వారాలకు టీటీ మొదటి మోతాదు, అనంతరం నాలుగు వారాలకు రెండో మోతాదు, పుట్టిన బిడ్డకు 24 గంటల్లో జీరో డోస్ ఓపీవీ, బీసీజీ, హైపటైటస్-బీ వ్యాక్సిన్లు వేస్తున్నాం. ఆరు వారాలకు ఓపీవీ 1, రోటావైరస్ వ్యాక్సిన్-1, పెంటావలెంట్ వ్యాక్సిన్-1, ఐపీవీ-1 వ్యాక్సిన్లు అందిస్తున్నాం. చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్లను అందిస్తున్నాం.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

- ఆకట్టుకున్న మోహినీ భస్మాసుర నృత్యరూపకం, అన్నమాచార్య సంకీర్తన
- వైభవంగా వేంకటేశ్వరస్వామి వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాలు

ఏలూరు కల్చరల్ : స్థానిక ఆర్ఆర్‌పేటలోని వేంకటేశ్వరస్వామి వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కళాభిమానులను అలరించాయి. నృత్యకళ చూడామణి నాగమణి బుద్ధదేవ్ ప్రదర్శించిన మోహినీ భస్మాసుర నృత్యరూపకం ఆకట్టుకుంది. ఆమె నటనా కౌసల్యంతో అలరించారు. కళాభిమానుల కరతాళధ్వనులతో అభినందించారు. ఏలూరుకు చెందిన పోకూరి వైష్ణవి అన్నమాచార్య సంకీర్తన ఆకట్టుకుంది. టీటీడీకి చెందిన స్వరూపానందస్వామి భగవద్గీతలోని 16వ అధ్యాయంలో గీతాసారాంశాన్ని ప్రవచించారు. ఉదయం స్వామి, అమ్మవార్లకు విశేషపూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ శలా మాణిక్యాలరావు (రాజాబాబు), ఆలయ కార్యనిర్వాహణాధికారి విహెచ్‌విఎస్ఎన్ కిషోర్‌కుమార్, భక్తబృందం కార్యక్రమాలను పర్యవేక్షించారు.


మోహినీ భస్మాసుర నృత్యరూపకం, విద్యార్థిని నృత్య ప్రదర్శన దృశ్యాలు


సమావేశంలో మాట్లాడుతున్న హరికృష్ణ

'మంత్రి జవహర్‌పై ఆరోపణలు తగవు'

ఏలూరుటూటౌన్, జనవరి 4 : రాష్ట్ర మంత్రి కేఎస్ జవహర్‌పై కొందరు వ్యక్తులు సామాజిక మాధ్యమాల ద్వారా విపరీతమైన ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అడ్వైజరీ కమిటీ చైర్మన్ పెరికే వరప్రసాదరావు అన్నారు. ఏపీ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ మంత్రిగా అనతికాలంలోనే ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తున్న జవహర్‌పై ఆరోపణలు తగవన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొలిమేర హరికృష్ణ మాట్లాడుతూ మంత్రిపై అసత్య వ్యాఖ్యలు మానుకోవాలని హితవు పలికారు. మంత్రిపై దాడి చేయడం అంటే ప్రభుత్వంపై దాడి చేయడమేనని గ్రహించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు జిజ్జువరపు ప్రసాదరావు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు దళితులకు ఎంతో మేలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మరకాల మస్తాన్‌రావు, పి.వెంకటరమణ, సీహెచ్ వెంకటేశ్వరరావు, ఉండి నాగేశ్వరరావు, రాజాలాల్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు శాఖ సంక్రాంతి ఆటల పోటీలు

ఏలూరుక్రైం, జనవరి 4 : సంక్రాంతి సందర్భంగా సంప్రదాయ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని వన్ టౌన్ సీఐ అడపా నాగమురళీ తెలిపారు. ఎస్పీ ఎం.రవిప్రకాష్ సూచనలతో డీఎస్పీ కె.ఈశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం కస్తూరిబా బాలికోన్నత పాఠశాలలో వివిధ పోటీలు నిర్వహిస్తామన్నారు. బెనర్జీపేటలోని భాష్యం ఇంగ్లీషు మీడియంకు చెందిన బాలికలు పాల్గొంటారని వివరించారు. పోటీల్లో విజేతలకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందించనున్నట్టు సీఐ నాగమురళీ తెలిపారు.

నృత్య ప్రదర్శన

ఏలూరు కల్చరల్, జనవరి 4 : ఘల్లు ఘల్లుమంటూ గజ్జె కట్టి నృత్యం చేస్తుంటే కళాప్రియులు ఆనంద పరవశులయ్యారు. వైఎంహెచ్ఎ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్యగురువు కోరాడ నరసింహరావు 10వ వర్ధంతి సందర్భంగా గురువారం సంస్మరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగమణి బుద్దదేవ్ మోహిని బస్మాసుర కూచిపూడి యక్షగానం ఆకట్టుకుంది. మోహినిగా విజయాంజలి, శివుడిగా సంపత్‌దేవ్, మోహిని బస్మాసురగా నాగమణి బుద్దదేవ్ చక్కని అభినయంతో ఆకట్టుకున్నారు.





రిలే నిరాహారదీక్షల్లో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మందకృష్ణ అక్రమ అరెస్టుపై ఆగ్రహం

ఏలూరు టూటౌన్, జనవరి 4 : మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను వెంటనే విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కంద్రికగూడెం సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గురువారం రిలే దీక్షలు ప్రారంభించారు. జిల్లా ఇన్‌ఛార్జి వేటుకూరి విజయ్‌కుమార్‌మాదిగ మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఎంఆర్‌పిఎస్ జాతీయ కార్యాలయంలో వర్గీకరణ కోసం అఖిలక్షాన్ని ఢిల్లీ తీసుకువెళ్ళాలని నిరసన దీక్ష చేపడుతున్న మందకృష్ణను అక్రమంగా కేసిఆర్ ప్రభుత్వం అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో కూడా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేవిధంగా కృషిచేయాలన్నారు. లేనిపక్షంలో రెండు రాష్ట్రాల్లో మాదిగలంతా ఏకమై రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్, టీడీపీ ప్రభుత్వాలను గద్దె దించుతామని హెచ్చరించారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎవరికోసం, ఎందుకోసం పాదయాత్రలు చేస్తున్నాడో ఆయనకైనా అర్థమవుతుందా అని ప్రశ్నించారు. పాదయాత్రలో ఎక్కడాకూడా మాదిగల సమస్యలు, ఎస్సీవర్గీకరణపై ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో నగర ఇన్‌ఛార్జి కాశీకృష్ణ, ఉపాధ్యక్షులు జి.రాజేష్, మున్నుల గురునాథ్‌జాన్, తోటకూర కిషోర్, రంగారావు, కందుల రమేష్, చిన్నబాబు, చల్లాయమ్మ, సీహెచ్ దావీదు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం నియామకంపై అభ్యంతరాలు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 4 : నగరపాలక సంస్థ పరిధిలోని ఏఆర్‌డీజీకే కార్పొరేషన్ హైస్కూలుకు ఎఫ్‌ఏసి బాధ్యతలపై హెచ్‌ఎం నియామకం పట్ల ఏపీటీఎఫ్ నగరశాఖ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం సంబంధిత స్కూలులో పనిచేస్తున్న వారిలో అర్హులను మాత్రమే ఎఫ్‌ఏసీపై హెచ్‌ఎంగా నియమించాల్సి ఉండగా, స్థానికేతరులకు బాధ్యతలు అప్పగించడంపై పురపాలకశాఖ ప్రాంతీయ సంచాలకునికి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. అదేస్కూలులో పనిచేస్తున్న వారికి మాత్రమే హెచ్‌ఎం బాధ్యతలు అప్పగించాలని ఆర్‌డి కార్యాలయం స్పష్టం చేసిందని, అయినప్పటికీ ఇతర పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్‌కు బాధ్యతలు అప్పగించడం సరికాదని ఏపిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామారావు అన్నారు. తక్షణమే సంబంధిత ఉత్తర్వులను రద్దుచేసి నిబంధనల ప్రకారం నియమించాలని డిమాండ్ చేశారు.

నగరంలో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

ఏలూరు కల్చరల్, జనవరి 4 : నగరంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. వైష్ణవ ఆలయాల్లో స్వామి, అమ్మవార్ల విగ్రహాలను సర్వాంగ సుందరంగా అలంకరించి తెల్లవారుజాము నుంచి విశేష పూజలు, ప్రత్యేక అర్చనలు నిర్వహిస్తున్నారు. గురువారం వేకువ జామున భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను, గోదాదేవిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.అగ్రహారంలోని జనార్ధన స్వామి ఆలయంలో స్వామివారు గురువారం శ్రీరామ అవతారంలో అలంకరించారు. శనివారపుపేట, చెన్నకేశవ స్వామి ఆలయంలో అమ్మవారినికి విశేష పూజలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణ, ప్రత్యేక పూజలు చేశారు.

జూనియర్ కళాశాల విద్యార్థుల జన్మభూమి ర్యాలీ

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 4 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా అశోక్‌నగర్ ఎస్‌పీడీబీటీ జూనియర్ కళాశాల విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. సహజ వనరులు, నీటి పొదుపు, పర్యావరణ పరిరక్షణ, బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులతో ఉపన్యాస కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.సూర్యనారాయణ, ఎన్ఎస్, జన్మభూమి కోఆర్డినేటర్ ఆర్‌వీఎస్‌ఎన్.మూర్తి, డి.అంబేద్కర్, పి.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న కళాశాల విద్యార్థులు

బ్రెయిలీకి ఘన నివాళి

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 4 : లూయి బ్రెయిలీ 209వ జయంతిని పురస్కరించుకుని సీఆర్ రెడ్డి అటానమస్ కళాశాల దివ్యాంగుల ప్రత్యేక విభాగం, ఎన్ఎస్ఎస్ యూనిట్-1 సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సెట్‌వెల్ మేనేజర్ కెఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ యువత సాధికారత కోసం సెట్‌వెల్ అందిస్తున్న పథకాలను, అవకాశాలను వివరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఏలూరు పరిసర ప్రాంతాల్లో దివ్యాంగుల సంక్షేమం కోసం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అందిస్తున్న సేవల గురించి వివరించారు. కరస్పాండెంట్ యుఎస్ రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఆసక్తిగల అంశాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి కల్పించేందుకు స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్‌ను కళాశాలలో నిర్వహిస్తున్నామన్నారు. ఇమ్మానియేల్, విన్సెంట్‌పాల్, దివ్యాంగుల విభాగం కోఆర్డినేటర్ గురుపత్రాప్‌రెడ్డి, అధ్యాపకులు సోములు, ఫణికుమార్, కళ్యాణి, ఎలిషారాజు పాల్గొన్నారు. తొలుత బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



ఎంబీటీఎస్ డైరీ ఆవిష్కరిస్తున్న ఆర్ఎస్ఆర్



'వైఎస్ఆర్' డైరీ ఆవిష్కరిస్తున్న డీఈవో

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం

ఏలూరు టూటౌన్, జనవరి 4 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్సీ రాము సూర్యారావు పేర్కొన్నారు. మూల్‌నివాసి బహుజన టీచర్స్ సంఘ్ నూతన సంవత్సరం డైరీ, క్యాలెండర్‌ను గురువారం ఆయన ఆవిష్కరించారు. సంఘ గౌరవాధ్యక్షుడు ఎం.ఆనందరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాల్మన్ మాట్లాడుతూ రెండు విడతల డీఏ బకాయిలను వెంటనే ఇవ్వాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు వి.మనోజ్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పదోన్నతుల్లో అడ్వకసి పదాన్ని తొలగించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి.వెంకటేశ్వరరావు, బి.ధనకాంత, బి.వరలక్ష్మి, బిహెచ్‌పి సాయిరాజు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ డైరీ

ఉపాధ్యాయుల సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషిచేస్తానని డీఈవో సి.వి.రేణుక అన్నారు. యూనియన్ నూతన డైరీని గురువారం డీఈవో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు గెడ్డం సుధీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాంబశివరావు, గౌరవాధ్యక్షుడు ఉమామహేశ్వరరావు, సభ్యుడు ఎస్‌కె బాలాజీ, టి.అన్నాజీరావు, కె.రాము, పి.మరియదాసు పాల్గొన్నారు.

మార్కెట్ ధరలు



రైతు బజారులో గురువారం నాటి కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమోటా	12-00
వంగ	14-00
బెండ	20-00
మిర్చి	24-00
కాకర	20-00
బీర	30-00
క్యాబేజి	16-00
క్యారెట్	46-00
దొండ	26-00
బంగాళదుంపలు	13-00
ఉల్లిపాయలు	42-00
గోరుచిక్కుడు	20-00
దోస	16-00
ఆనప	10-00
పొట్లకాయ	10-00
అరటి	5-00
చిక్కుడు	28-00
చామదుంపలు	36-00
మునగ	5-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	32-00
బీట్‌రూట్	28-00
కీరదోస	28-00
ఫ్రెంచ్ బీన్స్	56-00
రైస్	32-00
కందిపప్పు	67-00
మినపప్పు	67-00
పెసరపప్పు	78-00
చింతపండు	165-00
ఆయిల్	67-00

జూదం జోలికి పోవద్దు

ఏలూరు క్రైం, జనవరి 4 : సంక్రాంతి పండుగ అంటే కోడి పందాలు, పేకాటలు, జూదాలు కాదని అధికారులు ప్రజలకు వివరించారు. రెవెన్యూ, పోలీస్ అధికారులతో ఏర్పాటైన కమిటీలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. పోణంగిలో గురువారం రూరల్ సీఐ కానుళ్ళ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎస్ఐ కె.నాగేంద్రప్రసాద్, మండల తహసీల్దారు చంద్రశేఖర్, రెవెన్యూ అధికారులు సదస్సు నిర్వహించారు. సంక్రాంతికి కుటుంబ సభ్యులందరూ సంతోషంగా గడపాలని సూచించారు.

సినిమాలు

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	హలో
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	మళ్లీ రావా
అంబికా స్క్రీన్ 1	రాజా ది గ్రేట్
అంబికా స్క్రీన్ 2	మజుందార్
అంబికా స్క్రీన్ 3	సప్తగిరి
మినీ సత్యనారాయణ	ఒక్క క్షణం
సత్యనారాయణ	ఎంసిఎ
సాయి బాలాజీ	----
బాలాజీ	2 కంట్రీస్
క్రాంతి	ఒక్క క్షణం

సమాచారం..



ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	12
రాణి చిన్నయమ్మారావు సదనం	25
మావులేటి సదనం	5
ఆళ్వార్ సదనం	16
బాలాజీ సదనం	4
ఆండాళ్ సదనం	3
పద్మావతి సదనం	3
ధర్మ అప్పారాయ సదనం	108
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	30	16
భీమవరం	29	17
తణుకు	28	17
తాడేపల్లిగూడెం	28	18
నరసాపురం	30	17
పాలకొల్లు	28	17
నిడదవోలు	28	17
కొవ్వూరు	28	17
జంగారెడ్డిగూడెం	28	17

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	30,400
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	28,600
వెండి (కేజీ)	39,800

ఆకివీడు చేపల మార్కెట్

	ధరలు (కేజీ)
శీలావతి	105.00
పండుగప్ప	350.00
గడ్డిచేప	95.00
రూప్‌చంద్	88.00
బంగారుతీగ	95.00
వాలుగ	140.00
కొరమెను	330.00
పంగసు	61.00

చికెన్ ధరలు

ఫారం ధర	84.00
లైవ్ లిటైల్	106.00
విత్ స్కిన్	154.00
స్కిన్ లెస్	175.00

గుడ్డు ధర ఒక్కొంటికి రూ. 3.88

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 72
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 63
వేపుడు శనగపప్పు	రూ. 75
పెసర పప్పు	రూ. 67

సోలార్ పంపుసెట్లతో రైతుకు మేలు

» ఏపీఈపీడీసీఎల్ సీఎండీ దొర

తాళ్లపూడి, జనవరి 4 : విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా నిరంతరం సాగుకు నీరందించడానికి సోలార్ పంపు సెట్లు రైతులకు ఎంతగానో దోహదపడతాయని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ హెచ్.వై.దొర అన్నారు. గురువారం క్షేత్ర స్థాయిలో సోలార్ పంపు సెట్ల పనితీరును పరిశీలించడానికి ఏపీఈపీడీసీఎల్ బృందం తాళ్లపూడి మండలం రాగోలపల్లి విచ్చేసింది. రైతు కొఠారు లక్ష్మణరావు పొలంలో అమర్చిన సోలార్ పంపు సెట్‌ను ఆయన పరిశీలించారు.పంపుసెట్ పనితీరుపై రైతులు అభిప్రాయాలను అయన అడిగి తెలుసుకున్నారు. రైతుకు ఖర్చులేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగు నీరు అందుతుందన్నారు. రైతులంతా సోలార్ పంపు సెట్లు వినియోగించుకోవడానికి ముందుకు రావాలన్నారు. 5హెచ్‌పీ మోటార్ సెట్ రూ.5 లక్షలకు గాను రైతు రూ.25 వేలు ప్రభుత్వం రూ.30 వేలు చెల్లిస్తుందన్నారు. అలాగే 3 హెచ్‌పీ మోటారుకు రైతు, ప్రభుత్వ వాటాకింద రూ.45 వేలు చెల్లించాలన్నారు. మిగతా సబ్సిడీ సొమ్మును ఏపీఈపీడీసీఎల్ రుణం తీసుకుని భరిస్తుందన్నారు. ఎన్టీఆర్ జలసిరి పథకంలో ఐదు జిల్లాల పరిధిలో రైతులకు మంజూరు చేసిన నాలుగు వేల పంపుసెట్లకు సొమ్ము జమచేశామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 860 పంపుసెట్లు పంపిణీ చేశామన్నారు. రైతులు వాడుతున్న పాతమోటార్ల స్థానంలో కొత్త మోటార్లు అమర్చే కార్యక్రమం చేపట్టామన్నారు. జన్మభూమి కార్యక్రమంలో వీటిపై అవగాహన కల్పిస్తామని వెల్లడించారు.ఆయన వెంట ఎస్ఈ సత్యనారాయణ, డీఈ తిలక్, ఏడీఈ కృష్ణనాయక్, డైరెక్టర్లు పీ శేషుకుమార్, ఏఈ అయినాల మల్లీశ్వరరావు, ఎస్‌వో సీహెచ్ శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.



సోలార్ పంపులను పరిశీలిస్తున్న సీఎండీ దొర



ఆందోళన కారులకు సర్దిచెబుతున్న పోలీసులు

‘జన్మభూమి’కి ఆందోళన సెగ

చింతలపూడి, జనవరి 4 : చింతలపూడి మండలం యర్రగుంటపల్లి, సీతానగరం గ్రామాల్లో జరిగిన జన్మభూమి - మా ఊరు సభల్లో నిరసనలు వ్యక్తమయ్యాయి. చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించకుండా భూముల సర్వేకు వెళ్లవద్దని యర్రగుంటపల్లి జన్మభూమి సభను అడ్డుకున్నారు.రెండేళ్లుగా పోరాడుతున్నా పట్టించుకోకపోవడం దారుణమని రైతులు ధ్వజమెత్తారు. పోలీసుల సహకారంతో రైతులను సభ నుంచి బయటకుపంపిన అనంతరం జన్మభూమి యథావిధిగా జరిగింది. సీతానగరంలోనూ నిరసలతో హోరెత్తింది. పామాయిల్ ఫ్యాక్టరీ వల్ల వస్తున్న దుర్వాసనతో ఉండలేకపోతున్నామని ఆందోళన తెలిపారు. పోలీసుల సహకారంతో వీరిని బయటకు పంపి సభను జరిపారు.



చికిత్స పొందుతున్న ప్రకాశం



వైద్యం చేస్తున్న ప్రవీణ్ కుమార్

జన్మభూమి సభలో వృద్ధుడికి గుండెపోటు

వైద్యుడి సమయస్ఫూర్తితో నిలిచిన ప్రాణం

కామవరపుకోట/ఏలూరు క్రైం, జనవరి 4 : పింఛన్ తీసుకుందామని జన్మభూమి సభా వేదిక వద్ద వేచి ఉన్న వృద్ధుడు బొద్దు ప్రకాశానికి గుండెపోటు రావడంతో వైద్యుడు సమయస్ఫూర్తితో చికిత్సను అందించి ప్రాణం నిలిపారు.కామవరపు కోట మండలంలోని సాగిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద జరుగుతున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో వృద్ధాప్య పింఛన్ తీసుకునేందుకు ప్రకాశం వచ్చారు. కుర్చీలో కూర్చుని ఉన్న ప్రకాశం ఉన్నట్టుండి కుర్చీలో కూలబడిపోయాడు. అదే సభలో పాల్గొన్న ప్రభుత్వ వైద్యుడు ప్రవీణ్ కుమార్ స్పందించి తక్షణ వైద్య సాయం అందించి ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సకాలంలో చక్కటి వైద్యం అందించి వృద్ధుడి ప్రాణం కాపాడిన వైద్యుడు ప్రవీణ్‌ను జన్మభూమి వేదిక వద్ద జడ్పీటీసీ ఘంటా సుధీర్ బాబు, సర్పంచ్ గోగు నాగరాజు, ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసీల్దారు నర్సింహా రాజు కలిసి సన్మానించారు.



కరదీపికను ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

26 నుంచి ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 4 : అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర మహాసభలను ఈ నెల 26 నుంచి 28 వరకు రాజమహేంద్రవరంలో నిర్వహిస్తున్నారు. మహాసభల కరదీపికలను సీఆర్ఆర్ అటానమస్ కళాశాల వద్ద గురువారం నాయకులు ఆవిష్కరించారు. ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం.దుర్గాసత్యనారాయణ మాట్లాడుతూ ఏబీవీపీ జ్యేష్ఠ కార్యకర్త జనమంచి గౌరీశంకర్ పేరిట యువ పురస్కారాన్ని మహాసభల్లో అందజేస్తామన్నారు. మహాసభల రెండో రోజున భారీ ప్రదర్శన జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు ఎ.శ్రీకాంత్, కల్యాణ్, పి.చాణుక్య, కె.సాయి, వి.ఫణితేజ, టి.త్రినాథ్ పాల్గొన్నారు.



విమానం రాకపోకల సమాచారం

గన్నవరం నుంచి బయల్దేరే సర్వీసులు

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866 - 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9.35, సాయంత్రం 5.20, 5.35, రాత్రి 9.55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1.20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10.55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3.35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7.45, రాత్రి 8.00 (ప్రతి రోజు), మధ్యాహ్నం 2.00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9.05, సాయంత్రం 5.20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8.40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7.55 సాయంత్రం 5.20 (ప్రతి రోజు)
- **తిరుపతి** : ఉదయం 7.55 (బుధవారం మినహా)

మధురపూడి నుంచి..

● జెట్ ఎయిర్‌వేస్ సర్వీస్

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు ఉదయం 11.20గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి హైదరాబాద్‌కు మధ్యాహ్నం 2.40 గంటలకు బయల్దేరుతుంది.

- విచారణ కౌంటర్‌నెం: 0883-2487009

● స్పైస్‌జెట్ సర్వీస్

మొదటిది: మధురపూడి నుంచి హైదరాబాద్‌కు 11.35గంటలకు బయల్దేరుతుంది. **రెండోది:** మధురపూడి నుంచి 3 గంటలకు చెన్నై బయల్దేరుతుంది.

విచారణ కౌంటర్‌నెం: 0883-2004002

-కోరుకొండ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్టు23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతములు కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19-మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

శ్మశానంలో శవం చెయ్యి..

» రైల్వే పోలీసుల నిర్లక్ష్యం

» ఆకివీడులో ఘటన

ఆకివీడు, జనవరి 4 : రైల్వే పోలీసుల నిర్లక్ష్యం కలకలం రేపింది. స్థానిక శ్రీనగర్ కాలనీలోని తీగలదొడ్డి శ్మశానంలో పాతిపెట్టిన మృతదేహం చెయ్యి గురువారం బయటకు కనబడడంతో పాటు కొద్దిగా కుళ్లిన వాసన రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. శ్రీనగర్‌కాలనీ సమీపంలోనే క్రైస్తవులు, హిందువులు, ఆర్యవైశ్యుల శ్మశానాల పక్కనే నివాసాలుండడమే కాకుండా ఈ రహదారి మీదుగానే ప్రజలందరూ సెంటర్‌లోకి వెళ్ళాలి. హిందువులు, ఆర్యవైశ్యుల శ్మశానాలకు చుట్టూ ప్రహరీ లేదు. ఈనెల 1న స్థానిక రైల్వే స్టేషన్‌లో అనాథ శవం పడి ఉండడంతో భీమవరం నుంచి రైల్వే పోలీసులు వచ్చి సిబ్బందితో శ్రీనగర్‌కాలనీలోని హిందూ శ్మశానంలో రాత్రివేళ ఖననం చేయించి వెళ్ళిపోయారు. అయితే గురువారం శవం చెయ్యి బయటపడడమే కాకుండా దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులు, పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేయగా వారు అక్కడకు రావడంతో తమగోడు విన్నవించుకున్నారు. సీపీఎం నేతలు వార్డు సభ్యురాలు దొడ్డి పద్మ, పార్టీ పట్టణ అధ్యక్షుడు గేదెల అప్పారావు రైల్వే స్టేషన్‌కు వెళ్ళి విషయం తెలపడంతో రైల్వే పోలీసులు వచ్చి శ్మశానంలో గొయ్యి తీసి మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. రైల్వే పోలీసులు మాట్లాడుతూ రాత్రివేళ కావడం వలనే ఈ పొరపాటు జరిగిందన్నారు.



బయటకు కన్పిస్తున్న ఖననం చేసిన మృతదేహం చెయ్యి

వృద్ధురాలి మెడలో గొలుసు చోరీ

ఏలూరుక్రైం, జనవరి 4 : మనవరాలిని తీసుకురావడానికి స్కూలు వద్దకు నడిచి వెళ్తున్న ఒక వృద్ధురాలి మెడలోని బంగారు నాన్‌తాడును ముగ్గురు యువకులు మోటారు సైకిల్‌పై వచ్చి అపహరించుకుపోయారు. ఏలూరు శాంతినగర్ నాల్గవ రోడ్డులో నివాసం ఉంటున్న వి.కామేశ్వరి (62) ఈనెల 3వ తేదీ సాయంత్రం శాంతినగర్‌లోని ఒక పాఠశాల వద్దకు తన మనువరాలిని తీసుకురావడానికి నడిచి వెళ్తోంది. ముగ్గురు యువకులు మోటార్ సైకిల్‌పై ఎదురుగా వచ్చి ఆమె మెడలోని ఐదున్నర కాసుల బంగారు నాన్‌తాడును తెంపుకుని పరారీ అయ్యారు. గురువారం ఏలూరు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

ముగ్గురిపై బైండోవర్ కేసులు

ఏలూరుక్రైం, జనవరి 4 : కోడి పందాలు, పేకాటలు నిర్వహిస్తారనే ముందస్తు సమాచారం ఉండడంతో ముగ్గురిని అరెస్టు చేసి బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఏలూరు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శనివారపుపేటకు చెందిన నల్లమిల్లి జోజి(21)ని, బాపిస్టు పేటకు చెందిన మారుపోగు ఏసురాజు(38), గొల్లాయిగూడెం రాజీవ్‌గృహకల్ప కాలనీకి చెందిన మంజులూరి శ్రీనివాసరావు(30)లను త్రీటౌన్ ఎస్‌ఐ ఎ.పైడిబాబు, ఏలూరు వన్‌టౌన్ ఎస్‌ఐ ఎన్.ఆర్.కిషోర్ బాబు అరెస్టు చేసి బైండోవర్ కేసులు నమోదు చేశారు.



ఆటో నుంచి జారిపడిన డ్రైవర్ రేమల్లి రాజారావు

గుండెపోటుతో ఆటో డ్రైవర్ మృతి

ఏలూరుక్రైం, జనవరి 4 : మూడు చక్రాల ఆటోను తిప్పుకుంటూ తన భార్య, పిల్లలను పోషించుకుంటున్నాడు. గుండెకు సంబంధించిన వ్యాధి ఉందని నిర్ధారణ కావడంతో మందులను కూడా వాడుతున్నాడు. ధైర్యంగా ఆటోను నడుపుతూ జీవితం గడుపుతున్నాడు. యథావిధిగా గురువారం ఉదయం ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తుండగా ఆసుపత్రి ముందే గుండె పోటు వచ్చి ఆటో నుంచి జారి పడిపోయాడు. వెంటనే అతనిని ఆసుపత్రికి తీసుకువెళ్ళగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. వివరాలు ఇలా ఉన్నాయి.. పెదవేగి మండలం అమ్మపాలెంకు చెందిన రేమల్లి రాజారావు అనే ఎబేలు (40)కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉండగా ఒక కుమార్తెకు వివాహం చేశాడు. ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గురువారం ఉదయం ఏలూరు ప్రభుత్వాసుపత్రి ముందు నుంచి వెళ్తుండగా ఆసుపత్రిగేటు వద్ద గుండె పోటుకు గురైన అతను ఆటోను నెమ్మదిగా పోనిస్తూ ఆటో నుంచి జారి కిందపడిపోయాడు. స్థానికులు అతనిని ఆసుపత్రి అత్యవసర విభాగంలోకి తీసుకువెళ్ళగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందాడని నిర్ధారించారు. అతను పడిపోయిన సమయంలో ఆటో నుంచి మహిళలు భయంతో బయటకు దూకేశారు. ఎవరికీ ఎలాంటి దెబ్బలు తగలలేదు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

» ట్రాక్టర్ ప్రమాదంలో డ్రైవర్..

జంగారెడ్డిగూడెం, జనవరి, 4: లక్కవరం గ్రామంలో దుక్కుదున్నే పనికి వెళ్ళిన ఒక ట్రాక్టర్ బోల్తా కొట్టి కంభపు శ్రీను (38) అనే వ్యక్తి మృతిచెందాడు. బుధవారం రాత్రి గ్రామంలోని ఒక రైతు పొలం దుక్కు దున్నేందుకు వెళ్ళిన శ్రీను దుక్కుదున్నే సమయంలో ట్రాక్టర్ బోల్తా కొట్టి ట్రాక్టర్ కింద ఇరుక్కుపోయి మృతిచెందినట్టు స్థానికులు చెబుతున్నారు. తెల్లవారినా ఇంటికి రాకపోవడంతో పొలం వెళ్ళి చూసే సరికి ట్రాక్టర్ ఇంజన్ కింద మృతిచెంది ఉన్నాడు. శ్రీనుకు ఇద్దరు పిల్లలు, భార్య ఉన్నారు. దీనిపై లక్కవరం ఎస్‌ఐ జగదీశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

» లారీ ఢీకొని మరొకరు..

జంగారెడ్డిగూడెంలోని డాంగేనగర్‌కు చెందిన ఒక వ్యక్తి ఉపాధి కోసం వెళ్ళి మృత్యువాతకు గురయ్యాడు. డాంగేనగర్‌లోని ఎస్.కనకారావు(45), శివరాత్రి శ్రీనులు బూర్గంపాడులో ఒక టవర్ వద్ద మట్టి పనులు చేసుకునేందుకు వెళ్ళారు. పని చేస్తున్న సమయంలో బుధవారం ఉదయం వెనుక నుంచి లారీ వచ్చి ఢీ కొనడంతో కనకారావు అక్కడికక్కడే మృతిచెందాడు. శివరాత్రి శ్రీనుకు కూడా తీవ్ర గాయాలు కావడంతో విజయవాడ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం శ్రీను పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిసింది.

బాధితులకు సాయంగా...

మూడో కన్ను..



» వెలుగులోకి రాని బాధితులు ఎందరో

» వస్తే సమాజంలో చిన్నచూపేనా..

» అన్ని ప్రాంతాల్లో మాటు వేసి ఉన్న లైంగిక వేధింపులు

ఏలూరుక్రైం, డిసెంబరు 4 : ఉమ్మడి కుటుంబాల్లో తాతయ్య నుంచి మనువరాలి వరకు ఎవరు ఏ విధంగా నడుచుకోవాలో చక్కటి క్రమశిక్షణ నేర్పించేవారు. సమాజంలో ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయి. వివాహమైన మరుక్షణమే తమకు స్వేచ్ఛ కావాలంటూ వేరే కాపురానికి మక్కువ చూపిస్తున్నారు. ఇలా ఈ విధానమే కొంత వేధింపులకు కారణంగా మారుతుంది. వెనుక ఎవరూ అండలేరని అలుసుగా చూస్తూ వేధింపులకు గురిచేస్తున్నారు. ఒకనాడు ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు ఆ కుటుంబానికి చెందిన యువతనో, మహిళనో ఎవ్వరైనా ఏదైనా అంటే వారికి ధైర్యం ఉండేది కాదు. నేడు ఈ విధానమే ఎక్కడా కనిపించదు. విద్యాపరంగా మహిళలు ఎంతో అభివృద్ధి చెందుతూ అన్ని రంగాల్లో ముందడుగు వేస్తున్నప్పటికి వారికి అడుగడుగునా వేధింపులే ఎదురవుతున్నాయి. అయినప్పటికి ఆత్మస్థైర్యంతో ధైర్యం గా ఎదుర్కొంటూ తాము నలుగురికి ఆదర్శంగా ఉండాలనే ఆలోచనతో వారు తాము అనుకున్న లక్ష్యానికి వెళ్తున్నారు.

జిల్లాలో పరిస్థితి ఇది :

జిల్లాలో పరిస్థితులను పరిశీలిస్తే ఈ జిల్లాలోనే ఎక్కువ లైంగిక వేధింపులు ఉన్నట్టుగా గతంలో పోలీసు రికార్డుల్లో స్పష్టమైంది. కాని ప్రస్తుతం గ్రామాల్లోనైనా, ఇతర ప్రాంతాల్లోనైనా రాజీ మార్గం పేరుతో కేసులు లేకుండా వెలుగులోకి రానివ్వకుండా చేస్తున్నారు. దీంతో బాధితులు తమ కన్నీళ్ళను కళ్ళల్లోనే కుక్కుకుంటూ తమ బాధను దిగమింగేస్తున్నారు. జిల్లాలో కూలి పనులకు వెళ్ళే మహిళల నుంచి ఉద్యోగం చేస్తున్న మహిళలు కూడా వేధింపులకు గురవుతున్నారని సుస్పష్టం. అంతేకాకుండా ఎవరైనా ఒక మహిళ వేరే వ్యక్తితో చనువుగా ఉంటే దానిని ఆసరా చేసుకుని బెదిరించి బ్లాక్‌మెయిల్ చేస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. ఇటీవల జిల్లాలో ఒక రెవెన్యూ ఉద్యోగిని ఆ కార్యాలయంలో పనిచేసే మరో ఉద్యోగి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై ఏలూరు త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. వెలుగులోకి రానివారు ఎందరో ఉన్నారు. నిరుద్యోగ సమస్య ఎక్కువగా ఉండడంతో పదవ తరగతి పాస్ అయినవారు ఏదో ఉద్యోగం చేయాలని ఆతృత పడడాన్ని కొంతమంది అలుసుగా తీసుకుని లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. విదేశాల ఉద్యోగాలు పేరుతో కొంతమంది ఇలాంటి వేధింపులకు ఎక్కువగా పాల్పడుతున్నారు. కొంతమంది విదిలేని పరిస్థితులలో తలవంచక తప్పడం లేదు. పోలీసులకు ఫిర్యాదులు చేసేవారి సంఖ్య తక్కువగానే ఉన్నాయి. ఈ ఏడాది 61 అత్యాచారాలు జరగ్గా, మరో ఎనిమిది మంది బాలికలపై అత్యాచారాలు జరిగిన కేసులు నమోదయ్యాయి. ఈవ్‌టీజింగ్ కేసులు కేవలం ఐదు మాత్రమే నమోదయ్యాయి.

మూడో కన్నే అండ ..

ఒంటరిగా కనిపించిన యువతులను, మహిళలను అవకాశం దొరికిందని లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. ఇలాంటి సమయంలో మూడో వ్యక్తి ఉండే ఆస్కారమే లేదు. అందుకే అత్యాధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చి సెల్‌ఫోన్లు, సీక్రెట్ కెమెరాలు అందుబాటులో ఉన్నాయి. లైంగికవేధింపులకు పాల్పడేవారి భరతం పట్టడానికి, అలాంటి వారి ఆగడాలు సమాజానికి తెలియచేయడానికి మూడో కన్నైన ఈ కెమెరాల రికార్డింగ్ దృశ్యాలే ఎంతో కీలకంగా మారుతున్నాయి. నేటి యువత వీటిని వినియోగించుకుని తమకు రక్షణగా మలుచుకోగలిగితే ఆకతాయిలు, కామాంధుల వెకిలి వేషాలను ఎండగట్టవచ్చు. ఇంచుమించు అన్ని సెల్‌ఫోన్లలో వాయిస్ రికార్డింగ్ అందుబాటులో ఉంది. మరికొన్ని ఫోన్లలో ఫోటోలు తీయడానికి, వీడియో రికార్డింగ్ చేయడానికి అవకాశాలు ఉన్నాయి. యువతులు, మహిళలకు అండగా ఇవి ఎంతో ఉపయోగపడతాయని విజ్ఞులు చెబుతున్నారు.

సంక్షిప్తంగా...

పిల్లలు లేరని...

» మనస్తాపంతో నిప్పంటించుకున్న మహిళ మృతి

ఆకివీడు, జనవరి 4: చికిత్స పొందుతూ ఒక వివాహిత మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అప్పారావుపేటకు చెందిన యర్రబెల్లి రాధా (33)కు పన్నెండు సంవత్సరాల క్రితం వివాహమైంది. అయితే పిల్లలు పుట్టకపోవడంతో మనస్తాపంతో గత ఏడాది డిసెంబరు 11న రాత్రి ఒంటిపై కిరోసిన్ పోసుకుని నిప్పు అంటించుకోవడంతో తీవ్రంగా గాయపడింది. భర్త గోపి భీమవరం ఆస్పత్రికి తరలించగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం ఏలూరు ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో బుధవారం విజయవాడ ఆస్పత్రికి తీసుకెళ్ళగా బుధవారం అర్ధరాత్రి రాధ మృతి చెందింది. భీమవరం ఆస్పత్రిలో చికిత్స పొందే సమయంలో తన చావుకి ఎవరు బాధ్యులు కారని, పిల్లలు లేకపోవడంతో తానే ఈ విధంగా చేసుకున్నానని చెప్పడంతో ఏఎస్‌ఐ సంజీవరావు కేసు నమోదు చేశారు.

మట్టి పెళ్లలు విరిగి పడి కూలీ మృతి

కొయ్యలగూడెం, జనవరి 4 : చెరువులో మట్టి తవ్వుతుండగా మట్టి పెళ్లలు పడి ఒక కూలీ మృతి చెందాడు. ఈ ప్రమాదం మండలంలోని దిప్పకాయలపాడు రాతి చెరువులో బుధవారం జరిగింది. ఈ ప్రమాదంలో అంకాలగూడెం గ్రామానికి చెందిన పలివెల రాంబాబు (30) మృతి చెందాడు. చెరువులో ఉన్న మట్టిని ట్రాక్టర్‌లోకి లోడు చేస్తుండగా మట్టి పెళ్లలు విరిగి పడడంతో రాంబాబు తీవ్రంగా గాయపడ్డాడు. జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందాడు. రాంబాబుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ సూర్యభగవాన్ తెలిపారు.

ఆర్‌అండ్‌బీ అధికారులపై కేసుల నమోదు

ఏలూరుక్రైం, జనవరి 4 : ఎలాంటి నోటీసు ఇవ్వకుండా తమ ప్రహరీ పగులకొట్టి తమ స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారని సెయింట్ థెరిస్సా డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. ఏలూరు శనివారపుపేట రోడ్డులో గవరవరం వద్ద సెయింట్ థెరిస్సా డిగ్రీ కాలేజీ ఉంది. ఈ కాలేజీలో సుమారు 400 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ఏలూరు-దుగ్గిరాల రోడ్డును విస్తరణ చేయడానికి పనులు చేపట్టారు. సెయింట్ థెరిస్సా కాలేజీ ప్రహరీని గతేడాది డిసెంబర్ 9వ తేదీన ఆర్‌అండ్‌బీ అధికారులు అక్రమంగా యంత్రాలతో కూల్చి లోపలికి ప్రవేశించారని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పగులకొట్టి తమకు నష్టం కలిగించారంటూ ఆ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ సిస్టర్ సునీల గురువారం ఏలూరు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్‌ఐ ఎ.పైడిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పక్షిపై.. జనాస్త్రం!

ఉదయం లేవగానే పలకరించేవి.. ఆరుబయట కిలకిలలాడుతూ కనిపించేవి.. అందరికీ ఆహ్లాదం పంచేవి.. ఏమిటవి అని ఈనాటి తరం తడబడడం ఖాయం. ఎందుకంటే నేడు అవి కనిపించడమే మానేశాయి.. ఏమిటో గుర్తించారా.. అవే పిచ్చుకలు.. ఉదయం 5 గంటలు దాటిందంటే చాలు చెవులను మారుమ్రోగించేవి.. నేడు ఎక్కడా ఆ కిలలే కనిపించడంలేదు.. ఇక ఆకాశంలో చక్కర్లు కొట్టే గ్రద్ధలదీ.. రాబందులదీ.. అదే పరిస్థితి.. పావురాలు అడపాదడపా మాత్రమే కనిపిస్తున్నాయి.. ఇక చిలుకలు ఆకాశంలో మెరుస్తున్నాయి.. గోరింకలు.. కొంగలు.. వడ్రంగి పిట్టలు.. చివరికి కాకులు తగ్గిపోతున్నాయి.. ఈ పక్షి జాతులు తగ్గిపోవడానికి ఎవరు కారణం అంటే.. మనమే కారణం.. మారిన వాతావరణమే కారణం.. పిచ్చుకపై బ్రహ్మాస్త్రం అన్నట్టు.. పక్షులపై జనాస్త్రం ప్రయోగిస్తున్నారు... పక్షి జాతుల మనుగడ ప్రశ్నార్థకం చేస్తున్నారు. ఇకనైనా పర్యావరణ ప్రేమికులు కదలాలి.. పక్షి జాతులను సంరక్షించాలి.

- పక్షి జాతుల మనుగడ ప్రశ్నార్థకం
- పిచ్చుకను చూడాలన్నా గగనమే
- కుచించుకుపోయిన అడవులు
- గూడుకు తప్పని గోడు
- జిల్లాలో 250 పక్షి జాతులు
- అంతరించిపోతున్న పక్షిజాతులు





(ఏలూరుసిటీ / పెనుగొండ/ తణుకు)

ఏవీ ఆ కిలలు.. ఉదయం స్వాగతం చెప్పేవి.. సాయంత్రం గుడ్‌నైట్ చెప్పి వెళ్లేవి.. ఒక పదేళ్ల వెనక్కు వెళితే ఇదీ పక్షులకు.. మానవులకు మధ్య ఉన్న అనుబంధం.. నేడు ఆ అనుబంధమే కరువైంది.. పక్షిజాతులు కనుమరుగవుతున్నాయి. ఉదయం ఆ కిలలు వినిపించడంలేదు. అసలు ఆ పక్షులు కనిపించడంలేదు. జనావాసాల మధ్య పక్షుల జీవన గమనం ప్రశ్నార్థకం కావడంతో రోజురోజుకు తగ్గుముఖం పడుతున్నాయి. పిచ్చుకలు, రాబందులు, గబ్బిలాలు. పాల పిట్టలు. గోరింకలు, రకరకాల రంగుల పిట్టలు కానరావడంలేదు. జనావాసాల మధ్య.. అడవుల్లో కూడా వృక్ష సంపద తగ్గిపోవడంతో పక్షులు ఆవాసాలకు అవకాశం లేకుండాపోతోంది. దీంతో పక్షి జాతులు అంతరించిపోతున్నాయి.

జిల్లాలో 250 పక్షిజాతులు

జిల్లాలో 250 రకాల పక్షి జాతులున్నాయని అటవీశాఖ వన్యప్రాణి సంరక్షణ విభాగం నివేదికలు చెబుతున్నాయి. ఈ పక్షి జాతుల్లో 187 రకాల పక్షులు కొల్లేరు ప్రాంతంలో ఉన్నాయి. ఇవి గాక జిల్లాలోని అడవులతో పాటు మిగిలిన ప్రాంతాల్లో 63 రకాల పక్షి జాతులున్నాయి. కొల్లేరుకు ప్రధానంగా 15 రకాల పక్షి జాతులు విదేశాల నుంచి వస్తుంటాయి. కొల్లేటి పక్షుల్లో పెలికాన్, ఓపెన్ బిల్లిడ్ స్టార్క్, హెరాన్స్, స్పాట్‌బిల్డ్ డక్, విజిలింగ్ టీల్స్ వంటి పక్షులున్నాయి. ఇవిగాక కొల్లేటి ప్రాంతంలో పెయింటెడ్ స్టార్క్ (ఎర్రకాళ్ళ కొంగ), నీటి బాతులు ఎక్కువగా వస్తుంటాయి. వలస పక్షులు ప్రధానంగా శీతాకాలంలో కొల్లేటి ప్రాంతానికి వస్తుంటాయి. ఇవిగాక జిల్లాలోని అటవీ ప్రాంతంలో కొన్ని రకాల పక్షులు ఆవాసాలుగా ఏర్పరచుకున్నాయి. వీటి వరకూ బాగానే ఉన్నా..జనావాసాల్లో పక్షులు మాత్రం అంతరించిపోతున్నాయి.

కనుమరుగవుతున్న 82 పక్షులు

ప్రకృతి మమ్మల్ని చూసి పులకరిస్తుంది.. పిచ్చుక కిచకిచలు.. కోకిల గానాలు.. ఇవన్నీ ఆనందం కలిగించేవి.. మనసు కవులకు ప్రేరణ కల్పించేవి.. అయితే ప్రాశ్చాత్యనాగరికత ప్రభావం భారతదేశంపై పడడం.. దానిలోనే జనం కొట్టుకుపోవడంతో పక్షుల జీవం పోతుంది. పశువుల ఎరువు వేసి సేద్యం చేసేది ఎవరు... రసాయన ఎరువులు తేవడం.. ఆపై ఇష్టం వచ్చినట్టు పురుగుమందులు డోసుమీద డోసు పెంచి పిచికారీ చేయడం దీనితో మా మనుగడకు కష్టం వచ్చింది. గనులు, పోడు ఎగసాయం కోసం అడవుల నరికివేత.. పొలం దిబ్బలమీద చెట్లను కొట్టివేయడంతో మాకు గూడు కరువై.. బ్రతుకు బరువాయె.. ఇక మా చిన్ని ప్రాణాలకు చిన్నఫోను పెద్ద ఆపదనే తెచ్చి మా వాళ్ల కొన్ని జాతులను తుడిచిపెట్టేసింది. మానవా.. ఇకనైనా మారవా.. దేవుడా వచ్చే జన్మంటూ ఉంటే సెల్ టవర్లు లేని.. పురుగుమందులు చల్లని ఆఫ్రికా అదవుల్లో నన్ను పుట్టించవూ.. ఆనందంగా రెక్కలు విప్పుకుని ఆడుకుని ప్రకృతి సిద్ధంగా దొరికే ఆహారం తిననివ్వవూ.. ఇదీ భారత దేశంలో జీవవైవిధ్యం వల్ల అంతరించిపోతున్న 82 రకాల పక్షుల ఆవేదన ఇది. పిచ్చుకలు, రాబందులు, గ్రద్దలు, అడవి గుడ్లగూబలు, బుర్రపిట్టలు, గులాబీతల బాతులు, స్పూన్‌బిల్డ్ శాండ్‌పైపర్, కాల్వికోలి, తెలుపు ముక్కు హెరాన్, బెంగాల్ ఫ్లోరికన్, తెల్లకొంగలు.. ఇలా ఎన్నో ఉన్నాయి. పక్షుల వేట, సెల్‌ఫోన్ టవర్ల నుంచి వచ్చే విద్యుదయస్కాంత తరంగాలు, రేడియోధార్మిక తరంగాలు ప్రధానంగా మన రాష్ట్రంలో కనిపించే 82 రకాల పక్షుల అంతర్ధానానికి ప్రధాన కారణంగా నిలుస్తాయి..ఇప్పటికైనా పర్యావరణ ప్రేమికులు పక్షులను సంరక్షించడానికి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

ఇదీ కారణం..

జనజీవనంలో రెండురకాల పక్షులు ఉంటాయి. ఇందులో ప్రత్యేకజాతులు జనరల్ జాతులు ఉంటాయి. రాబందులు ప్రత్యేక జాతులుగా పేర్కొనవచ్చు. పిచ్చుకలు, చిలుకలు, గబ్బిలాలు, పాలపిట్టలు, గోరికంలు, కాకులు, లకుముకిపిట్ట వంటి జాతులన్నీ జనరల్ జాతులుగా పేర్కొనవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులు కారణంగా చిలుకలు కూడా అంతరించిపోతున్నాయి. గోరికంలు తెల్లవారుజామునే వాటి గానామృతంతో జనాలను రంజింపచేసేవి. పావురాలు కూడా ఎక్కువుగా కనిపించేవి. గతంలో దేవాలయాల గాలిగోపురాలలోనే నివాసాలు ఏర్పరుచుకునేవి. అదే విధంగా జనావాసాల్లో కూడా ఎక్కువగా కనిపించేవి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. సాధారణంగా అంతరించే పక్షుల్లో రాబందులు ఎక్కువగా ఉన్నాయి. గబ్బిలాలు పూర్తిగా తగ్గిపోయాయి.ఇక పిచ్చుకలు ఎప్పుడూ జనవాసాల్లోనే ఉండేవి. ఇళ్ళ నిర్మాణాల్లో మార్పులు రావడం, ఆధునికత చోటుచేసుకోవడంతో పిచ్చుకల సంఖ్య తగ్గిపోయింది. చిలుకలంటే తెలియనవారుండరు.ఎండిపోయిన, పడిపోయిన చెట్లు వీటి ఆవాసాలు. అయితే ప్రస్తుతం ఎండిపోయిన చెట్లు కనిపించడంలేదు. జనాభా పెరుగుదలతో పక్షుల ఆవాసాలు కూడా తగ్గిపోయాయి. గతంలో ధాన్యపు రాశులు, ధాన్యపు కుప్పలు ఎక్కువగా ఉండేవి. ఆ బియ్యం, వడ్ల గింజలను తింటూ పిచ్చుకలు, చిలుకలు ఆహారాన్ని అందుకునేవి. అయితే ఆధునిక వ్యవసాయంలో ధాన్యం కుప్పలు కనుమరుగవుతున్నాయి. వ్యవసాయ యాంత్రీకరణ పెరగడంతో వరికోతలు కోసిన వెంటనే ధాన్యం అమ్మకానికి తరలిపోతుంది. దీంతో పచ్చని పంటపొలాల్లో వరికుప్పలు అక్కడకక్కడా మాత్రమే దర్శనమిస్తున్నాయి. దీంతో పక్షులకు ఆహారమే గగనంగా మారుతోంది.

ప్రపంచంలో 9 వేల పక్షి జాతులు



పక్షులు 145 మిలియన్ ఏళ్ళ కిందట డైనోసార్ల నుంచి ఉద్భవించాయి. ప్రపంచంలో 9 నుంచి 10 వేల వరకు భిన్న పక్షిజాతులు ఉన్నాయి. వాటిలో 914 జాతులు కేవలం ఉత్తర అమెరికాలో ఉన్నాయి. అందువల్ల ఉత్తర అమెరికాను పక్షిఖండంగా పరిగణిస్తారు. ఉష్ణోగ్రతల్లో వేగవంత మార్పులు కూడా పక్షులు అంతరించిపోవడానికి ప్రధాన కారణం. కాలుష్యం, వరదలు, అగ్ని పర్వతాలు, భూకంపాలు, అడవులు నరికివేత తదితర చర్యల కారణంగా పక్షులు అంతరించిపోతున్నాయి. ప్రస్తుతం మనం ఎక్కువగా వాడే మొబైల్ ఫోన్స్ నుంచి వెలువడే రేడియేషన్‌కు అనేక పక్షి జాతులు నశించిపోతున్నాయి. ప్రస్తుతం ప్రపంచ మొత్తం పక్షి జాతుల్లో 592 జాతులు అంతరించి దాదాపు 9 వేల పక్షి జాతులు మాత్రమే మిగిలినట్టు శాస్త్రవేత్తలు అంచనా.

- బియు రాజు, జువాలజీ అధ్యాపకుడు, తణుకు

కాలుష్యమే కారణం..



పర్యావరణం పాడైతే భూమ్మీద మానవుడి మనుగడే శూన్యమవుతోంది. ప్రస్తుతం డోడో, ఈము, అరేబియన్, కొన్ని జాతుల బాతులు, వడ్రంగి పిట్ట, ఆస్ట్రిచ్(నిప్పుకోడి), నీలిపావురం, రేన్‌పక్షులు, లాఫింగ్ గుడ్లగూబ తదితర పక్షులు, సుమారు 20 ఏళ్ళ కిందట ఎంతో విరివిరిగా కనిపించే గ్రద్దలు, పిచ్చుకలు, రాబందులు ఇపుడు ప్రమాదపుటంచులో ఉన్నాయి. అడవులను నాశనం చేయడం, చెట్లను నరికివేసి పొలాలను ఇండ్ల స్థలాలుగా ఉపయోగించడం, మితిమీరిన జంతువుల వేట, గాలి కాలుష్యం, నీటి కాలుష్యం, ధ్వని కాలుష్యం తదితర కారణాలతో అంతరించిపోతున్నాయి. దీని వల్ల పర్యావరణం దెబ్బతింటుంది.

- ఎంఎల్ వసంతకుమారి, జువాలజీ అధ్యాపకురాలు , తణుకు

పక్షి ప్రేమికుల్లా మారండి..



పక్షుల సంరక్షణకు ప్రభుత్వంతో పాటు ప్రజలు నడుం బిగించాలి. ప్రభుత్వం తరపున పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పక్షులు సహజంగా పెరగడానికి కృత్రిమ నీటి చెలమల ఏర్పాటు చేసి వాటిలో చేపలు, నీటి చెలమల పక్కన ఆహారపు గింజలు ఏర్పాటు చేయాలి. కాలుష్యాన్ని తగ్గించాలి. సెల్‌ఫోన్ టవర్ల రేడియేషన్, విద్యుదయాస్కాంత తరంగాల సామర్థ్యం తగ్గించేలా ప్రభుత్వాలు చట్టాలు చేయాలి. అపుడే పక్షి జాతులు సంరక్షింపబడతాయి.

- ఉండుర్తి సతీష్, జంతుశాస్త్ర విభాగ అధ్యాపకుడు, పెనుగొండ

మలం..మల మాడిపోతుంది!

- సెప్టిక్ ట్యాంకుల కాలుష్యానికి చెక్
- రూ. 1.50 కోట్లతో మల శుద్ధి ప్లాంట్
- రాష్ట్రంలోనే తొలి ప్లాంట్
- నేడు నరసాపురంలో ప్రారంభం



నరసాపురం స్మృతివనం వద్ద నిర్మించిన మల శుద్ధి ప్లాంటు

నరసాపురం, జనవరి 4 : మలవ్యర్థాల కారణంగా పర్యావరణం, భూగర్భ జలాలు , నదులు, పంట కాల్వలు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. ఇళ్లలోని సెప్టిక్ ట్యాంకుల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను ఎక్కడ వేయాలన్నది పెద్ద సమస్యగా మారింది. పట్టణాల్లో సెప్టిక్ ట్యాంకుల నిర్వాహకులు అర్ధరాత్రి సమయాల్లో వ్యర్థాలను నదులు, డ్రెయిన్లు, కాల్వలు, నిర్మానుష ప్రదేశాల్లో వేస్తున్నారు. దీని వల్ల పర్యావరణం, భూగర్భ జలాలు కాలుష్య కోరల్లో చిక్కుకుంటున్నాయి. ప్రజలు అనారోగ్యం భారిన పడుతున్నారు. ఈ సమస్యకు చెక్ పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. విదేశాల్లో అమల్లో ఉన్న మలవ్యర్థ శుద్ధి ప్లాంట్లను రాష్ట్రంలో కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రయోగాత్మకంగా నరసాపురం పట్టణాన్ని ఎంపిక చేసింది. ప్రభుత్వం చేపట్టిన ఈ మహోన్నత కార్యక్రమానికి బిల్‌గేట్స్ ఫౌండేషన్ అండగా నిలిచింది. తొలి ప్లాంట్‌ను నరసాపురం పట్టణంలోని స్మృతి వనం వద్ద నిర్మించారు. స్వచ్ఛాంధ్రప్రదేశ్ అధ్వర్యంలో రూ 1.50 కోట్లతో దీనిని నిర్మించారు.

ఈ ప్లాంట్‌కు సాంకేతిక, డిజైన్ తదితర ప్లానింగ్, సూచనలు, సలహాలను హైదరాబాద్‌కు చెందిన అడ్మినిస్ట్రేటివ్ కాలేజీ, యూనివర్శిటీ అఫ్ చికాగో, ఈవై సంస్థలు అందించాయి.

నేడు ప్రారంభం

స్మృతివనం వద్ద ఏర్పాటు చేసిన మలవ్యర్థ శుద్ధి ప్లాంట్‌ను శుక్రవారం మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నారు. ఈ మేరకు ప్లాంట్ వద్ద భారీ ఏర్పాట్లు చేశారు. గురువారం ట్రయల్ రన్ కూడా నిర్వహించారు. ప్లాంట్ వద్ద చేపట్టిన పనులు, రూట్ మ్యాప్‌లను ఎమ్మెల్యే మాధవనాయుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రభాకర్‌బాబు, చైర్‌పర్సన్ రత్నమాల, సీఐ సుబ్బారావు ఉన్నారు.

ప్లాంట్ పని చేసే విధానం

సుమారు అర ఎకరంలో నిర్మించిన ఈ ప్లాంట్‌లో భారీ ట్యాంక్ ఏర్పాటు చేశారు. సెప్టిక్ ట్యాంకులు ఇళ్ల నుంచి తెచ్చే మల వ్యర్థాలను పైప్‌ల గుండా ఈ ట్యాంకుల్లోకి పంపుతారు. విద్యుత్ శక్తి కారణంగా ఇది డ్రైగా మారిపోతోంది. దీంతో మలవ్యర్థం ఎరువుగా తయారవుతోంది. దీన్ని పొలాలు, మొక్కలకు ఉచితంగా అందిస్తారు. సెప్టిక్ ట్యాంకర్లు కూడా ఎటువంటి సొమ్ము చెల్లించనవసరం లేదు. ప్రస్తుతం ఈ తరహా ప్లాంట్లు ఢిల్లీ, బెంగళూరు వంటి ప్రాంతాల్లో ఉన్నాయి.

పూర్తికాని ప్రాజెక్ట్‌కు.. ప్రారంభోత్సవమా!!

మొగల్తూరులో పూర్తికాని సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్ - నేడు ప్రారంభించనున్న మంత్రి నారా లోకేష్

మొగల్తూరు, జనవరి 4 : 40 గ్రామాల ప్రజలు దాహమో రామచంద్రా అంటూ అల్లాడుతూనే ఉన్నారు.. సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన పనులు నత్తనడకన సాగుతున్నాయి. అయినా ఏ ఒక్క అధికారీ పట్టించుకోవడంలేదు. దీంతో నిధులు వెనక్కి మళ్లిపోతున్నాయి. ఎప్పుడో 2016లో ప్రారంభించిన పనులు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయి. ఇదీ మొగల్తూరులో నిర్మిస్తున్న సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్ పరిస్థితి. పనులైతే పూర్తికాలేదు కానీ.. శుక్రవారం మంత్రి నారా లోకేష్‌తో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మొగల్తూరు, రామన్నపాలెం, శేరేపాలెం, కొత్తపాలెం పంచాయతీల్లోని 40 శివారు ప్రాంతాలకు సమగ్రమైన తాగునీ రందించేందుకు సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్‌కు రూ.13 కోట్లు ఆర్థిక సంఘం నిధులు మంజూ రయ్యాయి. అయితే ఆ సమయంలో ప్రాజెక్టు నిర్మాణానికి భూసేకరణ చేయలేకపోవడంతో నిధులు వెనుతిరిగాయి. అనంతరం ఎమ్మెల్యేగా ఎన్నికైన బండారు మాధవనాయుడు వెనుతిరిగిన నిధులను రప్పించి జనవరి 2016లో సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్ పనులు ప్రారంబించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం డిసెంబర్ 2016 నాటికే పూర్తికావాల్సి ఉండగా ఫిబ్రవరి 2017కు పొడిగించారు. పెంచిన సమయానికి ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయకుంటే నిధులు వెను తిరుగుతాయని గతంలో ఆర్‌డబ్ల్యూఎస్ సీఈ హెచ్చరించినా పనులు ముందుకు సాగలేదు. దీంతో ఇప్పటికీ రూ. కోటి విలువ గల పనులు జరగక నిధులు వెనుతిరిగినట్టు సమాచారం. దీంతో ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే ప్రారంభోత్సవానికి సిద్ధం చేసేశారు. ప్రాజెక్టు నిర్మాణ లోపాలు ఉన్నా సంబంధిత గుత్తేదారుడు అందుబాటులో లేరని దీంతో 13 కోట్లకు రూ.12 కోట్లు విలువైన పనులు మాత్రమే చేయడం జరిగిందని అధికారులు చెప్పడం విశేషం.



మంచినీటి ప్రాజెక్టు చెరువు వ్యూ

ఫొటో తీసి పంపితే రూ. 250!

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 4 : ప్రస్తుతం ఏం చేసినా కాస్త వినూత్నంగా ఉండాలి.. ప్రజలు ఆలోచించేదిగా ఉండాలి.. ఇదే నాయకుల లక్ష్యం. దీనిలో భాగంగానే రకరకాల విన్యాసాలు చేస్తున్నారు..ఈ చిత్రంలో చెంబుపట్టుకుని వెళుతున్నది ఎవరో గమనించారా.. ఇంకెవరు మన జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు.. గ్రామాల్లో బహిరంగ మలవిసర్జనపై ఎంత అవగాహన కల్పించినా మార్పురావడంలేదు..దీంతో బహిరంగ మలవిసర్జన మూలాలను నాశనం చేయాలని తలంచారు. దీనిలో భాగంగా అత్యవసరమైన చెంబుపై దృష్టి పెట్టారు.ఆత్మగౌరవ దీక్షలో భాగంగా తాడేపల్లి గూడెం మండలం జగన్నాథపురంలో గురువారం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో చెంబు పట్టుకుని ఊరంతా ర్యాలీ చేశారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ గ్రామ శివారున ఉన్న ఓడీఎఫ్ ప్రాంతంలో పాతిపెట్టారు. బహిరంగ మలవిసర్జనకు పాల్పడే వారి ఫోటో తీసి తమకు పంపితే మనిషికి రూ.250ల బహుమతి ఇస్తామని ప్రకటించారు.



చెంబును ఊరేగించి పాతిపెడుతున్న జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, తదితర నాయకులు

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **'PSB Manthan' is relating to which of the following?**
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. **Who are advised to strengthen 'cluster based lending'?**
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. **Which is called as (Pure) commodity money economy?**
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. **'Credit-money economy' consists which of the following?**
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. **Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?**
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. **What is the mandatory information required to make an RTGS & NEFT payment?**
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. **What is Merchant Payment Limit (MPL)?**
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. **Who are the whole-time members In SEBI?**
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. **What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?**
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. **Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?**
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. **Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?**
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. **Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?**
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. **Which of the following are called as paper - based instruments?**
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. **In India, the payment and settlement systems are regulated by which act?**
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. **Pre-paid payment instruments can be issued in which form?**
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. **In the government securities market, which are introduced?**
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. **Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?**
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. **Which of the following are credit information companies?**
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above


19. **What is 'Credit Score'?**
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. **When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?**
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. **'Acquisition' of a company is also called as what?**
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. **How many types of mergers (of companies) are there?**
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. **Tier- I capital of a bank consists which of the following?**
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/ common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these



24. **How may pillars are there in the 'Basel II based Framework '?**
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. **Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?**
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. **What are the aims / objectives of the Basel III?**
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. **Tier - 2 capital includes which of the following?**
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. **'Subordinated term debt' includes which of the following?**
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. **'Guarantees' can be broadly classified into how manytypes?**
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. **A mutual fund is set up in the form of _______ .**
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. **Apart from its sponsors, a mutual fund will have which of the following?**
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. **What is the main function of an Asset Management Company (AMC)?**
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. **NAV is required to be disclosed by the mutual fund on which basis?**
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. **The aim of 'balanced funds' is to provide _______**
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. **How many 'bancassurance models' are there?**
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్‌సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అవకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియజేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫోటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘనపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యూటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకెట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట
4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

టెట్ / డిఎస్సీ

ప్రత్యేకం



19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయోరమా
3) మాక్ అప్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధ్రువాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హామ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) కుశలత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యురీకా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్దిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపృచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) -------------తరగని శక్తి వనరు
3) -------------గ్యాస్------శక్తి-------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పోషిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా

35. 'జ్ఞానం మరియు జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఏటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31

వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)

వయోపరిమితి: 28 సంవత్సరాలు

ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20

హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23

రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4

వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 19

చిరునామా: The Director / Head of Institute National Power Training Institute, Southern Region, Block-14 Neyveli- 607 803, Tamilnadu.

ఏలూరు

నియోజకవర్గం

ఆపరేషన్ జీరో పిగ్స్

ఏలూరురూరల్, జనవరి 4: గ్రామాల్లో పందుల నిర్మూలనే లక్ష్యంగా ఆపరేషన్ జీరో పిగ్స్ మండలంలో కొనసాగుతోంది. డీఎల్‌పీవో చిన్నారావు ఆదేశాల మేరకు వారం రోజులుగా పందుల పట్టివేత నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో పందులు కనిపిస్తే చెప్పే వారికి రూ.500 రూపాయలు ప్రోత్సాహకంగా అందిస్తున్నారు.



సంక్షిప్తంగా



మధ్యాహ్నపు అనసూయమ్మ (ఫైల్)

బలరాంకు మాతృ వియోగం

ఏలూరు రూరల్, జనవరి 4 : ఎంఆర్‌డి గ్రూపుల అధినేత, వైసీపీ నాయకుడు ఎంఆర్‌డి బలరాం మాతృమూర్తి అనసూయమ్మ (72) గురువారం ఆమె నివాసంలో కన్ను మూశారు. ఆమె భర్త మధ్యాహ్నపు రామకృష్ణదాసు గంగానమ్మ జాతర కమిటీ చైర్మన్‌గా విశేష సేవలందించారు. అనసూయమ్మకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కోడలు మధ్యాహ్నపు ఈశ్వరీ బలరాం మునిసిపల్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. అనసూయమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె మృతికి ఎమ్మెల్యే బడేటి బుజ్జి, ఎమ్మెల్సీ రాము సూర్యారావు, వైసీపీ నేతలు ఆళ్ల నాని, కోటగిరి శ్రీధర్, బొద్దాని శ్రీనివాస్, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.

రేపు పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఏలూరు రూరల్, జనవరి 4: గాంధీనగర్ మునిసిపల్ హైస్కూలు (పాత 12 పంపులు) 1968-69 ఎస్ఎస్ఎల్‌సి మొదటి బ్యాచ్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం శనివారం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ పుల్లాభొట్ల పురుషోత్తమరావు తెలిపారు. రామకృష్ణాపురంలోని సాహిత్యమండలి పుల్లాభొట్ల శ్రీరామ్మూర్తి ప్రాంగణంలో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. వివరాలకు 94404 20831 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో మీరు చూస్తున్న సమస్యలను మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం.

ఏలూరు సిటీ : 9985401668
ఏలూరు క్రైం : 9848238482
ఏలూరు అర్బన్ : 9848220735
ఏలూరు రూరల్ : 9441556656
ఏలూరు టూటౌన్ : 9247855290

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 11557

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 22203



28వ డివిజన్ జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే బడేటి బుజ్జి



ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్

జన్మభూమి-మా ఊరు

పేదలకు వరం

ఏలూరు రూరల్, జనవరి 4 : జన్మభూమి కార్యక్రమం పేదలకు వరమని, అర్హులైన ప్రతీ కుటుంబానికి పక్కా గృహం మంజూరు చేస్తామని ఎమ్మెల్యే బడేటి బుజ్జి అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం 28, 30, 23 డివిజన్లలో సభలు నిర్వహించారు. 28వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలోని ఆడపిల్లల పెళ్ళిళ్ళకు కానుకలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టారన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. మేయర్ షేక్ నూర్జహాన్ మాట్లాడుతూ రూ.150 కోట్లతో నగరాన్ని అభివృద్ధి చేశామన్నారు. రాబోయే కాలంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమాల్లో కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు, నగరపాలక సంస్థ విప్ గూడవల్లి శ్రీనివాస్, కార్పొరేటర్లు కోమర్తి గోపీ, దాకారపు రాజేశ్వరరావు, పి.టి. నాగేశ్వరరావు, నాయకులు ఆర్‌ఎన్ఆర్ నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటాపురం, పోణంగిలో..

జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని గురువారం రూరల్ మండలం వెంకటాపురం, పోణంగి గ్రామాల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే బడేటి బుజ్జి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పక్కా ఇళ్ళు, పింఛన్లు, రేషన్‌కార్డులు కావాలంటూ అర్జీలు అందాయి. ఎంపీటీసీ సభ్యులు, ఏఎంసీ చైర్మన్ పూజారి నిరంజన్, డీఎల్‌పీవో సీహెచ్.చిన్నారావు, సభ్యులు చిన్ని అర్జున్, కె.విజయలక్ష్మిచౌదరి, పైడి వెంకట్రావు, మాకాల రమేష్ పాల్గొన్నారు.

టీడీపీ పాలన పేదలకు స్వర్ణయుగం

టీడీపీ పాలన పేదలకు స్వర్ణయుగమని ప్రభుత్వ విప్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని మండలంలోని పాలగూడెంలో గురువారం నిర్వహించారు. పంచాయతీ వద్ద ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎంపీపీ మోరు హైమావతి, జడ్పీటీసీ మట్టా రాజేశ్వరి, సర్పంచ్ గొర్రెల రంగమణి, ఎంపీటీసీ సుబ్బారావు, ఎంపీడీవో మురళీగంగాధర్, ప్రత్యేకాధికారి రవికుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



ఆర్టీసీ గ్యారేజీ వద్ద ధర్నా చేస్తున్న ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు

మోటారు వాహన చట్ట సవరణ వద్దు

ఏలూరు రూరల్, జనవరి 4 : మోటారు వాహన చట్ట సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసి స్టాఫ్, వర్కర్స్ ఫెడరేషన్ రీజనల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసి గ్యారేజీ వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్.సుందరయ్య మాట్లాడుతూ ఎంవి చట్ట సరవణ బిల్లు పార్లమెంటులో ఆమోదానికి పెట్టనున్నట్టు తెలుస్తుందన్నారు. దేశవ్యాప్తంగా రవాణ రంగ కార్మికులు, కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం వెనక్కి తగ్గడంలేదని, ఈ బిల్లు వస్తే ప్రమాదాలు తగ్గుతాయని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఆర్టీసికి ఉన్న ప్రత్యేక సదుపాయాలు, హక్కులను రద్దు చేసే ప్రతిపాదనలున్నాయని, ఆర్టీసీని నాశనం చేయడం ద్వారా ప్రమాదాలు పెరుగుతాయే గాని ఎలా తగ్గుతాయని ప్రశ్నించారు. ఉబర్, వోలా వంటి సంస్థల చేతుల్లోకి ప్రజా రవాణ వెళ్ళిపోయిన తరువాత ప్రమాదాలు మరింత పెరుగుతాయని, రవాణా చార్జీలు అనేక రెట్లు పెరుగుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. రీజనల్ కార్యదర్శి టి.పి.ఆర్.దొర మాట్లాడుతూ ప్రజలను కష్టాలపాలు చేసే వినాసకర బిల్లును ఆమోదించవద్దని డిమాండ్ చేశారు. రీజనల్ కోశాధికారి ఎం.అరుణకుమారి, బి.జయరాజు, పీవీ.రమణ, సీహెచ్.శ్రీనివాస్, టీఎస్‌వీ.ప్రసాద్, సీహెచ్.ప్రసాద్, యు.ఉమామహేశ్వరి, ఎ.ప్రసాద్, టి.రాంబాబు, సీఐటీయు నగర కార్యదర్శి కిషోర్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయినులకు సన్మానించిన బీసీ మహిళా సంఘం నేతలు

సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

ఏలూరు రూరల్, జనవరి 4 : దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వర్తనపల్లి కాశీ అన్నారు. సావిత్రిబాయి పూలే జయంత్యుత్సవాలు సందర్భంగా గురువారం తూర్పువీధిలోని విఠలేశ్వర స్పెషల్ మీడియం ఎలిమెంటరీ పాఠశాలలో ఉపాధ్యాయినులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలకు బీసీ మహిళా సంక్షేమ సంఘం సహాయ కార్యదర్శి మొతిక రాఘవ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం నిర్వహించారు. కాశీ మాట్లాడుతూ మహిళలు చదువుకోవడానికి వెనుకడుగు వేస్తున్న తరుణంలో ఒక ఉపాధ్యాయునిగా పూలే తొలి అడుగులు వేశారన్నారు. మహిళలు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత మొతిక రాఘవ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు మెరుగైన విద్యను అందించాలని కోరారు. ఉపాధ్యాయులు టి.మీనాక్షి, పీవీఎల్.రేఖ, కె.సుధారాణి, అంగన్‌వాడీ టీచర్లు ఎల్.నిర్మలకుమారి, వి.గాయత్రి, జి.పద్మావతి, టి.పుష్ప, బి.సుమలత, వి.శివపార్వతి, ఎం.వేదవతికు జ్ఞాపికలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జిజ్జువరపు ప్రతాప్, సంఘం అధ్యక్షురాలు బొత్స పద్మావతి, ప్రధాన కార్యదర్శి బొట్టా కనకదుర్గ, ఉక్కుసూరి గోపాలకృష్ణ, మల్లిపూడి రాజు, పాఠశాల హెచ్ఎం ఆనందరావు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బుజ్జి

టైలర్స్ సంక్షేమానికి కృషి

» ఎమ్మెల్యే బడేటి బుజ్జి

ఏలూరు రూరల్, జనవరి 4: టైలర్స్ సంక్షేమానికి, వారి అభివృద్ధికి కృషి చేస్తానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి బుజ్జి పేర్కొన్నారు. స్థానిక 30వ డివిజన్‌లో టైలర్స్ కమ్యూనిటీ హాలుకు సంబంధించి రూ. 4.80 లక్షలతో నిర్మించనున్న ప్రహరీగోడ నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునిసిపాలిటీ నిధుల నుండి ఈ నిధులను మంజూరు చేసినట్టు తెలిపారు. టైలర్స్ సంక్షేమానికి, వారి ఆర్థిక పురోభివృద్ధికి సబ్సిడీపై రుణాలు అందిస్తున్నామన్నారు. సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఉదయం 6 గంటల నుండే తాను కార్యాలయంలో ఉంటానన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్, కో-ఆప్షన్ సభ్యుడు పెదబాబు, కార్పొరేటర్ నాయుడు సోము, టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.డి.హుస్సేన్, సెక్రటరీ నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు వి.నాగేంద్ర, వెంకట్, జగ్గారావు, సత్యనారాయణ, రంగబాబు, రాజు పాల్గొన్నారు.

ఊరించి.. ఉసూరుమనిపించారు



» రేషన్‌కార్డుల్లో కోత » దరఖాస్తులు 33044 » కొత్త రేషన్‌కార్డులు 11790 » మిగిలినవి ముటేషన్స్

ఏలూరు సిటీ, జనవరి 4: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం లబ్ధిదారులను ఊరించి ఉసూరుమనింపించే రీతిలో సాగిపోతోంది. జన్మభూమిలో లబ్ధి చేకూరుతుందని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి కలుగుతుందని ముందుగానే ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన అర్హులైన వారందరికీ ఆయా పథకాలు మంజూరవుతాయని భావించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఫింఛన్, ఇళ్లు, ఇళ్లస్థలాలు వస్తాయని భావించారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్న వారితోపాటు సంవత్సర కాలంగా ఎదురుచూస్తున్న వారికి, తాజాగా జన్మభూమిలో ధరఖాస్తు చేసుకున్న వారికి కూడా అవకాశం లభిస్తుందని అనుకున్నారు. కానీ వాస్తవ పరిస్థితి నిరాశ కలిగించిందని పలువురు వాపోతున్నారు.

రేషన్ కార్డుల్లో కోత

ముఖ్యంగా రేషన్ కార్డుల కోసం జిల్లాలో 33044 మంది దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను దాదాపు ఆరు అంచెల పరిశీలనల అనంతరం 27,044 మందిని అర్హులుగా గుర్తించారు. వారందరికీ కొత్త రేషన్ కార్డులు వస్తాయవని అధికారులే భావించారు. కాని జన్మభూమి కార్యక్రమం వచ్చేసరికి జిల్లాలో కొత్తగా 11,790 మంది లబ్దిదారులకు మాత్రమే రేషన్ కార్డులు మంజూరు చేశారు. ఏడాది కాలంగా రేషన్ కార్డుల కోసం ఎదరు చూస్తున్న వారి దరఖాస్తుల్లో 10,162 మందికి మాత్రమే రేషన్ కార్డులు మంజూరు చేశారు. 2015-16 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర స్థాయిలో పెండింగ్‌లో ఉన్న అర్హులైన 1628 మంది లబ్ధిదారులకు కూడా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశారు. మిగిలిన దరఖాస్తుల్లో 21060 లబ్ధిదారులు ఇంతకు ముందే వేరే కార్డుల్లో పేర్లు ఉండడంతో వాటిని ముటేషన్స్‌గా పేర్కొన్నారు. వారికి కూడా సంక్రాంతి తర్వాత మీసేవా కేంద్రాల ద్వారా కార్డులు వస్తాయని చెబుతున్నారు.

సాధారణంగా ఏళ్ళు గడుస్తున్న కొద్దీ కొత్త కుటుంబాలు రావటం, వారికి కూడా రేషన్ కార్డు అవసరం ఉండటం వంటివి జరుగుతూనే ఉంటాయి. ఇది ఒక నిరంతర ప్రక్రియగానే కొనసాగుతూ ఉంటుంది.

ఒక కార్డులో పేరుంటే..

ఇంతకుముందు ఒక రేషన్ కార్డులో ఉండి వివాహం అనంతరం మరో కుటుంబం ఆవిర్భవిస్తే అలాంటి వారికి ఇప్పుడు రేషన్ కార్డులు ఇచ్చే పరిస్థితి లేదని అధికారులు చాలా చోట్ల తెగేసి చెప్పేశారు. ఇంతవరకు రేషన్ కార్డు ముఖం చూడని కుటుంబాలకు మాత్రమే ఇప్పుడు కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని, మిగిలిన వారు యధాప్రకారం తహసీల్దార్‌ను ఆశ్రయించి తమ అర్హతను నిరూపించుకుని రేషన్ కార్డులు పొందవచ్చునని చెబుతున్నారు. ఇక ఇప్పుడు వచ్చిన కార్డులే వచ్చినట్లు అనే భావనతో కార్డులు రాని వారు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ముటేషన్స్ పేరుతో వారి కార్డులు పెండింగ్‌లో పెట్టారని అధికారుల అభిప్రాయాల ద్వారా తెలుస్తోంది. అయితే వారికి ఎప్పటికి కొత్త కార్డులు వస్తాయో వేచి చూడాల్సిందే.

పల్స్ సర్వే ఆధారంగా పింఛన్

పించన్ పరిస్థితి కొంత మెరుగ్గానే ఉన్నా అర్హులకు పింఛన్లు అందుతాయా లేదా అన్నది సందేహాస్పదమే. పల్స్ సర్వే ఆధారంగా కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నారు. ఆ సర్వే ప్రామాణికంగా తీసుకుంటే ఎంత మందికి కొత్త పింఛన్లు అందుతాయో తెలియాల్సి ఉంది. జిల్లాలో గత ఏడాది కాలంగా జరిగిన వివిధ కార్యక్రమాలు, మీకోసం కార్యక్రమంలో మొత్తం 37,600 మంది పింఛన్లు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పుడు కొత్తగా నియోజకవర్గానికి 2వేలు చొప్పున పింఛన్లు మంజూరు చేశారు. వీటిని జన్మభూమి కార్యక్రమాల్లో కొత్త పింఛన్ల లబ్ధిదారులను ఎంపికచేస్తారు. గతం లో అర్హతలు ఉండి పింఛన్ల కోసం లబ్ధిదారులను ఎంపిక చేసినా పల్స్ సర్వే ఆధారంగానే వారి అర్హతను ధ్రువీకరిస్తారు. వారికే పింఛన్లు అందే అవకాశాలున్నాయి. దీంతో పింఛన్ల లబ్ధిదారుల్లోను అయోమయం నెలకొంది. మొత్తంగా చూస్తే ఇటు రేషన్‌కార్డులు, పింఛన్లకోసం మళ్ళీ లబ్ధిదారులు ఎదురుచూడాల్సిన పరిస్థితి. మొత్తంగా జన్మభూమి లక్ష్యాల సాధన కొంత వెనుకబడే ఉంది.!



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ భాస్కర్

అంధులకు దేవుడు బ్రెయిలీ

» కలెక్టర్ భాస్కర్

ఏలూరు రూరల్, జనవరి 4 : ప్రత్యేక లిపిని కనిపెట్టి అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయి బ్రెయిలీ అంధులకు దేవుడని కలెక్టర్ భాస్కర్ అన్నారు. లూయి బ్రెయిలీ 209వ జయంతి సందర్భంగా కలెక్టరేట్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. కళ్ళతో లోకాన్ని చూడలేని అంధులకు ప్రత్యేక లిపిని కనిపెట్టి ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాతలు సాధించిన వ్యక్తి లూయి బ్రెయిలీ అని కొనియాడారు. అంధులు, విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని, ప్రభుత్వ ఉద్యోగాలు పొంది అందరితో సమానంగా బాధ్యతలు చక్కగా నిర్వర్తించగలుగుతున్నారన్నారు. ఉద్యోగాలు పొందిన వారు కష్టపడి పనిచేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్దుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ప్రసాదరావు, విజువల్లీ చాలెంజెడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరభద్రరావు, వివిధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రేపు ఫ్లో ఫుట్‌బాల్ ఫైనల్ మ్యాచ్



కలెక్టర్‌కు ఆహ్వాన పత్రిక ఇస్తున్న నేతలు

ఏలూరు స్పోర్ట్స్, జనవరి 4 : ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో శనివారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఫ్లో ఫుట్‌బాల్ ఫైనల్ పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఫ్లో ఫుట్ బాల్ ఛైర్మన్, వైసీపీ పార్లమెంటరీ కన్వీనర్ కోటగిరి శ్రీధర్ తదితర నాయకులు గురువారం జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. ఫైనల్‌మ్యాచ్ తిలకించేందుకు రావాలని కోరారు. శనివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో ఏలూరు జట్టుతో నరసాపురం జట్టు తలపడనుంది. ఇప్పటివరకు రెండు సార్లు ఫ్లో ఫుట్‌బాల్ పోటీలను విజయవంతంగా నిర్వహించి గత నెల నుంచి మూడో సీజన్ ప్రారంభించారు. ఫైనల్ పోటీలు ఏలూరులో జరగనున్నాయి. కలెక్టర్‌ను కలిసిన వారిలో వైసీపీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, మున్నుల జాన్‌గురునాథ్ ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు రఫీవుల్లాబేగ్

రఘువీరా పాదయాత్రను విజయవంతం చేయండి

» రఫీవుల్లా బేగ్

ఏలూరురూరల్, జనవరి 4 : 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేయాలన్న నినాదంతో ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి ఈనెల 7న ప్రారంభించే మహా పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీసీసీ అధ్యక్షుడు ఎండీ.రఫీవుల్లా బేగ్ పిలుపునిచ్చారు. డీసీసీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రమే పోలవరం నిర్మాణం పూర్తి చేయాలని, నిర్వాసితులకు పూర్తి న్యాయం చేయాలని, ప్రాజెక్టు పనుల్లో నాణ్యత పాటించాలని తదితర డిమాండ్లతో రఘువీరారెడ్డి నాలుగు రోజులపాటు పాదయాత్ర నిర్వహించనున్నారని తెలిపారు. పాదయాత్ర 7న రాజమహేంద్రవరం కాటన్ బ్యారేజీ వద్ద ప్రారంభమవుతుందన్నారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి పాదయాత్రను ప్రారంభిస్తారన్నారు. కొవ్వూరు బ్రిడ్జి వద్ద జిల్లా నాయకులు స్వాగతం పలుకుతారన్నారు. అనంతరం ఆయన పాదయాత్ర కొవ్వూరు టోల్‌గేట్ వద్దకు వస్తారని చెప్పారు. కొవ్వూరులోనే రాత్రి బస చేసి తిరిగి 8న దొమ్మేరు నుంచి యాత్ర ప్రారంభమై బల్లిపాడులో రాత్రి బస చేస్తారన్నారు. 9న తాళ్ళపూడి, ప్రక్కిలంక చేరుకుంటారన్నారు. పట్టిసీమలో రాత్రి బస చేస్తారన్నారు. 10న పట్టిసీమ చేరుకుని ఉదయం 9.30 గంటలకు సత్యాగ్రహ దీక్షలో పాల్గొంటారన్నారు. పార్లమెంటు ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే, ఎంపీలు చిరంజీవి, కేవీపీ.రామచంద్రరావు, టి.సుబ్బిరామిరెడ్డి హాజరవుతారన్నారు. సమావేశంలో దారం బాబూరావు, గొల్లా జోగిరాజు, డి.చంద్రశేఖర్, నెరుసు రాంబాబు, రిజ్వాన్, డీసీవో సుబ్బారావు పాల్గొన్నారు.

7న హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక

ఏలూరురూరల్, జనవరి 4 : జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న జిల్లా పురుషుల హ్యాండ్ బాల్ జట్టు ఎంపిక జరుగుతుంది. స్థానిక సురేష్‌చంద్ర బహుగుణ పోలీస్‌హైస్కూలు మైదానంలో ఎంపికలు జరుగుతాయి. 10న గుంటూరు జిల్లా తెనాలి స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సౌత్ జోన్ మహిళలు, పురుషుల జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్టు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ టి.కొండలరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిక సందర్భంగా జిల్లా నుంచి కూడా కొంతమంది మహిళలు, పురుషులను ఎంపిక చేసి తెనాలి పంపించడం జరుగుతుందన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే హ్యాండ్ బాల్ క్రీడాకారులు, క్రీడాకారిణిలు పోలీసు స్కూలు నందు ఉదయం వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 9440316045 నెంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

సంక్షిప్తంగా

సీఎం పర్యటన ఇలా..

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 8న ఉదయం పోలవరం సందర్శించనున్నారు. ఆయన పర్యటన వివరాలు అధికారికంగా వెల్లడించారు. 8న ఉదయం 10.45 గంటలకు పోలవరం హెలిపాడ్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలవరం ప్రాజెక్టు పనులను పరిశీలిస్తారు. అనంతరం అధికారులతో సమీక్షిస్తారు. 1.15 గంటలకు పోలవరం నుంచి బయలుదేరి 1.30 గంటలకు తాళ్ళపూడి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు తాళ్ళపూడిలో నిర్వహించే జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం 4.45 గంటలకు బయలుదేరి అమరావతి సచివాలయంకు చేరుకుంటారు.

నేడు నారా లోకేష్ పర్యటన

పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ శుక్రవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఒంటి గంటకు పోడూరు మండలం జిన్నూరు చేరుకుంటారు. 1.15 గంటలకు పాలకొల్లు గాంధీబొమ్మ సెంటర్ వద్ద ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తారు. తరువాత యలమంచిలి మండలం అడవిపాలెంలో రూ.15 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారు. శిరగారపల్లి వద్ద రూ.1.66 కోట్లతో దొడ్డిపట్ల మీదుగా శిరగారపల్లి, యలమంచిలిలంక వరకు నిర్మించిన ఆర్‌అండ్‌బి రహదారిని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు పాలకొల్లులో జరిగే జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో పాల్గొంటారు. 3.30 గంటలకు నరసాపురం బయలుదేరి వెళ్తారు. అక్కడ సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను ప్రారంభిస్తారు. 4 గంటలకు మొగల్తూరులో 34 నివాస ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు రూ.13 కోట్లతో నిర్మించిన సమగ్ర మంచి నీటి పథకాన్ని ప్రారంభిస్తారు. అనంతరం తూర్పుగోదావరి జిల్లా వెళతారు.

ముగ్గురు ఎంఈవోల నియామకం

ఏలూరు ఎడ్యుకేషన్, జనవరి 4 : జిల్లాలో ఖాళీగా ఉన్న మూడు మండలాలకు ఎంఈవోలను ఎఫ్‌ఏసి హోదాలో ఇన్‌ఛార్జిలుగా నియమిస్తూ పాఠశాల విద్యాశాఖ (కాకినాడ) ఆర్‌జేడి దేవానంద రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీచేశారు. ఏలూరు ఎంఈవోగా శనివారపుపేట జడ్పీ హైస్కూలు హెచ్‌ఎం ఎ.సర్వేశ్వరరావు, తాళ్ళపూడి ఎంఈవోగా అన్నదేవరపేట ్ర హైస్కూలు హెచ్‌ఎం డి.గౌరీశంకర్‌ను, పెదపాడు ఎంఈవోగా కలపర్రు హైస్కూలు హెచ్‌ఎం పి.సురేష్‌ను నియమించారు. ఈ నియామకాలు తక్షణం అమలులోకి వస్తాయని పేర్కొన్నారు.

ఇంటి నుంచి వెళ్లి..

ఏలూరు క్రైం, జనవరి 4 : ఇంటి నుంచి బయటకు వెళ్ళిన వ్యక్తి తిరిగి రాలేదని పోలీసులకు ఫిర్యాదు అందడంతో కేసు నమోదు చేశారు. ఏలూరు కత్తేపువీధికి చెందిన కండవల్లి ప్రకాష్‌బాబు(35) ఏలూరు మునిసిపాలిటీలో పబ్లిక్ హెల్త్ వర్కర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 21న ఇంటి నుంచి వెళ్ళిన అతను తిరిగి రాలేదు. అతడి భార్య నిర్మల జ్యోతి గురువారం వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ ఎన్.ఆర్.కిషోర్‌బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న వాటిని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.బఠానీ

2. PEAS

3. मटर



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. hoscol ▶..............
2. mptele ▶..............
3. lyeolw ▶..............
4. inbraow ▶..............
5. lihodya ▶..............

పద్యం

మిరపగింజచూడ మీద నల్లగనుండు
కొరికిచూడ లోనచురుకు మనును
సజ్జనులగువారి సారమిట్లుండురా!
విశ్వదాభిరామ వినురవేమ.

భావం : మిరపకాయ నల్లగా ఉన్నా కొరికితే ఎంత కారంగా ఉంటుందో సజ్జనుల ప్రభావం అలాగే ఉంటుంది. దుర్జనులను మార్చే శక్తి వారికి ఉంటుంది.



ఒరటిల్వీ ఎజేహ్లోంగ వానే... దక్షిణాఫ్రికాకు చెందిన ఈ బుడతడి వయసు ఐదేళ్లు. ఇతను ప్రపంచంలోనే అతి చిన్న క్లబ్ డీజేగా చరిత్ర సృష్టించాడు. ఏదో పేరుకు కాదు, అతని బుజ్జి చేతుల్లో డీజే చరిత్రలోని పలు రికార్డులు బద్దలవుతున్నాయి.

డీజే బుడతడు!

ఒరటిల్వీ(డీజేఆర్చ్‌జూనియర్)ప్రపంచంలోనే అతి చిన్న వయస్సు డీజేగా గుర్తింపు పొందాడు అతనికి చిన్నతనంలో అతని తండ్రి ఆడుకోవటానికి ఐపాడ్ మిని ఇచ్చాడు. అందులో ఉన్న డీజే యాప్‌లతో ఆడుకోవటం ప్రారంభించాడు. క్రమంక్రమంగా అతనికి డీజే నైపుణ్యాలు అలా చిన్న తనంలోనే అలవాటయ్యాయి. ఆ తరువాత క్లబ్‌ల్లో నేరుగా వేదికలపైనే డీజేను ప్రాక్టీసు చేయటం ప్రారంభించాడు. అలా మూడేళ్ల వయసులోనే పోటీల్లో పాల్గొని పలు బహుమతులు సాధించాడు. అతనికి ప్రేక్షకుల గుంపులు ముందు డీజే ప్రదర్శన చేయటం అంటే చాలా ఇష్టం. కేవలం డీజేగా మాత్రమే కాదు తనదైన స్టైల్స్‌తోనూ ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తాడు. జొహన్నెస్‌బర్గ్ లోని ఓ బార్‌లో గంటసేపు డీజేగా ప్రదర్శన కొనసాగించి ప్రపంచంలోనే అతి చిన్న వయుస్సు డీజేగా ఘనతను సాధించాడు. ఇంతకు ముందు ఈ రికార్డు జపాన్ బాలుడు ఆరేళ్ల బాలుడు త్సుకి మొరిటా పేరు మీద ఉంది. ఒరటిల్వీ తండ్రి అతని గొప్పతనానికి మురిసిపోతున్నాడు.





సూక్తి

అద్దమే నా మంచి మిత్రుడు. ఎందుకంటే నేను ఏడ్చినప్పుడు అది తిరిగి నవ్వదు కనుక!!

- చార్లీ చాప్లిన్




చుక్కలు కలపండి



బొమ్మ గీయండి





నోరు తిరుగుతోందా?

I Have got a date at a quarter to eight, i will see you at the gate, so don't be late.



పొడుపు కథ

దాస్తే పిడికిలిలో దాగుతుంది....
తీస్తే ఇల్లంతా జారుతుంది.

సామెత

అందరికీ శకునం చెప్పే బల్లి తాను పోయి కుడితిలో పడ్డట్టు!

అవునా?

నాలుకపై సుమారు 9వేల రుచి గ్రంథులుంటాయి.


జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్:1. school 2. temple 3. yellow 4. rainbow 5. holiday పొడుపుకథ : దీపం వెలుగు జనరల్ నాలెడ్జ్ : న్యూయార్క్, నీడను గుర్తించండి:4

జనరల్ నాలెడ్జ్

ఐక్యరాజ్యసమితి ప్రధాన కేంద్ర ఎక్కడ ఉంది?

నీడను గుర్తించండి



నో క్యాష్

- నోట్ల కష్టాలు మళ్లీ ప్రారంభం
- బ్యాంకుల్లో తగ్గుతున్న నగదు నిల్వలు
- పెద్ద మొత్తాల చెల్లింపులకు నిబంధనలు
- గత జనవరి పరిస్థితులు పునరావృతం

పాలకొల్లు/నరసాపురం, జనవరి 4 : పెద్ద నోట్ల రద్దు అనంతరం 2017 జనవరిలో నగదుకు కొరత ఏర్పడగా 2017 జూన్, జూలై నాటికి కొద్దిగా నగదు ఇబ్బందులు కొలిక్కి వచ్చాయి. అనంతర పరిణామాల్లో రూ.2 వేల నోట్ల చలామణీ తగ్గిపోయింది. గత ఏడాది డిసెంబర్ నుంచి మొదలైన నగదు కష్టాలు నూతన సంవత్సరంలో తీవ్రతరమయ్యాయి. జిల్లాలోని పలు ఏటీఎంలు నగదు లేక మూతపడుతున్నాయి. యలమంచిలి మండలం దొడ్డిపట్లలోవున్న ఏటీఎం పది నెలలుగా మూతపడి, రెండు నెలల క్రితం తెరుచుకుంది. కొద్ది రోజులుగా నగదు లేక జిల్లాలోని పలు ఏటీఎంల పరిస్థితి ఇలా తయారైంది. రూ.100, రూ.50, రూ.20, రూ.10 నోట్లతోపాటు నాణాల చెలామణీ ఇటీవల గణనీయంగా పెరిగింది. రూ.2 వేల నోట్లు, రూ.500 నోట్ల మారకం తగ్గుతోంది. బ్యాంకులలో విత్‌డ్రాలకు వెళ్ళిన ఖాతాదారులకు రూ.10 నోట్ల బండిల్స్, రూ.20 నోట్ల బండిల్స్ అధికంగా ఇస్తున్నారు. రూ.50 వేలు విత్‌డ్రా చేయడానికి వెళ్లిన ఖాతాదారులు సైతం చేతి సంచి తీసుకువెళ్ళాల్సి వస్తోంది.

కోరినంత సోమ్మును ఇవ్వడం లేదు. బ్యాంకుకు వెళ్లితే గంట పాటు నిరీక్షించాల్సి వస్తుంది. అది కూడా ఏవరైనా జమ చేస్తే ఆ మొత్తంలోంచే ఖాతాదారులకు చెల్లిస్తున్నారు. దీంతో బ్యాంకుకు వెళ్లితే నగదుకు ఎంత సమయం పడుతున్నందన్నది తెలియరావడం లేదు. దీంతో ఖాతాదారులు బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. సంక్రాంతి వేళ బ్యాంకులలో నగదు కొరత ఇబ్బంది కలిగిస్తోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకులలో



బ్యాంకు వద్ద క్యూలో ఖాతాదారులు

తగినంత నగదు నిల్వలు లేక ఖాతాల్లో సొమ్ములు ఉన్నప్పటికీ, నగదు ఉపసంహరణకు అవకాశం ఉండటం లేదని ఖాతాదారులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో నగదు ఇబ్బందులతో పౌరులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ధాన్యం అమ్మగా వచ్చిన సొమ్ము, రుణమాఫీ ద్వారా ఖాతాల్లో పడిన సొమ్ము తీసుకోవడానికి రైతులు ఇబ్బందులు పడుతున్నారు ఒక వైపు దాళ్వా సాగుకు పెట్టుబడులు తరుముకొస్తుంటే మరోవైపు బ్యాంకులలో నగదు లభ్యత లేక ఇబ్బందులు పడుతున్నారు. ఏటీఎంల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఏ సమయంలో వెళ్లిన నో క్యాష్ బోర్డులే దర్శనమిస్తుంది. ఒకవేళ నగదు పెట్టినా క్షణాల్లో ఖాళీ అయిపోతున్నాయి. దీని కోసం ప్రజలు బారులు తీరుతున్నారు. నరసాపురం పట్టణ, మండల పరిధిలో పేరుకు 20కుపైగా ఏటీఎంలు ఉన్నాయి. కానీ వీటిలో రోజుకు రెండో మూడో పనిచేస్తున్నాయి. పాలకొల్లు, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం తదితర పట్టణాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు చెస్ట్‌ల నుంచి బ్యాంకులకు నగదు రావడం లేదు. ఖాతాదారులు, వ్యాపారులు కట్టే సొమ్మును మాత్రమే చెల్లిస్తున్నారు. దీనివల్ల నగదు చెల్లింపులో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని బ్యాంకు అధికారులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం నెల మొదటి వారం కావడంతో ఇటు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు జీతాల కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు.

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై

ఫిక్స్‌డ్ డిపాజిట్లుపై ఖాతాదారులకు మక్కువ తగ్గుతున్నది. సకాలంలో డిపాజిట్ ఉపసంహరించుకోవడానికి ఇబ్బందులు ఎదురుకావడంతో ఆందోళన చెందుతున్నారు. ఇటీవల వచ్చిన పుకార్లతో ఫిక్స్‌డ్ డిపాజిట్లు వేయాలంటే ఖాతాదారులు హడలిపోతున్నారు. పెద్ద నోట్ల రద్దు చేసి 14 నెలలు గడిచినప్పటికీ నగదు కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. ఈ కష్టాలు ఇలానే కొనసాగితే ఆర్థిక స్థితి గాడి తప్పుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే భవన నిర్మాణ రంగం, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ తదితర వ్యాపారాలపై నోట్ల రద్దు ప్రభావం త్రీవంగా కనిపిస్తుంటే.. జీఎస్టీ వ్యాపార వర్గాలను కుదేలు చేసింది. మెరుగైన ఆర్థిక సంస్కరణలు చేపట్టకుంటే దేశీయంగా వృద్ధి రేటు పదేళ్ల వెనక్కు వెళుతుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చిల్లర నోట్ల చెలామణి



కొందరు పెద్దనోట్లను సొంత లాకర్లలో దాచుకోవడంతో నగదు కొరత అధికంగా మారింది. బ్యాంకుల్లో నగదు తీసుకునే సమయంలో పెద్దనోట్లు లభ్యం కావడం లేదంటూ చిల్లర నోట్లు ఇస్తున్నారు.

- పెద్దిభొట్ల లక్ష్మీనారాయణ, ఆడిటర్, పాలకొల్లు

కనిపించని పెద్దనోట్లు



మెడికల్ వస్తువులు కొనుగోలు చేసేందుకు దుకాణదారులు అన్నీ రూ.100ల లోపు నోట్లు ఇస్తున్నారు. రూ.2 వేలు, రూ.500 నోట్ల మారకం తగ్గింది. బ్యాంకుల్లో జమకు ఎక్కువ సమయం పడుతుంది.

- ఎస్.బాలకృష్ణ, సర్జికల్ షాపు, పాలకొల్లు

చిల్లర నోట్లే చెలామణి



ప్రస్తుతం రూ.2 వేలు, రూ.500 నోట్లు ఎవరూ తేవడం లేదు. మార్కెట్‌లో రూ.10 నుంచి రూ.100 వరకు మాత్రమే చెలామణీ లో కనిపిస్తున్నాయి. బ్యాంకు ల్లో చిల్లర నోట్లు మాత్రమే ఇస్తున్నారు.

- తుంపూడి రమేష్, ఫ్యాన్సీ హోల్‌సేల్, పాలకొల్లు

పాత రోజులు కనిపిస్తున్నాయి



బ్యాంకుల్లో అడిగినంత నగదు ఇవ్వడం లేదు. ఇక ఏటీఎంలు ఎప్పుడు పని చేస్తాయో తెలియని పరిస్థితి. ఈ కారణంగా అత్యవసర సమయాల్లో డబ్బు కోసం ఇబ్బందులు తప్పడం లేదు.

- మోసుగంటి శేఖర్‌బాబు, నరసాపురం

ఏటీఎంలు అలంకరణప్రాయం



పేరుకు పట్టణంలో 15కుపైగా ఏటీఎంలు ఉన్నాయి. ఇవి ఎప్పుడు పని చేయవు. శెలవు రోజు వాటికి హాలిడేనే. బ్యాంకుకు వెళ్లితే గంట రెండు గంటల పాటు నిరీక్షణ తప్పడం లేదు.

- అంజిబాబు, ఉపాధ్యాయులు, నరసాపురం

మలి విడతకు సన్నద్ధం

- జిల్లాలో 22,222 ఇళ్లు
- జిప్లస్3లోనే ఎన్టీఆర్ నగర్‌ల నిర్మాణం
- అంచనాలు రూపొందించిన ఏపీ టిడ్కో
- 60 శాతానికే భూమి లభ్యత
- మిగిలిన 40శాతానికి భూసేకరణ తప్పనిసరి

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి) పట్టణాల పరిధిలో ప్రభుత్వం నిర్మిస్తున్న ఎన్టీఆర్ నగర్‌లకు లబ్ధిదారులనుంచి స్పందన అధికంగా ఉంటోంది. జిల్లాలో ప్రస్తుతం మూడు పురపాలక సంఘాల్లో నిర్మిస్తున్న ఎన్టీఆర్ నగర్‌లలో స్పందన చూసి మిగిలిన పట్టణాలకు విస్తరిస్తున్నారు. మలివిడత అర్బన్ హౌసింగ్ స్కీమ్ అమలుకు సన్నాహాలు చేశారు. అందుకు సంబంధించిన అంచనాలు పూర్తయ్యాయి. ఏలూరు నగర పాలక సంస్థతోపాటు, తణుకు, నర్సాపురం, నిడదవోలు, కొవ్వూరు, జంగారెడ్డిగూడెం పట్టణాల్లో మలి విడత ఎన్టీఆర్ నగర్‌లను నిర్మించనున్నారు. అందుకు సంబంధించి ప్రభుత్వం 22,222 ఇళ్లు కేటాయించింది. ప్రస్తుతం భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం పురపాలక సంఘాల్లో నిర్మిస్తున్న మాదిరిగానే రెండో విడతలోనూ జీప్లస్ త్రీ విధానాన్నే అమలు చేస్తున్నారు.

ప్రతిపాదనల్లో మార్పులు

వాస్తవానికి మలివిడతలో భూమి లభ్యత



తక్కువగా ఉండడంతో జీ ప్లస్7 పద్ధతిలో ఎన్టీఆర్ నగర్‌లను నిర్మించాలని నిర్ణయించారు. ఆ మేరకు ఏలూరు నగరపాలక సంస్థతోపాటు, మిగిలిన 5 పట్టణాల్లోనూ అంచనాలు రూపొందించారు. ప్రభుత్వానికి నివేదించారు. దీనివల్ల లబ్ధిదారులపై ఆర్థిక భారం ఎక్కువగా ఉంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం వెనుకడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు జీప్లస్ త్రీ విధానాన్ని కొనసాగించాలని ఏపీ టిడ్కో క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు కొత్త అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. మలి విడతలో జిల్లాకు కేటాయించిన 22,222 ఇళ్లకు ఆశించిన స్థాయిలో భూమి లభ్యత లేదు. ప్రస్తుతం ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమి 60 శాతం ఇళ్లకే మాత్రమే సరిపోనుందని అధికారులు అంచనా వేశారు. ఏలూరు నగరపాలక సంస్థతో పాటు, నరసాపురం, తణుకు, నిడదవోలు, కొవ్వూరు,. జంగారెడ్డిగూడెం పట్టణాల్లో 91 ఎకరాల భూమి అందుబాటులో ఉంది. తొలివిడతలో భీమవరం, పాలకొల్లు, తాడేపల్లిగూడెం పట్టణాల్లో 200 ఎకరాలు భూమి అందుబాటులో ఉండడంతో 21 వేల ఇళ్ల నిర్మాణానికి అవకాశం ఏర్పడింది. అదే మలివిడత విషయానికి వచ్చేసరికి అందుబాటులో ఉన్న భూమి సగానికి పడిపోవడంతో 60 శాతం మేర నిర్మించాలని నిర్ణయించారు. మిగిలిన 40 శాతం ఇళ్లను భూమిని సేకరించిన తర్వాత నిర్మాణం ప్రారంభిస్తారు. ప్రస్తుతం రెండో విడతలో నిర్మించే జీప్లస్ త్రీ ఇళ్లకు సంబంధించి అంచనాలు సిద్ధం కావడంతో ఈ ఏడాదిలోనే లబ్ధిదారుల ఎంపికతోపాటు, ఇళ్ల నిర్మాణం ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. తొలి విడతలో నిర్మిస్తున్న ఎన్టీఆర్ నగర్‌లో అక్టోబర్ నాటికి పూర్తి కానున్నాయి. దాంతో మలి విడతకు ప్రతిపాదనలు సిద్ధం చేసుకుంటున్నారు. ఎప్పటిలాగా ఎన్టీఆర్ నగర్‌లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో రూ.1.50లక్షలు రాయితీ అందించనున్నాయి. మౌలిక వసతుల కల్పన భారాన్ని పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది.

పట్టణాల వారీగా కేటాయింపులు ఇలా..

పట్టణం	ఇళ్ళు	అందుబాటులో ఉన్నభూమి
ఏలూరు	11,816	50 ఎకరాలు
తణుకు	2,920	10 ఎకరాలు
జంగారెడ్డిగూడెం	2,107	6 ఎకరాలు
కొవ్వూరు	1,904	7ఎకరాలు
నరసాపురం	1,720	11 ఎకరాలు
నిడదవోలు	1,755	7.5ఎకరాలు

వివాహ రిజిస్ట్రేషన్‌కు సరికొత్త యాప్

- పశ్చిమ నుంచే అమలు
- నేటి నుంచే యాప్ ద్వారా వివాహ రిజిస్ట్రేషన్లు

ఏలూరు సిటీ, జనవరి 4: వివాహ రిజిస్ట్రేషన్‌కు సంబంధించి సరికొత్త యాప్ రూపొందించారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు వెళ్ళనవసరం లేకుండా పంచాయతీ వద్ద ప్రత్యేక యాప్‌లో వివాహ రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పించారు. దేశంలో తొలిసారిగా జిల్లాలో అమలు చేయనున్నారు.

పీఆర్ఐఎస్ యాప్ :

పంచాయతీ కార్యాలయానికి వెళ్ళి పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె, ఇరు కుటుంబాలకు చెందిన ఇద్దరు సాక్షులు బయోమెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రలు వేసి యాప్‌లో వివరాలు పొందుపరిస్తే వివాహ రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది. శుభలేఖ, టెలిఫోన్‌నెంబరు, ఇతర వివరాలు అందిస్తే సరిపోతుంది. వివాహ రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్‌ను ఎక్కడినుంచైనా పొందే అవకాశం ఉంది. పిఆర్ఐఎస్ వెబ్‌సైట్‌లో మొబైల్ నెంబరును ఫీడ్‌చేస్తే సర్టిఫికెట్ డౌన్‌లోడ్ అవుతుంది. సాంకేతిక పరిజ్ఞానం తెలిసినవారు పంచాయతీ కార్యాలయాల్లోని మీసేవా కేంద్రాల ద్వారా గాని, నెట్‌కేఫ్‌లు ద్వారాగాని పొందవచ్చు.

వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ డిజిటల్ సంతకంతో కూడిన ధ్రువీకరణ పత్రంగా పేర్కొనవచ్చు. సర్టిఫికెట్ కుడిపైభాగంలో పీఆర్‌కోడ్ ఉంటుంది.



దీనివల్ల ఈ సర్టిఫికెట్‌కు ఎటువంటి డూప్లికేట్ తయారు చేయడానికి అవకాశం ఉండదు. పంచాయతీ కార్యాలయానికి వెళ్లి వివాహ రిజిస్ట్రేషన్ చేయించుకునేవారు రూ.200 రిజిస్ట్రేషన్ రుసుం చెల్లించాలి. గ్రామ కార్యదర్శి పెళ్ళిమండపానికి స్వయంగా వెళ్ళి వివాహ రిజిస్ట్రేషన్ చేస్తే రుసుం రూ.500 చెల్లించాలి.

ఎన్‌టిఆర్ పెండ్లి కానుకకుఉపయోగం

రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌టిఆర్ పెండ్లి కానుక పథకానికి వివాహ ధ్రువీకరణపత్రం ఎంతో ఉపయోగపడుతుంది. ఎటువంటి ఇబ్బంది లేకుండా వివాహ రిజిస్ట్రేషన్ చేయించుకుని సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని తక్కువ సమయంలో అందజేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

నేటి నుంచే వివాహ రిజిస్ట్రేషన్

రాష్ట్రంలోనే తొలిసారిగా జిల్లాలో ప్రవేశపెట్టిన వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌కు సంబంధించిన యాప్ ద్వారా శుక్రవారం నుంచే సర్టిఫికెట్ పొందవచ్చు. పంచాయతీ కార్యాలయాల్లో వివాహ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. రాబోయే రోజుల్లో అత్యధికస్థాయిలో వివాహ రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశాలు ఉన్నాయి.

- సీహెచ్ చిన్నారావు, డీఎల్‌పీవో, ఏలూరు



సింపోజియంలో మాట్లాడుతున్న హెచ్‌ఏఎల్ చీఫ్ మేనేజర్ దున్న శ్రీనివాసరావు

'హెచ్‌ఏఎల్ నుంచి ఆధునిక టెక్నాలజీ హెలీకాప్టర్'

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 4 : పౌరసేవల కోసం బెంగళూరులోని హిందుస్థాన్ ఎరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఏఎల్) అడ్వాన్స్‌డ్ లైట్ హెలీకాప్టర్స్‌ను త్వరలో రూపొందించనుందని హెచ్‌ఎఏల్ చీఫ్ మేనేజర్ డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఎస్‌ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఈసీఈ) ఆధ్వర్యంలో రెండ్రోజుల పాటు జరిగే ట్రాన్స్ 2కే 18 జాతీయ స్థాయి విద్యార్థి సింపోజియంను ఆయన గురువారం ప్రారంభించారు.ఈసీఈ హెడ్ పి.వి.రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ రక్షణ అవసరాల నిమిత్తం హెచ్‌ఏఎల్ రూపొందిస్తున్న హెలీకాప్టర్లు సైనిక అవసరాలు తీరుస్తున్నాయన్నారు. వీటితో పాటు అధునాతనమైన లైట్ యుటిలిటీ హెలీకాప్టర్స్‌ను హెచ్‌ఏఎల్ అందించనుందన్నారు. ఇది అత్యవసర సమయాల్లో రక్షణ శాఖకు బాగా ఉపయోగపడుతుందన్నారు. అబ్దుల్ కలాం వంటి శాస్త్రవేత్తలను యువ ఇంజనీర్లు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తలు ఆదర్శం కావాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.పార్థసారథి వర్మ మాట్లాడుతూ విద్యార్థి కళాశాల స్థాయిలోనే ఉపాధి కోర్సుల్లో శిక్షణ తీసుకోవాలన్నారు. కళాశాల డైరెక్టర్ సాగి విఠల్ రంగరాజు ట్రాన్స్ 2కె 18జాతీయ స్థాయి సింపోజియం విధివిధానాల వివరణ సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డి.వి.ఆర్.మోహన్, జి.వి.పద్మారావు, రాజశేఖర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శశి ఇంజనీరింగ్ కళాశాలకు స్వయంప్రతిపత్తి

బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి)

తాడేపల్లిగూడెం శశి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజనీరింగ్ కళాశాల స్వయం ప్రతిపత్తి(అటానమస్ స్టేటస్) సాధించింది. వాస్తవానికి ఆరేళ్ల కాలానికి అటానమస్ స్టేటస్ మంజూరు చేస్తారు.. దానిని అధిగమించి శశి ఇంజనీరింగ్ కళాశాల పదేళ్లపాటు అటానమస్ పొందింది. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. సుదీర్ఘ కాలంగా శశి ఇంజనీరింగ్ కళాశాల చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయి. ప్రస్తుతం కాకినాడ జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయానికి అనుబంధంగా శశి ఇంజనీరింగ్ కళాశాల కొనసాగుతోంది.అటానమస్‌తో నేరుగా యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా కళాశాల నిర్వహణకు శశి అర్హత సాధించింది. జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో 75శాతం వరకు అమలు చేయనుంది. మిగిలిన 25శాతం పాఠ్యాంశాలను సొంతంగానే సమకూర్చుకునే అర్హత లభించింది. ప్రశ్నాపత్రాల తయారీతోపాటు, పరీక్షల నిర్వహణ, ఫలితాలు విడుదల అంతా సొంతంగానే నిర్వహించుకునేందుకు అవకాశం ఏర్పడింది. ఇంజనీరింగ్‌లో అటానమస్ పొందిన కళాశాలలు అరుదుగా ఉంటాయి. అటానమస్ తర్వాత డీమ్డ్ విశ్వవిద్యాలయాల స్థాయికి విద్యా సంస్థలు చేరుకుంటాయి. ప్రస్తుతం శశి ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ పొందడంతో యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి ప్రభుత్వ స్థాయిలోనూ అదనపు నిధులు పొందేందుకు అవకాశం ఉంది. ఆ దిశగా ప్రయత్నాలు చేస్తామని శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాల కృష్ణ విలేకరులకు తెలిపారు. సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు, విద్యార్థులు, సమాజ అవసరాలు తీర్చే ప్రాజెక్టులు పొందేందుకు అటానమస్ దోహదపడుతుందన్నారు. ఇప్పటికే రూ.3కోట్ల విలువైన ప్రాజెక్టను డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ ప్రాజెక్ట్ ద్వారా శశి ఇంజనీరింగ్ కళాశాలకు మంజూరైందని, అది ప్రయోగాత్మకంగా అమలు జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల్లో వర్క్ కల్చర్ పెరగంతో పాటు, అభ్యాసన పూర్వక విజ్ఞానం పెంపొందుతోందని తెలిపారు. అటానమస్ సాధించడంలో కృషి చేసిన అధ్యాపకులకు, సిబ్బందికి, సహకరించిన విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శశి ఇంజనీరింగ్ కళాశాల వైస్‌చైర్మన్ మేక నరేంద్ర కృష్ణ అటానమస్‌తో కళాశాలకు ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థుల్లో సాంకేతిక విజ్ఞానాన్ని మెరుగుపరచుకోవడంతో పాటు, పరిశ్రమలతో సంబంధాలను మరింతంగా పెంపొందించడానికి అటానమస్ వల్ల సాధ్యపడుతుందన్నారు. విద్యార్థుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యా విధానాన్ని పెంపొందించడానికి దోహడపడుతుందని వివరించారు. అటానమస్ సాధనతో తమపై మరింత బాధ్యత పెరిగిందని ప్రిన్సిపాల్ కె.భానుప్రకాష్ తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అవకాశం ఏర్పడిందని చెప్పారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ శేషుబాబు పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాల కృష్ణ

చింతలపూడి
నియోజకవర్గం

చింతలపూడి - కామవరపుకోట - లింగపాలెం

నేడు ఎమ్మెల్యే రాక

చింతలపూడి, జనవరి 4 : ఎమ్మెల్యే పీతల సుజాత శుక్రవారం మండలంలోని రేచర్ల గ్రామంలో నిర్వహించే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో పాల్గొంటారని టీడీపీ పట్టణ అధ్యక్షుడు బందెల ఆశీర్వాదం తెలిపారు. ప్రజలు తమ సమస్యలను తెలియజేయాలని, మండలంలో పలు శాఖల అధికారులు హాజరవుతారని తెలిపారు.

'పామాయిల్‌కు ధర ప్రకటించాలి'

చింతలపూడి, జనవరి 4 : ప్రభుత్వం పామాయిల్ పండ్ల గెలల ధర వెల్లడిలో జాప్యం చేస్తోందని, ఫలితంగా ఆంధ్ర ప్రాంత రైతులకు నష్టం వాటిల్లుతోందని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఎం.వసంత రావు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నవంబరు, డిసెం బరు నెలల్లో ప్రకటించాల్సిన పామాయిల్ పండ్ల ధరలను ఇప్పటికీ ప్రకటించలేద న్నారు. అక్టోబరు రైతులకు నెలలో టన్ను 8 వేల 222 రూపాయలు చెల్లించారని, పక్కనే ఉన్న తెలంగాణ రాష్ట్రంలో పామాయిల్ రైతులకు నవంబరు నెలలో 8 వేల 700 ధర నిర్ణయించారని, డిసెంబరు నెలలో 9 వేల 58 రూపాయలు చెల్లించారని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ పామాయిల్ ధర అక్టోబరులో 59 డాలర్లు, నవం బరు 64 డాలర్లు , డిసెంబరులో 67 డాలర్లు పెరు గుతూ వచ్చిందని, అయినప్పటికీ మన రాష్ట్రంలో రైతులకు న్యాయం జరగడం లేదన్నారు. ధర నిర్ధారణలో కమిటీలు ఉన్న ప్పటికీ ఎందుకని జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ధర పెరు గుతున్న సందర్భాల్లో సకాలంలో ధర వెల్లడించకుండా జాప్యం చేయడం వలనే నష్టం వస్తోందన్నారు. దిగుబడి బాగా వచ్చే సమ యాల్లో ధరలు తగ్గిపోతున్నాయని, అప్పుడు మాత్రం కమిటీ చురు కుగా పనిచేస్తోందన్నారు. ధర నిర్ధార ణలో జాప్యం వలన కంపె నీలకు లాభం వస్తోందని, రైతులకు నష్టపోతున్నారన్నారు.



గ్రామాలలో గంగిరెద్దుల ప్రదర్శన(ఫైల్)

తగ్గిన సంక్రాంతి సందడి

కామవరపుకోట, జనవరి 1 : తెలుగు సంస్కృతి, సంప్రదా యాలలో సంక్రాంతి పెద్ద పండుగగా పిలుస్తుంటారు. పల్లెలలో పం టలు చేతికొచ్చి గ్రామస్తులు ఆధ్యాత్మికంగా, ఆనందంగా జరుపుకునే పెద్ద పండగ సంక్రాంతి. గతంలో సంక్రాంతి పండగ నెలపట్టిన నాటి నుంచి గ్రామాలు సందడిగా ఉండేవి. తెల్లవారుజామున భగవన్నామ సంకీర్తనలతో హరిదాసులు, సన్నాయి వాయిద్యాలతో గంగిరెద్దులను ఆడించేవారు, గంట మోగిస్తూ ఇంటింటికి తిరిగే జంగమ దేవరలు ఉండేవారు. ఇదంతా గత వైభవంగా మిగిలాయి. వీరి జాడ నేడు అంతంత మాత్రంగా మారింది. తంబుర మీటుతూ అక్షయపాత్ర తలపై ఉంచుకుని పూల దండలు, నుదిటి నామాలు ధరించి శ్రావ్యంగా సంకీర్తనలు పాడుతూ గ్రామాలలో తిరుగాడే హరిదాసుల జాడ కనుమరుగైంది. ఇక ధనుర్మాసం వచ్చిందంటే వాకిట కల్లాపి చల్లి ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి జానపదాలు పాడే సంస్కృతి నేడు కనిపించకుండా పోయింది. గ్రామాలలోనూ నగర సంస్కృతి విస్తరిస్తుంది. అపార్టుమెంట్లు వెలుస్తున్నాయి. సంక్రాంతి శోభ నానాటికి తగ్గుతుందని పాతతరం పెద్దలు వాపోతున్నారు. రానురాను ధనుర్మాస వేడుకలు కనుమరుగవుతున్నాయంటున్నారు. ఇక ఆ పండగ మూడు రోజులు మాత్రం కొత్త అల్లుళ్ళు రావడం, సెలవలకు వచ్చే విద్యార్థులతో తెలుగువారి లోగిళ్ళల్లో కాస్త సందడి నెలకొంటుంది. ఇక ఆ మూడు రోజులు కోడి పందాలు యథేచ్ఛగా జరగడం పరిపాటైంది. ఏది ఏమైనా కళ తగ్గుతున్న సంక్రాంతి వైభవాన్ని పునఃప్రతిష్ఠించుకునే ఆవశ్యకత ఉందని నాటి తరం పెద్దలు తెలియజేస్తున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు పితృ వియోగం

చింతలపూడి, జనవరి 4 : మాజీ ఎమ్మెల్యే మద్దాల రాజేశ్ తండ్రి మద్దాల ఏలియ్య (83) గురువారం చింతలపూడిలో మరణిం చారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మండలంలోని నాయకులు ఆయన మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

అటూ...ఇటూ..

'బహిరంగ మల విసర్జన విడనాడాలి'

నల్లజర్ల : బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దా లనే లక్ష్యంతో మండల అధికారులు,గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజ లకు మరింత అవగాహన కల్పించేందుకు చెంబుకు శవ యాత్ర నిర్వహించారు.

ప్రమాదకరంగా రావి చెట్టు

- చెట్టుకు మొదట్లో పడిన తొర్ర
- ఎప్పుడు కూలుతుందో తెలియదు
- ఆందోళనలో గ్రామస్థులు

లింగపాలెం జనవరి, 4 : అదో పెద్ద వృక్షం, కూలేందుకు సిద్ధంగా ఉంది, ఏ క్షణంలో ఏం జరుగుతుం దోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. చెట్టు పరిస్థితిపై గ్రామ పం చాయతీ వారికి, ఆర్అండ్‌బీ శాఖకు తెలియ జేసినా ఎవ్వరూ పట్టించుకోలేదని స్థానికులు వాపోతున్నారు. లింగపాలెం మండలం బోగోలు గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే పెద్ద రావిచెట్టు ఉంది. ఆ చెట్టు మొదలుకు తొర్రపడి ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. చెట్టు నివాసిత ప్రాం తంలో ఉండడం, దాని సమీపంలో విద్యుత్ తీగలు ఉండడం, రహదారి నిత్యం రద్దీగా ఉండడం వలన చెట్టు కూలితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ఇప్పటికైనా ఆర్ అండ్‌బీ శాఖాధికారులు తగు చర్యలు తీసుకోవా లని గ్రామస్థులు కోరుతున్నారు.



కూలేందుకు సిద్ధంగా ఉన్న రావి చెట్టు

చింతలపూడి

నియోజకవర్గం

చింతలపూడి - కామవరపుకోట - లింగపాలెం

తాటికిల్లు దగ్ధం

కొత్తపల్లి(లింగపాలెం) జనవరి, 4 : మండలంలో కొత్తపల్లి గ్రామంలో గురువారం ఉదయం ప్రమాదవశాత్తు తాటాకిల్లు దగ్ధమయింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కొత్తపల్లి గ్రామానికి చెందిన పి. కొండయ్య పనులు నిమిత్తం బయటకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు ఇంటికి నిప్పంటుకుని పూర్తిగా దగ్ధమయింది. స్థానికులు గమనించి మంటలను అదుపుదల చేశారు. కొండయ్య కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడింది.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు
చింతపూడి : 98856 65001
కామవరపుకోట : 98662 37516
లింగపాలెం : 94413 89314

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 20327

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 2203, 90006 77496

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే సుజాత
- వాడవాడలా జన్మభూమి సభలు

లింగపాలెం, జనవరి 4 : రాష్ట్రంలో అవినీతికి ఆస్కారం లేని పారదర్శకమైన పాలన అందిస్తూ, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిచాలనే ధ్యేయంతో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. ధర్మాజీగూడెంలో నిర్వహించిన జన్మభూమి గ్రామసభకు ఎమ్మెల్యే సుజాత ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని, రాష్ట్రం విడిపోయి ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రాష్ట్రం కోలుకోవడం కష్టమని అందరూ భావిస్తున్న సమయంలో పాలనను ఒక సవాల్‌గా తీసుకుని రాష్ట్రాభివృద్ధికి ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు బాటలు వేశారన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.ప్రతీ పల్లెలో ఉండే సమస్యలను తెలుసుకుని, కంప్యూటర్‌లో ఆన్‌లైన్ చేసి ఖచ్చితంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం పటిష్ఠమైన చర్యలు తీసుకుందన్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ అమలు చేసి తెలుగుదేశం ప్రజాభిమానాన్ని పొందిందన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన రహదారిపై ఆత్మగౌరవ దీక్షా ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, డ్వామా పీడీ గణేష్ కుమార్, జడ్పీటీసీ గుత్తా సాయిసత్యవరప్రసాదు(పెదబాబు), ఎంపీపీ మోరంపూడి మల్లికార్జునరావు, తహసీల్దార్ బి. సోమశేఖర్, ఎంపీడీవో కృష్ణకుమారి పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీతల సుజాత.

గ్రామాల అభివృద్ధికి జన్మభూమి

కామవరపుకోట, జనవరి 4 : గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు అన్నారు. గురువారం సాగిపాడులో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాలలో సమస్యలు గుర్తించడానికి, సాధికార మిత్రలను ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రజల వద్దకు ప్రభుత్వం పంపిస్తోందన్నారు. అర్హులైన వారికి పథకాలు అందేలా వారు వివరాలు నమోదు చేసి ప్రభుత్వానికి తెలియజేస్తారన్నారు. గత జన్మభూమిలో అందిన సమస్యలను దాదాపుగా పరిష్కరించామని, ప్రస్తుతం జన్మభూమి కార్యక్రమాలలో ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తోందన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన పెన్షన్లతోపాటు సంక్రాంతి కానుకల పంపిణీ ప్రారంభించారు. గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోగు నాగరాజు, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ డి.ఎ.నరసింహరాజు, పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

కళ్ళచెరువులో జన్మభూమి

సమస్యలు తెలుసుకోవడం, వాటిని పరిశీలించడం, పరిష్కరించడం లక్ష్యంగా ప్రభుత్వం జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తోందని ఎంపీపీ ఎం.సుబ్బలక్ష్మి అన్నారు. గురువారం కళ్ళచెరువులో నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. పలు ప్రభుత్వ శాఖల అధికారులు ప్రభుత్వ పథకాలను ప్రజలు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మేకల మహాలక్ష్మి, టీడీపీ నాయకులు ఎం.నాగేశ్వరరావు, ఎంపీడీవో జి.ఆర్.మనోజ్, పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వైసీపీ నాయకులు

ప్రజా సమస్యలపై పోరాటం చేద్దాం

- వైసీపీ ప్రధాన కార్యదర్శి మురళి

కామవరపుకోట, జనవరి 4 : ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీని బలోపేతం చేద్దామని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఘంటా మురళీరామకృష్ణ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఏలూరు వైసీపీ ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ కోటగిరి శ్రీధర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికార పార్టీ చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన ఉండడం లేదని, పథకాలు అట్టడుగు పేదలకు అందడం లేదని విమర్శించారు. నాలుగు సంవత్సరాల టీడీపీ పాలనలో ప్రజలకు ఏమాత్రం మేలు జరగలేదని, ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని మురళీ అన్నారు. మహానేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి పాలనలో చింతలపూడి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నిలిచిన వాస్తవాన్ని అందరూ గుర్తించాలన్నారు. కామవరపుకోట మండల పరివాహక గ్రామాలకు ఎర్రకాల్వ ఎత్తిపోతల పథకం ద్వారా వ్యవసాయాభివృద్ధికి వైఎస్ హయాంలో నిర్మాణాలు జరిగాయన్నారు. కార్యక్రమంలో ఘంటా సత్యంబాబు, కొయ్యే మోషేన్‌రాజు, తూతా లక్ష్మణరావు, కంఠమనేని అంజిమూర్తి, మిడతా రమేష్‌బాబు, ఆకుల అప్పారావు పాల్గొన్నారు.

'బహిరంగ మల విసర్జన విడనాడాలి'

చింతలపూడి, జనవరి 4 : జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా చింతలపూడిలో విద్యార్థులు, ఉద్యోగులు స్వచ్ఛాంధ్రప్రదేశ్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సర్పంచ్ మారిశెట్టి జగదీశ్వరరావు మాట్లాడుతూ బహిరంగ మల, మూత్ర విసర్జన విడనాడాలని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, అందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు. ఇంటింటికి ప్రభుత్వం మరుగుదొడ్లు మంజూరు చేస్తోందని, నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఎంఎల్‌వో శామ్యూల్ మాట్లాడుతూ 90 శాతం రోగాలు కలుషితమైన నీరు, కల్తీ ఆహారం వలన వస్తున్నాయని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు.

దెందులూరు
నియోజకవర్గం
దెందులూరు - పెదపాడు - పెదవేగి

కోడి పందాలు, జూదంతో జీవితాలు నాశనం చేసుకోవద్దు..

పెదపాడు, జనవరి 4 : సంప్రదాయాల పేరుతో కోడిపందాలు, పేకాటలు ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏలూరు రూరల్ సీఐ కె.వెంకటేశ్వరరావు కోరారు. పేకాటలు, కోడిపందాలను ఆడటం వల్ల కలిగే నష్టాలు, కుటుంబసభ్యులకు ఎదురయ్యే ఇబ్బందులు తెలియజేసేందుకు పెదపాడులో అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రెవెన్యూ, పోలీసు శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏలూరు రూరల్ సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోడిపందాలు, పేకాటలపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

సంక్షిప్తంగా

ఉచిత వైద్యశిబిరం

కొత్తూరు (పెదపాడు), జనవరి 4 : పెదపాడు మండలం కొత్తూరు గ్రామం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉచిత గురువారం వైద్యశిబిరం జరిగింది. విజయవాడకు చెందిన కామినేని హాస్పిటల్ వైద్యనిపుణుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈశిబిరాన్ని ట్రాఫిక్ డీఎస్పీ పి. భాస్కరరావు ప్రారంభించారు. కార్డియాలజిస్ట్ డాక్టరు ఎం.ఎస్. ఎన్.పవన్‌కుమార్, వైద్యబృందం సభ్యులు బయోతిసోమీటర్ పరీక్ష, షుగర్ పరీక్ష, గుండె పరీక్ష, ఈసీజీ, ఎకో వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు గ్రామ సర్పంచ్ ముదుగురు సూర్యనారాయణ, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు, గ్రామస్థులు కలిసి పాఠశాల ఆవరణ, గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



కొఠారు అబ్బయ్యచౌదరి

వైసీపీ బలోపేతానికి కృషి

దెందులూరు, జనవరి 04 : నియోజకవర్గంలో వైసీపీని విజయపథంలో నడిపించేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తానని, నూతనంగా దెందులూరు నియోజకవర్గ పార్టీ కన్వీనర్‌గా ఎంపికైన కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. గురువారం అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని, నియోజకవర్గంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలకు తన తండ్రి వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి కొఠారు రామచంద్రరావుతో కలిసి పూర్తిస్థాయిలో పనిచేస్తానని అన్నారు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి- మా ఊరు

పెదవేగి, జనవరి 4 : గ్రామాల్లో మిగిలి ఉన్న సమస్యలను గుర్తించి సత్వరమే పరిష్కరించడానికి జన్మభూమి- మా ఊరు కార్యక్రమం దోహదపడుతుందని కొప్పులవారిగూడెం సర్పంచ్ ముసునూరి అరుణప్రసాద్ అన్నారు. ముందస్తు జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలంలో పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. కొప్పులవారిగూడెంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో టెలివిజన్ ద్వారా జన్మభూమి - మా ఊరు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పెదవేగి, లక్ష్మీపురం, గార్లమడుగు సర్పంచులు మాతంగి కోటేశ్వరరావు, మేకా రంగారావు, కొల్లి లక్ష్మీకాంతం, కార్యదర్శి జగదీష్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

ప్రాధాన్యక్రమంలో సమస్యల పరిష్కారం

జన్మభూమి- మా ఊరులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



పోతునూరు జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

దెందులూరు, జనవరి 04 : గత జన్మభూమిలో వచ్చిన వినతులతోపాటు ప్రాధాన్యక్రమంలో అన్ని సమస్యల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. గురువారం పోతునూరు గ్రామంలో సహకారసంఘం బ్యాంకు అధ్యక్షుడు ధూళిపాల నాగేంద్రవరప్రసాద్, సర్పంచ్ జక్కుల దాసు, ఎంపీటీసీ ధన్యకుమార్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ సక్కుకుమారి, ఏఎంసీ చైర్మన్ సురేంద్రనాథ్‌చౌదరితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోతునూరు గ్రామాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. గ్రామానికి చెందిన రైతు సంఘం నేత గండి రాజాకు సహకార సంఘం అధ్యక్షుడు వరప్రసాద్ ఆధ్వర్యంలో రాయితీపై ట్రాక్టర్‌ను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే చింతమనేని స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ దోసపాడు గ్రామసభకు వచ్చారు. సర్పంచ్ అభిగ్నిగో, ఎంపీటీసీ సుధాకర్ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన రేషన్‌కార్డులు, పెన్షన్లను అందజేశారు. కొవ్వలిలో ఎంపీపీ సుశీల, సర్పంచ్ రత్నాంజలి ఆధ్వర్యంలో మొటపర్తిభవన్‌లో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా కొవ్వలి గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో వందమంది నిరుపేదలకు ప్రతీనెల ఐదుకేజీల చొప్పున చింతమనేని కానుక పేరుతో కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పేదలకు బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నీటిసంఘం అధ్యక్షుడు వెలమాటి అశోకచక్రధరరావు, వడ్లపట్ల పండు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కసుకుర్తి రామకృష్ణ, ఎంపీటీసీలు నిట్టా రజనీకుమారి, మాదాసు దుర్గారావు పాల్గొన్నారు. గోపన్నపాలెంలో సర్పంచ్ మాగంటి తారకదుర్గ, మండల టీడీపీ అధ్యక్షుడు మాగంటి నారాయణప్రసాద్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి నిర్వహించారు. సోమవరప్పాడులో డీఈవో రేణుకతో కలిసి ఎమ్మెల్యే ప్రభాకర్ డిజిటల్ క్లాస్‌రూమ్‌ను ప్రారంభించారు. గాలాయిగూడెంలో సర్పంచ్ రాణికిషోర్, ఎంపీటీసీ నాగమణిల ఆధ్వర్యంలో గ్రామసభ జరిగింది.

రాట్నాలమ్మ ఆలయానికి విరాళం

పెదవేగి, జనవరి 4 : పెదవేగి మండలం రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి ఏలూరు సీఆర్‌ఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఉప్పలపాటి శ్రీరామ్‌ప్రసాద్ విరాళం అందించారు. భార్య అనుపమ, కుమారుడు వరుణ్‌గోపాల్‌తో కలిసి గురువారం ఉదయం శ్రీరాట్నాలమ్మవారిని దర్శించుకున్న శ్రీరామ్‌ప్రసాద్ ఆలయ నిర్మాణానికి రూ.25,116 విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ రాయల విజయవెంకట భాస్కరరావు, ఈవో ఎం.అరుణ్‌కుమార్‌లకు అందించారు. ఈ సందర్భంగా విరాళం ఇచ్చిన దాత కుటుంబసభ్యులను వారు అభినందించారు.



విరాళం అందిస్తున్న సీఆర్‌ఆర్ కళాశాలల కరస్పాండెంట్ శ్రీరామ్‌ప్రసాద్



కొవ్వలిలో ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ నిర్వహిస్తున్న నేతలు, అధికారులు, విద్యార్థులు

కొవ్వలిలో ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ...

దెందులూరు, జనవరి 4 : ప్రజల అనారోగ్యాలకు కారణం ఆరుబయట మలమూత్ర విసర్జనను చేయడమేనని, అంతా తప్పనిసరిగా మరుగుదొడ్లను వాడాలని దెందులూరు ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ ముమ్మడి సక్కుకుమారి అన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు మాగంటి నారాయణప్రసాద్, జిల్లా సమన్వయ కమిటీ సభ్యుడు ధూళిపాల నాగేంద్రవరప్రసాద్‌లతో కలిసి కొవ్వలిలో ఆత్మగౌరవదీక్షా ర్యాలీని నిర్వహించారు. మరుగుదొడ్డి వచ్చింది.. చెంబు చచ్చిందంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సింహాద్రి సత్యనారాయణ, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో శ్రీదేవి కొవ్వలి జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన అనారోగ్య కారకం

పెదవేగి, జనవరి 4 : బహిరంగ మలవిసర్జన అనారోగ్యకరం, అనాగరికమని దుగ్గిరాల సెయింట్ జోసఫ్ దంతవైద్య కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ నెల్లి జార్జి అన్నారు. బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై సెయింట్ జోసఫ్ దంతవైద్య కళాశాల విద్యార్థులు దుగ్గిరాలలో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రారంభించిన ఫాదర్ జార్జి మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జనతో పరిసరాలు అపరిశుభ్రతకు గురై, వ్యాధులు ప్రబలడానికి కారణమవుతుందని, ప్రతిఒక్కరూ ఆరోగ్య సంరక్షణకు అనువుగా మరుగుదొడ్లను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ కె.బల్తజార్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.స్లీవరాజు, హెచ్‌వోడీ డాక్టర్ నళిని, విద్యార్థులు పాల్గొన్నారు.



అప్పనవీడులో ముస్లిం మతపెద్దలతో మాట్లాడుతున్న రూరల్ సీఐ వెంకటేశ్వరరావు

ప్రార్థనామందిరాల్లో నిఘా కెమేరాలు ఏర్పాటు చేయాలి

అప్పనవీడు (పెదపాడు), జనవరి 4 : ప్రార్థనా స్థలాలు, దేవాలయాలు, మత సంబంధమైన ప్రదేశాల్లో తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, దీనివల్ల నిరంతర నిఘా సాధ్యమవుతుందని ఏలూరు రూరల్ సీఐ వెంకటేశ్వరరావు సూచించారు. ఇటీవల రాజమహేంద్రవరంలో మసీదులో మతపెద్ద హత్యకు గురైన నేపథ్యంలో పెదపాడు మండలంలోని ముఖ్యమైన ప్రార్థనా మందిరాలు, మసీదులు, దేవాలయాలను సీఐ వెంకటేశ్వరరావు గురువారం పరిశీలించారు. పెదపాడు ఎస్సై కె.రామకృష్ణతో కలిసి అప్పనవీడులో అభయాంజనేయస్వామి ఆలయం, మసీదులను పరిశీలించి అక్కడి సిబ్బందితో మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఉన్నాయోలేదో అడిగి తెలుసుకున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఏవిధమైన అవసరం వచ్చినా వెంటనే పోలీసు వారి సాయం పొందాలన్నారు.

రూ. 60 లక్షలతో గ్రామాభివృద్ధికి చర్యలు

ఏపూరు (పెదపాడు) జనవరి 4 : గ్రామంలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించి గ్రామాభివృద్ధికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు పెదపాడు మండలం ఏపూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు జాస్తి బసవరావు అన్నారు. ఏపూరు గ్రామంలో జరుగుతున్న భూగర్భ డ్రెయినేజీ, సీసీ రహదారుల నిర్మాణ పనులను సర్పంచ్ దుడ్డు నాగేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జాస్తి బసవరావు మాట్లాడుతూ ఇంటింటికీ టీడీపీ పాదయాత్రలో గ్రామానికి వచ్చిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గ్రామాభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశారన్నారు. గ్రామంలో భూగర్భ డ్రెయినేజీ నిర్మాణానికి రూ. 30 లక్షలు, బీసీ కాలనీలో సీసీ రహదారుల నిర్మాణానికి రూ.30లక్షలు మొత్తం రూ. 60 లక్షలతో గ్రామంలో అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామన్నారు. భూగర్భ డ్రెయినేజీ, సీసీ రహదారుల నిర్మాణం పూర్తయితే గ్రామస్థుల ఇబ్బందులు తొలగిపోతాయని బసవరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దొడ్డి సుబ్రహ్మణ్యం, కూరపాటి రవిప్రకాష్, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎస్ కోఆర్డినేటర్‌కు టీచర్ల ఆధ్వర్యంలో సీమంతం

పెదవేగి, జనవరి 4 : పెదవేగి మండల పరిషత్ కార్యాలయంలోని విద్యావనరుల కేంద్రంలో ఎంఐఎస్ కో ఆర్డినేటర్‌గా పనిచేస్తున్న మహాలక్ష్మికి పాఠశాల ఉపాధ్యాయులు సీమంతం చేసి, మేమూ బంధువులమేనని చాటారు. పెదవేగి మండలం కొప్పులవారిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పి.విజయ్‌చౌదరి, ఉపాధ్యాయులు నాగలక్ష్మి, లీనా తదితరులు ఎంఐఎస్ కో ఆర్డినేటర్ మహాలక్ష్మికి పసుపు, కుంకుమ, పూలు, గాజులుతోపాటు చీర, జాకెట్‌ను అందించి, ఘనంగా సీమంతం చేశారు. గ్రామసర్పంచి ముసునూరి అరుణప్రసాద్ తనవంతు సహకారాన్ని అందించారు.

గోపాలపురం నియోజకవర్గం

గోపాలపురం - దేవరపల్లి - ద్వారకా తిరుమల - నల్లజర్ల

శ్రీవారి ట్రస్టుకు రూ. 1,00,116 విరాళం

ద్వారకాతిరుమల, జనవరి 4 : హైదరాబాద్‌కు చెందిన ఎం.శరత్‌చంద్ర లక్షా 116 రూపాయలను గురువారం వెంకటేశ్వరస్వామి స్వామి అన్నదాన ట్రస్టుకు విరాళంగా అందజేశారని ఆలయ ఈవో వేండ్ర త్రినాథరావు తెలిపారు. దాతలకు స్వామివారి అంతరాలయ దర్శనం, ఉచిత అన్నదాన ప్రసాదాలను అందించారు. దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.



సంక్షిప్తంగా

నేడు గ్రామాల్లో 'జన్మభూమి'

ద్వారకాతిరుమల, జనవరి 4 : పంగిడిగూడెం, గుండుగొలనుకుంట, రాళ్ళకుంట గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మారంపల్లిలో జరగాల్సిన జన్మభూమి కార్యక్రమం 9వ తేదీన నిర్వహిస్తామని తెలిపారు.

సాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ద్వారకాతిరుమల, జనవరి 4 : ద్వారకాతిరుమల, సీహెచ్.పోతేపల్లి, దొరసానిపాడు, దేవినేనివారిగూడెం గ్రామాల్లో గల సాయిబాబా దేవాలయాల్లో గురువారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రత్యేక హారతులు ఇచ్చారు. సాయి భక్తులు అధిక సంఖ్యలో బాబాను దర్శించుకుని తరించారు.



తొళక్కం వాహనంపై స్వామి, అమ్మవార్లు

చిన వెంకన్నకు ప్రత్యేక పూజలు

ద్వారకాతిరుమల, జనవరి 4 : వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం స్వామి, అమ్మవార్లను ప్రత్యేక ఆభరణాలతో అలంకరించ చేసి తొళక్కం వాహనంపై ఆశీనులు గావింప చేసి ప్రత్యేక పూజలు చేసి హారతులు ఇచ్చారు. అనంతరం మంగళ వాయిద్యాలు, సన్నాయి మేళాలతో స్వామి, అమ్మవార్లు తొళక్కం వాహనంపై గ్రామ పురవీధుల్లో తిరుగాడారు. భక్తులు దర్శించుకుని తరించారు.

సమాచారం

నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల

నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	9.00	10.00
50 కేజీల బస్తా..		
	450	500

సినిమా గైడ్

దేవరపల్లి :	
త్రినాథ్	ఎంసీపీ
రామనాథ్	హలో
యర్నగూడెం :	
శ్రీరామ జేజేశ్వరి	ఆక్సిజన్
నల్లజర్ల :	
శ్రీనివాస	ఒక్క క్షణం
అనంతపల్లి :	
అన్నపూర్ణ	ఎంసీపీ

సంక్షేమ పథకాల అమలు ఘనత టీడీపీదే

» ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

నల్లజర్ల, జనవరి 4 : సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేసిన ఘనత టీడీపీదేనని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం చీపురుగూడెం, శింగరాజుపాలెం గ్రామాల్లో 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమాలు సర్పంచ్ చెల్లు సత్యసాయి వరలక్ష్మి, కొఠారి గాంధీ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నుంచి పెళ్లి కానుకలు అందిస్తున్నట్టు తెలిపారు. చీపురుగూడెంలో ఇళ్ల స్థలాల సమస్య ఎక్కువగా ఉందని త్వరలో మూడు ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసి సమస్య పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో రైతు, డ్వాక్రా రుణమాఫీలు, ఎన్‌టీఆర్ ఇళ్ల నిర్మాణం, ఎస్సీలకు 75 యూనిట్ల ఉచిత విద్యుత్, వెయ్యి పింఛన్, 5 కేజీల బియ్యం, ఎల్‌ఈడీ లైట్లు 50 శాతం సబ్సిడీతో రైతులకు యంత్ర పరికరాలు అందిస్తున్నట్టు తెలిపారు. అనంతరం గ్రామంలో కొత్తగా వచ్చిన రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు, చంద్రన్న బీమా పరిహారం లబ్ధిదారులకు అందించారు. తహసీల్దార్ పి.పద్మావతి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ రావూరి వెంకటరమణ, జన్మభూమి కమిటీ అధ్యక్షుడు కుసంపూడి వెంకటేశ్వరరావు (బుజ్జి), టీడీపీ మండలాధ్యక్షుడు ఏలేటి సత్యనారాయణ, జడ్పీటీసీ కొఠారి అనంతలక్ష్మి, డీటీ సత్యనారాయణరాజు, టీడీపీ గ్రామ నాయకులు తలంశెట్టి చిన్న వెంకట్రావు, జాలది భాస్కరరావు, ప్రత్తిపాటి రాంబాబు, ఉపసర్పంచ్ కొరపాటి వెంకటరత్నం, చెల్లు సుబ్రహ్మణ్యం, వీఆర్వో నాగేశ్వరరావు, కార్యదర్శి జమల్ పాల్గొన్నారు.



చీపురుగూడెంలో రేషన్ కార్డులు, సంక్రాంతి కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

గోపాలపురం మండలంలో...

గోపాలపురం, జనవరి 4 : ఐదో విడత 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమం మండలంలోని వాదాలకుంట, సంజీవపురం, సగ్గొండ గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు కొడమంచిలి విద్యాసాగర్, కోర్సం వెంకటలక్ష్మి, మల్లిపూడి రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగాయి. కార్యక్రమానికి జన్మభూమి నియోజకవర్గ ప్రత్యేక అధికారి కె.శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి పి.శ్రీనివాసరావు హాజరయ్యారు. వాదాలకుంటలో తహసీల్దార్ ఎన్.నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఎంపీపీ గద్దే అరుణకుమారి 19 రేషన్ కార్డులు, 47 పింఛన్లు, 90 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. 45 మంది నుంచి పలు ఫిర్యాదులు స్వీకరించారు. స్థానిక ఊరచెరువు ఆక్రమణలకు గురైందని తక్షణం సర్వే చేయించి ఆక్రమణ దారులను తొలగించాలని వినతిపత్రం అందజేశారు. సగ్గొండలో ఎంపీడీవో కేఆర్ఎస్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ మేణ్ని రత్నాజీరావు ఏడు రేషన్ కార్డులు అందించారు. 37 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. సంజీవపురం గ్రామంలో ఈవోపీఆర్‌డీ ఆధ్వర్యంలో ఒక రేషన్ కార్డు, 26 మందికి ఉపకార వేతనాలు అందించి, 20 మంది నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఎంపీటీసీలు కొడమంచి పాప, గురజాల దుర్గారావు, జన్మభూమి కమిటీ సభ్యులు వడ్లమూడి రమేష్, దుగ్గిరాల రాంబాబు, మేణ్ని సుధాకర్, ఎల్లిన భాస్కరరావు, పసుమర్తి రమేష్, జడ్పీటీసీ ఈలి పద్మజారాణి, పలు శాఖాధికారులు పాల్గొన్నారు.



ద్వారకాతిరుమలలోని జన్మభూమి-మా ఊరులో పాల్గొన్న నాయకులు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి

» ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్

ద్వారకాతిరుమల, జనవరి 4 : ప్రజా సమస్యలను పరిష్కరించే వేదికగా 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ అన్నారు. గురువారం ద్వారకాతిరుమల, రాజుపాలెం, కొమ్మర గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు సక్రమంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారుల జన్మభూమిలో దరఖాస్తు చేసుకోవచ్చని, త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు మొగతడకల లక్ష్మీరమణి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు మాట్లాడారు. అనంతరం ద్వారకాతిరుమల గ్రామంలో ముగ్గులు, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అవసరమైన సారె, చీరలను ఎంపీపీ వడ్లపూడి ప్రసాద్ అందజేశారు. అనంతరం నూతన పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు, సంక్రాంతి చంద్రన్న కానుకలను అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మొగతడకల శ్రీనివాసరావు, డి.వి.ఎస్.చౌదరి, సర్పంచ్‌లు మల్లిపెద్ది ధనలక్ష్మి, మానికల వెంకటలక్ష్మి, డ్వాక్రా వెంకటేష్, ఎంపీటీసీ చిలుకూరి కరుణ, ఎంపీడీవో కె.వాణి, తహసీల్దారు సుజాత, వ్యవసాయ అధికారి కె.కమల్‌రాజ్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు హేమంత్ చౌదరి, పాలకేంద్రం అధ్యక్షులు మానికల బుల్లియ్య, స్థానిక ఎస్ఐ ఐ.వీర్రాజు, మాజీ ఎంపీపీ ఏపూరి దాలయ్య, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



చెంబును సమాధి చేస్తున్న తహసీల్దార్ పద్మావతి, రావూరి వెంకటరమణ తదితరులు

చీపురుగూడెంలో చెంబుకు శవయాత్ర

నల్లజర్ల : బహిరంగ మల విసర్జన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో మండల అధికారులు, గ్రామ ప్రజాప్రతినిధులు ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు చెంబుకు శవ యాత్ర నిర్వహించారు. గురువారం చీపురుగూడెంలో 'జన్మభూమి మా ఊరు' కార్యక్రమం అనంతరం తహసీల్దార్ పి.పద్మావతి ఆధ్వర్యంలో 'చెంబు చచ్చింది ఆత్మ గౌరవం బతికింది' ఆడపడుచుల ఆనందం గ్రామానికి శుభప్రదం అనేక నినాదాలతో గ్రామ పురవీధుల్లో చెంబుకు శవయాత్ర నిర్వహించారు. అనంతరం గ్రామ శ్మశాన వాటిక వద్ద చెంబును సమాధి చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ రావూరి వెంకటరమణ, జన్మభూమి కమిటీ అధ్యక్షుడు కుసంపూడి వెంకటేశ్వరరావు(బుజ్జి), చెల్లు వీరవెంకట్రావు, టీడీపీ గ్రామ నాయకులు తలంశెట్టి చిన్న వెంకట్రావు, జె. భాస్కరరావు, ప్రత్తిపాటి రాంబాబు, ఉప సర్పంచ్ కొరపాటి వెంకటరత్నం, చెల్లు సుబ్రహ్మణ్యం, వీఆర్వో నాగేశ్వరరావు, కార్యదర్శి జమల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులను నిలదీయాలి

» ఎంపీపీ వెంకటనరసింహరావు, జడ్పీటీసీ సుధారాణి

దేవరపల్లి, జనవరి 4 : ప్రజా సమస్యలు పరిష్కరించని అధికారులను నిలదీసే అధికారం ప్రజానీకానికి ఉందని ఎంపీపీ శ్రీకాకుళపు వెంకటనరసింహరావు, జడ్పీటీసీ కొయ్యలమూడి సుధారాణి స్పష్టం చేశారు. గురువారం యాదవోలు, యర్నగూడెం గ్రామాల్లో 'జన్మభూమి మా ఊరు' గ్రామ సభలు సర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సీఎం ఎన్నో విధాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. యాదవోలు సర్పంచ్ నూరి అరుణకుమారి మాట్లాడుతూ మండలంలోని ఏ గ్రామంలోనూ చేయని విధంగా మన గ్రామంలో సీసీ రోడ్లు, మినీ ట్రాన్స్‌ఫార్మర్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, స్వచ్ఛ భారత్, విద్య వైద్య రంగాలలో అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కె.కోటేశ్వరరావు, అనిశెట్టి ప్రభాకరరావు, తహసీల్దార్ కె.రవికుమార్, కార్యదర్శి అల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం యర్నగూడెంలో గర్భిణులకు జడ్పీటీసీ సుధారాణి ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు.





యర్నగూడెంలో సీమంతాలు, యాదవోలు గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు

తహసీల్దార్ రవికుమార్

వేలేరుపాడు, జనవరి 4: రానున్న సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ రవి కుమార్ హెచ్చరించారు. గురువారం ఆయన విలేక ర్లతో మాట్లాడుతూ కోడిపందాల నిర్వహణ విషయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను అలాగే జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందాలు, గుండాట, పేకాట చట్ట వ్యతిరేకంగా మద్యం అమ్మకాలు సాగిస్తే తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

సంక్షిప్తంగా

పారిజాతగిరి హుండీ లెక్కింపు

జంగారెడ్డిగూడెం, జనవరి 4 : గోకులతిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయ హుండీని గురువారం లెక్కించారు. 88 రోజులకు గాను రూ.9,16,342 ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంఎస్ఎస్ సంగమేశ్వరశర్మ తెలిపారు. ఒక అజ్ఞాత వ్యక్తి లక్ష రూపాయల రెండు వందల నోట్లను 5 కట్టలుగా హుండీలో వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బిక్కిన సత్యన్నారాయణ, సభ్యులు పొన్నాడ సత్యన్నారాయణ, గొట్టుముక్కల రాయవరాజు, యిళ్ళ రామోహనరావు, తోట రామకృష్ణ, అభివృద్ధి కమిటీ సభ్యులు బుద్దాల తాతారావు, త్రివేణి విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

7న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన

జంగారెడ్డిగూడెం, జనవరి 4 : ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ కారెం శివాజీ పర్యటనను జయప్రదం చేయాలని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ అలుగు ఆనందశేఖర్ కోరారు. ప్రియదర్శిని కళాశాలలో దళిత, గిరిజన సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం 1:30 గంటలకు గుర్వాయిగూడెం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అనంతరం కొత్తబస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద యానాదు సంక్షేమ సమాఖ్య ర్యాలీ ప్రారంభిస్తారన్నారు. 3 గంటలకు ప్రియదర్శిని కళాశాలలో దళిత, గిరిజన బాధితుల నుంచి అర్జీలు స్వీకరిస్తారన్నారు. సాయంత్రం 4 గంటలకు డాంగేనగర్‌లో బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు. 5 గంటలకు యానాదుల సంక్షేమ రాష్ట్ర సంఘం ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొంటారని తెలిపారు.

పరిశుభ్రతపై అవగాహన

జంగారెడ్డిగూడెం, జనవరి 4: మండలంలోని శ్రీనివాసపురం ఎంపీపీ పాఠశాలలో గురువారం అందరికీ ఆరోగ్యం..అందరి బాధ్యత, మరుగుదొడ్ల వినియోగం మహిళలకు మర్యాద, కుటుంబాలకి ఆరోగ్యం, గౌరవం అనే అంశాలపై హెచ్ఎం వంగం శ్రీనివాసరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్వచ్ఛతకు పదిసూత్రాల ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వైవి అప్పారావు, అంగన్‌వాడీ సిబ్బంది ఎస్‌వి సావిత్రి, టి.జ్యోతి, వై.స్వర్ణలత, కె.నాగమణి, పీహెచ్‌సీ సిబ్బంది గంగాధర్, బి.రత్నకుమారి, జ్యోతి పాల్గొన్నారు.

జన్మభూమితో సమస్యలకు పరిష్కారం

ఎమ్మెల్యే పీతల సుజాత

జంగారెడ్డిగూడెం, జనవరి 4: ఐదు విడతలుగా నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం ద్వారా దాదాపుగా సమస్యలన్నీ పరిష్కరించామని చింతలపూడి ఎమ్మెల్యే పీతల సుజాత అన్నారు. గురువారం పేరంపేటలో జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చంద్రన్నబాట పథకం ద్వారా పేరంపేట గ్రామానికి ఇప్పటి వరకు రూ.72లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. మరో రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నామన్నారు. రూ.13లక్షలతో డ్వాక్రా మహిళలకు స్వయం శక్తి భవనాన్ని మంజూరు చేశామన్నారు. పేరంపేట పంచాయతీ పరిధిలో 60 మంది పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోగా అందులో సగంకు పైగా అందిస్తున్నామని మిగిలినవి త్వరలోనే అందిస్తామన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో ప్రభుత్వ


జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే పీతల సుజాత

పాఠశాలల్లో ప్రహరీగోడలు, అదనపు తరగతి గదులు, మంచినీటి సదుపాయం, మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామని తెలిపారు. ఎంపీటీసీ కెఎల్ఎన్ ధనకుమార్ గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ వంది దుర్గాదేవి అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంపీపీ కొడవటి మాణిక్యాంబ, జడ్పీటీసీ శీలం రామచంద్రరావు, మండల పార్టీ అధ్యక్షుడు దాకారపు గోపాలకృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ ముస్తఫా, కోఆప్షన్ సభ్యుడు ఎస్ఎస్ ఇస్మాయిల్, జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దల్లి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పట్టణంలో జన్మభూమి

జంగారెడ్డిగూడెం, జనవరి 4 : పట్టణ పరిధిలోని 9, 10, 11, 12 వార్డుల్లో గురువారం జన్మభూమి మాఊరు గ్రామసభలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే జన్మభూమి అర్జీలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా మంజూరైన పింఛన్‌లు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా, స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. వైద్య ఆరోగ్య శిబిరాలు, మెప్మా బజారు, ఆయుష్ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆట, పాటల పోటీలు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్‌లు బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, తాతకుంట్ల వెంకటనాగలక్ష్మి, మేకల అరుణరాణి, నంబూరి రామచంద్రరాజు, జన్మభూమి ప్రత్యేక అధికారి అమ్మాజీ, కమిషనర్ కెవి కొండలరావు, టీపీవో ఎ.లక్ష్మీనారాయణ, తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు ఎల్ఎల్ఆర్ లైసెన్సులు అందజేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఎల్ఎల్ఆర్ మేళా

జంగారెడ్డిగూడెం, జనవరి 4: వేగవరంలోని నోవా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఆన్‌లైన్ ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించారు. కళాశాలకు చెందిన 127 మంది విద్యార్థులకు ఎల్ఎల్ఆర్ లైసెన్సులను మంజూరు చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ బాలరాజు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ వెంకటరమణ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాసరావు, సిస్టమ్ టెక్నీషియన్ పి.శివశంకర్, కళాశాల ఆర్అండ్‌డి డైరెక్టర్ ఎం.రామ్‌భద్రం, డీన్ జె.మధు, మెకానికల్ డిప్యూటీ హెచ్‌వోడీ బి.జితేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.


మానవహారంలో పాల్గొన్న చైర్‌పర్సన్ శివలక్ష్మి, తదితరులు

పరిసరాల పరిశుభ్రతపై అవగాహనా ర్యాలీ

జంగారెడ్డిగూడెం, జనవరి 4 : స్వచ్ఛ సర్వేక్షన్‌పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ చైర్‌పర్సన్ బంగారు శివలక్ష్మి అన్నారు. గంగానమ్మ గుడి సెంటర్‌లో గురువారం ఉదయం స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం వలన భవిష్యత్ తరాలు నష్టపోతాయన్నారు. మరుగుదొడ్లను తప్పకుండా వాడాలన్నారు. తొలుత 500 మంది విద్యార్థులతో ర్యాలీగా వచ్చి బోసు బొమ్మ సెంటర్ కూడలిలో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అట్లూరి రామమోహనరావు, కమిషనర్ కొండలరావు, డీఎస్పీ మురళీకృష్ణ, వార్డు కౌన్సిలర్‌లు కొంచాడ పార్వతి, బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, రామచంద్రరాజు, తూటికుంట దుర్గారావు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ ముస్తఫా, కార్యదర్శి చెరుకూరి శ్రీధర్, టీడీపీ నాయకులు మండవ లక్ష్మణరావు, పరిమి సత్తిపండు తదితరులు పాల్గొన్నారు.

వేలేరుపాడు సమాచారం..

పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తాం

ఐటీడీఏ పీవో హరేంద్ర ప్రసాద్

వేలేరుపాడు, జనవరి 4 : రెండు నెలల్లో పోలవరం భూనష్ట పరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం అవుతాయని ఐటీడీఏ పీవో హరేంద్ర ప్రసాద్ హామీ ఇచ్చారు. గురువారం మండలంలోని మాశ్యవరం గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభకు హాజరైన సందర్భంగా ప్రజలు ప్రధానంగా పోలవరం భూనష్ట పరిహారంపైన, ఆర్అండ్ఆర్ ప్యాకేజీలో తమకు జరిగిన అన్యాయంపై ఫిర్యాదు చేశారు. తాము ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకున్నా ఐటీడీఏకు వచ్చి మొరపెట్టుకున్నా తమను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి ఎస్‌కే గౌస్ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని పీవోకు అందించి సమస్యను ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ఫిర్యాదులను సావధానంగా విన్న ఐటీడీఏ పీవో సమాధానం ఇస్తూ భూములకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యిందని, రెండు రోజుల్లో సర్వేయర్ల బృందాలను వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు పంపించి మిగిలి పోయిన భూముల సర్వే పూర్తిచేస్తామని తెలిపారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీకి సంబంధించి ఈ రెండు మండలాల్లో సుమారు 9వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని వాటన్నింటినీ గ్రామాల వారీగా విభజించి పరిష్కరించే కార్యక్రమం జరుగుతుందని అర్హులైన వారిని గుర్తించి జాబితాలో చేర్చే ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. రెండు నెలల్లో పోలవరం నష్టపరిహారానికి సంబంధించి పెండింగ్ పని పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో జన్మభూమి స్పెషల్ ఆఫీసర్ కె.ఆనంద కుమార్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో అపర్ణ, ఎస్ఐ మధువెంకటరాజు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న పీవో

సినిమాలు

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	హలో
సౌభాగ్య	2 కంట్రీస్
,, స్క్రీన్-2	జ్యామాంజి
శ్రీ పద్మ	ఒక్క క్షణం
శ్రీ రాజరాజేశ్వరి	ఎంసీఏ

కొవ్వూరు నియోజకవర్గం

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు : ఎస్ఐ

చాగల్లు, జనవరి 4 : మండలంలో కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఎస్.రామకృష్ణ హెచ్చరించారు. మండలంలోని కోడిపందాలు నిర్వహించే అనుమానాస్పద ప్రాంతాలను గురువారం తహసీల్దార్ ఎం.మెరికమ్మతో కలిసి పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి కోడి పందాలు నిర్వహించడం నేరమని సూచించారు. ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. మండలంలో శాంతి భద్రతల నిర్వహణకు పూర్తిగా సహకరించాలని కోరారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



కలవలపల్లిలో జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కేఎస్ జవహర్

» జన్మభూమి మా ఊరులో మంత్రి కేఎస్ జవహర్

చాగల్లు, జనవరి 4: అర్హత కలిగిన వారందరికి ప్రభుత్వ పథకాలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. గురువారం మండలంలోని చిక్కాల, కలవలపల్లి గ్రామాల్లో జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. ఈగ్రామసభల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి జవహర్ కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేసారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలు పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు వేసే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. కలవలపల్లిలో కొత్తగా ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం చేసి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఈడీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సారా రహిత రాష్ట్రంగా చేయడానికి జరుగుతున్న కృషికి ప్రజలందరుకు సహకరించాలని అన్నారు. నోడల్ ఆఫీసర్ జి రేఖారాణి, ఏఎంసీ ఛైర్మన్ వేగి చిన్నా, సర్పంచ్‌లు కే అనంతలక్ష్మి, కే మణి, వైస్ ఎంపీపీ కే రామ్మూర్తి, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కరుటూరి సతీష్, మండల పార్టీ అధ్యక్షుడు బొడ్డు రాజు, సొసైటీ అధ్యక్షులు గూడపాటి వెంకట్, పత్తిపాటి వీర్రాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు కోడూరి ప్రసాద్, వై అబ్బులు చౌదరి, అబ్బూరి సీతారాముడు, చిటికెన వెంటరావు, ఆత్కూరి సత్యనారాయణ, ఎంపీడీవో కే పురుషోత్తమరావు, తహసీల్దార్ ఎం మెరికమ్మ అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు చెప్పండి.. పరిష్కరిస్తాం : ఎంపీడీవో

పెద్దేవం(తాళ్ళపూడి), జనవరి 3 : సమస్యల పరిష్కారానికే జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో జి.జ్యోతిర్మయి అన్నారు. పెద్దేవంలో గురువారం నిర్వహించిన మూడో రోజు జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎవరికైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు. దీనిలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచనల, ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రత్యేకాధికారిణి గౌసియాబేగం, నియోజకవర్గ జన్మభూమి ప్రత్యేకాధికారిణి రేఖారాణి సందర్శించారు. సామూహిక సీమంతాలు, అన్న ప్రాసనలు చేశారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు 72, పింఛన్ల మంజూరు పత్రాలు, చంద్రన్న బీమా పత్రం, 178 మంది విద్యార్థులకు రూ. 33 వేల ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాసాని అనంతలక్ష్మి, జడ్పీటీసీ కైగాల మంగాభవాని,ఇన్‌చార్జి సర్పంచ్ కొయ్యా లక్ష్మీకాంతం, ఈవోపీఆర్‌డీ జి.వెంకన్న, హౌసింగ్ ఏఈ రామారావు, పీఆర్ ఏఈ కాశీ, వైద్యులు ప్రభాకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి స్కాలర్‌షిప్ అందజేస్తున్న ప్రత్యేకాధికారిణులు, ప్రజాప్రతినిధులు

సంక్షిప్తంగా

దోమ తెరలు పంపిణీ

ఐపంగిడి(కొవ్వూరు), జనవరి 4 : పరిశుభ్రతకు ప్రాధాన్యతనిచ్చి ప్రజలంతా ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని ఐ పంగిడి సర్పంచ్ పొట్రు సుజాత రంగారావు అన్నారు.మండలంలోని ఐ పంగిడి పంచాయతీ కార్యాలయంలో గురువారం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ బహిరంగ మల విసర్జన నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ జిల్లా మలేరియా విభాగం ఆధ్వర్యంలో ఐ పంగిడి, దేచర్ల ప్రజలకు మెడికేటెడ్ దోమ తెరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పొట్రు సుజాత, స్మార్ట్ విలేజ్ పార్టనర్ వీకే రంగారావు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ అవార్డు సాధించడానికి పాటుపడిన పంచాయతీ ప్రజలంతా పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రతీ ఇంటికి దోమ తెరతో పాటు డస్ట్‌బిన్‌లను పంపిణీ చేశామన్నారు. తడి, పొడి చెత్తగా వేర్వేరుగా పంచాయతీ సిబ్బందికి అందించాలన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ నెల 2 నుంచి 11వ తేదీ వరకు ప్రభుత్వం నిర్దేశించిన అంశాలపై జన్మభూమి సభలను నిర్వహిస్తామని పంచాయతీ కార్యదర్శి వై. అలేఖ సువర్ణ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తోట దుర్గారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఎం.రామగోపాల్‌శ్రీధర్, ఎఫ్‌టీసీ బి. శ్యామలరావు, అంగన్‌వాడీ, ఐకేపీ , సాధికార మిత్రలు పాల్గొన్నారు.



కొవ్వూరు ఆర్టీసీ సమాచారం

❖ హైదరాబాద్ (బిహెచ్ఈఎల్) (సూపర్ లగ్జరీ) రాత్రి 9.50
❖ ఇచ్ఛాపురం (ఆల్ట్రా డీలక్స్) ఉదయం 8.00
❖ విజయవాడ (ఎక్స్‌ప్రెస్) (వయా పోలవరం, జంగారెడ్డిగూడెం) మధ్యాహ్నం 2.30
❖ భద్రాచలం (ఎక్స్‌ప్రెస్) ఉ.6.20

ఆర్టీసీ ఎంక్వయిరీ : 08813-231514

ఉచిత వైద్య సేవ

కొవ్వూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడానికి ప్రతీ రోజూ వైద్యులు అందుబాటులో ఉంటారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అన్ని విభాగాల వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి. అనంతరం 4గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 9గంటల వరకు డ్యూటీ డాక్టర్ వైద్య సేవలందిస్తారు. ప్రతీ రోజూ కనీసం 250 మంది రోగులు వైద్య సేవలు పొందుతారు. ఆసుపత్రిలో సేవల సమాచారం కోసం 08813-231450 నెంబర్‌లో సంప్రదించాలి.



సామూహిక సీమంతాల్లో ప్రత్యేకాధికారిణులు, ప్రజాప్రతినిధులు

సీఎం పర్యటనకు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు

తాళ్ళపూడి, జనవరి 4 : సీఎం చంద్రబాబు ఈ నెల 8వ తేదీన తాళ్ళపూడిలో పర్యటించనున్నారు. ఈ మేరకు బహిరంగ సభ జరుగుతుందని మంత్రి కేఎస్ జవహర్ తెలిపారు.బహిరంగ సమావేశానికి ఎంపిక చేసిన స్థలంలో ఏర్పాట్లను గురువారం మంత్రి కేఎస్ జవహర్, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి జొన్నలగడ్డ వెంకటసుబ్బరాయచౌదరి, మాజీ సర్పంచ్ నామన పరమేశ్వరరావు పరిశీలించారు. కొవ్వూరు ఆర్‌డీవో సత్యనారాయణ, తాళ్ళపూడి ఇన్‌చార్జి తహసీల్దార్ నాగలక్ష్మికి ఆదేశాలను జారీ చేశారు. బహిరంగ సమావేశానికి సభాస్థలిని సిద్ధం చేస్తున్నారు. వీవీపీ వాహనాల రాకపోకలకు ఏటిగట్టు వద్ద ప్రత్యేక ర్యాంపు నిర్మిస్తున్నారు. సుమారు పదెకరాల స్థలంలో పది వేలకు పైగా ప్రజలను తరలించేందుకు నాయకులు సన్నాహాలు చేస్తున్నారు. మధ్యాహ్నం అనంతరం జరగబోయే బహిరంగ సమావేశానికి భోజన వసతులకు ప్రణాళికను సిద్ధం చేశారు. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అంతా సమష్టిగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జవహర్ తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి సీఎం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. సాగుకు నీటి ఇబ్బందులున్న సమయంలో ఎగువప్రాంతం నీలేరు నుంచి నీటిని తరలించుకుని ఎత్తిపోతల పథకాల నుంచి సాగునీరందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. జరుగుతున్న పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పలుశాఖల అధికారులు చౌదరి, పరమేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు కొండారు వెంకటరావు, పొట్రు శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఏడీఈ రామమోహన్,ఏఎస్ఐ ఆనంద్ బాబు,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

దర్శకుడు వీరభద్రంకు పరామర్శ

చాగల్లు, జనవరి 4 : సినీ దర్శకుడు ముళ్ళపూడి వీరభద్రంకు పితృవియోగం పట్ల గురువారం మండల టీడీపీ అధ్యక్షుడు బొడ్డు రాజు పరామర్శించారు. వీరభద్రం తండ్రి సూర్యారావు (70) ఇటీవల ఆయన స్వగ్రామం కలవలపల్లిలో మృతిచెందారు. ఆయన ముగ్గురు కుమారుల్లో వీరభద్రం రెండో సంతానం. సొసైటీ అధ్యక్షుడు గూడపాటి వెంకట్, సొసైటీ డైరెక్టర్ అబ్బూరి సీతారాముడు,కొండెపాటి వెంకటేశ్వరరావు సూర్యారావు చిత్రపటం ఎదుట నివాళులర్పించారు.



చాగల్లులో ఆత్మగౌరవ దీక్షలో భాగంగా ఉపాధ్యాయుల స్వచ్ఛ భారత్ ర్యాలీ

విద్యార్థుల ఆత్మగౌరవ ర్యాలీ

చాగల్లు, జనవరి 4: ప్రజల్లో సంపూర్ణ పారిశుధ్యంపై అవగాహన కల్పించే లక్ష్యంతో మండలంలో పలు చోట్ల ఆత్మ గౌరవ దీక్షల పేరుతో ర్యాలీలు చేశారు. చెంబు వచ్చింది, ఆత్మ గౌరవం బతికింది అంటూ నినాదాలు చేశారు. చాగల్లులో జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మెయిన్ రోడ్డుపై ర్యాలీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ బహిరంగ మలవిసర్జన నిషేధించాలన్నారు. బహిరంగ మలవిసర్జన చాలా ప్రమాదమని.. గ్రామాల్లో ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకుని నియంత్రణకు చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులంతా ఇంటి వద్ద తల్లిదండ్రులకు పారిశుధ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు. మన పరిసరాలు శుభ్రంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. పల్లెలు స్వచ్ఛంగా ఉంటే.. ఆ పల్లెలో ఉన్న ప్రజలంతా వచ్ఛగా ఉంటారని తెలుసుకోవాలన్నారు.ప్రధానోపాధ్యాయులు పి.అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కలవలపల్లిలో హైస్కూల్ విద్యార్థులు ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో ఎంఈవో వీ ఖాదర్ బాబు, ప్రధానోపాధ్యాయుడు ఎం.లక్ష్మీనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి. రాజు తదితరులు పాల్గొన్నారు.

విష్ణుసహస్రనామ పారాయణం

కొవ్వూరు, జనవరి 4: కొవ్వూరు సుబ్రహ్మణ్యస్నాన ఘట్టం వద్ద వాడబలిజ మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన కోదండ రామస్వామి ఆలయంలో విష్ణుసహస్రనామ పారాయణం నిర్వహించారు. ధనుర్మాస మహోత్సవంలో భాగంగా పునర్వసు నక్షత్రం కలిసి రావడంతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణుసహస్రనామ పారాయణ బృందం ఆధ్వర్యంలో 84వ సామూహిక పారాయణం నిర్వహించారు.

సంక్షిప్తంగా



ఏబీఎన్ అండ్ పీఆర్ కళాశాలలో రక్తదానం చేస్తున్న విద్యార్థులు

విద్యార్థుల రక్తదానం

కొవ్వూరు, జనవరి 4: ఒక వ్యక్తి రక్తదానం చేయడం ద్వారా ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చునని అల్లూరి బాపినీడు పెండ్యాల రంగారావు కాలేజీ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ నందిగం వెంకట సుబ్బారావు అన్నారు. స్థానిక ఏబీఎన్ అండ్ పీఆర్‌ఆర్ కళాశాలలో జిల్లా వైద్య విధాన పరిషత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ నందిగం వెంకట సుబ్బారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం విశిష్టతను విద్యార్థులకు తెలియజేయడానికి కళాశాలలో ప్రతీ సంవత్సరం స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి బ్లడ్‌బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి. శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో సుమారు 71 మంది విద్యార్థుల నుంచి రక్తం సేకరించారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ దాతల నుంచి సేకరించిన రక్తాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రిల్లో పరీక్షలు నిర్వహించి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రిలకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి..

కొవ్వూరు, జనవరి 4: రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కార వేదికగా మారుతోందని రాష్ట్ర మంత్రి కేఎస్ జవహర్ అన్నారు. పట్టణంలోని 7, 8, 9 వార్డులలో చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి, వార్డు కౌన్సిలర్ సూరపనేని సత్యవతి అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. మంత్రి జవహర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను నూరు శాతం ప్రజలకు అందించనున్నామన్నారు. సుందర కొవ్వూరుగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అత్యుత్తమ మార్కులు సాధించేందుకు ప్రజలు పురపాలకసంఘానికి సహకరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు అందరూ మొక్కలు నాటాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో సేకరించిన సమస్యలను ఎప్పటికపుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్‌లు పంపిణీ చేశారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మునిసిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, వైస్ చైర్మన్ దుద్దిపూడి రాజా రమేష్, వేగి చిన్న, మారిశెట్టి రాజు, పరిమెళ్ల వరలక్ష్మి, కమిషనర్ టి.నాగేంద్రకుమార్, జన్మభూమి ప్రత్యేకాధికారి ఎస్వీవీ సత్యనారాయణబాబు తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న మంత్రి జవహర్, మునిసిపల్ చైర్‌పర్సన్ రాధారాణి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

దొమ్మేరు (కొవ్వూరు), జనవరి 4: గ్రామీణ ప్రాంత సమస్యల పరిష్కార వేదికగా జన్మభూమి కార్యక్రమం వేదికగా నిలుస్తుందని కొవ్వూరు ఎంపీపీ వాడవిల్లి రాజ్యలక్ష్మి , జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి అన్నారు. మండలంలోని దొమ్మేరు గ్రామ పంచాయతీ ఆవరణంలో గురువారం ఉపసర్పంచ్ వట్టికూటి తాతాజీ అధ్యక్షతన జన్మభూమి - మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాడవిల్లి రాజ్యలక్ష్మి, జడ్పీటీసీ గారపాటి శ్రీదేవి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ జన్మభూమి 5వ విడత కార్యక్రమం ద్వారా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందజేస్తున్నామన్నారు. జడ్పీటీసీ శ్రీదేవి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రాధాన్య క్రమంలో అమలు చేస్తూ ఓట్లువేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటున్నామన్నారు. అర్హత గల లబ్ధిదారులందరికి అభివృద్ధి సంక్షేమపథకాలను అందించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎ. రాము, ప్రత్యేకాధికారి డీటీ నాయక్‌ల ఆధ్వర్యంలో 27 రేషన్‌కార్డులు, 333 స్కాలర్ షిప్‌లు, 6 ఈ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ మద్దిపాటి సత్యనారాయణ, మావుడూరి అశ్విని, నీరుకొండ దుర్గాభవాని, ఎ. సరోజిని, పెండ్యాల శివరామకృష్ణబాబూరావు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని చిడిపి గ్రామంలో తహసీల్దార్ కె. విజయకుమార్ ఆధ్వర్యంలో జన్మభూమి మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. గత జన్మభూమి నుంచి ఇప్పటి వరకు అందించిన ఫిర్యాదులను పరిష్కార వివరాలను తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పామెర్ల సూర్యారావు, ప్రత్యేకాధికారి వి. రేఖారాణి తదితరులు పాల్గొన్నారు.

14న గోశాలలో గోదాదేవి కల్యాణ పూజలు

కొవ్వూరు, జనవరి 4: కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో వేంచేసి ఉన్న సుందర గోవిందుని గోశాలలో ఈ నెల 14వ తేదీన సామూహిక గోదాదేవి కల్యాణ పూజలు నిర్వహిస్తున్నట్లు గోష్పాద క్షేత్ర గోసేవా మిషన్ నిర్వాహకులు తెలిపారు. ధనుర్మాస పూజల్లో భాగంగా జనవరి 14 వ తేదీన సాయంత్రం 5.30లకు నిర్వహించే గోదాదేవీ కల్యాణంలో భక్తులు పాల్గొని సామూహిక పూజలు నిర్వహించవచ్చునన్నారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు పూజా కార్యక్రమాల్లో హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు వినియోగించుకోవాలన్నారు.



శిక్షణ కార్యక్రమలో పాల్గొన్న హరిత రాయబారులు

స్వచ్ఛగ్రామాలకు హరితరాయబారులు దోహదం

కొవ్వూరు, జనవరి 4: సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చిదిద్దడానికి హరిత రాయబారులు ఎంతగానో దోహదపడతారని రిసోర్సుపర్సన్ వైవీఎస్ కామేశ్వరరావు అన్నారు. పంచాయతీ రాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో స్థానిక సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లలో పని చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది హరిత రాయబారులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారన్నారు. రాష్ట్ర శిక్షణ కేంద్రాలుగా ఎంపికైన తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడి మండలం బూరుగుపూడి, సామరకోటమండలం, ఉండూరు గ్రామాల్లో రెండు రోజులు శిక్షణను ఈ నెల 3,4 తేదీలలో నిర్వహించారన్నారు. రిసోర్సుపర్సన్ వైవీఎస్ కామేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా నుంచి ఐ పంగిడి, చినఅమిరం, బుట్టాయిగూడెం గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టికి పని చేస్తున్న కేంద్రాల్లో శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ శిక్షణలో షెడ్ల నిర్మాణంలో గార్డెన్‌లు పెంచడం, తడి, పొడి చెత్త ఇంటింటా సేకరణ, పాడి రైతుల నుంచి పేడ సేకరించటం తదితర అంశాలపై పాటంశెట్టి సూర్యచంద్రరావుశిక్షణ అందిస్తారన్నారు. శిక్షణ పొందిన హరితరాయబారులు, ఇనస్ట్రక్టర్‌లు జిల్లాలో కొత్తగా షెడ్ల నిర్మాణాలుపూర్తి చేసుకున్న ప్రతీ గ్రామపంచాయతీలోని సిబ్బందికి శిక్షణ అందించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.



స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన ర్యాలీ ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ రాధారాణి

పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ అవగాహన ర్యాలీ

కొవ్వూరు టౌన్, జనవరి 4: స్వచ్ఛ సర్వేక్షణ్ 2018 పోటీల్లో పురపాలక సంఘాన్ని ప్రథమస్థానంలో నిలిపేందుకు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని మునిసిపల్ చైర్‌పర్సన్ జొన్నలగడ్డ రాధారాణి అన్నారు. కమిషనర్ టి. నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయం నుంచి విజయవిహార్ సెంటర్, ఎల్‌ఐసీ మీదుగా అనన్య థియేటర్ వెనుక నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. విజయవిహార్ సెంటర్‌లో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ప్రతీ ఒక్కరూ పురపాలకసంఘ సిబ్బందికి తడి, పొడి చెత్తను వేరు చేసి అందించాలన్నారు. ఇంటి ముందు ప్రతీ ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలన్నారు. బహిరంగ మలవిసర్జన, ప్లాస్టిక్ కవర్‌లను పూర్తిస్థాయిలో నిషేధించాలన్నారు. స్వచ్ఛ కొవ్వూరు పట్టణంగా తీర్చిదిద్దేందుకు పుర పాలకసంఘ అధికారులు, పాలకవర్గ సభ్యులు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందజేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో హైస్కూలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, సంధ్యారాణి, రంజిత్, హెచ్‌ఎం గంగాభవాని, మురుకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

7న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర

▸▸ డీసీసీ చైర్మన్ రఫీయుల్లాబేగ్

కొవ్వూరు, జనవరి 4: ఈనెల 7న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎండీ రఫీయుల్లాబేగ్ అన్నారు. గురువారం రఫీయుల్లాబేగ్ పాత్రికేయులతో మాట్లాడుతూ 7వ తేదీన తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం నుంచి పీసీసీ అధ్యక్షుడు ఎన్. రఘువీరారెడ్డి మహా పాదయాత్రను ప్రారంభిస్తున్నారన్నారు. అదేరోజు సాయంత్రం 4 గంటలకు ఈ యాత్ర కొవ్వూరు టోల్‌గేటుకు చేరుకుంటుందన్నారు. 8వ తేదీ ఉదయం దొమ్మేరు మీదుగా కాపవరం చేరుతుంద న్నారు. స్థానిక నాయకులతో సమావేశం, అనంతరం ధర్మవరం మీదుగా తాళ్లపూడి మండలం బల్లిపాడుగ్రామంలో రెండవ రోజు యాత్ర ముగుస్తుందన్నారు. 9వ తేదీన ఉదయం బల్లిపాడు నుంచి యాత్ర కొనసాగుతుందన్నారు. 12 గంటలకు తాళ్లపూడిలో సమావేశం అనంతరం ప్రక్కిలంక మీదుగా తాడిపూడి చేరుతుందన్నారు. తాడిపూడిలోభోజన విరామం అనంతరం యాత్ర ప్రారంభమై సాయంత్రం పట్టిసీమలో మూడవ రోజు యాత్ర ముగిస్తుందన్నారు. 10వ తేదీన ఉదయం 9.30లకు పోలవరంలో మీటింగ్ ప్రదేశానికి చేరుకుంటుందన్నారు. 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సత్యాగ్రహ దీక్ష చేపడతారన్నారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు

కొవ్వూరు : 94900 86600

తాళ్లపూడి : 94410 87274

చాగల్లు : 94404 15499

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : **99854 22296**

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : **99854 11543**

పెరవలిలో మనబడి పిలుస్తోంది..

పెరవలి, జనవరి 4: ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని నినాదంతో పెరవలి నెంబర్ 1 పాఠశాలకు చెందిన విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ప్రతీ చిన్నారిని బడికి పంపాలని, ప్రతీ ఒక్కరూ చదువుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తప్పనిసరిగా మరుగుదొడ్లు ఉపయోగించుకోవాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరి పండుగ జన్మభూమి

▸▸ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి

నిడదవోలు, జనవరి 4 : జన్మభూమి - మా ఊరు మన అందరికీ పెద్ద పండుగ అని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజల వద్దకు వచ్చి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని మునిసిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి అన్నారు. గురువారం పట్టణంలోని 5,6 వార్డులకు టక్కరిబాబాపేట ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 8వ వార్డు రొంగల అమ్మిరాజు మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల వద్ద, 9వ వార్డు అమ్మ హస్పటల్ వీధిలో జన్మభూమి-మా ఊరు సభలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణమూర్తి మాట్లాడుతూ జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారా అర్హులైన వారికి సంక్షేమ ఫలాలను ప్రభుత్వం అందజేస్తోందన్నారు. సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందుతాయన్నారు. కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ మోహన్‌రావు, వైస్ చైర్మన్ పి.సాయిబాబా, కౌన్సిలర్స్ జి.నాంగల్యదేవి, కేదారిశెట్టి సునీత, భాస్కర్ల రాజారామ్‌మోహన్‌రాయ్, కారింకి నాగేశ్వర రావు, మునిసిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.


స్వచ్ఛభారత్‌పై కళాశాలలో ప్రాజెక్ట్ వర్కులో ప్రతిభ కనపరిచిన విద్యార్థికి బహుమతి అదిస్తున్న మునిసిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

నిడదవోలు రూరల్, జనవరి 4 : అర్హులైనవారందరికీ సంక్షేమ పథకాలు అందజేసి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి మాఊరు సభలు నిర్వహిస్తున్నామని మండల అభివృద్ధి అధికారి అబ్బిరి ఆంజనేయులు, తహసీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. రావిమెట్ల, గోపవరం, సూరాపురం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలను గురువారం నిర్వహించారు. సభల్లో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తోందని, సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆయా శాఖల ద్వారా అమలుపరుస్తున్న పథకాలపై చర్చించారు. 93 మంది విద్యార్థులకు మంజూరైన రూ.1,11,600 విలువైన ఉపకార వేతనాలను విద్యార్థులకు శ్రీనివాసరావు పంపిణీ చేశారు. అనంతరం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మిరియాల రవిబాబు కళా బృందం జిల్లా కో-ఆర్డినేటర్ ఎల్ఆర్ కృష్ణబాబు రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై బుర్రకథను నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ విస్తరణాధికారి ఇ.లక్ష్మీకాంతం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు పంచదార దుర్గాప్రసాద్, కారింకి దొరయ్య, రాంగోను కోట సత్యవతి, ఎంపీటీసీలు, కార్యదర్శులు ఎస్‌కె. ఖాసీంసాహెబ్, నిహారిక, సాయికృష్ణ , వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. తాడిమళ్ళ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులచే నిర్వహించిన వైద్య శిబిరంలో డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ హర్షవర్ధన్, డాక్టర్ వెంకట్‌లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.

పెరవలి మండలంలో..

పెరవలి, జనవరి 4: టీడీపీ ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తున్నారని డీసీఎంఎస్ చైర్మన్ భూపతిరాజు రవివర్మ అన్నారు. గురువారం అజ్జరం, పిట్టలవేమవరం గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో ఎస్టీవీ రాజేశ్వరరావు, తహసీల్దార్ వజ్రపు జితేంద్ర అధ్యక్షత వహించారు. అజ్జరంలో నిర్వహించిన సభలో రవివర్మ పాల్గొని మాట్లాడుతూ టీడీపీ ప్రజల శ్రేయస్సు కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని అర్హులకు అందించే విధంగా అధికారులు, నాయకులు కృషి చేయాలన్నారు. అజ్జరం గ్రామానికి చెందిన కొందరు రైతులు తమ పొలాలను ప్రభుత్వానికి అందించాలని ప్రభుత్వం నోటీసులు జారీ చేసిందని అధికారులు ముందు ఆవేదన వ్యక్తం చేశారు. జడ్పీటీసీ కె. రమ్యశ్రీ, ఎంపీపీ నల్లి శిరీష, వైస్ ఎంపీపీ శిరిగినీడి శేషగిరిరావు, టీడీపీ మండల అధ్యక్షుడు సలాది కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి బొడ్డు రామాంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నల్లిమిల్లి నాగిరెడ్డి, సర్వోత్తమరెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

వాకర్స్‌క్లబ్ అధ్యక్షుడిగా సత్యసాయిరామ్

నిడదవోలు, జనవరి 4 : వాకర్స్‌క్లబ్ క్లబ్ అధ్యక్షుడిగా శింగంశెట్టి సత్యసాయిరామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, నూతన కార్యవర్గం ఈనెల 7వ తేదీ ఆదివారం రంగా సుబ్బారావు సత్యవతి కాపు కల్యాణ మండపంలో ప్రమాణ స్వీకారం నిర్వహిస్తామని ప్రస్తుత అధ్యక్షుడు గునుపూడి సర్వేశ్వరరావు తెలిపారు. ఉపాధ్యక్షుడిగా కేదారిశెట్టి రవికుమార్, కార్యదర్శిగా సానెపు సూర్యనారాయణ, సహాయ కార్యదర్శిగా ఆకుల సత్తిబాబు, ట్రెజరర్‌గా పచ్చిపులుసు వెంకట సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారని తెలిపారు.

సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం సమావేశం

నిడదవోలు, జనవరి 4 : నిడదవోలు పట్టణంలోని రొంగల అమ్మిరాజు సత్యనారాయణ మునిసిపల్ బీసీ కమ్యూనిటీ హాల్‌లో ఈనెల 6వ తేదీ శనివారం పట్టణ సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం జరగనుంది. సమావేశంలో నూతనంగా ఎన్నుకోబడిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు సత్కారం నిర్వహించనున్నట్టు సంఘ సభ్యులు గొన్నాబత్తుల రామారావు కొచ్చర్ల వీరాచార్యులు, ముంగండ సత్తిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

కోడి పందాలు నిర్వహిస్తే చర్యలు : ఎస్ఐ

పెరవలి, జనవరి 4: కోడి పందాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి.నాగరాజు హెచ్చరించారు. గురువారం సాయంత్రం కొత్తపల్లి అగ్రహారంలో ఆయన సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కె. ఉదయభాస్కర్, కానిస్టేబుల్స్ , సీపీవోలు, స్థానికులు పాల్గొన్నారు.

గర్భిణీలకు సీమంతాలు...

పెరవలి, జనవరి 4: లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని పిట్టల వేమవరం సర్పంచ్ కె. సర్వోత్తమరెడ్డి అన్నారు. గురువారం పిట్టలవేమవరంలో అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణులకు లయన్స్‌క్లబ్ మండల అధ్యక్షుడు శిరిగినీడి శేషగిరిరావు ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. డీసీఎంఎస్ చైర్మన్ రవి వర్మ, తహసీల్దార్ వజ్రపు జితేంద్ర, లయన్స్‌క్లబ్ సభ్యులు ఎం.చిన వెంకటరెడ్డి, జి.సూర్యనారాయణరాజు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కృష్ణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు జన్మభూమి ఇలా..

నిడదవోలు, జనవరి 4 : పట్టణంలో శుక్రవారం నుంచి 12వ వార్డు పెద్దమసీదు వద్ద, 14వ వార్డు లూథరన్ చర్చి మునిసిపల్ పాఠశాల వద్ద, 24వ వార్డు సుబ్బరాజుపేట మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాల వద్ద జన్మభూమి సభలు జరుగుతాయి.



ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ నిర్వహిస్తున్న వికాస్ విద్యార్థులు

సమిశ్రగూడెంలో ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) జనవరి 4 : మరుగుదొడ్లను వినియోగించి ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని గ్రామ నోడల్ అధికారి కెఎన్.మూర్తి అన్నారు. సమిశ్రగూడెంలో వికాస్ కళాశాల విద్యార్థులు గురువారం ఆత్మగౌరవ దీక్ష ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ప్రారంభించిన మూర్తి మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జనను విస్మరించి వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించాలన్నారు. బహిరంగ మల విసర్జన నిర్మూలనకు అందరు సమష్టిగా కృషి చేసి మండలాన్ని బహిరంగమలవిసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ చెంబు చచ్చింది - ఆత్మగౌరవం బతికింది అనే నినాదాలతో మారుమోగింది. కార్యదర్శి వి.శ్రీనివాసరావు, వీఆర్వో వెంకటరత్నం, వికాస్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

రావిమెట్ల (నిడదవోలు రూరల్) జనవరి 4 : ఎందరో అంధుల జీవితాల్లో వెలుగు నింపిన బ్రెయిలీ వారి పాలిట దేవుడని మండల విద్యాశాఖాధికారి పీవీ పాపారావు అన్నారు. రావిమెట్లలో భవిత విద్యావనరుల కేంద్రం ఆధ్వర్యంలో బ్రెయిలీ జయంతిని గురువారం నిర్వహించారు. పాపారావు మాట్లాడుతూ నేత్రాలు కోల్పోయినంత మాత్రాన జీవితాన్ని కోల్పోయినట్టు కాదని నాలుగో ఏట ప్రమాదవశాత్తూ చూపు కోల్పోయిన బ్రెయిలీ ప్రత్యేక లిపిని కనిపెట్టి ప్రపంచంలో ఎందరో అంధుల పాలిట ఆరాధ్య దైవంగా మారారన్నారు. పట్టుదల ఉంటే అంగవైకల్యం అడ్డుకాదన్నారు. భవిత దివ్యాంగ బాలికలతో కేక్‌ను కట్‌చేసి పంపిణీ చేశారు. సర్పంచ్ రాంగోను కోటసత్యవతి,ఎంపీడీవో అబ్బిరి ఆంజనేయులు, ఫిజియోథెరఫిస్ట్ రాజేష్, ప్రత్యేక ఉపాధ్యాయులు లక్ష్మణరావు పాల్గొన్నారు.


శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆరునెలలకొకసారి నేత్ర పరీక్షలు చేయించుకోవాలి

తిమ్మరాజుపాలెం (నిడదవోలు రూరల్) జనవరి 4 : ప్రతీ ఆరు నెలలకు ఒక మారు ప్రతీ ఒక్కరు నేత్ర పరీక్షలు చేయించుకోవడం ద్వారా కంటిచూపును పరిరక్షించుకోవచ్చని క్లబ్ అధ్యక్షుడు కూచిపూడి వీరవెంకటరామరావు అన్నారు. మండలంలో తిమ్మరాజుపాలెంలో నిడదవోలు ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులచే ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ శిబిరం నాల్గో రోజు గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు.ఈసందర్భంగా రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో రోటేరియన్ బండి వేణుగోపాలకృష్ణ ఆర్థిక సహకారంతో పరమహంస యోగానంద నేత్రాలయ వేమగిరి వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని రొటోరియన్ పాతూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. శిబిరంలో 200 మంది రోగులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి 80 మందికి ఉచితంగా కళ్లజోళ్లను, మందులను అందజేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఏ.మురళీకృష్ణ, రోటరీ జిల్లా కార్యదర్శి గాలి రాఘవయ్య , క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ముళ్ళపూడి వెంకట్రావు, సెక్రటరీ విడి గంగాధరరావు, ట్రెజర్ చింతల కిషోర్, బండి వేణుగోపాలకృష్ణ, ప్రత్తిపాటి త్రిమూర్తులు, మద్దుకూరి రామకృష్ణ , నీరుకొండ సుబ్రహ్మణ్యం, ఎం.వేంకటేశ్వరరావు, బిఎన్‌వి.ప్రసాదరావు,పరమహంస యోగానంద నేత్రాలయ వేమగిరి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం

నియోజకవర్గం

నరసాపురం - రూరల్ - మొగల్తూరు

పాండురంగ స్వామి ఆలయంలో అన్నసమారాధన

నరసాపురం టౌన్, జనవరి 4 : పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డు మేదర్ల వంతెన సమీపంలో ఉన్న పాండు రంగస్వామి ఆలయంలో గురువారం అన్నసమారాధన నిర్వహించారు. సారవ గ్రామానికి చెందిన కడలి కుటుంబ రావు, వరలక్ష్మి ఆర్థిక సాయంతో ఈ అన్నసమారాధన నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కడలి వెంకట నాగేశ్వరరావు, లక్ష్మి, శ్రీనివాస్, గంగ, దివ్యశ్రీ, రామారావు, నిర్వాహకులు రుషేంద్రరావు, కృపారావు, వెంకటకృష్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

గ్రామసభలకు 328 వినతులు

నరసాపురం రూరల్, జనవరి 4: మండలంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న జన్మభూమి సభలకు ప్రజల నుంచి 328 వినతులందాయి. గ్రామాల వారీగా పరిశీలిస్తే గొంది 8, చిట్టవరం 27, పాత నవరసపురం 48, కొత్త నవరసపురం 13, సరిపల్లి 81, లిఖితపూడి 34, కె.బేతపూడి 41, కొప్పర్రు 76 చొప్పున వినతులందినట్టు ఎంపీడీవో కన్నమనాయుడు చెప్పారు. ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, పింఛన్ల కోసమే ఉన్నాయన్నారు.

ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఎన్నిక

నరసాపురం రూరల్, జనవరి 4 : ఎస్ఎఫ్ఐ మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా వై.వెంకటప్రదీప్ ఎన్నికయ్యారు. గురువారం స్థానిక మీర గ్రంథాలయంలో జరిగిన ఈ ఎన్నికలో కార్యదర్శిగా పోతుమోని తిరుపతిరావు, ఉపాధ్యక్షులుగా నరసింహ, టి.అనిల్, సహాయ కార్యదర్శులుగా వంశీ, పి.వాసు, కమిటీ సభ్యులుగా సాయిరాం, రవితేజ, ఎ.సాయి,కె.నాగేంద్ర, క్రాంతి కుమార్, శివకృష్ణ, పాల్, నరేష్, పవన్ కుమార్, రమ్మి, దుర్గాశ్రీనులను ఎన్నుకున్నారు. ఎన్నికల పర్యవేక్షకుడిగా జిల్లా అధ్యక్షులు పి.దుర్గాప్రసాద్ వ్యవహరించారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవనాయుడు

జెట్టిపాలెంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

మొగల్తూరు, జనవరి4 : మినరల్ వాటర్ ప్లాంట్‌ను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు సూచించారు. గురువారం రామన్నపాలెం పంచాయతీ జెట్టిపాలెం గ్రామంలో పైడిమారెమ్మ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ప్రతి వ్యక్తికి మినరల్ వాటర్ అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికంగా నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకన సుబ్రహ్మణ్యం, అయితం బుజ్జి, ఆరేటి రాజా, కడలి బాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎన్ కళాశాల యాజమాన్యం చేయూత

నరసాపురం టౌన్, జనవరి 4 : స్థానిక 22వ వార్డులో అగ్ని ప్రమాద బాధితులను గురువారం వైఎన్ కళాశాల యాజమాన్యం ఆదుకుంది. ప్రమాదం జరిగిన తీరును పాలకవర్గ సభ్యులు అడిగి తెలుసుకున్నారు. దగ్ధమైన ఇళ్లు, సామగ్రిని పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. నివాసాలు కోల్పోయిన వారికి పక్కా గృహాలు కట్టించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైఎన్ కళాశాల యాజమాన్యం నుంచి తగిన సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కోశాధికారి యర్రమిల్లి గోపాల కృష్ణమూర్తి, బీఈడీ కళాశాల కరస్పాండెంట్ పోలిశెట్టి రఘురామ్ పాల్గొన్నారు.



బాధితులకు దుస్తులు పంపిణీ చేస్తున్న వైఎన్ కళాశాల పాలకవర్గ సభ్యులు

వారంలో ఇళ్ల పట్టాలు : ఎమ్మెల్యే

నరసాపురం, జనవరి 4 : ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు వారం రోజుల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే మాధవనాయుడు చెప్పారు. గురువారం పట్టణానికి చెందిన న్యూలైఫ్ మినిస్ట్రీస్ సంస్థ బాధితులకు వంట సామాగ్రి, బియ్యం, నిత్యవసర వస్తువుల్ని అందించింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి వాటిని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాధితులు ఆధైర్య చెందనవసరం లేదన్నారు. రెండు నెలల్లో పక్కా గృహాలు నిర్మించి ఇస్తామన్నారు. కార్యక్రమంలో డెల్టా కమిటీ ఛైర్మన్ పొత్తూరి రామరాజు, వీసీ పొన్నాల నాగబాబు, రిటైర్ ఆర్డీవో కడలయ్య, కౌన్సిలర్ భరత లక్ష్మణ్, సంస్థ అధ్యక్షులు జాన్‌బాబు పాల్గొన్నారు.

లభ్యంకాని విద్యార్థి ఆచూకీ

మొగల్తూరు, జనవరి 4 : పేరుపాలెం బీచ్‌లో గల్లంతైన విద్యార్థి ఆచూకీ నాలుగురోజులైనా తెలియలేదు. దీంతో విద్యార్థి బంధువులు, కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. యలమంచిలి మండలం కలగంపూడిలోని జోగయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన 21 మంది విద్యార్థులు ఈనెల ఒకటో తేదీన పేరుపాలెం బీచ్‌కు వచ్చారు. వీరిలో ఒకరైన తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కోటి గ్రామానికి చెందిన తిగురుపల్లి మెహిపాల్ అంబేద్కర్ (17) గల్లంతయ్యాడు. అప్పటి నుండి అతని ఆచూకీ కోసం మొగల్తూరు పోలీసులు, విద్యార్థి కుటుంబ సభ్యులు తీరం వెంబడి గాలిస్తున్నారు.

చిట్టవరంలో 11 రహదార్ల నిర్మాణం

నరసాపురం రూరల్, జనవరి 4 : చిట్టవరంలో సీఎం నిధులు రూ. 2.20 కోట్లతో 11 రహదార్లను నిర్మిస్తున్నట్టు డీఈ నరసయ్య తెలిపారు. ఇప్పటికే ఆరు రహదార్ల పనులు ప్రారంభించామని మిగిలిన వాటిని కూడా త్వరలో ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు.



పార్టీ నాయకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే మాధవ నాయుడు

మంత్రి లోకేష్ పర్యటన విజయవంతం చేయాలి

▸▸ ఎమ్మెల్యే మాధవనాయుడు

మొగల్తూరు, జనవరి4 : రాష్ట్ర పంచాయితీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు పిలుపునిచ్చారు. గురువారం మొగల్తూరులో నూతనంగా నిర్మించిన రూ.13 కోట్లు సీబీడబ్ల్యూ మంచినీటి ప్రాజెక్టు, బహిరంగ సభ ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం మొగల్తూరులోని ఆయన కార్యాలయంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. మంచినీటి ప్రాజెక్టు ప్రారంభం అనంతరం గాంధీబొమ్మల సెంటర్‌లో జరిగే సభలో గ్రామస్తులంతా హాజరయ్యేలా చూడాలన్నారు. లోకేష్ పర్యటన ద్వారా మండలంలో అసంపూర్తిగా ఉన్న సమస్యలు పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామన్నారు. ఆయన వెంట పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొత్తూరి రామరాజు, జడ్పీటీసీ గుబ్బల నాగరాజు, రాయుడు శ్రీరాములు, ఇందుకూరి శ్రీనివాసరాజు, ఉప సర్పంచ్ కుమార్ బాబు, జక్కంశెట్టి వెంకటేశ్వర రావు, పాలా రాంబాబు, గట్టెం శ్రీను, ఆరేటి రాజా, బస్వాని ఏడుకొండలు పాల్గొన్నారు.

సభకు తరలి రావాలి

మొగల్తూరు, జనవరి 4 : మొగల్తూరు గాంధీబొమ్మల సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించే జన్మభూమి సభను విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్ష, కార్యదర్శులు జక్కంశెట్టి వెంకటేశ్వరరావు, బళ్ళ శ్రీను కోరారు. సభకు రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నందున మండలంలోని పార్టీ శ్రేణులంతా విధిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

శివారు భూములకు సాగునీరు అందించాలి

మొగల్తూరు, జనవరి 4 : మొగల్తూరు పంచాయతీ న్యూచానల్, 45డీపీ చానల్స్ శివారు ప్రాంతాలకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు. ప్రధాన కాలువకు వంతు సమయంలోనూ పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదని దీంతో ఆయనకట్టు చానల్స్‌కు నీరు అందక ఊడ్పులు మరింత ఆలస్యం అవుతుందన్నారు. ఎగువ ప్రాంత రైతులు నారుమడులు సిద్ధం కావడంతో ఇంజిన్లు వేసుకుని వచ్చే కొద్దిపాటి నీటిని తోడుకుంటుండటంతో శివారుకు ఇంకనూ నీరు అందకపోవడంతో తాము సిద్ధం చేసుకున్న నారుమడికి నీరు తోడలేకపోతున్నామన్నారు. ఇకనైనా ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు వంతు సమయంలో కాలువపై పూర్తి పర్యవేక్షణ చేసి ప్రతి ఎకరాకు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న ఎంపీపీ కనకరాజు

పేదరికం లేని సమాజ స్థాపనే ప్రభుత్వ లక్ష్యం

నరసాపురం ఎంపీపీ వాతాడి కనకరాజు

నరసాపురం రూరల్, జనవరి 4 : పేదరికం లేని సమాజ స్థాపనే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ వాతాడి కనకరాజు అన్నారు. గురువారం మండలంలోని సీతారాంపురం సౌత్ గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. రాష్ట్రం ఆర్థికలోటులో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలు నిలుపుదల చేయలేదన్నారు. అర్హులందరికీ ఇళ్లు, రేషన్‌కార్డులు, పింఛన్లు ప్రభుత్వం వర్తింపజేస్తుందన్నారు. జన్మభూమిలో అందించిన ప్రతి అర్జీని పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే మాధవ నాయుడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. రూ.కోట్లు వెచ్చించి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. తొలుత విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సర్పంచ్ అడబాల అయ్యప్పనాయుడు, ఎంపీటీసీ దండుబొయిన రత్నప్రసాద్, ఎంపీడీవో కన్నమ నాయుడు, మహ్మద్ గౌస్, మాజీ ఎంపీటీసీ కేవీ త్రినాథ్ పాల్గొన్నారు.

వియ్యర్ చానల్ నిర్మాణం పూర్తికి వినతి

మొగల్తూరు, జనవరి4 : తమ గ్రామంలో పుష్కర కాలం పైబడి నిలిచిన పేరుపాలెం వియ్యర్ చానల్ నిర్మాణం పూర్తిచేయాలని కోరుతూ గ్రామస్తులు జన్మభూమిసభలో ఏకరుపెట్టారు. గురువారం మండలంలోని ముత్యాలపల్లి, మోడి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి సంకు మురళీకృష్ణ, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తహసీల్దార్ శ్రీపాద హరినాథ్ పాల్గొని ప్రభుత్వ పథకాలను వివరించారు. రెండు పంచాయతీల్లో 78 మందికి ఉపకార వేతనాలు, సంక్రాంతి కానుకలు, వడ్డీలేని రుణాలు పంపిణీ చేశారు.



సంక్రాంతి కానుకలు అందిస్తున్న జన్మభూమి మండల అధికారులు

నరసాపురం టౌన్
నరసాపురం - టౌన్ - అర్బన్ - క్రైం

10న ఆలయ భూములకు బహిరంగ వేలం

నరసాపురం టౌన్, జనవరి 4 : పేరుపాలెంలోని మదన గోపాలస్వామి ఆలయానికి సంబంధించిన భూములకు ఈనెల 10న బహిరంగ వేలం పాట నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో గణేశ్వరరావు తెలిపారు. గ్రామంలోని ఆలయ ప్రాంగణంలో మామిడితోట, మూడు సపోట తోటలకు ఒకేసారి పాట నిర్వహిస్తామన్నారు. పాటదారులు రూ.10 వేలు, రూ.5 వేలు, రూ.1000 చొప్పున దరావత్తు చెల్లించాలన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు భీమవరం దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో పాట జరుగుతుందన్నారు.

పేదలందరికీ త్వరలో గృహాలు

» ఎమ్మెల్యే మాధవనాయుడు

నరసాపురం, జనవరి 4 : పట్టణ పరిధిలో అర్హులైన పేదలందరికీ త్వరలో గృహాలు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే మాధవనాయుడు హామీ ఇచ్చారు. గురువారం పట్టణంలోని 9,14వ వార్డుల్లో జరిగిన జన్మభూమి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్‌కార్డులు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన మూడేళ్ల కాలంలో పట్టణ పరిధిలో సుమారు 900 మందికి పింఛన్లు అందజేశామన్నారు. ఎక్కువ సంఖ్యలో రేషన్‌కార్డులు ఇచ్చిన ఘనత కూడా సీఎం చంద్రబాబు పాలనకే దక్కుతుందన్నారు. పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దీనిలో భాగంగా వైఎస్సార్‌నగర్‌లో జీప్లస్ గృహాలు నిర్మించి ఇస్తామన్నారు. పట్టణంలో తాగునీరు సమస్య లేకుండా చూస్తామన్నారు. రానున్న ఏడాదిలో సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తామన్నారు. అనంతరం చైర్‌పర్సన్ రత్నమాల మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అర్హులకు అందించాలన్నదే తమ లక్ష్యమన్నారు. దీనికి అనుగుణంగానే రుణాలు, పింఛన్లు, గృహాలు ఇస్తామన్నారు. కార్యక్రమంలో డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పొత్తూరి రామరాజు, వీసీ పొన్నాల నాగబాబు, కౌన్సిలర్లు పెమ్మాడి శ్రీదేవి, సాయినాథ్ ప్రసాద్, అబిదా సుల్తాన, సీతారాముడు, కమిషనర్ రమణ, డీఈ శ్రీకాంత్, టీడీపీ నాయకులు కొప్పాడ రవి, కొల్లు పెద్దిరాజు, జక్కం శ్రీమన్నారాయణ, అంబటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవనాయుడు

సంక్షిప్తంగా

నేడు లోకేష్ పర్యటన ఇలా..

నరసాపురం, జనవరి 4 : రాష్ట్ర మంత్రి నారా లోకేష్ శుక్రవారం పాలకొల్లు పర్యటన ముగించుకుని సాయంత్రం 4 గంటలకు నరసాపురం పట్టణానికి విచ్చేస్తారని ఎమ్మెల్యే మాధవనాయుడు చెప్పారు. పాలకొల్లు రోడ్‌లోని ఇరిగేషన్ కార్యాలయం నుంచి మంత్రిని భారీ ర్యాలీగా తీసుకొస్తామన్నారు. మెయిన్ రోడ్, బ్రాహ్మణ సమాఖ్య, నందమూరికాలనీ మీదుగా స్మృతి వనం వరకు ర్యాలీ సాగుతోందన్నారు. అక్కడ రూ. 1.50 కోట్లతో నిర్మించిన మలశుద్ది ప్లాంట్‌ను మంత్రి ప్రారంభిస్తారన్నారు. అనంతరం ఇదే రోడ్డు మార్గం మీదుగా వచ్చి పాతబజార్ మీదుగా సీతారాంపురం మీదుగా మొగల్తూరు వెళ్తారన్నారు. అక్కడ రూ. 13 కోట్లతో నిర్మించిన భారీ మంచినీటి పథకాన్ని మంత్రి ప్రారంభించి సెంటర్‌లో జరిగే జన్మభూమి సభకు హాజరవుతారన్నారు.

నేడు జన్మభూమి సభలు

నరసాపురం, జనవరి 4 : పట్టణంలోని 13, 15, 16, 17వ వార్డుల్లో జన్మభూమి సభలను నిర్వహిస్తున్నట్టు కమిషనర్ రమణ తెలిపారు. చైర్‌పర్సన్ రత్నమాల ముఖ్య అతిథిగా విచ్చేస్తారన్నారు. వార్డు ప్రజలు జన్మభూమి సభలకు విచ్చేయాలని ఆయన కోరారు.

సబ్సిడీపై 50 ఐస్ ప్లాంట్‌లు

నరసాపురం టౌన్, జనవరి 4 : తీర ప్రాంత మత్స్యకారులకు సబ్సిడీపై 50 ఐస్‌ప్లాంట్‌లను అందిస్తున్నట్టు మత్స్యశాఖ ఏడీఈ డాక్టర్ రమణకుమార్ తెలిపారు. ఏర్పాటు చేసే ఐస్‌ప్లాంట్ సామర్థ్యం రెండు టన్నులు కలిగి ఉంటాయన్నారు. ఆసక్తి కలిగిన మత్స్యకారులు దరఖాస్తు చేసుకుంటే సబ్సిడీపై యూనిట్‌లు మంజూరు చేస్తామని ఆయన తెలిపారు.

అంధ విద్యార్థులకు పండ్లు పంపిణీ

నరసాపురం, జనవరి 4 : లూయి బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని బాష్యం స్కూల్ విద్యార్థులు పట్టణంలోని అంధుల పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు గురువారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లూయి కనిపెట్టిన లిపిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం అంధులకు అందుబాటులో ఉన్న కంప్యూటర్లు, వారికి బోధన ఏ విధంగా జరుగుతుందనే దానిపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆంజనేయులు, స్కూల్ ఇన్‌చార్జి స్వాతి పాల్గొన్నారు.

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	--
రాజరాజేశ్వరి	హలో
కనకదుర్గ	ఎంసీఏ

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	ఎంసీఏ
శ్రీదేవి జానకి మినీ	ఒక్క క్షణం

బీజీబీఎస్ విద్యార్థుల అవగాహన ర్యాలీ

నరసాపురం, జనవరి 4 : జన్మభూమిని పురస్కరించుకుని పట్టణంలోని బీజీబీఎస్ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మరుగుదొడ్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల దత్తత తీసుకున్న సీతారాంపురంలో ర్యాలీ జరిగింది. గ్రామస్థులకు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, మరుగుదొడ్ల అవశ్యకత తదితర విషయాలపై అవగాహన కల్పించారు. బహిరంగ మలవిసర్జన చట్టరీత్యా నేరమన్న విషయాన్ని తెలియజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ అమ్మాజీ, సర్పంచ్ అడబాల అయ్యప్పనాయుడు, ప్రోగ్రాం అధికారి రజిని పాల్గొన్నారు.

వైఎన్ కళాశాల.. వైఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మండలంలోని గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. చినమామిడిపల్లి, సరిపల్లి, పీఎంలంక, దర్భరేవు గ్రామాల్లో ఈ ర్యాలీలు జరిగాయి. ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు డాక్టర్ నాగేశ్వరరావు, యాకోబు పాల్గొన్నారు.

పట్టణంలో ప్లై ఓవర్ నిర్మించొద్దు

» కలెక్టర్‌కు వ్యాపారుల వినతి

నరసాపురం టౌన్, జనవరి 4 : జాతీయ రహదారి 216 విస్తరణ పనుల్లో భాగంలో పట్టణంలో ప్లై ఓవర్ నిర్మించొద్దంటూ గురువారం వ్యాపారులు ఏలూరులో కలెక్టర్ భాస్కర్‌కు వినతిపత్రం అందించారు. పట్టణ సెంటర్ నుంచి మొగల్తూరు రోడ్డు మీదుగా ప్రతిపాదించిన ఓ వంతెన వల్ల అనేక మంది వ్యాపారులు ఉపాధిని కోల్పోతారన్నారు. ఇటు నివాసాలకు కూడా భారీ నష్టం జరుగుతోందన్నారు. పట్టణంలోకి రోడ్డు రాకుండా బైపాస్ ద్వారా మళ్లించాలని విన్నవించారు. కార్యక్రమంలో కె.చంద్రశేఖర్, అన్నపూర్ణ, పి.శ్రీనివాస్, తిరుమాని నాగరాజు, తోట వెంకటసుబ్బాయమ్మ తదితరులు ఉన్నారు.

కోడి పందాల నియంత్రణకు
యాక్షన్ కమిటీలు

నరసాపురం, టౌన్, జనవరి 4 : పట్టణ, మండలాల్లో కోడి పందాలను నివారించేందుకు జాయింట్ యాక్షన్ కమిటీలను ఏర్పాటు చేశారు. గురువారం రెవెన్యూ, పోలీస్ అధికారులు సమావేశమై కమిటీలను ఎంపిక చేశారు. ఇందులో సీఐ, ఎస్ఐలు, తహసీల్దార్, పోలీస్ సిబ్బందితో పాటు టీపీవోలు సభ్యులుగా ఉంటారు. తొలి రోజున కమిటీలో సభ్యులైన తహసీల్దార్ సూర్యనారాయణరెడ్డి, ఎస్ఐలు చంద్రశేఖర్, సతీష్‌కుమార్ గతంలో కోడి పందాలను నిర్వహించిన ప్రదేశాలను పరిశీలించారు. ఈసారి పందాలకు స్థలాలు ఇస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. ఎక్కడైనా పందాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని కమిటీ కోరింది.

సబ్సిడీపై కొబ్బరి కురిడి
స్టోరేజ్ ప్లాంట్‌లు

నరసాపురం టౌన్, జనవరి 4 : కొబ్బరి సాగు రైతులకు కొబ్బరి కురిడి స్టోరేజ్ ప్లాంట్‌లు ఏర్పాటు చేస్తే వాటిని సబ్సిడీపై అందిస్తామని ఉద్యానవన శాఖ అధికారిణి విజయలక్ష్మి తెలిపారు. స్టోరేజ్ ప్లాంట్‌లో సుమారు రూ. 1.50 లక్షల కొబ్బరి కాయలను నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. దీనివల్ల మార్కెట్‌లో ధర వచ్చేంత వరకు నిల్వ చేసుకునేందుకు వీలుంటుందన్నారు. యూనిట్ ధర రూ.4.30 లక్షలు చెల్లిస్తే సబ్సిడీపై రూ.2.30 లక్షలు సబ్సిడీపై ఇస్తామన్నారు. రైతులు నిబంధనల ప్రకారం స్టోరేజ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆసక్తిగల రైతులు దరఖాస్తు చేసుకుంటే వారికి యూనిట్లను మంజూరు చేస్తామన్నారు.

నేడు మల్లవరంలో ఎస్‌బీఐ
రుణ బకాయిల పరిష్కార మేళా

నరసాపురం, జనవరి 4 : మల్లవరం గ్రామంలో శుక్రవారం స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రుణ బకాయిల రాజీ పరిష్కార మేళా నిర్వహిస్తున్నట్టు పట్టణ ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ రాజమోహన్ చెప్పారు. రుణాలు తీసుకుని వాటిని సకాలంలో చెల్లించలేని వారికి మాత్రమే ఈ మేళా వర్తిస్తుందన్నారు. పేరుకుపోయిన బకాయి మొత్తంలో సగం చెల్లిస్తే రుణ విముక్తి కల్పిస్తామన్నారు. ఎస్‌బీఐ బ్రాంచిల్లో రుణం తీసుకుని చెల్లించలేని బకాయిదారులంతా దీన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. మేళాకు ముఖ్య అతిథులుగా ఆర్‌ఎం తులసీదాస్, మంగరాజు విచ్చేస్తున్నారన్నారు. ఉదయం 10 గంటల నుంచి పంచాయతీ వద్ద ఈ మేళా జరుగుతుందన్నారు.

ఉపాధి కార్మికులకు
రూ. 3.20 కోట్ల చెల్లింపు

నరసాపురం, జనవరి 4 : మండలంలోని ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఏడు వేల మంది కార్మికుల పెండింగ్ వేతనాలు రూ.3.20 కోట్లు చెల్లించినట్టు ఎంపీడీవో కన్నమనాయుడు తెలిపారు. నాలుగు నెలలుగా పెండింగ్ పడిన జీతాల బకాయిలను ప్రభుత్వం కార్మికుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఆధార్ సీడింగ్ లేని 300 మంది కార్మికుల వేతనాలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సీడింగ్ అనంతరం వెంటనే వీరికి కూడా వేతనాలు ఖాతాల్లో వేస్తామని ఆయన తెలిపారు.

పంచాయతీల పర్యవేక్షణలో
అంగన్‌వాడీ కేంద్రాలు

నరసాపురం టౌన్; జనవరి 4: సబ్ డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగే అన్ని కార్యక్రమాలు పంచాయతీల పర్యవేక్షణలో ఉంటాయని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి ఇందిర తెలిపారు. గర్భిణులకు, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం, పిల్లలకు అందుతున్న ఆహార పదార్థాలు, కేంద్రాల నిర్వహణ కార్యక్రమాలన్నీ ఎప్పటికప్పుడు పంచాయతీ సభ్యులకు, నోటీస్ బోర్డుల్లో, రికార్డుల్లో నమోదు చేస్తున్నామన్నారు. దీనివల్ల అవినీతికి ఆస్కారం ఉండదన్నారు. అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందే అవకాశం ఉంటుదన్నారు.

నేడు మంత్రి లోకేష్ పర్యటన

యలమంచిలి, జనవరి4: కట్టుపాలెం నుంచి యలమంచిలిలంకకు రూ.1.20కోట్లతో వెళ్లే సీసీ రోడ్డ నిర్మాణానికి, ఆర్‌డీఎఫ్ నిధులు రూ. 1.66 కోట్లతో పూర్తి చేసుకున్న శిరగాలపల్లి గ్రామానికి వెళ్లే సీసీ రోడ్డును రాష్ట్ర పంచాయితీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఐటీశాఖ మంత్రి నారా లోకేష్ ఈనెల 5వ తేదీ శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం సందర్భంగా ప్రారంభిస్తారని ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు గురువారం తెలిపారు.

సంక్షిప్తంగా



సత్యనారాయణకు నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం

కాపులను బీసీల్లో చేర్చితే ఉద్యమమే

పాలకొల్లు అర్బన్, జనవరి4: కాపులను బీసీల్లో చేర్చితే అధికార, ప్రతిపక్ష పార్టీలను బంగాళాఖాతంలో కలిపేస్తామని రాష్ట్ర బీసీ నాయకుడు ముద్దాడ గణేష్‌భవాని యాదవ్, డివిజన్ అధ్యక్షుడు బీహెచ్ వెంకటేష్ వడయార్‌లు హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో డివిజన్ కార్యదర్శి చినిమిల్లి గణపతిరావుగౌడ్ అధ్యక్షతన పాలకొల్లు నియోజకవర్గ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్‌భవానీ మాట్లాడుతూ బీసీలు చేస్తున్న ఉద్యమాలు రాష్ట్రస్థాయిలో నిరహారదీక్షలు చేసే దశ వరకు దారితీయకముందే రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న కాపులను బీసీ ఎఫ్ జాబితాలో చేర్చే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కాపులకు కావాల్సిన రాయితీలు ఎన్ని ఇచ్చిన బీసీలు అభ్యంతరం చెప్పలేదని, అన్నారు. అనంతరం బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు గౌడ్‌ల ఆదేశానుసారం నూతన కమిటీలను నియమించారు. పాలకొల్లు నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షునిగా ముక్క సత్యనారాయణను నియమించి నియామక పత్రాన్ని అందజేశారు.

పించన్ల పంపిణీ

పాలకొల్లు టౌన్, జనవరి4: వృద్ధులను, కళాకారులను ఆదుకోవడం భగవంతునికి చేసే సేవలాంటిదని వైసీపీ పీఆర్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ యడ్ల తాతాజీ అన్నారు. గురువారం హోమియో ఆసుపత్రిలో పాలకొల్లు రూరల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొలుకులూరి జయప్రకాష్ నారాయణ అధ్యక్షతన పించన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

సినిమాలు

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	హలో
శ్రీనివాస	ఆక్సిజన్
శ్రీనివాస మినీ	టూ కంట్రీస్
శ్రీనివాసా డిజిటల్	10 (టెన్)
రంజని	సప్తగిరి ఎల్‌ఎల్‌బీ
అడబాల 1	ఎంసీఏ
అడబాల 2	మళ్లీ రావా..
మారుతి	ఒక్కక్షణం

ముందస్తు దాళ్వా .. సాగేనా...?

- నారు తయారైనా నీరు లేదు
- అడుగంటుతున్న కాలువలు
- ఆందోళనలో రైతులు



నారు తయారైనా నీరు లేకపోవడంతో నిలిచిపోయిన దమ్ములు

పాలకొల్లు రూరల్, జనవరి 4: నియోజకవర్గంలోని పాలకొల్లు, యలమంచిలి, పోడూరు మండలాల్లో సుమారు 35 వేల ఎకరాల్లో రైతులు వరిసాగు చేస్తున్నారు. ఈ ఏడాది నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు రైతులు ముందస్తు సాగుకు సిద్ధపడాలని అధికారులు పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు సూచనలు ఇచ్చారు. అయితే రైతులు ముందస్తు సాగుకు సిద్ధపడి నారుమడులు ముందుగానే వేసుకున్నా సాగునీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ అధికారులు డిసెంబర్ 31కే నాట్లు పూర్తి చేయాలని చెప్పినప్పటికీ ఆచరణలో సాధ్యం కాలేదు. యలమంచిలి మండలంలో 55శాతం, పాలకొల్లు మండలంలో 75శాతం, పోడూరు మండలంలో 90శాతం, ఆచంట మండలంలో 75 శాతం నాట్లు పూర్తి అయ్యాయని అధికారులు చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. పోడూరు మండలంలో పోడూరు, కొమ్ముచిక్కాల, పండితవిల్లూరు, యలమంచిలి మండలంలో చించినాడ, ఏనుగువానిలంక, బాడవా వంటి శివారు గ్రామాల్లో, పాలకొల్లు మండలంలో తిల్లపూడి, పాటిగరువు, లంకలకోడేరు, ఎస్. చిక్కాల, వెలివెల, వెంకటాపురం, దగ్గులూరు, గవరపేట, పాలమూరు తదితర ప్రాంతాల్లో నారు మడులు సిద్ధంగా ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో నీరు అందక దమ్ములు సైతం జరగలేదు. దీంతో రైతులు నారుమడులు ముదిరిపోతున్నాయని, ఇదే పరిస్థితి కొనసాగితే తీవ్ర ఇబ్బందులు పడతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఎస్.చిక్కాల, లంకలకోడేరు, చించినాడ, పోడూరు, తదితర ప్రాంతాల్లో పంట కాలువల్లో నీటి మట్టం పూర్తిగా తగ్గిపోయింది. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు సమన్వయంతో శివారు భూములకు పూర్తిస్థాయిలో నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బడుగు వర్గాల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల



గర్భిణులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

యలమంచిలి, జనవరి 4: బడుగు వర్గాల ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. నేరేడుమిల్లిలో గురువారం నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే రామానాయుడు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా సద్వినియోగపరచుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందిననాడే సంక్షేమ పథకాలకు సార్థకత లభిస్తుందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నా సంక్షేమ పథకాలకు కోట్లాది రూపాయలు కేటాయించిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందన్నారు. అర్హులైన 46 లక్షల మందికి ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్ళు మంజూరు చేశారని, వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీని ఇచ్చి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేయాలని ఎమ్మెల్యే నిమ్మల ప్రజలకు పిలుపునిచ్చారు. జన్మభూమిలో వచ్చిన ఫిర్యాదుల్ని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొప్పన సుజాత, జడ్పీటీసీ బోణం నాని, ఏఎంసీ వైస్ చైర్మన్ చిట్టూరి ఆంజనేయులు, పీతల శ్రీనివాస్, ఆరుమిల్లి రామశ్రీనివాస్, రత్నంరాజు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

పాలకొల్లు టౌన్, జనవరి4: ఆరోగ్య-పరిశుభ్రతపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పట్టణ ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపాల్ కె. శ్రీరామమూర్తి పిలుపునిచ్చారు. గురువారం ఎఎస్ఎన్ఎం డిగ్రీ కళాశాలలో మూడో రోజు నిర్వహించిన ఎస్ఎస్ఎస్ క్యాంప్‌లో ఆరోగ్య-పరిశుభ్రత అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మూర్తి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బయట మార్కెట్‌లో, హోటల్స్‌లో, ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాల్లో పరిశుభ్రత పాటించడం లేదని, తద్వారా ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. దీనిపై ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. పురపాలక సంఘం, స్వచ్ఛభారత్ విభాగం నుంచి శ్రీవిద్య, మణికంఠలు పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య-పరిశుభ్రతపై ప్రభుత్వం అనేక రకాల చర్యలు చేపట్టిందని, పటణాలు, నగరాల్లో పేరుకుపోయిన చెత్తను తడిచెత్త, పొడిచెత్తగా విభజించి తదానుగుణంగా డంపింగ్ యార్డులకు తరలిస్తున్నామన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ల సమన్వయకర్తలు పి.రాజబాబు, డాక్టర్ కె.రామానారాయణ, సీపీడీసీ కార్యదర్శి డాక్టర్ బీవీ రాఘవయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కాజ, కొంతేరు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురష్కరించుకుని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బహిరంగ మలవిసర్జనకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు.

మంత్రి లోకేష్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు, నాయకులు

పాలకొల్లు రూరల్, జనవరి4: పంచాయితీ రాజ్ శాఖ మంత్రి లోకేష్ జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి విచ్చేస్తున్నందున ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు, అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్‌లు అధికారులను ఆదేశించారు. యాళ్ళవానిగరువులో ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు వేదిక వద్ద ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు సభకు ఇతర గ్రామాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వస్తారని, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసు అధికారులు ప్రణాళిక బద్ధంగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ మాట్లాడుతూ సభా ప్రాంగణం వద్ద ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కోటేశ్వరావు, సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్‌గాంధీ, పట్టణ, రూరల్ సీఐలు కృష్ణకుమార్, రజనీకుమార్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎమ్మెల్యే రామానాయుడు వెంట రూరల్ పంచాయతీ సర్పంచ్ దొడ్డా శేషారత్నం, నోడల్ అధికారి ఎల్‌బీవీ సత్యానారాయణ, తహసీల్దార్ దాసి రాజు, దొడ్డా శ్రీనివాసరావు, వెంకటేవ్వరరావు, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

నూరుశాతం సబ్సిడీపై జింక్ సరఫరా : ఏవో సుజాత

పాలకొల్లు టౌన్, జనవరి 4: దాళ్వా సాగు చేసే రైతులు దమ్ములో తప్పనిసరిగా జింక్ విని యోగించాలని మండల వ్యవసాయాధికారిణి సుజాత తెలిపారు. గురువారం మండలంలోని మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ప్రభుత్వం నూరుశాతం సబ్సీడీపై అందించిన జింక్‌సల్ఫేట్‌ను రైతులకు అందించనున్నారు. సుజాత మాట్లాడుతూ మండలానికి 10 టన్నుల జింక్‌ను ప్రభుత్వం సరఫరా చేసిందని చెప్పారు. వ్యవసాయశాఖ ద్వారా ముడి జింక్‌ను 100 శాతం సబ్సీడీపై రైతులకు అందిస్తున్నామని, ఎకరానికి ముడి జింక్ 20 కిలోలు వాడటం వల్ల జింక్ లోపం నివారణ జరుగుతుందన్నారు.

సంక్షిప్తంగా

రేపు చాంబర్స్ డిగ్రీ కళాశాలలో ఉచిత వైద్యశిబిరం

పాలకొల్లు టౌన్,జనవరి 4: సద్గురు జిన్నూరు నాన్నగారి స్మృత్యర్థం స్థానిక ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో ఈనెల 6వ తేది శనివారం ఉదయం ఏలూరు ఆశ్రం ఆసుపత్రి వైద్యులచే ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరం నిర్వహించ నున్నట్లు ఛాంబర్స్ అధ్యక్షుడు కొప్పు సత్య నారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గోకరాజు గంగరాజు సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా మందులు అందిస్తారని, రోగులు తమ పాతవైద్య రిపోర్టులతో హాజరుకావాలని కోరారు. అవసరమైన వారికి స్కానింగ్ ఉచితంగా చేస్తారని, శిబిరంలో గుండె, మూత్రపిండాలు, ఎముకలు, నరాలు, తల, కంటి, చెవి, ముక్కు విభాగాల్లో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

ఎఎస్ఎన్ఎం కళాశాల సెమిస్టర్ ఫలితాలు విడుదల

పాలకొల్లు టౌన్, జనవరి 4: ఎఎస్ఎన్ఎం (అటానమస్) కళాశాలకు సంబంధించి 1, 3, 5 సెమిస్టర్ల ఫలితాలు విడుదలైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.శ్రీరామమూర్తి గురువారం తెలిపారు. 5వ సెమిస్టర్‌లో సాయి ప్రత్యూష 900 మార్కులకు 880 మార్కులు 3వ సెమిస్టర్‌లో గీతిక 700 మార్కులకు 613 మార్కులు,1వ సెమిస్టర్‌లో పూర్ణేష్ 750 మార్కులకు 667 మార్కులు సాధించారన్నారు. వీరిని కళాశాల గవర్నింగ్ బాడీ సభ్యుడు నిమ్మకాయల రామకృష్ణ, కార్యదర్శి డాక్టర్ రాఘవయ్య, ఎగ్జామ్స్ కంట్రోలర్ సత్యనారాయణ, సాయికృష్ణ, దేవదత్తం అభినందించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి సభలు

» **ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్**

పాలకొల్లు రూరల్, జనవరి 4: ప్రజా సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు కార్యక్రమాలు జరుగుతున్నాయని జన్మభూమి సభల్లో వచ్చిన అన్ని సమస్యలను ప్రణాళిక బద్దంగా పరిష్కరించాలని ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ అన్నారు. గురువారం మండలంలోని వెలివెల, కాపవరం, దిగమర్రు గ్రామాల్లో జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కాపవరంలో జరిగిన జన్మభూమి సభకు సర్పంచ్ అంగర అనిత అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ రామ్మోహన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమస్యలను తెలుసుకుని సత్వరమే పరిష్కరించే విధంగా సభలు నిర్వహిస్తున్నామన్నారు. జాయింట్ కలెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని సంబంధిత ప్రభుత్వ శాఖలు ద్వారా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులైనవారందిరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందితేనే ఆ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని దీనిపై మండల స్థాయి అదికారులు దృష్టి సారించాలని కోటేశ్వరరావు కోరారు. సబ్ కలెక్టర్ సుమిత్‌కుమార్ గాంధీ మాట్లాడుతూ జన్మభూమి సభల్లో అర్హులైన వారరందరూ ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పించన్లు, బ్యాంక్ రుణాల కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రెవెన్యూ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే తహసీల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ దాసి రాజు, ఎంపీటీసీ విజయలక్ష్మి, అంగర వరప్రసాద్, సర్పంచ్ వీరవల్లి రమాదేవి, ఎంపీటీసీ దొమ్మేటి ఏసు, కోటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్న ఎమ్మెల్సీ అంగర

పరిసరాల పరిశుభ్రతపై డీఎన్నార్ విద్యార్థినుల అవగాహన ర్యాలీ

పాలకొల్లు, జనవరి 4: పరిసరాలను పరిశుభ్రతపై డీఎన్నార్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు అవగాహన ర్యాలీ గురువారం దత్తత గ్రామమైన దిగమర్రు గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ విభాగం అధిపతి డీవీఎస్ లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పరిసరాల పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓడీఎఫ్ సర్వేని సమీక్షించారు. మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యా ర్థులకు బహిరంగ మల విసర్జన వలన కలిగే దుష్ఫలితాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సుందరసింగ్, కెఎస్‌వీ రంగారావు, శైలజ, లలిత, ప్రమీలా రాణి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.



పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహిస్తున్న డీఎన్నార్ కళాశాల విద్యార్థినులు

గజల్ శ్రీనివాస్‌ను సమర్థిస్తున్న మంత్రిని బర్తరఫ్ చేయాలి

» **మాజీ ఎమ్మెల్యే దిగుపాటి**

పాలకొల్లు అర్బన్,జనవరి 4: మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ వీడియోలతో సహా దొరికిపోయి అరెస్టు అయిన గజల్ శ్రీనివాస్‌ను వెనకేసుకొస్తున్న దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావును మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చయాలని కుల వివక్ష పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దిగుపాటి రాజగోపాల్ డిమాండ్ చేశారు. గజల్ శ్రీనివాస్ చేతిలో ఎంతో మంది అమ్మాయిల జీవితాలు నాశనం అయ్యాయని ఫిర్యాదు చేసిన ఆమె బహిరంగంగా మీడియాకు చెప్పినప్పటికీ మంత్రి వెనకేసుకుని రావడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. అంతా చీత్కరించు కుంటుంటే మంత్రి మాత్రం గజల్ శ్రీనివాస్ తనకు చిన్నప్పటి నుంచి తెలుసునని, ఎంతో మంచివాడని కితాబు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని రాజగోపాల్ ప్రశ్నించారు. ఇప్పటికైనా తమ వ్యాఖ్యలను మంత్రి వెనకకు తీసుకుని ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని గజల్ శ్రీనివాస్‌పై చట్టపరంగా అన్ని కోణాల్లో దర్యాప్తుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని రాజగోపాల్ కోరారు.

7 నుంచి భారతీయ విద్యాభవన్స్‌లో సంక్రాంతి సంబరాలు

పాలకొల్లు టౌన్, జనవరి 4: స్థానిక భారతీయ విద్యాభవన్స్‌లో ఈనెల 7 నుంచి సంక్రాంతి పండుగ పురస్కరించుకుని తెలుగు వెలుగల సంక్రాంతి సంబరాల ఆనందోత్సాహాలు పేరుతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు భారతీయ విద్యాభవన్స్ చైర్మన్ చెరుకువాడ శ్రీరంగ నాథరాజు గురువారం తెలిపారు.

సగం చెరువులో భజన

పాలకొల్లు అర్బన్, జనవరి4: సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సగం చెరువు గ్రామంలో శ్రీకొదండ రామాలయం వద్ద బుధవారం రాత్రి ద్వారాకా తిరుమల దేవస్థానం నుంచి వచ్చిన భజన గురువు అలిగి తోట రాజు ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. చిన నాగేశ్వరరావు, మహదేవయ్య, నరసింహారావు, లక్ష్మీ నారాయణ, గుత్తుల మీరయ్య, వరలక్ష్మి, వెంకాయమ్మ, శారద, వసుధ పాల్గొన్నారు.

ముున్సిపల్ కుళాయిలు బంద్

» **కుంటి సాకులు చెబుతున్న వాటర్స్ వర్క్స్ సిబ్బంది**

» **కమిషనర్ కుటుంబానికి తప్పని పాట్లు**

పాలకొల్లు టౌన్, జనవరి 4: పట్టణంలో లాకు డౌన్ ప్రాంతంలోని 22వ వార్డు నుంచి 31వ వార్డు వరకు గురువారం సాయంత్రం మునిసిపల్ కుళాయిలు ద్వారా సరఫరా చేసే తాగునీటిని బంద్ చేశారు. ఆయా వార్డుల ప్రజలు వాటర్‌వర్క్స్ సిబ్బందికి ఫోన్ చేయగా జన్మభూమి-మాఊరు కార్యక్రమం కోసం కుళాయిలకు నీటి సరఫరా విడుదల చేయ వద్దు అని ఆదేశాలు ఉన్నాయని కుంటి సాకులు చెబుతున్నారన్నారు. అయితే గురువారం 22వ వార్డు నుంచి 31వ వార్డు వరకు ఏవిధమైన ప్రభుత్వ కార్యక్రమాలు జరగ లేదు. అయినప్పటికీ తాగునీరు సరఫరా చేయకుండా కుంటి సాకులు చెబుతుండటం ఏమిటని పలువురు విస్తుపోతున్నారు. ఇది ఇలా ఉండగా 22వ వార్డు నుంచి 31వ వార్డు వరకు ఉన్న ప్రజలు తాగునీటికి పురపాలక సంఘ కుళాయిలుపైనే ఆధారపడి ఉన్నారు. తాగునీటికి కొనుగోలు చేసుకోగలిగిన కుటుంబాలు వేళ్ళపైనే లెక్కించవచ్చు. దీంతో ఆయా వార్డు ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లాకు డౌన్‌లో నివాసం ఉంటున్న మున్సిపల్ కమిషనర్ కుటుంబానికీ తాగునీటి ఇక్కట్లు తప్పలేదు.

కోడిపందాలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు

» **పట్టణ సీఐ కృష్ణకుమార్**

పాలకొల్లు టౌన్, జనవరి 4: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఎవరైనా పేకాట, కోడిపందాలు, జూదం వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ కృష్ణ కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు పట్టణంలో పలు ప్రాంతాల్లో హెచ్చరికలతో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశామని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు మద్యం సేవించి అల్లర్లు చేయడం, కోడి పందాలు, జూదాలు, పేకాట స్థావరాలు నిర్వహించడం, వంటి అసాంఘిక కార్యక్రమాలు చేపడితే ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు కోడి పందాలు నిర్వహించే వారిపైనా, వారికి సహకరించే వారిపైనా బైండవర్ కేసులు పెడతామని హెచ్చరించారు. అలాగే గుండాట, పేకాట, ఆడేవారిపైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని అటువంటి అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే తమకు సమాచారం అందించాలని కోరారు.



పేకాట, కోడిపందాలు, జూదం వంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు కుంటామంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

7 నుంచి సబిత కళాశాలలో వాలీబాల్ పోటీలు

పాలకొల్లు టౌన్, జనవరి 4: ఈనెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు పట్టణంలోని డాక్టర్ సబితా మహిళా జూనియర్ కళాశాల ఆవరణలో అమెరికన్ ప్రోగ్రసివ్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల సందర్భంగా బాలికల వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సిరియా జోసెఫ్ కొరియా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కళాశాలల నుంచి జూనియర్, డిగ్రీ విద్యార్థినులు రెండు టీములుగా పోటీలలో పాల్గొనవచ్చునని, ప్రవేశ రుసుం ఉచితమని తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలు నగదు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన దలచిన క్రీడాకారిణులు ఈనెల 6వ తేదీ శనివారం లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 99491 85444 నెంబరుకు ఫోన్ చేసి తెలుసు కోవచ్చునని కొరియా ప్రకటనలో పేర్కొన్నారు.

పోలవరం
నియోజకవర్గం

పోలవరం - కొయ్యలగూడెం - బుట్టాయిగూడెం - జీలుగుమిల్లి - టి.నరసాపురం

ఉత్తమ ఉపాధ్యాయిని పీఎస్ కళ్యాణికి అభినందనలు


పీఎస్ కళ్యాణి

టి.నరసాపురం, జనవరి 4 : ఉత్తమ ఉపాధ్యాయినిగా అవార్డు అందుకున్న నరసాపురం చినగుర్వాయి గూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని పీఎస్ కళ్యాణికి ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ నల్లూరి వెంకటచలపతిరావు అభినందనలు తెలిపారు. బుధవారం ఏలూ రులో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఆమె అవార్డు ను అందుకున్నారు. అభినందనలు తెలిపిన వారిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి, ఎంఈవో రామూర్తి, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో వేణుగోపాలరెడ్డి ఉన్నారు.

సంక్షిప్తంగా

దౌర్జన్యంపై కేసు నమోదు

బుట్టాయగూడెం, జనవరి 4 : దుద్దుకూరు రామచంద్రరావు అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు దుద్దుకూరు దుర్గాప్రసాద్, దుద్దుకూరు రవీంద్రనాథ్ ఠాగూర్‌లపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఈనెల 16న కేఆర్ పురం ఐటీడీఏ వద్ద పైన పేర్కొన్న వ్యక్తులు తనపై దౌర్జన్యం చేశారని రామచంద్రరావు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దుర్గారావు తెలిపారు. ఇదిలావుండగా రామచంద్రరావు మరికొందరిపైనా దుద్దుకూరు దుర్గాప్రసాద్ కూడా ఫిర్యాదు చేసినట్టు చెప్పారు.

బహిరంగ మలవిసర్జనతో వ్యాధులు విజృంభణ

బుట్టాయగూడెం, జనవరి 4 : బహిరంగ మలవిసర్జన వల్ల వ్యాధులు విజృంభిస్తాయని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.సుబ్రహ్మణ్యం అన్నారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా గురువారం కళాశాల విద్యార్థులు బుట్టాయగూడెంలో ర్యాలీ నిర్వహించి నెహ్రూ బొమ్మ సెంటరులో మానవహారంగా ఏర్పడ్డారు. చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం పెరిగింది అంటూ నినాదాలు చేశారు. అధ్యాపకులు బి.రామారావు, డాక్టర్ ఎస్.అక్కులన్న, ఎస్.ముక్కయ్య, ఎన్.వెంకటరమణ, కార్యదర్శి సుదీప్తి పాల్గొన్నారు. బూసరాజుపల్లి గిరిజన గురుకుల బాలికల పాఠశాల, కళాశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వర్లు, పీడీ నాగభూషణం, అధ్యాపకులు పాల్గొన్నారు.

కేఆర్ పురంలో స్పెల్-బీ

గిరిజన గురుకులం సొసైటీ అమరావతి ఆదేశాల మేరకు ఏజెన్సీలోని బుట్టాయగూడెం, కేఆర్ పురం, బర్రింకలపాడు గిరిజన గురుకులాల్లోని విద్యార్థులకు గురువారం కేఆర్ పురం గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో స్పెల్-బీ కార్యక్రమం నిర్వహించారు. 5 నుంచి 9 తరగతుల విద్యార్థులు పాల్గొనగా.. బూసరాజుపల్లికి చెందిన కె.మమత, టి.ప్రతిభ, ఎస్.జాహ్నవి, టి.నివేదిత ప్రథమస్థానం, ఎ.కీర్తి, కె.కల్పన జ్యోతిర్మయి, ఎం.సమీర ద్వితీయ స్థానంలో నిలిచారని జిల్లా సమన్వయకర్త డీవీ ప్రసాద్‌బాబు తెలిపారు.

6న జాబ్‌మేళా

పోలవరం, జనవరి 4 : ఈనెల 6వ తేదీన పోలవరం నిరుద్యోగులకు ఉపాధి కల్పించే విధంగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నారు. విశాఖపట్నంకు చెందిన క్రిస్టల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో గిరిజన సమత కుటుంబ సలహా కేంద్రం సహకారంతో పోలవరం పంచాయతీ కార్యాలయంలో సంయుక్తంగా జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు బొరగం వెంకటలక్ష్మి తెలిపారు. 18 నుంచి 25 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న నిరుద్యోగులంతా సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు, రేషన్‌కార్డు ఫొటోలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయిన వారికి 35 రోజుల పాటు ఉచిత భోజనం, వసతితో శిక్షణ అనంతరం హైదరాబాద్‌లోని ప్రముఖ ఫార్మ కంపెనీల్లో రూ.8వేల నుంచి రూ.12వేల వరకు జీతంతో ఉద్యోగం కల్పించనున్నట్లు చెప్పారు.

జన్మభూమి సభల్లో సమస్యలకు పరిష్కారం


చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న స్పెషలాఫీసర్ మోహనరావు

బుట్టాయగూడెం, జనవరి 4 : ప్రజా సమస్యల పరిష్కారానికి చక్కని వేదిక జన్మభూమి గ్రామసభలని స్పెషలాఫీసర్ సి.మోహనరావు అన్నారు. గురువారం నిమ్మలగూడెం, అచ్చియ్యపాలెం పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌లు కుర్ర మాధవి, సరియం చల్లయ్య అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. నిమ్మలగూడెం గ్రామసభలో స్పెషల్ ఆఫీసర్ మోహనరావు మాట్లాడుతూ గ్రామసభకు వచ్చే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇళ్ళు, స్థలాలు, రోడ్డు, డ్రైన్ల కోసం అత్యధికంగా దరఖాస్తులు వస్తున్నాయన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ అధైర్యపడవద్దని టీడీపీ మండల అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు అన్నారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. బోయ, వాల్మీకులను ఎస్టీల్లో చేర్చవద్దంటూ జన్మభూమి అధికారులకు ఆదివాసీలు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్‌వీఎస్ ప్రసాద్, తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్, పాయం గవరయ్య, వైస్ ఎంపీపీ సున్నం నాగేశ్వరరావు, ఎంపీటీసీలు రవ్వా రామలక్ష్మి, పూనెం బోడయ్య, ఎన్ఎస్ నందా, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

కొరుటూరులో జన్మభూమిని బహిష్కరించిన గిరిజనులు

పోలవరం, జనవరి 4 : కొరుటూరు గ్రామంలో గిరిజనులు జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరించారు. పోలవరం ప్రాజెక్ట్‌లో ముంపు గ్రామమైన తమకు నేటికీ భూమికి భూమి ప్యాకేజీ సక్రమంగా అందలేదని.. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ఎందుకు పట్టించుకోలేదని గిరిజనులు అధికారులను ప్రశ్నించారు. కేవలం రేషన్‌కార్డులు, పింఛన్‌ల కోసమే ఏర్పాటు చేసే జన్మభూమి సభలు మాకు వద్దన్నారు. దీంతో సాయంత్రం వరకు వేచిచూసిన ఎంపీడీవో నిర్మలా జ్యోతి, పలు శాఖల అధికారులు వెనుదిరిగారు. చేగొండపల్లిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో తహసీల్దార్ ముక్కంటి, ఎంపీపీ పైలా అరుణకుమారి లబ్ధిదారులకు పింఛన్‌లు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు.

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

టి.నరసాపురం, జనవరి 4 : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవడానికి జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు అన్నారు. బందంచర్ల, కేతవరం గ్రామాల్లో గురువారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఉపాధి హామీ పథకం కింద గునపాలు పంపిణీ చేశారు. ఆయా చోట్ల పది మంది గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జయవరపు శ్రీరామమూర్తి మాట్లాడుతూ అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్టు తెలిపారు. జడ్పీటీసీ సభ్యుడు నల్లూరి వెంకటచలపతిరావు మాట్లాడుతూ గ్రామాల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పరసా ప్రభాకర్, పి.కుమారి, వైస్ ఎంపీపీ అద్దంకి జగ్గారావు, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నమనేని మధు, మండల ప్రత్యేక అధికారి బీఎం కుమార్, సొసైటీ అధ్యక్షుడు బొంతు సత్యనారాయణ, గంటా సతీష్, వాసిరెడ్డి రామోహనరావు, భీమవరపు జగన్మోహనరావు, జయవరపు శ్రీనివాసరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాంస్కృతిక సంబరాలు

కొయ్యలగూడెం, జనవరి 4 : జన్మభూమి కార్యక్రమాల్లో సాంస్కృతిక, సంక్రాంతి సంబరాలు కన్పించాయి. గురువారం మండలంలోని డిప్పకాయలపాడు, బోడుగూడెం గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బోడుగూడెంలో ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. రెండు గ్రామాల్లోనూ కొత్తగా పింఛన్లు, చంద్రన్న కానుకలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అయినపర్తి చందన, జడ్పీ వైస్ చైర్మన్ చింతల వెంకటరమణ, ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, డిప్పకాయలపాడు సర్పంచ్ గొడ్డటి రాణి, బోడుగూడెం సర్పంచ్ శుక్లబోయిన సత్యనారాయణ, ఎంపీటీసీలు కూనపం రాజారత్నం, చవల శేషారత్నం, ఉప సర్పంచ్‌లు ప్రసాద్, గద్దె భద్రం, తహసీల్దార్ కృష్ణజ్యోతి, ఎంపీడీవో ఎం.రాజు, టీడీపీ నాయకులు కాకర్ల శేషు, ముప్పనాపల్లి వెంకటేశ్వరరావు, నక్కా రవి, గెడా నాగబాబు తదితరులు పాల్గొన్నారు.


బోడుగూడెంలో రంగవల్లులు తీర్చిదిద్దుతున్న విద్యార్థులు

కాంగ్రెస్ నేతల పాదయాత్రపై పోస్టర్ విడుదల

పోలవరం, జనవరి 4 : పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం తక్షణమే పూర్తిచేయాలంటూ ఈనెల 7వ తేదీన ఏపీసీసీ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభించనున్నట్టు పోలవరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతాల ప్రసాద్ తెలిపారు. గురువారం పాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను పోలవరంలో విడుదల చేశారు. ధవళేశ్వరం నుంచి ప్రారంభమయ్యే పాదయాత్ర 9వ తేదీన పోలవరం చేరుకుంటుందన్నారు. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి, పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జునఖర్గే పాల్గొంటారన్నారు. 10న పోలవరంలో సత్యాగ్రహం ఉంటుందన్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. పార్టీ నియోజకవర్గ నాయకులు కంగాల పోశిరత్నం, పలువురు నాయకులు పాల్గొన్నారు.


వెంకటాపురంలో పొగాకు తోటలను పరిశీలిస్తున్న దృశ్యం

పొగాకు క్యూరింగ్, గ్రేడింగ్‌పై రైతులకు శిక్షణ

టి.నరసాపురం, జనవరి 4 : పొగాకు పంటకు తగిన మోతాదుల్లో పురుగుమందులు వాడాలని జంగారెడ్డిగూడెం ఏరియా ఐటీసీ మేనేజర్ ప్రశాంత్‌జోషి తెలిపారు. వెంకటాపురంలో క్యూరింగ్, గ్రేడింగ్, పంట అనంతరం తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు గురువారం శిక్షణా శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జోషి మాట్లాడుతూ పంట దశలో పురుగుమందుల అవశేషాలు ఎంత మోతాదులో వాడాలో తెలుసుకోవడానికి స్పెక్ట్రో మీటర్ వాడకంలోకి రానుందని తెలిపారు. క్యూరింగ్, గ్రేడింగ్‌లో తీసుకోవాల్సిన మెళకువలను వివరించారు. అన్యపదార్థాలు లేని పొగాకును పండించాలన్నారు. జీపీవ ప్రతినిధి జి.గోరేశంకర్, పీఎస్ఎస్ ప్రతినిధి ఎన్.నాగేంద్ర, వేలం నిర్వహణాధికారి ఆర్.రమేష్‌బాబు, క్షేత్ర అధికారులు బి.శ్రీహరి, కె.సుధీర్, ఆర్.ఆనందరావు, ఎన్.అరుణ, ఎస్.రామ్‌కుమార్, ఐటీసీ డెవలప్‌మెంట్ మేనేజర్ వివేక్, రైతు సంఘ అధ్యక్షుడు సత్యం, ఎల్.సత్యనారాయణ పాల్గొన్నారు.


కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి సురేష్‌ప్రభును కలిసిన ఎంపీలు, పొగాకు రైతులు

అనధికారిక సిగరెట్ల తయారీని అరికట్టాలి

కేంద్ర మంత్రి సురేష్‌ప్రభును కలసిన ఎంపీలు, రైతులు

కొయ్యలగూడెం, జనవరి 4 : దేశంలో అనధికారికంగా సిగరెట్లు తయారు చేస్తున్న కంపెనీలను అరికట్టాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి సురేష్‌ప్రభును ఎంపీల బృందం, పొగాకు రైతులు కోరారు. గురువారం ఢిల్లీలో జిల్లా పొగాకు రైతులు ఎంపీ మాగంటి బాబుతో కలిసి కేంద్ర మంత్రికి సమస్యలను వివరించారు. దేశంలో అనధికారికంగా 25శాతం సిగరెట్లు తయారు అవుతున్నాయని దీనివల్ల రైతులకు తీవ్రనష్టం వాటిల్లుతుందన్నారు. అలాగే ఎఫ్‌ఎల్‌ఎస్ పొగాకు బ్యారన్‌లను మార్చుకునే వెసులుబాటును కూడా రైతులకు కల్పించాలని ఎంపీలు కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు గల్లా జయదేవ్, మురళీమోహన్, కొత్తపల్లి గీత, హరిబాబు, రైతు నాయకులు పరిమి రాంబాబు, గద్దె శేషగిరి ఉన్నారు.

తణుకు
నియోజకవర్గం

తణుకు - తణుకు రూరల్ - ఇరగవరం - అత్తిలి

విద్యార్థులకు సురక్షిత నీరు

తణుకు, జనవరి 4: జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా తణుకు మండలం దువ్వ నెంబర్ 3 ప్రాథమిక పాఠశాలలో శ్రీ వసుధ ఫౌండేషన్ సహకారంతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను జడ్పీ చైర్మన్ బాపిరాజు,ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ గురువారం ప్రారంభించారు.



సంక్షిప్తంగా



'దళితులపై దాడులు తగవు'

తణుకు, జనవరి 4: బీమా కోరేగావ్‌లో దళితులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు డిమాండ్ చేశారు. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడారు. మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. కార్యక్రమంలో నాయకులు కౌరు వెంకటేశ్వరరావు, ఆకుల కిరణ్, జనసేన నాయకులు అనుకుల రమేష్,కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి డి.రామకృష్ణ, సీపీఎం నాయకులు పీవీ ప్రతాప్, సుధీర్‌బాబు పాల్గొన్నారు.

'పందాలు నిర్వహించొద్దు'

ఇరగవరం, జనవరి 4 : కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్‌ఐ గుబ్బల శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇరగవరం మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో ఎవరైనా కోడి పందాలు నిర్వహిస్తే ఆ గ్రామంలోని వీఆర్‌వో, పంచాయతీ సెక్రటరీలు బాధ్యత వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో తణుకు ఎక్సయిజ్ సీఐ సుబ్బారావు, తహసీల్దార్ జి. మమ్మి, ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి ఆర్‌ఐ తోట సాయిబాబు, ఎంఈవో శ్రీనివాసరావు, డీటీ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.



కందుల శ్రీనివాస్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

కందుల శ్రీనివాస్‌కు పరామర్శ

అత్తిలి : వెంకట్రామ థియేటర్ అధినేత కందుల శ్రీనివాస్ మాతృమూర్తి సత్యవతి మృతి బాధాకరమని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఈ మేరకు సర్పంచ్ కందుల కల్పన, కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి సంతాపం తెలిపారు. అదే విధంగా వైసీపీ నాయకులు కారుమూరి నాగేశ్వరరావు, చీర్ల రాధయ్య పరామర్శించారు.ఏఎంసీ మాజీ చైర్మన్ దాసం బాబ్జి, నల్లూరి చిన్ని, ఎంపీపీ కేతా సత్యనారాయణ, అనాల ఆదినారాయణ, కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ, ఎంపీటీసీ పూతినీడి శ్రీనివాస్, ఉన్నమట్ల శ్రీను, గోనా మావుళ్ళు ,నాగేశ్వరరావు, మద్దాల నాగేశ్వరరావు, పైబోయిన సత్యనారాయణ పరామర్శించారు.



అందుకోండి కానుక : లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుక అందజేస్తున్న జడ్పీ చైర్మన్ బాపిరాజు, ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తదితరులు



అత్తిలిలో కొత్త రేషన్ కార్డు అందజేస్తున్న ఎంపీపీ కేతా సత్యనారాయణ, తహసీల్దార్ కనకరాజు తదితర నాయకులు

రుణమాఫీ ఘనత చంద్రబాబుదే

జన్మభూమి మా ఊరు సభలో జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు

తణుకు : దేశ చరిత్రలోనే 24 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని జడ్పీ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు అన్నారు. జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం తణుకు మండలం దువ్వ, తేతలి గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర విభజన తరువాత కష్టాల్లో ఉన్నా కూడా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబుది కాదని నిరూపిస్తే ఇక్కడి నుంచి రాజీనామా చేస్తానన్నారు. జిల్లాలో 2 లక్షల 50 వేల కాపు కుటుంబాలుంటే 25 వేల కుటుంబాలకు రూ. 25 వేల నుంచి లక్ష వరకు సబ్సిడీ రుణాలు అందించామన్నారు.వైసీపీ నాయకులు చంద్రబాబుపై చేస్తున్న దుష్ప్రచారం మానుకోవాలన్నారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటి వరకు 1350 పింఛన్లకు రూ. 14 లక్షలు పంపిణీ చేస్తున్నామన్నారు. ఒక్క దువ్వ గ్రామంలోనే రూ. 20 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. ప్రతీ రోడ్డును సీసీ రోడ్డుగా తీర్చిదిద్దుతామన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని, సిమ్మెంట్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్, ఎన్‌టీఆర్ , వంగవీటి రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు స్కాలర్ షిప్ చెక్కులు పంపిణీ చేశారు. గర్భిణులకు సీమంతాలు, ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు ఆత్మకూరి బుల్లిదొరరాజు,చుక్కా సాయిబాబు, సర్పంచ్ ధనాల లక్ష్మీ, ఎంపీపీ కట్టా అనంతలక్ష్మి, తేతలి సర్పంచ్ కోట నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కర్రి గణపతిరావు, తహసీల్దార్ పీవీవీ సత్యవతి, ఎంపీడీవో జి. రమణ, కట్టా సూర్యారావు, గిద్దా ధనరాజు, వల్లూరి రామ్మోహన్ పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇళ్ళు : చైర్మన్

రాబోయే రోజుల్లో అందరికి ఇల్లు నిర్మించి ఇస్తామని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు.జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా గురువారం పట్టణంలోని 9,10,11,12 వార్డుల్లో నిర్వహించిన సభలో ఆయన మా ట్లాడారు.నాలుగు వార్డుల్లో రూ.5 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు.రేషన్‌కార్డుల్లో వేలిముద్రలు పడని వారికి సరుకులు అం దించే ఏర్పాట్లు చేస్తామన్నారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఎం.పార్థసారథి,పట్టణ టీడీపీ అధ్యక్షుడు కలగర వెంకట కృష్ణ, ఏఎంసీ చైర్మన్ తోట సూర్యనారాయణ, తాతపూడి మారుతీరావు, సానబోయిన రామకృష్ణ, సానబోయిన ఈశ్వరరావు,సత్యనారాయణ,జహంగీర్ బాషా, పల్లపరావు అరుణకుమార్ పాల్గొన్నారు.

అర్హులకే పథకాలు : ఎంపీపీ

అత్తిలి : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. ఈడూరు, దంతిపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి- మా ఊరు గ్రామ సభల్లో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికే సభలు నిర్వహిస్తున్నామన్నారు.కొత్తగా మంజూరైన రేషన్ కార్డులు, పింఛన్లు అందించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అల్లూరి సత్యనారాయణరాజు, కడలి పార్వతి, ఎంపీటీసీ సభ్యులు వెలగల వెంకటలక్ష్మి, వానపల్లి సుబ్బారావు, పూతినీడి శ్రీనివాసు, ప్రత్యేకాధికారి ఎస్. వెంకటేశ్వరరావు,ఎంపీడీవో ఆర్.విజయరాజు, తహసీల్దార్ కనకరాజు, ఎంఈవో సబ్బితి నర్శింహమూర్తి, ఈవోపీఆర్‌డీ ముత్యం వీరాస్వామినాయుడు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎస్. రూత్‌కుమారి, శ్రీదేవి, మండల పార్టీ అధ్యక్షుడు అనాల ఆదినారాయణ,చంటి, దాసం బాబ్జి, ఆల్తి సత్యనారాయణ,సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మళ్లీ నోటు.. లోటు

మూడు వారాలుగా బ్యాంకుల్లో నిలిచిన లావాదేవీలు

ఇరగవరం, జనవరి 4 : నోట్ల రద్దుతో మొదలైన నగదు కష్టాలు ఇంకనూ తీరలేదు.. ఖాతాదారులు వేధిస్తూనే ఉన్నాయి. అవసర సమయాల్లో డబ్బులు అందక ఇబ్బందులు పడుతూనే ఉన్నారు..బ్యాంకులకు వెళితే నగదు లేదంటున్నారు.. ఏటీఎంకు వెళితే నో క్యాష్ బోర్డులు దర్శనమిస్తు న్నాయి. దీంతో ఖాతాదారులు కాళ్లీడ్చుకుంటూ ఇంటి ముఖం పడుతున్నారు.ఇరగవరం మండలం రేలంగిలో ఉన్న ఆంధ్రాబ్యాంక్ పరిధిలో సుమారు 7 వేల మంది ఖాతాదారులు ఉన్నారు. వీరిలో చాలా మంది ప్రతీ రోజూ లావాదేవీలు కొనసాగిస్తారు.అయితే మూడు వారాల నుంచి ఖాతాదారులకు నగదు ఇవ్వలేక బ్యాంక్ అధికారులు చేతులెత్తేస్తున్నారు.రేలంగి గ్రామ పరిధిలో ఎక్కువగా రైతులు ఉంటారు. వ్యవసాయమే జీవనాధారం. అలాగే 370 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. ప్రస్తుతం వ్యవసాయ పనుల సీజన్ కావడంతో రైతులు బ్యాంకు వద్ద క్యూ కడుతున్నారు. అయినా నగదు ఇవ్వడంలేదు.దీంతో ఖాతాదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ పాత పద్ధతికి వచ్చేసిందని ఆందోళన చెందుతున్నారు.



సుమారు 4 వేల మంది రైతులు బ్యాంకులో నగదు లేకపోవడంతో కష్టాలు పడుతున్నారు. దీనిపై బ్యాంక్ అధికారులను అడిగితే చెస్ట్ నుంచి నగదు రావడం లేదు ఏం చేయ మంటారని ఎదురు ప్రశ్నిస్తున్నారు. అయితే మూడు వారాల నుంచి నగదు ఎందుకు పంపించడం లేదనేది అంతు చిక్కని విషయంగా మారింది. నగదు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్టు సర్పంచ్ మైనంపాము, ఉప సర్పంచ్ మార్కండేయులు తెలిపారు.

ఆ రూ. 15 కోట్లు ఏమైనట్టు

నిజానికి నోట్లు రద్దయిన తరువాత నుంచి ఇప్పటి వరకు రూ. 20 కోట్లు బ్యాంకుకు అందించారు. రూ. 20 కోట్లు బయటకు ఇచ్చేశారు. అయితే బయటకు వెళ్లిన నగదు కేవలం రూ. 5 కోట్ల మేర మాత్రమే డిపాజిట్ల రూపంలో బ్యాంకుకు వచ్చింది. బ్యాంకు నుంచి వెళ్లిన రూ. 15 కోట్లు ఏమైందో బ్యాంక్ అధికారులకు కూడా తెలియని పరిస్థితి. ఇలాగే కొనసాగితే బ్యాంకుల పరిస్థితి కష్టతరంగా మారుతుంది.



శివాపురం గ్రామస్థులతో మాట్లాడుతున్న కారుమూరి నాగేశ్వరరావు

'హామీలు అమలు చేయాలి'

అత్తిలి: ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి మండలం తిరుపతిపురం శివారు శివాపురంలో గురువారం నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అమలుకాని వాగ్దానాలతో ప్రజలను నమ్మించి అధికారం చేజిక్కించుకున్న చంద్రబాబు ఏ విధంగా అమలు చేయాలో తెలియక అయోమయంలో పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మద్దాల నాగేశ్వరరావు, మండల పార్టీ గౌరవాధ్యక్షుడు బుద్ధరాతి భరణీప్రసాద్, పైబోయిన సత్యనారాయణ, సర్పంచ్ రామరాజు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో... అన్నదానం మిన్న

తణుకు, జనవరి 4 : అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు. గురువారం తణుకు వెంకటేశ్వరస్వామి దేవస్థానం భక్తులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముక్కోటి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నాటకాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ చైర్మన్ దొమ్మేటి వెంకటసుధాకర్, ఏఎంసీ చైర్మన్ తోట సూర్యనారాయణ, గరగ రాంబాబు, తాతపూడి మారుతీరావు, చింతలపూడి సన్యాసిరావు, ఆలయ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లు..@ రూ.21కోట్లు

- లక్ష్యానికి చేరువలో తణుకు రిజిస్ట్రేషన్ కార్యాలయం
- ప్రభుత్వానికి పెరిగిన ఆదాయం

తణుకు, జనవరి 4 :
పెద్ద నోట్ల రద్దు కారణంగా డీలా పడిన రిజిస్ట్రేషన్లు.. గడచిన మూడు నెలల నుంచి ఊపందుకున్నాయి.. రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి భారీగానే ఆదాయం చేకూరుతోంది. గతేడాది నవంబర్‌కు ముందు రిజిస్ట్రేషన్ల శాఖ ప్రభుత్వ లక్ష్యం దాటలేకపోయింది. మూడు నెలలుగా వ్యాపారాలు పుంజుకోవడంతోపాటు రిజిస్ట్రేషన్ల ఆదాయం పెరిగింది. లక్ష్యానికి దగ్గరగా ఆదాయం వస్తోంది. తణుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో నోట్ల రద్దుకు ముందు 28 కోట్ల 77లక్షల రూపాయలు లక్ష్యం కాగా 20 కోట్ల 71 లక్షలు మాత్రమే ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. దీనిపై పెద్ద నోట్ల రద్దు ప్రభావం భారీగా పడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 22కోట్ల 54లక్షల 57 వేల రూపాయలు లక్ష్యం కాగా ఇప్పటికే 21 కోట్ల 54లక్షల రూపాయలు ఆదాయం సమకూరింది. పెద్ద నోట్ల రద్దు తరువాత కొంతకాలం రిజిస్ట్రేషన్‌లు గణనీయంగా తగ్గాయి. దీంతో రిజిస్ట్రేషన్ల ఆదాయమూ తగ్గింది. గడచిన మూడు నెలలుగా రిజిస్ట్రేషన్లు పుంజుకున్నాయి రిజిస్ట్రేషన్‌ల సంఖ్య గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా అమ్మకాలు, కొనుగోళ్ళు, దాన పట్టాలు, పంపకాలు ద్వారానే ఎక్కువ ఆదాయం సమకూరుతోంది. ఇటీవల కాలంలో ఈ మూడు ఖాతాల ద్వారానే భారీగా లావాదేవీలు జరగడం వల్ల ఆదాయం భారీగా పెరిగింది. వీటితోపాటు డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీట్స్ వంటివి కూడా జరుగుతున్నాయి. దీంతో పెద్ద నోట్లకు ముందు లక్ష్యాలు చేరలేకపోయినా రద్దు తరువాత సునాయాసంగా లక్ష్యం చేరే అవకాశం కనపడుతోంది. ప్రస్తుతం ఉన్న లక్ష్యం మార్చి నెలాఖరు వరకు ఉంటుంది. ఇప్పటికే 21 కోట్ల రూపాయలు వరకు ఆదాయం చేరింది. కేవలం కోటి మాత్రమే రావలసి ఉంది. రిజిస్ట్రేషన్లు ఇదే విధంగా కొనసాగితే ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి లక్ష్యం దాటిపోయే అవకాశమూ లేకపోలేదు.

లక్ష్యం చేరతాం

- వెంకటేశ్వరరావు, ఎస్ఆర్వో, తణుకు

పెద్ద నోట్లు రద్దయిన తరువాత కొన్నాళ్లు స్థబ్దతగా ఉన్నప్పటికీ ప్రస్తుతం బాగానే డాక్యుమెంట్లు వస్తున్నాయి. ఇటీవల కాలంలో బాగా ఆదాయం సమకూరింది. క్రయ విక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్‌లు వస్తున్నాయి. దీని వల్ల ప్రభుత్వ ఆదాయం బాగా పెరిగింది. దీని వల్ల రానున్న రోజుల్లో సునాయాసంగా లక్ష్యం చేరతాం.



తణుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతాల్లో నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు
తణుకు : 98495 92075,
తణుకు అర్బన్ : 99662 28917,
అత్తిలి : 98489 64821
ఇరగవరం : 96528 89592

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : **99854 11558**

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : **99854 11145**

పారిశుధ్యం మరింత మెరుగుపరచాలి



ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు, జనవరి 4 : ఆస్పత్రిలోనూ, పరిసర ప్రదేశాల్లోనూ పారిశుధ్యాన్ని మరింత మెరుగుపరచాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం తణుకు ఏరియా ఆస్పత్రిని సందర్శించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న మాతా శిశు సంరక్షణ భవనాన్ని పరిశీలించారు. త్వరగా భవనం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్, సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
దుప్పట్లు పంపిణీ

తణుకు అర్బన్, జనవరి 4 : వెంకట్రాయపురం లయన్స్ క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జగన్నాథపురంలో లయన్స్ సేవా కో-ఆర్డినేటర్ ఆత్మకూరి బుల్లిదొరరాజు ఆర్థిక సహాయంతో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కేవీ కిషోర్ కుమార్ చేతుల మీదుగా వంద మంది వయోవృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బ్యాంక్ కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. గర్భిణులకు రక్తహీనత రాకుండా ఐరన్ విటమిన్ మాత్రలు పంపిణీ చేశారు. క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు జీహెచ్.ప్రసాదరావు, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంజెఎఫ్‌కేవీ.కిషోర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 210దేశాల్లో విస్తరించి ప్రతీక్షణం ప్రపంచంలో ఏదో ఒక చోట నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీవీకే చౌదరి, కేశవమూర్తి, ఆర్‌వీ దేవి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

7 నుంచి మహా పాదయాత్ర

తణుకు, జనవరి 4 : పోలవరం 2019 కల్లా పూర్తి చేయాలని ఈనెల 7,8,9 తేదీల్లో రాజమహేంద్రవరం నుంచి పోలవరం వరకు మహా పాదయాత్ర పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని పట్టణ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. గురువారం పాదయాత్రకు సంబంధించిన గోడ పత్రికను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోవిడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు బొక్కా భాస్కరరావు, కడలి రామారావు, దిర్శిపో రామకృష్ణ, సవిరిగాని బోసు, నక్కా దశరథుడు, పంపన సుబ్బారావు, చేశెట్టి నాని, ఆకుల సాయి పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి

తణుకు, జనవరి 4 : షాదీఖానా నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మునిసిపల్ చైర్మన్ పరిమి వెంకన్నబాబు అన్నారు. తణుకు పాతూరులోని షాదీఖానా అదనపు భవనం నిర్మాణ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చంద్రబాబు నాయుడు మైనార్టీ వర్గాల ఆశలు కృషి మేరకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి.సాంబశివరావు, ఎస్‌వీఎస్ శర్మ, సొరపల్లి శ్రీనివాస్, తాతపూడి మారుతీరావు పాల్గొన్నారు.

సంఘటితంగా ఉద్యమిద్దాం

తణుకు, జనవరి 4 : భవన నిర్మాణ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. గురువారం స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యాలయంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ తణుకు పట్టణ 60వ వార్షికోత్సవ సభను యూనియన్ పట్టణ అధ్యక్షుడు దెన్నా నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గండి రామకృష్ణ మాట్లాడుతూ కార్మికులు యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

యూనియన్ సలహాదారుగా కొమ్మన శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షుడిగా వెన్నా నాగేశ్వరరావు, అధ్యక్షుడిగా నాగిరెడ్డి గోవిందరాజులు, ప్రధాన కార్యదర్శిగా యింటి వీరన్న, కోశాధికారిగా పంపన సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా బొల్లాడ నాగరాజు, సహాయ కార్యదర్శిగా సర్పవరపు వెంకట్రావు, కమిటీ సభ్యులుగా ఎస్ హరి, ప్రత్తి మురళీకృష్ణ, ఎం.దుర్గారావు, కుప్పాల దుర్గాప్రసాద్, తదితరులు ఎన్నికయ్యారు. నూతన కమిటీతో కోనాల భీమారావు, గండి రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు.

బహిరంగ మలవిసర్జన విడనాడాలి

తణుకు, జనవరి 4 :ఎస్‌కెఎస్‌డీ మహిళా కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు, విద్యార్థులు జన్మభూమి-మావూరు కార్యక్రమంలో భాగంగా గురువారం 7,8,9 వార్డుల్లో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల విసర్జన వల్ల కలిగే దుష్పరిణామాలు ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వూట గోవిందరాజు, ప్రిన్సిపాల్ మల్లిన రాజేంద్రప్రసాద్, పోగ్రాం కో-ఆర్డినేటర్ డి.కుమారస్వామి, అధ్యాపకులు నరేంద్ర బాబు, దుర్గా ప్రసాద్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

వికాస్ కళాశాల ఆధ్వర్యంలో...

బహిరంగ మల విసర్జనను తక్షణమే నిర్మూలించాలంటూ విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి నరేంద్ర సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మల విసర్జన వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.ఆదిశేషు, విద్యార్థులు పాల్గొన్నారు.



వికాస్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

దళితులపై దాడులు అన్యాయం

తణుకు, జనవరి 4 : బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పొట్ల సురేష్ అన్నారు. మహారాష్ట్రలోని కోరిగాల్(పూణే)లో దళితులపై జరిగిన దాడిని ఖండిస్తూ గురువారం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తణుకు డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల దళితులపై దాడులు జరుగుతున్నాయన్నారు. ఘటనపై సీబీఐతో విచారణ చేయించి దీని వెనుక ఉన్న దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు యలమంచిలి బాలు, బద్దా గణేష్, మద్రే రవి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

తణుకు :

లక్ష్మి	2 కంట్రీస్
మినీ లక్ష్మి	ఒక్క క్షణం
నరేంద్ర	గరుడ వేగ
మినీ నరేంద్ర	మాతంగిణి
శ్రీచిత్ర	ఇఈ
వెంకటేశ్వర	హలో
ప్రత్యూష	ఎంసీఏ
ప్రత్యూష మినీ	జవాన్

అత్తిలి :

వెంకట్రామ	రాజా ది గ్రేట్
కనకదుర్గ	మళ్లీ రావా

తాడేపల్లిగూడెం నియోజకవర్గం

పేదలకు వరం సీఎం సహాయ నిధి



తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 4: ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరంలాంటిదని మాజీ ఎంపీపీ పరిమి రవికుమార్ పేర్కొన్నారు. చినతాడేపల్లిలో గురువారం వీర్ల నాగ రాజుకు రూ.20 వేలు, నందమూరి వెంకటకృష్ణకు రూ.15 వేల చెక్కులను అందించారు. సర్పంచ్ శ్రీనివాస్, ఉపసర్పంచ్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులు ప్రారంభం

కడియద్ద (తాడేపల్లిగూడెం రూరల్), జనవరి 4: కడియద్ద ప్రజల కు దాహార్తిని తీర్చే మంచినీటి ట్యాంకు నిర్మాణ పనులు గురువారం ప్రారంభ మయ్యాయి. రెండున్నరేళ్ల క్రితం గతం లోని ట్యాంకు శిథిలావస్థకు చేరడంతో మంత్రి మాణిక్యాలరావు ఆదేశాల మేర కు ఆ ట్యాంకు తొలగించారు. అయితే కొత్త ట్యాంకు ఏర్పాటుకు నిధులు సకాలంలో విడుదల కాక పోవడంతో గ్రామస్థులు మంచినీటి సమస్యను ఎదుర్కొన్నారు. రూ.50లక్షల నిధులతో ట్యాంకు మంజూరు కాగా ఆ ట్యాంకు పనులు గురువారం సర్పంచ్ పాకనాటి నాగదీప్తి తాతాజీ ప్రారంభిం చారు. ట్యాంకు వద్ద బోరు ఏర్పాటుకు మిషనరీ ఏర్పాటు చేసి కొబ్బరి కాయ కొట్టి గ్రామస్థులకు మంచినీరు రావాలని ఆకాంక్షించారు. కార్యదర్శి రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మాధవరంలో యథేచ్ఛగా రోడ్లపై దమ్ము ట్రాక్టర్‌లు

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 4: మాధవరంలో దమ్ము ట్రాక్టర్‌లు రోడ్డుపై యథేచ్ఛగా తిరుగుతున్నాయి. దీంతో సర్పంచ్ కౌలూరి పరిమళ గురువారం తెల్లవారుజామున కాపలా కాసి ఒక ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. గ్రామానికి చెందిన తలారి సత్తిపండుకు చెందిన ట్రాక్టర్ ఇటీవల నిర్మించిన రోడ్డుపై వెళ్లడంతో రోడ్డు కాస్తా రోడ్డు పొట్టుపో యింది. ఈ విషయం రెవెన్యూ సిబ్బంది ఆర్‌అండ్‌బీ జేఈ సత్యనారాయణ దృష్టి కి తీసుకెళ్లగా ఆయన పోలీసులకు రోడ్లు పాడు చేస్తున్నట్టు ఫిర్యాదు చేశారు.

హార్టీకల్చర్ డీఈని అన్యాయంగా ట్రాప్ చేయించారు

తాడేపల్లిగూడెంఅర్బన్,జనవరి 4 : వెంకట్రామన్నగూడెం ఉద్యాన యూనివర్శిటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మేకల చిరంజీవులను అన్యాయంగా కాంట్రాక్టర్ ట్రాప్ వేయించి ఏసీబీకి పట్టించారంటూ మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సభ్యుడు చీకటిమిల్లి మంగరాజు తాడేపల్లిగూడెం 13వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్ర మంలో నోడల్‌ఆఫీసర్ జగ్గారావుకు, మునిసిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ బ్రహ్మాజీకి వినతిపత్రం ఇచ్చారు. పూర్తిస్థాయి లో విచారణ జరిపి చిరంజీవులకు న్యాయం చేయాలని కోరారు.

నేడు జన్మభూమి ఇలా...

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 4 : మండలంలోని కడియద్ద, చిన తాడేపల్లి, కొండ్రుప్రోలు, జగ్గన్నపేట గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి మన ఊరు కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ మేరకు ఎంపీడీవో వీవీ రామాంజ నేయశర్మ గురువారం తెలిపారు.

గూడెం మండలాన్ని అద్దంలా మారుస్తాం..

» జడ్పీ చైర్మన్ బాపిరాజు

తాడేపల్లిగూడెం రూరల్ జనవరి 4 : మండలంలో ప్రతీ గ్రామం దాని పూర్వ రూపును మార్చి అద్దంలా మరో ఏడాదిలో తీర్చిదిద్దుతామని జిల్లా పరిషత్ చైర్మన్ ముళ్లపూడి బాపిరాజు పేర్కొన్నారు. జగన్నాథపురంలో నిర్వహించిన జన్మభూమి మీకోసంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మండలంలో 31 గ్రామాల్లో భూగర్భ డ్రెయినేజీలను మంజూరు చేశామని ఇప్పటికి 18 గ్రామాల్లో ఆ పనులు పూర్తి చేశామ న్నారు. వచ్చే ఏడాదిన్నర లోపు మిగిలిన గ్రామాల్లో కూడా పూర్తి చేస్తామని హామీ



సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ బాపిరాజు

ఇచ్చారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యం లో సామూహిక సీమంతాలను నిర్వహిం చా రు. అనంతరం రేషన్ కార్డులను, చెత్త కోసం సర్పంచ్ ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ బుట్టలను పంపిణీ చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సంపద నుంచి చెత్త తయారీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీపీ గన్నమని దొరబాబు, సర్పంచ్ ముత్యాల సత్యనారా యణ, సొసైటీ అధ్యక్షుడు పరిమి వీరభద్ర రా వు, టీడీపీ జిల్లా కార్యదర్శులు మద్దుకూరి ధనరాజు, బాలం కృష్ణ, డీపీవో ఎంవీ రమణ, ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ, డీపీఆర్‌సీ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ అన్నవరం, నీటి సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ

తాడేపల్లిగూడెం రూరల్, జనవరి 4: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చంద్రబాబు నాయుడు పాలన సాగుతుందని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. మెట్ట ఉప్పరగూడెం, దండగర్ర, ఆరుళ్ల గ్రామాల్లో జన్మభూమి-మన ఊరు ఐదో విడత కార్య క్రమాన్ని గురువారం నిర్వహించారు. వైద్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించగా, వెటర్నరీ సిబ్బంది పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, వంటల పోటీలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై అధికారులు ప్రజలకు వివరించారు.



మెట్టఉప్పరగూడెంలో సీమంతాల దృశ్యం

సాయంత్రం మండలంలోని అన్ని గ్రామాల్లో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రజలకు వినిపించి ఆయా అంశాలపై గ్రామాభివృద్ధికి కావాల్సిన నిధుల అభ్యర్థనను మండల పరి షత్‌కు పంపించారు. కార్యక్రమంలో సర్పంచ్ లు కామంచి అబ్బులు, టీవీ రమణ, గూడవల్లి కనకదుర్గ, జన్మభూమి ప్రత్యేక అధి కారులు ఎంఈవో వి.హనుమ, ఈవోపీఆర్డీ కె.వెంకట్రావు, తహసీల్దార్ పాశం నాగమణి, ఎంపీటీలు కర్రి భార్గవి, గుణ్ణం మంగా యమ్మ, వేదాల లక్ష్మి, ఉపసర్పంచ్ పిల్లా రాంబాబు, నాయకులు గూడవల్లి నాగేశ్వర రావు, వేదాల మోషే పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నీ సీఎం నెరవేరుస్తున్నారు

» జడ్పీ చైర్మన్ బాపిరాజు

పెంటపాడు, జనవరి 4 : రాష్ట్రం ఆర్థి కంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నారని జడ్పీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు అన్నారు. అలంపురం, ప్రత్తిపాడు, రాచర్ల గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు సభలను సర్పంచ్‌లు నాతిజ్యోతి, వీర్ల వెంకట పద్మావతి, లడ్డి లక్ష్మిల అధ్యక్షతన నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో ఎంపీడీవో మల్లి కార్జునరావు, తహసీల్దార్ అల్లాడి వెంకట రమణ, ఎంఈవో శ్రీనివాస్ టీం లీడర్లుగా వ్యవహరించారు. అలంపురం, ప్రత్తిపాడులో ముఖ్య అతిథిగా హాజరైన బాపిరాజు మాట్లా డుతూ దేశంలోనే చరిత్ర సృష్టించేలా రైతు రుణమాఫీ, పింఛన్‌లను రూ.200 నుంచి రూ.1000 ల చేసిన ఘనత చంద్రబాబుదని కొనియాడారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్, రేషన్, చంద్రన్న బీమా, సంక్రాతి కా నుకలను అందజేశారు. గర్భిణీలకు సీమం తాలు నిర్వహించారు. ఎంపీపీ పెదపోలు వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, సొసైటీ అధ్యక్షుడు అప్పసాని రవికుమార్, ఎంపీటీసీలు పెండ్యాల గాయిత్రీదేవి, అంజూరి శ్రీనివాస్, మల్లిపూడి ప్రసాద్, వీర్ల సత్యవతి, జిల్లా తెలుగు మహిళా ప్రధాన కా ర్యదర్శి దాసరి కృష్ణవేణి, మండల టీడీపీ అధ్యక్షుడు మట్టా సత్యనారాయణ, ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు దాసరి సతీష్‌కుమార్, టీబీఆర్ సంస్థ అధినేత భోగేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

అలంపురంలో స్వల్ప వివాదం.. అలం పురంలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో స్వల్ప వివాదం చోటుచేసు కుంది. గ్రామానికి చెందిన 11వ వార్డు స భ్యుడు కోటిచుక్కల శ్రీను గ్రామంలో సుమారు 32 మరుగుదొడ్లు అసంపూర్తిగా నిర్మించి వదిలేశారంటూ సభ దృష్టికి తీసుకు రావడంతో స్వల్ప వివాదం చోటుచేసుకుంది. సర్పంచ్ నాతి జ్యోతి స్పందిస్తూ మరుగుదొ డ్లకు కాంట్రాక్టర్ పూర్తి నాణ్యతా ప్రమాణా లతో నిర్మించినట్టు వివరణ ఇచ్చారు.

బహిరంగ మలవిసర్జన అనాగరిక చర్య : జడ్పీటీసీ

పెంటపాడు, జనవరి 4 : బహిరంగ మలవిసర్జన అనాగరికమైన చర్యని జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు అన్నారు. గురువారం అలంపురంలో సర్పంచ్ నాతిజ్యోతి అధ్యక్షతన చెంబుకు పూలమాల వేసి అంత్యక్రియలు నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి చెంబును ఖననం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నాతి జ్యోతి, సొసైటీ అధ్యక్షుడు అప్పసాని రవికుమార్, ఎంపీడీవో మల్లికార్జు నరావు తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడులో.. పెంటపాడులో మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు దాసరి సతీష్



అలంపురంలో చెంబుకు అంత్యక్రియలు నిర్వహిస్తున్న సర్పంచ్ నాతిజ్యోతి, తదితరులు

కుమార్ ఆధ్వర్యంలో బహిరంగ మల విసర్జ నలకు వ్యతిరేకంగా అవగాహనా ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమంలో టీఎన్‌యూఎస్ జిల్లా అధ్యక్షుడు టి.వి.రామకృష్ణ, పోస్టుబేసిక్ పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్యసిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాచర్లలో..

రాచర్లలో పెంటపాడు డీఆర్ గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ అధికారి జే.విశ్వనాథకుమార్ ఆధ్వర్యంలో బహిరంగ మల విసర్జనలపై వ్యతిరేకంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు.

నేడు అలంపురానికి లోకేష్

పెంటపాడు, 4 జనవరి : జిల్లా పర్య టనకు శుక్రవారం విచ్చేస్తున్న పంచాయ తీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ అలం పురంలో ఆగనున్నట్టు సొసైటీ అధ్యక్షుడు అప్పసాని రవికుమార్ తెలిపారు. ఉదయం 11 గంటలకు అలంపురం సెంటర్ వద్ద కార్యకర్తలతో కొద్దిసేపు ఆయన మాట్లాడతా రని పార్టీ శ్రేణులు పాల్గొవాలని కోరారు.



సూర్యకుమారిని సత్కరిస్తున్న హెచ్‌ఎం రామకృష్ణ తదితరులు

ఉపాధ్యాయినికి సత్కారం

పెంటపాడు, జనవరి 4 : సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మండల స్థాయిలో 9 మందిని ఉత్తమ మహిళా ఉపాధ్యాయినులుగా గుర్తించి ఎంఈవో శ్రీని వాస్ బుధవారం సత్కరించిన విషయం విది తమే. ఈ మేరకు సత్కారం పొందిన వారిలో పెంటపాడు ఆదర్శ పాఠశాలకు చెందిన బీపీజీ సూర్యకుమారిని హెచ్‌ఎం టీవీ రామ కృష్ణ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షుడు దాసరి సతీష్‌కుమార్, దాసరి సత్యనారాయణ, వీఆర్‌వో నాగేశ్వరరావు, హెచ్‌ఎంలు రాఘవాచార్యులు, రాజేష్ తది తర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం

పెంటపాడు, 4 జనవరి : విద్యార్థి అదృశ్యమైన సంఘటన ప్రత్తిపాడులో చోటు చేసుకుంది. ఎస్‌ఐ సుబ్రహ్మణం తెలిపిన వివరాల ప్రకారం తాడేపల్లిగూడెంలోని ఒక కళాశాలలో ఈఈఈ డిప్లొమో చదువుతున్న పవన్ వెంకట్ సాయి దుర్గా వంశీ (17) ఈ నెల ఒకటో తేదీ సాయంత్రం నుంచి కనిపిం చడం లేదు. ఆరోజు సాయంత్రం బయటకు వెళ్ళిన కుమారుడు తిరిగి ఇంటికి రాలే దంటూ తండ్రి బుల్లేష్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బంధువుల, స్నేహితులను అడిగినా కుమారుడి జాడ తెలియలేదంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

7న గూడెంలో ముగ్గుల పోటీలు

తాడేపల్లిగూడెంఅర్బన్, జనవరి 4 : స్థానిక జిల్లాపరిషత్ హైస్కూల్‌లో మహిళలకు ఈనెల 7వ తేదీన ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్టు మహిళామోర్చా పట్టణ కమిటీ అధ్యక్షురాలు ధన లక్ష్మీరెడ్డి తెలిపారు. గురువారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె వివరాలను తెలిపారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతి ప్రదానం, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళామోర్చా వైస్ ప్రెసిడెంట్ ముదునూరి సీత, విజయలక్ష్మి, రూపాదేవి, క్రాంతికుమారి, దాట్ల రాధ, విజయ, సుభాషిణి పాల్గొన్నారు.

జన్మభూమి పేదల పాలిట వరం : మంత్రి

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 4 : జన్మభూమి కార్యక్రమం పేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పేర్కొన్నారు. 12వ వార్డులో జన్మభూమి కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ శ్రీరాముల విజయలక్ష్మి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాణిక్యాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జన్మభూమిని చేపట్టిందన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఫించన్లు, రేషన్‌కార్డులు అందించడంతో పాటు వారికి మౌలిక వసతులు కల్పించేందుకు పెద్దపీట వేసిందన్నారు. జన్మభూమిలో ఇచ్చే ఫిర్యాదులు, విన్నపాలపై పారదర్శకంగా జవాబుదారీతనం ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో పట్టణ తెలుగు దేశం అధ్యక్షుడు తాటికాయల వీరన్న, ఏఎంసీ మాజీ డైరెక్టర్ దాట్ల జగన్నాథరాజు, మునిసిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ బ్రహ్మాజీ, బీజేపీ నాయకులు నరిసే సోమేశ్వరరావు, కంచుమర్తి నాగేశ్వరరావు, కర్రి ప్రభాకర బాలాజీ, టీడీపీ నాయకుడు శ్రీరాముల నాగేశ్వరరావు, సీఐ మూర్తి, నోడల్ ఆఫీసర్ జగ్గారావు, పాతూరు యూత్ సభ్యులు నల్లగంచు రాంబాబు, శ్రీరంగం అంజి, సురేష్, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యాలరావు

సేవ చేసేవారికే మద్దతు ఇవ్వండి

చైర్మన్ శ్రీనివాస్

ఎవరు ప్రజలకు సేవ చేస్తారో వారికే ప్రజలు మద్దతు ఇవ్వాలని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. పట్టణంలోని 11, 12, 13, 14, 15 వార్డులో జరిగిన జన్మభూమి సభలు ఆయా వార్డు కౌన్సిలర్లు నేదూరి గంగాధర్, శ్రీరాముల విజయలక్ష్మి, దొడ్డిగర్ల కృష్ణ, కిల్లాడి గంగాభవాని, చుక్కా కన్నమనాయుడు అధ్యక్షతన జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బొలిశెట్టి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారు. అబద్దాలు చెప్పి ఓట్ల కోసం వచ్చే వారిని నమ్మవద్దని, ప్రజలకు సేవ చేసిన వారిని గుర్తించి మద్దతు పలకాలని పేర్కొన్నారు. జగన్ మోసకారి అని ఈడీ స్పష్టం చేసిందన్నారు.

వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్, కౌన్సిలర్లు రామిశెట్టి సురేష్, బడుగు వెంకటేశ్వరరావు, మాదాసు ఇందు, తెలుగు దేశం జిల్లా నాయకుడు మైలవరపు రాజేంద్ర ప్రసాద్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ సెల్ మోనట రింగ్ సభ్యుడు చీకటమిల్లి మంగరాజు, మునిసిపల్ ఇన్‌చార్జి కమిషనర్ బ్రహ్మాజీ, ట్రాన్స్‌కో ఏఈ అప్పారావు పాల్గొన్నారు.

దేవాదాయశాఖ అవినీతిమయం..

- అదే బాటలో మంత్రి
- విచారణ జరపాలంటూ మాజీ ఎమ్మెల్యే కొట్టు డిమాండ్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం, జనవరి 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర దేవాదాయశాఖ అవినీతి మయం అయ్యిందని వైసీపీ గూడెం నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. ఆశాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కూడా అదే బాటలో పయనిస్తున్నారని విమర్శించారు. పెన్నేరి ప్రాంతంలో శ్రీకాళహస్తి దేవాలయానికి చెందిన 60 ఎకరాల భూముల్లో కోట్లాది రూపాయల అవినీతి చోటు చేసుకుందని విమర్శించారు. దీనిపై దర్యాప్తు జరిపి ప్రభుత్వం నిజనిజాలు నిగ్గుతేల్చాలని డిమాండ్ చేశారు. స్థానికంగా గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవిత్రమైన విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో తాంత్రిక పూజలు జరిగాయని సిబ్బంది, అర్చకులు చెబుతుంటే అవేమి జరగలేదంటూ మంత్రి సమర్థించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు తమ అధికార దాహం కోసమే ఇటువంటి పూజలను ప్రోత్సహిస్తున్నారంటూ వ్యాఖ్యానించారు. తిరుపతి, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాల్లో శంకరాచార్యులు శ్రీచక్రాన్ని స్థాపించి శాంతి చేశారని అటువంటిది మహిషాసురమర్ధినిగా పూజలు చేసి అమ్మవారిని ప్రేరేపించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎటువంటి పూజలు లేవని మంత్రి వ్యాఖ్యానించడం మంచిపద్ధతి కాదన్నారు. ఇటీవల అవినీతికి పాల్పడుతున్న తమ అనుచరులపై మంత్రి ఈగవాలనివ్వడం లేదన్నారు. గజల్ శ్రీనివాస్ మహిళలపై అసభ్యంగా ప్రవర్తిస్తుంటే మంత్రి సమర్థించడం ద్వారా ఆయన నైజం బయటపడిందన్నారు. తరువాత తన వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నా విలువలకు కట్టుబడే వారు ఎవరూ ఇటువంటి వ్యాఖ్యలు చేయరన్నారు. దేవాదాయశాఖపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నిజనిజాలు నిగ్గు తేల్చాలన్నారు.

సమావేశంలో గుండుబోగుల నాగు, నాయకులు గుండుమోగుల సాంబయ్య, యువత అధ్యక్షుడు చిటికన ప్రసాద్, నిమ్మల నాని పాల్గొన్నారు.

'మహాపాదయాత్రను విజయవంతం చేద్దాం'

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 4 : పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి పోలవరం కోసం కాంగ్రెస్ మహాపాదయాత్ర కార్యక్రమం ఈనెల 7వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు తాడేపల్లిగూడెం నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి దుర్గా రామచంద్రరావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలు, పట్టణ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, మండల కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ, బీసీ సెల్, ఎస్సీ సెల్, కిసాన్‌సెల్ అధ్యక్షుల సమావేశం స్థానిక గాంధీ మండపంలో గురువారం నిర్వహించారు. దుర్గా రామచంద్రరావు మాట్లాడుతూ రఘువీరారెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. ధవళేశ్వరం వద్ద పాదయాత్ర ప్రారంభమవుతుందని, 10వ తేదీన పోలవరం ప్రాజెక్టు వద్దకు చేరుకుంటుందని వెల్లడించారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపర్తి కోదండరామ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కండవల్లి బలభద్రరావు. నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కాకర్ల నాగరాజీవ్, ఐఎన్‌టీయూసీ పట్టణ అధ్యక్షుడు బాలబొమ్మల శ్రీనివాస్,పాల్గొన్నారు.



పాదయాత్ర గోడపత్రికను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సంక్షిప్తంగా



క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

రెండోరోజుకు క్రికెట్ టోర్నమెంట్

తాడేపల్లిగూడెం స్పోర్ట్స్, జనవరి4 : గొర్రెల లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ గురువారం రెండో రోజుకు చేరింది. ఈ టోర్నమెంట్‌లో 40 జట్లు పోటీ పడుతున్నాయి. కాపుకార్పొరేషన్ డైరక్టర్ యర్రా నవీన్, ఏఎంసీ మాజీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి ప్రారంభించారు. ఉదయం రెండు మ్యాచ్‌లు, మధ్యాహ్నం రెండు మ్యాచ్‌లు ఆడాయి. వీటిలో రెండు జట్లు గెలుపొందాయి. పోటీలను చూసేందుకు జనం పెద్ద ఎత్తున తరలివచ్చారు. నిర్వాహకుడు గొర్రెల శ్రీధర్ పర్యవేక్షణలో ఈ టోర్నమెంట్ సాగుతోంది.

లూయిబ్రెయిలీ జయంతి

తాడేపల్లిగూడెం,జనవరి 4 : దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి లూయిబ్రెయిలీ అని మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. సుబ్బారావుపేటలోని మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న భవితా దివ్యాంగుల పాఠశాలలో లూయిబ్రెయిలీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్, గురుజు సూరిబాబు, మునిసిపల్ కమిషనర్ బ్రహ్మాజీలు బ్రెయిలీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బ్రెయిలీ సృష్టించిన లిపి ద్వారా ఎంతో మంది దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపారన్నారు. దివ్యాంగుల జీవితాల్లో వెలుగునింపేందుకు సహాయసహకారాలు అందించాలని కౌన్సిలర్ గురుజు సూరిబాబు కోరారు. మునిసిపల్ వైస్ చైర్మన్ కిలాడి ప్రసాద్, ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు మంగరాజు, నాయకులు వెంకటేష్, రాజేంద్రప్రసాద్,మాదాసు ఇందు, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు ఎస్‌కే బాల ఈశ్వరయ్య, ఎస్‌కెమస్తాన్‌బీ, అంగన్ వాడీ టీచర్ ఆదిలక్ష్మీలు పాల్గొన్నారు.

దంత వైద్య శిబిరం

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 4 : దంతాలను పరిరక్షించుకోవాలని వైద్యురాలు దివ్య కోరారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఉచిత దంతవైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి కన్వీనర్ ఆకుల నవీన్‌బాబా, ఆధ్యాత్మిక కన్వీనర్ ప్రవా శ్రీనివాసరావు, సభ్యులు వెంకటేశ్వరావు, వెజ్జు ప్రసాద్, త్రినాథరావు, వై.శ్రీను, ఆకుల రఘు, కొండలక్ష్మి, శోభనాద్రిరావు, సుగుణ, రత్నం పాల్గొని సేవలు అందించారు.



పుంతలో ముసలమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న ఏఎంసీ మాజీ చైర్మన్, వైసీపీ నాయకుడు తోట గోపి

'పుంతలో ముసలమ్మ ఆశీస్సులు ఉండాలి'

తాడేపల్లిగూడెం అర్బన్, జనవరి 4 : పుంతలో ముసలమ్మ ఆశీస్సులు పట్టణ ప్రజలకు ఉండాలని ఏఎంసీ మాజీ చైర్మన్, వైసీపీ నాయకుడు తోట గోపి అన్నారు. స్థానిక పుంతలో ముసలమ్మ ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వాహకులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉదయం అమ్మవారి ఆలయం వద్ద హనుమాన్‌చాలీసా నిర్వంచారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో వైసీపీ నాయకుడు గుండుమోగుల బలుసులరావు, ప్రత్తిపాడు మాజీ సర్పంచ్ చీర్ల బ్రహ్మారావు పాల్గొన్నారు. ఏర్పాట్లను కమిటీ గౌరవాధ్యక్షుడు రాజా త్రినాథ్, అధ్యక్షుడు పోతుల చంద్రశేఖర్ పర్యవేక్షించారు.

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	2కంట్రీస్
లక్ష్మీనారాయణ-1	హలో
లక్ష్మీనారాయణ-2	జుమాన్‌జీ
శేషమహల్	ఒకక్షణం
చలపతి	మాతంగి
వెంకట్రామా	ఎంసీఏ
శ్రీపద్మజ	హలో

కోడి పందాలు మంచి ఆచారం కాదు..

కాళ్ళ, జనవరి 4 : సంక్రాంతి పండుగను సంప్రదాయం ప్రకారం జరుపుకోవాలని కాళ్ళ ఎస్ఐ ఎం.రాజ్‌కుమార్ అన్నారు. ఏలూరుపాడులో గురువారం గ్రామస్థులకు కోడి పందాలపై అవగాహన కల్పించారు. కోడి పందాలు మంచి ఆచారం కాదని, సంక్రాంతి పండుగలో జూదాలకు దూరంగా ఉండాలని, మానసిక ఉల్లాసం, ఉత్సాహాన్నిచ్చే క్రీడలను జరుపుకోవాలని ఆయన గ్రామస్థులకు సూచించారు.



సంక్షిప్తంగా

రైతులకు పూర్తిస్థాయిలో సాగు నీరు ఇవ్వాలి

పాలకోడేరు, జనవరి 4 : వరినాట్లు పూర్తయ్యేంత వరకు వంతుల వారీగా కాకుండా రైతులందరికీ పూర్తిస్థాయిలో సాగు నీటిని ప్రభుత్వం అందించాలని సీపీఎం రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం 25వ రాష్ట్ర మహాసభల సందర్భంగా సాగునీరు-తాగునీరు అనే అంశంపై వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి చేబోలు సత్యనారాయణ అధ్యక్షతన పాలకోడేరులోని ప్రజాసంఘాల మండల కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేళం దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మండలంలో మంచినీరు కలుషితమవ్వడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భజలాలను పరిరక్షించడంలో ప్రభుత్వాధికారులు విఫలమయ్యారని విమర్శించారు. సీపీఎం మండల కార్యదర్శి బి ఆంజనేయులు మాట్లాడుతూ చెరువుల అక్రమ తవ్వకాలను అధికారులు అరికట్టడంలో చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కారుమంచి క్రాంతిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శేషపు అశ్రియ్య తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై బైండోవర్ కేసులు

పాలకోడేరు, జనవరి 4 : విస్సాకోడేరు గ్రామానికి చెందిన ఇద్దరి పై బైండోవర్ కేసులు నమోదు చేసి తహసీల్దార్ కోర్టులో హాజరుపరిచినట్లు పాలకోడేరు పోలీసులు తెలిపారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాల్లో కోడిపందేలు నిర్వహించే వారిని గుర్తించి ముందస్తుగా ఆ వ్యక్తుల పై బైండోవర్ కేసులు పాలకోడేరు పోలీసులు వేస్తూ వస్తున్నారు. దీనిలో భాగంగానే విస్సాకోడేరుకు చెందిన ఇద్దరు వ్యక్తుల పై బైండోవర్ కేసులు నమోదు చేశామని తెలిపారు.

సంక్రాంతి కానుకలు పంపిణీ

ఉండి, జనవరి 3 : చంద్రన్న సంక్రాంతి కానుకలను అధికారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. గురువారం ఉండి మండలం కలిగొట్ల, ఆరేడు, ఉణుదుర్రు, యండగండి, ఉప్పులూరు, పాందువ్వ గ్రామాల్లో చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు అందించారు. ఏటా అందిస్తున్న బెల్లం, నెయ్యి, గోధుమపిండి, మంచి నూనె, కందిపప్పు, శనగపప్పుతోపాటు అర కేజీ పంచదారను లబ్ధిదారులకు అందిస్తున్నట్టు తహసీల్దార్ దుర్గాకిశోర్, సీఎస్ డీటీ సత్యనారాయణ తెలిపారు.

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	ఎంసీఏ
విజయ మినీ ఏసీ	హలో
వెంకటలక్ష్మి	ఒక్క క్షణం
సంగీత	జూలియట్ ఇడియట్
శ్రీవెంకట గంగారత్నం	---

'జన్మభూమి'తో సంక్షేమానికి బాటలు

» 'జన్మభూమి-మాఊరు'లో ఎమ్మెల్సీ పాందువ్వ శ్రీను.. ఎమ్మెల్యే శివ

ఉండి, కాళ్ళ, జనవరి 3 : గ్రామాల్లో సమస్యలను పరిష్కరించి ప్రజల సంక్షేమానికి బాటలు వేయడమే జన్మభూమి-మాఊరు కార్యక్రమం ఉద్దేశ్యమని ఎమ్మెల్సీ పాందువ్వ శ్రీను, ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. గురువారం ఉండి మండలం ఉప్పులూరు, పాందువ్వ గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు సర్పంచ్‌లు యర్రా జయతిరుమల ప్రకాష్, అల్లూరి కృష్ణకుమారి అధ్యక్షతన నిర్వహించారు. పాందువ్వ గ్రామంలో ఎమ్మెల్సీ శ్రీను మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు జన్మభూమి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. ఎమ్మెల్యే శివ మాట్లాడుతూ గ్రామాల్లో దాతలు ఆయా కార్యక్రమాలకు అందిస్తున్న సహకారం మరువరానిదన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు ఓదూరి రాంబాబు, చింతలపాటి సత్యవాణి, ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ కరిమెరక తులసీలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్ష, కార్యదర్శులు జుత్తుగ శ్రీను, మోపిదేవి శ్రీను, నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాళ్ళ మండలంలో.. గ్రామాల్లో సమస్యలను తెలుసుకునేందుకు, ప్రజలు సమస్యలను విన్నవించేందుకు జన్మభూమి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమం గురువారం బొండాడ, బొండాడపేట గ్రామాల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేయించామని, పనులు త్వరితంగా చేపడతామన్నారు. బొండాడ, బొండాడపేట గ్రామాలను అనుసంధానం చేసేందుకు ఆర్‌డీఎఫ్ నిధులు రూ.50లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.3లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును, హైస్కూల్‌లో దాతల సహకారంతో నిర్మించిన ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. బొండాడపేట సర్పంచ్ గుడ్ల మోహన్‌రావు, ఎంపీడీవో ఎన్‌వీ.శివప్రసాద్‌యాదవ్, తహసీల్దార్ ఎంవీ.తిలక్, ఎంపీటీసీ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



పాందువ్వలో సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం



పథకాలు సద్వినియోగించుకోండి

పాలకోడేరు, జనవరి 4 : ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా నోడల్ అధికారి శ్రీనివాస్ అన్నారు. పాలకోడేరు మండలంలోని మైప, కోరుకొల్లు గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం సకల సౌకర్యాలను కల్పించిందన్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుకునే విద్యార్థులు ఎక్కువగా ఈ జిల్లాలోనే ఉన్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యే శివరామరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతీ ఒక్కరికి పింఛన్లు, రేషన్‌కార్డులు, పాస్‌బుక్‌లు అందిస్తామన్నారు.అనంతరం గర్భిణులకు ఎమ్మెల్యే శివరామరాజు, నోడల్ అధికారి ఆధ్వర్యంలో సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శీలం సావిత్రి, గాదిరాజు అన్నపూర్ణ, పీహెచ్‌సీ చైర్మన్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

గొరగనమూడిలో సంక్రాంతి శోభ

పాలకోడేరు, జనవరి 4 : సంక్రాంతి పండుగ ప్రాధాన్యన్ని విద్యార్థులకు తెలియపరిచేందుకే పాఠశాలలో రంగవల్లికల పోటీలతో పాటు సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నామని గొరగనమూడి హైస్కూల్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఉంగరాల నాగేశ్వరరావు అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా గురువారం గొరగనమూడి జ్ఞానానంద జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. దీంతో పాఠశాల వాతావరణమంతా సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అన్నట్టుగా ఉంది. ముగ్గుల పోటీల్లో యువతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉంగరాల నాగేశ్వరరావు, టీడీపీ నాయకుడు మన్నె మహంకాళి, గ్రామ కార్యదర్శి లక్ష్మి, పూర్వ విద్యార్థి పీవీ.నరసింహారావు, చినబాపిరాజు తదితరుల ఆధ్వర్యంలో బహుమతులు అందించి విజేతలను అభినందించారు.



ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

పెన్నాడలో బ్రాందీషాపు తొలగించడం పట్ల హర్షం

పాలకోడేరు, జనవరి 4 : పెన్నాడలోని కొత్తపేటలో బ్రాందీషాపును మూసివేయడం పట్ల ఐద్వా మహిళలు హర్షం వ్యక్తం చేశారు. పెన్నాడ కొత్తపేటలో నివాసాల మధ్య ఉన్న బ్రాందీషాపును తొలగించాలంటూ ఆ ప్రాంతవాసులతో పాటు ఐద్వా మహిళలు కొన్నిరోజులుగా ధర్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే బుధవారం భీమవరం ఎక్సైజ్ అధికారులు బ్రాందీషాపును మూసివేసి సరుకును వేరే చోటకు తరలించారని ఐద్వా జిల్లా కార్యదర్శి డీ. కళ్యాణి తెలిపారు. ఆ ప్రాంతవాసుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బ్రాందీషాపును తొలగించడం అభినందనీయమని ఆమె అన్నారు. ఇది మహిళల విజయమని అన్నారు. అత్యాచారాలు, కుటుంబహింసలు, ప్రమాదాలు మద్యం వల్లనే జరుగుతున్నాయన్నారు. అటువంటి మద్యాన్ని అమ్మే బ్రాందీషాపును ప్రజలు నివసించే ప్రాంతాల నుంచి షాపును తొలగించడం హర్షించదగ్గ విషయమన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో శేషపు నాగలక్ష్మి, వెంకటనాగలక్ష్మి, బొడ్డు లక్ష్మి, గుబ్బల దుర్గ, తానేటి జయమ్మ, కుమారి, ముత్యాలు, గొల్లమ్మ, లక్ష్మి, వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

వైసీపీ పల్లె నిద్ర

కాళ్ళ, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం మోసపూరితమైన మాటలతో పాలన సాగిస్తుంది.. అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలకు న్యాయం చేయడం లేదని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త పీవీఎల్.నరసింహరాజు అన్నారు. గురువారం ఆనందపురంలో రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. నాలుగున్నరేళ్లల్లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. దివంగత వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఇళ్ళు, ఆరోగ్యశ్రీ తదితర పథకాలను టీడీపీ ప్రభుత్వం పార్టీ సొంత కార్యక్రమాల్లా జన్మభూమి కమిటీలకు అప్పగించిందని విమర్శించారు. ప్రజల కష్టాలను తెలుసుకునేందుకు జగన్ ప్రజాసంకల్పయాత్ర చేస్తున్నారన్నారు. ప్రజలందరికీ న్యాయం చేసే విధంగా నవరత్నాలు, వైఎస్సార్ కుటుంబం పథకాలు ఉంటాయన్నారు. అనంతరం వాటిని వివరించారు. వారి వెంట జిల్లా వైసీపీ యూత్ అధ్యక్షుడు మంతెన యోగీంద్రనాథ్, కాళ్ళ, ఉండి, ఆకివీడు మండలాల కన్వీనర్లు యిర్రింకి వీరరాఘవులు, శ్రీనివాసరాజు, కొలుకులూరి సుబ్బరాజు, తాతారావు పాల్గొన్నారు.



మైప గ్రామంలో పాడెపై చెంబును ఊరేగిస్తున్న విద్యార్థులు

చెంబు ఓడింది..!

పాలకోడేరు, జనవరి 4 : చెంబు ఓడింది.. ఆత్మగౌరవం గెలిచింది అనే నినాదంతో మైప గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థులు పాడె పై చెంబు, బాటిల్‌ను ఊరేగిస్తూ వినూత్న ప్రదర్శన చేశారు. మైప గ్రామంలో గురువారం జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. నోడల్ అధికారి శ్రీనివాస్, ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశిరామరాజులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీమూర్తి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్‌పై ప్రజలకు అవగాహన కలిగించే విధంగా ప్రభుత్వం చేపట్టిన చెంబు ఓడింది.. ఆత్మగౌరవం గెలిచింది అనే నినాదాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ప్రతీఒక్కరూ మరుగుదొడ్డిని ఉపయోగించండి.. పరిసరాల పరిశుభ్రతను కాపాడండి అంటూ పాడె పై చెంబును, బాటిల్‌ను ఊరేగిస్తూ అలరించారు. ఇది ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులను నోడల్ అధికారి శ్రీనివాస్, ఎమ్మెల్యే శివరామరాజు తదితర అధికారులు అభినందించారు. స్వచ్ఛభారత్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

భువనపల్లిలో వోడీఎఫ్ ర్యాలీ

నిడమర్రు, జనవరి 4: బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారమని, దీని నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని తహసీల్దార్ సుందరరాజు అన్నారు. గురువారం భువనపల్లిలో ప్రభుత్వపాఠశాల విద్యార్థులతో (వోడిఎఫ్) బహిరంగ మల విసర్జన రహిత ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ సంకు లక్ష్మీభారతి మాట్లాడుతూ గ్రామంలో ప్రతీఒక్కరికి వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం రుణాలు అందిస్తున్నదని అన్నారు. బహిరంగమల విసర్జన చేసే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బంగార్రాజు, భారతిలక్ష్మి, ప్రసాద్‌రాజు, ఈవోఆర్డీ విజయ్ భాస్కర్, వీఆర్వో రామకృష్ణప్రసాద్, పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

16 మందిపై బైండోవర్ కేసులు

భీమడోలు, జనవరి 4 : కోడిపందాలు, పేకాట ఆడే పాతనేరస్తులు 16 మందిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయంలో ఈ 16 మందిపై బైండోవర్ కేసులు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండలంలో కోడిపందాలు, పేకాట, కోసుపందాలు ఆడేవారు, శిబిరాలు ఏర్పాటు చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జూదాలతో జీవితం నాశనం

ఎస్ఐ గంగాధర్ హెచ్చరిక

భీమడోలు, జనవరి 4 : మండలంలో కోడిపందాలు, కోసుపేకాట వంటి జూదాలు ఆడితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ గంగాధర్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం గుండుగొలను గ్రామంలో కోడిపందాలు, జూదాన్ని కట్టడి చేసేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసు, రెవెన్యూశాఖాధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ప్రభుత్వం కోడిపందాలను నిషేధించిందని, జూదాలు ఆడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఇప్పటికే కోడిపందాలు నిర్వహించే వారిని కొంతమందిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా ఎవరైనా కోడిపందాలు నిర్వహణ చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ గంగరాజు, పోలీసు సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంత్లా నిత్యం మీరు చూస్తున్న సమస్యలను సామాజిక బాధ్యతతో మా దృష్టికి తీసుకురండి. వాటిని ప్రచురించి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. ఫోన్ నెంబర్లు
ఉంగుటూరు : 9848050089
భీమడోలు: 9440396818
గణపవరం: 9949396998
నిడమర్రు: 8341412277

పత్రిక కోసం..

ఆంధ్రజ్యోతి చందాదారులుగా చేరాలన్నా.. పత్రిక సరఫరాలో ఇబ్బందులున్నా మాకు కాల్ చేయండి : 99854 11557

ప్రకటనల కోసం..

స్వదేశాగమనం, విదేశీయానం, శ్రద్ధాంజలి, నోటీసులు, వార్షికోత్సవ ప్రకటనల కోసం కాల్ చేయండి : 99854 22204

సీఎం చంద్రబాబుకు మద్దతు ఇవ్వండి

» ఎమ్మెల్యే వీరాంజనేయులు

భీమడోలు, జనవరి 4: రాష్ట్ర పురోగాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రతీ ఒక్కరూ మద్దతు ఇవ్వాలని ఉంగుటూరు ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. భీమడోలు మండలంలోని అంబరుపేట, సూరప్పగూడెం గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ అర్హులైన ప్రతీ లబ్ధిదారుడికి పార్టీలకు అతీతంగా సంక్షేమ లబ్ధిని చేరువచేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అంబరుపేటలో జరిగిన కార్యక్రమానికి రాష్ట్రహస్తకళల చైర్మన్ పాలి ప్రసాద్, రాష్ట్ర ఎస్సీసెల్ కార్యదర్శి కొక్కిరిగడ్డ జయరాజు, ఎంపీపీ రామతులసమ్మ, ప్రత్యేకాధికారి శ్రీనివాస్, తహసీల్దార్ గంగరాజు, ఎంపీడీవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సామూహిక సీమంతాలు, అన్నప్రాసనలు నిర్వహించారు



అంబరుపేటలో రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గన్ని

నిడమర్రు, జనవరి 4: ప్రతీఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశయమని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. గురువారం భువనపల్లి, చానమిల్లి గ్రామాల్లో జన్మభూమి సమావేశాలు ఆయా సర్పంచ్‌లు వెజ్జురామారావు, సంకు లక్ష్మీపార్వతి అధ్యక్షతన నిర్వహించారు. చానమిల్లిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేగన్ని మాట్లాడుతూ గ్రామంలో అందరికి రేషన్‌కార్డులు, పింఛన్‌లు అందిస్తామని, శివారు రైతులకు నీటి ఎద్దడి ఉన్నమాట వాస్తవమని, సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. చానమిల్లి జన్మభూమి సమావేశంలో రేషన్‌కార్డులు 24, పింఛన్‌లు 36, 82 డ్వాక్రా గ్రూపులకు రూ.16.25లక్షలు వడ్డీలేని రుణాలు అందించారు. సర్పంచ్ వెజ్జు రామారావు మాట్లాడుతూ గ్రామదేవత ఆలయ నిర్మాణం నిమిత్తం రూ.2లక్షలు మంజూరుచేయాలని కోరారు. భువనపల్లిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యేగ న్ని మాట్లాడుతూ గ్రామంలో అందరికి పంచాయతీ తాగునీరు సరఫరా అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

ఉంగుటూరు, జనవరి 4: గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని మూడున్నర సంవత్సరాల్లో తెలుగుదేశ ప్రభుత్వం చేసిందని ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు అన్నారు. గురువారం కైకరం, యర్రమిల్లి పాడు, కంసాలిగుంట, గొల్లగూడెం గ్రామాల్లో జన్మభూమి - మాఊరు కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ అన్నిగ్రామాల్లోను సీసీ రహదారులు, తాగునీటి సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించడానికి తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. యర్రమిల్లిపాడులో జరిగిన గ్రామ సభకు సర్పంచ్ మానుకొండ పోతురాజు అధ్యక్షత వహించగా, తహసీల్దార్ వైకెవి అప్పారావు బృందం సారధ్యం వహించింది. గొల్లగూడెంలో సర్పంచ్ సత్యవతి అధ్యక్షత వహించగా ఏవో ఆర్ఎస్ ప్రసాద్ సారధ్యం వహించారు. కైకరంలో జరిగిన గ్రామసభకు సర్పంచ్ యాళ్ళ సుజీవరావు అధ్యక్షత వహించగా ఎంపీడీవో రేణుకమ్మ సారధ్యం వహించారు. ఆయా సభల్లో జడ్పీటీసీ సభ్యులు చింతల శ్రీనివాసరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ పాతూరి విజయ్ కుమార్, మండల టీడీపీ అధ్యక్షులు కడియాల రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గణపవరం, జనవరి 4: గణపవరం మండలం జల్లికొమ్మర, వెలగపల్లి, కోముట్లపాలెం, సిహెచ్ అగ్రహారం గ్రామాల్లో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకు సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ఈ జన్మభూమి కార్యక్రమాలు చేపట్టిందని వివరించారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించి కానుకలు అందించారు.

డివైడర్లపై కానరాని హెచ్చరిక బోర్డులు

» వాహనాలు ఢీకొని ధ్వంసమైనా
పునరుద్ధరణకు నోచుకోని వైనం

భీమడోలు, జనవరి 4: రాష్ట్ర, జాతీయ రహదారుల డివైడర్ల మధ్య ఏర్పాటు చేసే సూచికబోర్డులు మండలంలో కానరాని పరిస్థితి ఏర్పడింది. గుండుగొలను, భీమడోలు, కురెళ్ళగూడెం, పూళ్ళ జాతీయ రహదారి ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు, ప్రమాదాలను కట్టడి చేసేందుకు గతంలో సూచికబోర్డులు ఏర్పాటు చేశారు. అయితే కొంతకాలంగా వాహనాలు ఢీకొనడంతో ఈ బోర్డులు ధ్వంసం అయ్యి రోడ్డుపక్కనే విశ్రాంతి తీసుకుంటున్నాయి. గతంలో ఎప్పటికప్పుడు దాతల సహకారంతో అధికారులు బోర్డులను ఏర్పాటు చేసేవారు. ప్రస్తుతం వాటిపైన దృష్టిసారించకపోవడంతో ఇటీవల ప్రమాదాలు తీవ్రతరం అయ్యాయి. నిత్యం రాష్ట్ర, జాతీయ రహదారుల డివైడర్ ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు.



భీమడోలు జంక్షన్ వద్ద మరమ్మతులకు నోచుకోని బోర్డులు



గణపవరంలో చెంబు శవయాత్ర నిర్వహిస్తున్న విద్యార్థులు

చెంబుకు శవయాత్ర

గణపవరం, జనవరి 4: చింతలపాటి బాపిరాజు ప్రభుత్వ కాలేజీ విద్యార్థులు గురువారం చెంబు శవయాత్ర నిర్వహించారు. ప్రజల్లో బహిరంగ మలవిసర్జన రహితం గురించి అవగాహన కల్పించడంతో పాటు పరిసరాల పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని నినాదాలు చేశారు. చెంబులు పట్టుకుని బహిరంగ మల విసర్జన మానాలని, బహిరంగ మల విసర్జన వల్ల ఏర్పడే అనారోగ్య సమస్యలు గురించి వివరించారు. ప్రిన్సిపాల్ అరుణకుమారి మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో మరుగు దొడ్డి ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

బహిరంగ మల విసర్జన వద్దంటూ ర్యాలీ

భీమడోలు, జనవరి 4: బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారమంటూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జన్మభూమి -మాఊరు కార్యక్రమంలో భాగంగా భీమడోలు శ్రీవెంకటేశ్వర జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఈ మేరకు బహిరంగ మలవిసర్జన వల్ల వచ్చే అనర్థాలను వివరిస్తూ ర్యాలీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ వంగా నాగేశ్వరరావు ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

కోడిపందాల ప్రాంతాలు పరిశీలన

స్థల యజమానులపై చర్యలు తప్పవంటూ హెచ్చరిక

ఉంగుటూరు, జనవరి 4: ఉంగుటూరు మండలంలో గతంలో కోడిపందాలు, జూదాలు నిర్వహించిన ప్రదేశాలను తహసీల్దార్ వైకెవి అప్పారావు, చేబ్రోలు ఎస్ఐ టి.నాగరాజులు పరిశీలించారు. ఆయా స్థలాల యజమానులను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చే కార్యక్రమం ఏర్పాటు చేస్తామన్నారు. కోడిపందాలు నిర్వహిస్తే సంబంధిత స్థల యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మగౌరవ ర్యాలీ

ఉంగుటూరు, జనవరి 4: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా నారాయణపురం హైస్కూల్ లోను, కైకరం హైస్కూల్‌లోను ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన జరిగే ప్రదేశాలను గుర్తించి దానివల్ల జరిగే నష్టాలు, అనారోగ్యాల గురించి విద్యార్థులకు అవగాహనకల్పించారు. ఆయా కార్యక్రమాల్లో నారాయణపురం ప్రధానోపాధ్యాయురాలు కె.సావిత్రి, హరీష్, రామారావు, రాణి పాల్గొన్నారు.

సినిమాలు

గణపవరం :

మహాలక్ష్మి	సప్తగిరి ఎల్ఎల్‌బీ
కుమారి	ఒక్కక్షణం

భీమడోలు :

శ్రీనివాస	ఎంసీఏ

ఆచంట నియోజకవర్గం

ఆచంట - పెనుగొండ - పెనుమంట్ర - పోడూరు

లోకేశ్ కోసం జిన్నూరులో ఏర్పాట్లు

పోడూరు, జనవరి 4 : రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ శుక్రవారం పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలకు రానున్నారు. తొలుత పోడూరు మండలం జిన్నూరు చేరుకుని ఇక్కడి నుంచి బయల్దేరి వెళ్లేందుకు షెడ్యూల్ ఖరారైంది. ఈ మేరకు టీడీపీ నాయకులు భూపతిరాజు సత్యనారాయణరాజు మనస్వాగతం పలికేందుకు సిద్ధమవుతున్నారు.

సంక్షిప్తంగా



సంక్రాంతి వచ్చిందే తుమ్మెదా..

ఆచంట, జనవరి 4 : మండలంలో ఏ గ్రామంలో చూసినా సంక్రాంతి సందడి కనిపిస్తోంది.. ధనుర్మాసం వెళ్లిన వెంటనే వాకిట్లలో సంక్రాంతి ముగ్గులు స్వాగతం పలుకుతాయి.. ప్రతి ఇంటా మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి సంక్రాంతి కళను తీసుకొస్తున్నారు. సంక్రాంతి సీజన్ లో మాత్రమే కనిపించే డూడూ బసవన్నలు కూడా మండలంలో దర్శనమిస్తున్నారు. హరిదాసులు కీర్తనలతో ఊరూరా తిరుగుతున్నారు.

సాయి ఆలయాలకు భక్తుల తాకిడి

ఆచంట, జనవరి 4: మండలంలోని పలు గ్రామాల్లోని షిర్డీ సాయి ఆలయాలు గురువారం భక్తులతో కిటకిటలాడాయి. ఆచంట, వల్లూరుతోట, కొడమంచిలి, పెదమల్లంలోని షిర్డీ సాయిబాబా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అనేక మంది భక్తులు బాబాను దర్శించుకుని ప్రత్యేక అభిషేకాలు నిర్వహించుకున్నారు. వల్లూరు తోట సాయి ఆలయం వద్ద భారీ అన్న సమారాధన నిర్వహించారు.



కబడ్డీ విజేత వడలి జట్టు

పెనుగొండ, జనవరి 4 : రాష్ట్ర యువజన సర్వీసుల విభాగం నిర్వహించిన క్రీడా పోటీల్లో వడలి జడ్పీ హైస్కూల్ జట్టు కబడ్డీలో ప్రథమ స్థానం సాధించిందని ప్రధానోపాధ్యాయుడు బొడ్డు వెంకటేశ్వరరావు తెలిపారు. పాఠశాల స్థాయిలో, సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం సాధించారని వివరించారు. రెండు జట్లకు కలెక్టర్ కె.భాస్కర్ పతకాలు, ప్రశంసా పత్రాలు, ట్రోఫీలు అందించారని తెలిపారు.

6న జన్మభూమి సభలు

ఆచంట, జనవరి 4 : జన్మభూమి-మాఊరు కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 6న మండలంలోని ఆచంట, శేషమ్మచెర్వు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ రెండు గ్రామాల్లో మంత్రి పితాని సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఎంపీడీవో తెలిపారు.

మళ్లీ ఊపందుకున్న దాళ్వా నాట్లు..

- నీరందక వారం రోజులుగా నత్తనడకన నాట్లు
- అధికారులు, ప్రజా ప్రతినిధుల చర్యలతో అందుతున్న నీరు..



నీరు అందుబాటులోకి రావడంతో నాట్లు వేస్తున్న రైతు కూలీలు

పోడూరు, జనవరి 4 : మండలంలోని ఆయా గ్రామాల్లో నత్తనడకన సాగిన దాళ్వా సాగు పనులు మళ్లీ ఊపందుకున్నాయి.. గత వారం రోజులుగా సాగునీటి ఎద్దడి తలెత్తడంతో పనులు మందకొడిగా సాగాయి. సాగు నీరు అందుబాటులో ఉన్న గ్రామాలైన పోడూరు, పండిత విల్లూరు, తూర్పు పాలెం, కవిటం, వేడంగి, జిన్నూరు గ్రామాల్లో నెలరోజుల క్రితం నాట్లు పూర్తికాగా నీటి ఎద్దడి ఉన్న పెనుమదం, గుమ్మలూరు, రావిపాడు, అప్పన్నచెర్వు గ్రామాలలో ఇప్పుడిప్పుడే నాట్లు పనులు ప్రారంభమయ్యాయి. సమయం ముంచుకురావడంతో రైతులు దాళ్వా పనులు ముమ్మరం చేశారు. ఈ మేరకు పాలకొల్లు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ పెన్మెత్స రామభద్రరాజు, మట్టపర్రు నీటి సంఘం అధ్యక్షుడు దేవళ్ల శ్రీరామకోటి మోహన్ పంటకాల్వలపై దృష్టిపెట్టి సాగునీటి సమస్యపై ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులతో చెప్పి ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరిస్తున్నారు.

ఎమ్మెల్యే పొలంబాట..

మూడ్రోజుల పాటు పోడూరు, పాలకొల్లు మండలాల్లోని పంట కాల్వలు వెంబడి పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పర్యటించి పొలంబాట నిర్వహించారు.ఏఏ ఏరియాల్లో నీటి ఎద్దడి ఉందో నేరుగా రైతులను అడిగి తెలుసుకొని అక్కడికక్కడే ఇరిగేషన్ అధికారులతో, నీటి సంఘాలు కమిటీలతో మాట్లాడి తక్షణ పరిష్కారం చూపడంతో చాలా వరకు సాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకున్నట్లయ్యింది. దీంతో సాగు నీటి ఎద్దడి ఉన్న, పెనుమదం, మట్టపర్రు, రావిపాడు తదితర గ్రామాల్లో రెండు రోజులు నుంచి రైతులు దాళ్వాపనులు ముమ్మరం చేస్తున్నారు.

70శాతం వరినాట్లు పూర్తి..

పోడూరు మండలంలో 6,259 హెక్టార్లలో దాళ్వా సాగు జరుగుతోందని ఇప్పటికే 70శాతం వరినాట్లు పూర్తయ్యాయని పోడూరు మండల వ్యవసాయశాఖాధికారి టి.సత్యానందం తెలిపారు. పోడూరు, పండిత విల్లూరు, తూర్పుపాలెం, కవిటం, జగన్నాథపురం గ్రామాల్లో దాదాపు వరి నాట్లు పూర్తయ్యాయని మిగిలిన గ్రామాల్లో వివిధ దశలలో దాళ్వా పనులు జరుగుతున్నాయన్నారు. నీటి ఎద్దడి నివారణపై రోజూ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఏవో సత్యానందం తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జన్మభూమి సభల్లో వక్తలు



స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పోడూరు, జనవరి 4 : పేదల సంక్షేమమే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని వద్దిపర్రు సర్పంచ్ గెద్దాడ భవానీ ప్రసాదు అన్నారు. మండలంలోని వద్దిపర్రులో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడారు. సభలో వద్దిపర్రు, రావిపాడు, అప్పన్నచెర్వు గ్రామాల ఎంపీటీసీ శీలం శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల సంక్షేమానికి పథకాలు అందించాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. సంక్షేమ పథకాలు అందనివారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమానికి పోడూరు ఈవోపీఆర్డీ డి.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సభలో లబ్ధిదారులకు పింఛన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ డీటీ మొహిద్దీన్, టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు విప్పర్తి చిట్టిబాబు, పంచాయతీ కార్యదర్శి శేఖర్ బాబు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన

వ్యక్తిగత మరుగు దొడ్లు వినియోగించుకుని ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని మట్టపర్రు సర్పంచ్ తంగెళ్ల వెంకటలక్ష్మి కోరారు. మట్టపర్రులో గురువారం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన ఆత్మగౌరవ దీక్ష ర్యాలీని సర్పంచ్ వెంకటలక్ష్మి ప్రారంభించారు. మాజీ సర్పంచ్ కేతా వెంకటసత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో స్వచ్ఛ భారత్ నిర్వహించాలన్నారు. గ్రామంలోని అన్ని వీధుల్లోనూ ర్యాలీ నిర్వహించి స్వచ్ఛ భారత్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వారణాసి శ్రీనివాసరావు, వీఆర్వో తుమ్మలపల్లి శ్రీనివాసు, వైసీపీ నాయకుడు తంగెళ్ల పురుషోత్తం పాల్గొన్నారు.

పారిశుధ్యంపై అవగాహన

ఆచంట, జనవరి 4 :ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆచంట సర్పంచ్ బీరా తిరుపతమ్మ అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా 3వ రోజైన గురువారం పరిసరాల పరిశుభ్రతపై ఆచంట వేమవరం, శేషమ్మ చెరువు గ్రామాల్లో అవగాహన కల్పించారు. పరిశుభ్రత, పచ్చదనం, మొక్కలు పెంచడం వల్ల కలిగే లాభాలు గురించి అధికారులు,ప్రజా ప్రతినిధులు వివరించారు. ఆచంట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పి.వి.కొండయ్య, సర్పంచ్‌లు బీరా తిరుపతమ్మ, కనపాల స్వర్ణకుమారి,జె.గంగారత్నం, ఎంపీడీవో ఎస్.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ కె.రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

వీరాంజనేయస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

పోడూరు, జనవరి4 : మండలంలోని వేడంగిపాలెంలో ఉన్న వీరాంజనేయస్వామి ఆలయ 75వ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి గంధసిందూరం పూజలు నిర్వహించారు. ఉదయం విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి ఆలయ అర్చకులు వీరాంజనేయ స్వామికి అభిషేకాలు నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 7న వీరాంజనేయ స్వామి ఆలయ సన్నిధిలో అఖండ అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ గుణ్ణం కాశీవిశ్వనాథం తెలిపారు.

రోడ్ల నాణ్యత పరిశీలన

పెనుగొండ, జనవరి 4 : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో నిర్మించిన రహదారుల నాణ్యతను విజిలెన్స్ అధికారులు గురువారం తనిఖీ చేశారు. పెనుగొండలో ఇటీవల నిర్మించిన ఏడు రహదారులను పరిశీలించి నమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో డీఈ నాగవర్మరాజు అధ్వర్యంలో ఏఈలు రామరాజు, సుబ్బరాజు, సీహెచ్ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై దృష్టి పెట్టాలి : సీఐ రజనీ కుమార్



క్రీడలను ప్రారంభిస్తున్న సీఐ రజనీ కుమార్

పోడూరు, జనవరి 4 : సంక్రాంతి కోడి పందాలకు యువత దూరంగా ఉండాలని పాలకొల్లు రూరల్ సీఐ రజనీకుమార్ కోరారు. మండలంలోని వద్దిపర్రులో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలను సీఐ రజనీ కుమార్ ప్రారంభించారు. కోడి పందాలు జూదాలుకు యువత ఆశక్తి చూపకుండా పండుగ రోజులన్నీ యువత ఆనందోత్సాహంతో గడిపేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమానికి పోడూరు ఎస్ఐ రామకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలు నుంచి యువత ఈ వాలీబాల్ పోటీల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గెద్దాడ భవానీప్రసాదు, ఎంపీటీసీ శీలం శ్రీనివాసరావు(వాసు), పోడూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పెనుగొండ, జనవరి 4 : హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం కోడిపందేలు వేస్తే కఠిన చర్యలు తప్పవని పెనుగొండ ఎస్సై బి.వై.కిరణ్‌కుమార్ హెచ్చరించారు. వడలి పంచాయతీ వద్ద గురువారం కోడిపందేల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పీతల సుజాత, తహసీల్దార్ బొడ్డు శ్రీనివాసరావు పాల్గొన్నారు.



వేడుకగా దీపోత్సవం

పెనుగొండ,జనవరి 4 : ధనుర్మాసం సందర్భంగా సిద్ధాంతం విజయ గోపాలస్వామి ఆలయంలో దీపోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ఉదయం నుంచి సహస్రనామార్చనలు, అభిషేకాలు చేశారు. శంఖుచక్ర స్వామి వారి నామాలతో రంగులద్ది దీపోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయార్చకులు ఖండవల్లి సీతారామాచార్యులు, పెద్దింటి శేషాచార్యులు, ఈవో నాగమునేశ్వరరావు, ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పలపాటి కాంతారావు, కుడుపూడి సూర్యనారాయణ, దాసిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు నిర్మిస్తే చర్యలు తప్పవ్

ఆకివీడు, జనవరి 4 : ఐదవ కాంటూరు జిరాయితీ భూముల్లో అక్రమ కట్టడాలు నిర్మాణం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఫారెస్ట్ రేంజ్ మొబైల్ స్క్వాడ్ అధికారి పి.సత్యనారాయణ అన్నారు. గురువారం సిద్ధాపురం రోడ్డులోని ఐదో కాంటూరు జిరాయితీ భూముల్లో ఆక్రమ కట్టడాలను పరిశీలించి మాట్లాడారు. ఐదో కాంటూరు పరిధిలోని జిరాయితీ భూముల్లో అక్రమ కట్టడాలు జరుగుతున్నట్లు డీఎఫ్‌వో సాయిబాబాకు ఫిర్యాదు చేయడంతో తాము వచ్చి పరిశీలించి పనులు నిలుపుదల చేయించామన్నారు. నివేదికను సాయిబాబాకు అందజేస్తామన్నారు.

హలో..హలో..

ఆకివీడు మండల
అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్ వి.నాగార్జునరెడ్డి -9491041467
ఎంపీడీవో శ్రీనాథ్ -9493742406
ఎస్‌ఐ ఎ.సుధాకర్‌రెడ్డి -9440796647
వ్యవసాయాధికారి
నిమ్మల శ్రీనివాసు -8886612981
ఆర్‌డబ్ల్యూఎస్ రమేష్‌రాజు -9100121250
పంచాయతీరాజ్ ఏఈ
శ్రీనివాసరావు -9848474222
గ్రామ పంచాయతీ కార్యదర్శి
ఎన్.ఠాగూర్ -9391640887
ఎక్సైజ్ సీఐ జయరామ సతీష్-9440902440
విద్యుత్ ఏఈ పి.శ్రీనివాసరావు -9440812782
డ్రెయినేజీ ఏఈ పాషా -8143383252
ఇరిగేషన్ ఏఈ అవధానులు-9700055336
గృహ నిర్మాణ శాఖ ఏఈ
గోపాలరాజు -7093930652
పశు సంవర్ధక శాఖ ఏడీ
కెవీవీ.సత్యనారాయణ -9989798754
ఎంఈవో ఎ.రవీంద్ర -9515159401
వైద్యాధికారిణి
మాధవీకళ్యాణి -9989877475
ఆర్‌అండ్‌బీ ఏఈ వర్మ -9440818718
మత్స్య శాఖాధికారి
మంగారావు -8328485480
ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి
డి.లక్ష్మీసరస్వతి -9440814588
వెలుగు ఏపీఎం శ్రీనివాస్-9959442247
బీసీ బాలుర హాస్టల్ వార్డెన్ సురేష్
-9581611049
సబ్ రిజిస్ట్రార్
మోహనప్రసాద్ -9642088920
అగ్నిమాపక శాఖ -08816 252099
108 వాహనం -7420074836
పోస్టాఫీసు -08816 252822
రైల్వే ఎస్ఎస్ నందన్ -9701373622

ఆర్టీసీ సమాచారం..

ఆకివీడు నుంచి..
భీమవరంనకు ఉదయం 6గంటల నుంచి రాత్రి 9గంటల వరకూ ప్రతీ 20 నిమిషాలకు ఎక్స్‌ప్రెస్-పల్లె వెలుగు బస్సులు కలవు.
ఏలూరుకు ఉదయం 5.45నుంచి రాత్రి 10 గంటల వరకూ ప్రతీ 30 నిమిషాలకు పల్లె వెలుగు-ఎక్స్‌ప్రెస్ బస్సులు కలవు.
బీహెచ్‌ఈఎల్ (హైదరాబాద్) సూపర్ లగ్జరీ ప్రతీ రోజు రాత్రి 9.00, 10.00 గంటలకు..
భద్రాచలం ఎక్స్‌ప్రెస్ - ప్రతీ రోజు ఉదయం 7.45, మధ్యాహ్నం 1.45కు..
విశాఖపట్నం సూపర్‌లగ్జరీ ప్రతీ రోజూ రాత్రి 8.40, 9.40నిలకు..
గుడివాడ - రామవరం పల్లెవెలుగు ఉదయం 11.15, సాయంత్రం 5.15కు
మచిలీపట్నం పల్లెవెలుగు ఉదయం 5.40, మధ్యాహ్నం 1.10ని.లకు
నాగాయలంక ఎక్స్‌ప్రెస్ మధ్యాహ్నం 2.40కు
తిరుపతి (ఇంద్ర) ఎక్స్‌ప్రెస్ రాత్రి 8.00కు
రాజమహేంద్రవరం (వయా పెదకాపవరం-గణపవరం-తాడేపల్లిగూడెం) 5.30, 7.30, మధ్యాహ్నం 4.00కు
భీమవరం బస్టాండ్ నెం.08816-239100
రిజర్వేషన్ ఎంక్వయిరీ నెం.9666089036

శాశ్వత రహదారులు నిర్మిస్తాం

» పూర్తిస్థాయిలో తాగు నీరందిస్తాం
» తరటావ-కోళ్లపర్రులో ఎమ్మెల్యే

తరటావ (ఆకివీడు రూరల్), జనవరి 4 : గ్రామాలకు శాశ్వత రహదారులు నిర్మిస్తామని ఎమ్మెల్యే శివ అన్నారు. గురువారం ఆకివీడు మండలం తరటావ, కోళ్ళపర్రు గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తరటావ రాజులపేట వయా కోళ్ళపర్రు రహదారిని సీసీ రహదారిగా నిర్మించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రస్తుతం మరమ్మతులు చేసి, మే నెల నాటికి రహదారి నిర్మిస్తామన్నారు.ఆక్వా పరిశ్రమ అభివృద్ధి చెందడంతో భారీ వాహనాలు వెళ్ళడం వల్ల రహదారులు కృంగిపోతున్నాయనే ఉద్దేశ్యంతో సీసీ రహదారులు నిర్మిస్తామని తెలిపారు. తాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిపారు. రెండు పూటలా పూర్తిస్థాయిలో తాగునీరందిస్తామన్నారు. కాపు, బీసీ కార్పొరేషన్ రుణాలు పూర్తి స్థాయిలో అందిస్తామని తెలిపారు. రహదారి అధ్వానంగా ఉందని, తాగునీటికి కటకటలాడుతున్నామని, డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేదని కోళ్ళపర్రు, తరటావ గ్రామాల ప్రజలు అధికారులను నిలదీశారు. డీసీసీబీ ఛైర్మన్ ముత్యాల వెంకటేశ్వరరావు, మండల ప్రత్యేకాధికారి ఆదిశేషు, ఏఎంసీ ఛైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్, సర్పంచ్‌లు ఎం.ప్రభాకరరావు, డేగల రామ్మోహనరావు, ఎంపీటీసీలు ముప్పానేని వెంకటేశ్వరరావు, శ్రీర్ల వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ మన్నె లలితాదేవి, ఎంపీపీ రామారావు, తహశిల్దారు నాగార్జునరెడ్డి, ఎంపీడీవో శ్రీనాథ్, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్డీ రాజ్యలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.


తరటావలో సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే శివ, ఏఎంసీ ఛైర్మన్, తదితరులు


చెంబు చచ్చింది ఆత్మగౌరవం బతికింది అంటూ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

బహిరంగ మలవిసర్జనకు
చెక్ పెట్టాలి

ఆకివీడు, జనవరి 4 :విద్యార్థి దశ నుంచే ఆరుబయట మలవిసర్జనకు చెక్ పెట్టి మహిళల గౌరవం కాపాడాలని సర్పంచ్ గొంట్లా గణపతి అన్నారు. ఐదవ విడత జన్మభూమిలో భాగంగా గురువారం గ్రామ పంచాయతీ కార్యాలంలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై సమావేశం జరిగింది. ఆరుబయట మలవిసర్జన వల్ల కలిగే నష్టాలను విద్యార్థినులు పాటల రూపంలో తెలియజేశారు. గణపతి మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల వల్ల ఆరోగ్యవంతులుగా జీవిస్తారని తెలియజేస్తున్నా ఆరుబయట మలవిసర్జన చేయడం దారుణమన్నారు. ఆపరిశుభ్రత వల్ల కలుగు రోగాలు, మరుగుదొడ్లు వాడకం వల్ల ప్రయోజనాలు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం నుంచి చెంబు చచ్చింది ఆత్మగౌరవం బతికింది అంటూ ర్యాలీ నిర్వహించి శ్మశానంలో చెంబును పాతిపెట్టారు. కార్యక్రమంలో కార్యదర్శి ఠాగూర్, పంచాయతీ బోర్డు సభ్యుడు అడపా అబ్బులు, అల్లు సాంబ, సుబ్బారావు, ఉపాధ్యాయులు, డ్వాక్రా మహిళలు తదితరులు ఉన్నారు.

పందె బరులు సిద్ధం చేస్తే
కఠిన చర్యలు

ఆకివీడు, జనవరి 4 : కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు చేపడతామని ఎస్‌ఐ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ నాగార్జునరెడ్డి హెచ్చరించారు. గురువారం విలేకర్లతో మాట్లాడుతూ గ్రామాల్లో అనుమతులు లేకుండా కోడి పందాలకు బరులు సిద్ధం చేయరాదన్నారు. సిద్ధం చేస్తే స్థల యజమానులు, నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. పేకాట, జూదం నిర్వహించినా చర్యలు తప్పవన్నారు. వీరి వెంట ఏఎస్‌ఐ ఆకురాతి సూర్యనారాయణ, కానిస్టేబుల్ నరేంద్ర ఉన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

ఆకివీడు, జనవరి 4 : విద్యార్థులు విద్యలో చక్కగా రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని షిరిడీ సాయిబాబా మందిరం అధ్యక్షుడు, వృద్ధుల సంఘం నాయకుడు నేరెళ్ళ ఆది నారాయణ అన్నారు. ఆదినారాయణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పదిహేనో వార్డులోని స్థానిక ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు దుప్పట్లు, మిఠాయిలు అందజేశారు. కార్యక్రమంలో వృద్ధుల సంఘం అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య, కార్యదర్శి సుబ్బారావు, ఉపాధ్యాయులు, పాఠశాల ఛైర్‌పర్సన్‌లు తదితరులు ఉన్నారు.

జనసేన సేవాదళ్
ఆర్థిక సహాయం

దుంపగడప (ఆకివీడు రూరల్), జనవరి 4 : బాధలలో ఉన్న వారికి సహాయమందించడంలో జనసేన సేవాదళ్ ముందుంటుందని జనసేన సేవాదళ్ జిల్లా ఇన్‌చార్జి మారిశెట్టి పవన్ బాలాజీ అన్నారు. దుంపగడప గ్రామానికి చెందిన ఎం.దుర్గాప్రసాద్ 2015లో వైజాగ్ బీచ్‌లో స్నానానికి దిగి కెరటం దెబ్బకు వెన్ను పూస గాయపడి మంచానికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు అనిల్ గల్ఫ్ ఫార్మాస్యూటికల్ ఆర్గనైజేషన్ దిరిసాల ప్రసాద్ మిత్ర బృందం సహకారంతో రూ.10,000 ఆర్థిక సహాయం అందిచారని తెలిపారు. ఉండి నియోజకవర్గ జనసేన సేవాదళ్ నాయకురాలు గవర లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం, గ్రామంలోని పెద్దలు, స్వచ్ఛంద సేవా సంస్థలు దుర్గాప్రసాద్‌కు అండగా నిలబడాలని కోరారు.


సాయం అందజేస్తున్న పవన్, లక్ష్మి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా కార్యదర్శి బి.కల్యాణి

కోడి పందాలను అరికట్టాలి : ఐద్వా

ఆకివీడు, జనవరి 4 : ప్రజల జీవితాలతో చెలగాటమాడే కోడి పందాలు, జూదాన్ని ఆరికట్టాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బి.కల్యాణి అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో మండల కార్యదర్శి దొడ్డి పద్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కల్యాణి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సమయంలో ఆనందంగా ఉండాల్సిన సమయంలో కోడి పందాలను కొంత మంది ప్రజా ప్రతినిధులు ప్రోత్సహించడం దుర్మార్గమన్నారు. కోడి పందాల మాటున జూదం, పేకాట వంటి జూద క్రీడల వల్ల అనేక మందితో పాటు యువత చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారన్నారు. నగదు పోగొట్టుకుని రోడ్డున పడుతున్నారని ఆమె అన్నారు. కొంత మంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారన్నారు. నివాస ప్రాంతాల్లో మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి మందుబాబులు నానా రాద్ధాంతం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఐద్వా సభ్యురాళ్ళు బొక్కా సత్యవతి, డోకల లక్ష్మి, సందక కుమారి, వై.కృష్ణవేణి, గేదెల లావణ్య పార్వతి తదితరులు ఉన్నారు.

నేడు రాజులపేట, చినిమిల్లిపాడులో జన్మభూమి-మాఊరు

ఆకివీడు రూరల్, జనవరి 4 : మండలంలోని రాజులపేట, చినిమిల్లిపాడు గ్రామాల్లో శుక్రవారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతుందని టీడీపీ మండలాధ్యక్షుడు, ఏఎంసీ ఛైర్మన్ మోటుపల్లి రామవరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో అర్హులకు పలు సంక్షేమ పథకాలను అందజేస్తామని ఆయన తెలిపారు.

సర్వేలో నమోదైన వారికే
సంక్షేమ పథకాలు

కోళ్ళపర్రు (ఆకివీడు రూరల్), జనవరి 4 : ప్రజా సాధికార సర్వేలో నమోదైన వారికే సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీడీవో శ్రీనాథ్‌నాయిని తెలిపారు. కోళ్ళపర్రులో ఆయన మాట్లాడుతూ కొత్తగా పింఛను మంజూరుకు దరఖాస్తుదారు ప్రజాసాధికార సర్వేలో నమోదై ఉండాలని తెలిపారు. సర్వేలో ఒకే యూనిట్‌గా నమోదై రెండు రేషన్ కార్డులున్నా పింఛను మంజూరు కాదన్నారు. ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా గుర్తించడంతో రెండో పింఛను మంజూరవదన్నారు. ఆధార్ కార్డులో వయస్సు మార్చుకుని వృద్ధాప్య పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నా పింఛను మంజూరు చేయబోమని ఆయన తెలిపారు. ఈ విధి విధానాల్లో ఎంపిక చేసిన పింఛనుదారుల జాబితా జిల్లా అధికారుల ద్వారా జన్మభూమి చివరి రోజున అందజేస్తామని తెలిపారు.

భీమవరం
నియోజకవర్గం

డాక్టర్ రమణరాజుకు ప్రభుత్వ అవార్డు

భీమవరం అర్బన్, జనవరి 4 : అంధులకు సేవచేస్తున్న ప్రముఖ నేత్రవైద్యుడు రమణరాజుకి రాష్ట్ర ప్రభుత్వం గురువారం విజయవాడలో జరిగిన బ్రెయిలీ జయంతి వేడుకల్లో అవార్డు ప్రదానం చేశారు. రాష్ట్ర మంత్రి పరిటాల సునీత చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు.తన కెంతో ఆనందంగా ఉందని,తన కళాశాలలో డీఎస్సీ విద్యార్థులు ఉద్యోగం సంపాదించిన నాడు మరింత ఆనందంగా ఉంటుందన్నారు.


మంత్రి సునీత నుంచి అవార్డు స్వీకరిస్తున్న రమణరాజు

సంక్షిప్తంగా

దిరుసుమర్రు టీడీపీ అధ్యక్షుడు పృద్వీశంకర్‌కు ఎమ్మెల్యే పరామర్శ

భీమవరం రూరల్, జనవరి 4 : దిరుసుమర్రు గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కవురు పృద్వీశంకర్ తండ్రి కవురు కలికిమూర్తి ఇటీవల మృతి చెందారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు గురువారం పృద్వీశంకర్ స్వగృహానికి వెళ్ళి పరామర్శించారు. కలికిమూర్తి మృతికి సంతాపం తెలపడంతో పాటు కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. టీడీపీ నాయకుడిగా పార్టీకి ఎనలేని సేవలు అందించారని గుర్తుచేశారు.

డంపింగ్‌యార్డు వేరేచోటుకు తరలించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

భీమవరం ఎడ్యుకేషన్ : డీఎన్ఆర్ కళాశాల విద్యార్థులకు ఇబ్బందికరంగా మారిన కళాశాల ఎదురుగా ఉన్న డంపింగ్‌యార్డును వేరే చోటకు తరలించాలని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి కార్తీక్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ టౌన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్తీక్ మాట్లాడుతూ డీఎన్ఆర్ కళాశాల దగ్గరలో డంపింగ్‌యార్డు ఉండటం వల్ల విద్యార్థులకు శ్వాసకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయన్నారు. దుర్వాసన వల్ల క్లాసుల నిర్వహణ ఇబ్బందిగా మారిందన్నారు. డంపింగ్‌యార్డును వేరే ప్రాంతానికి తరలించాలని డిమాండ్ చేశారు. పెద్దిరాజు, దొరబాబు, సూర్య, హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు భారతీయ విద్యాభవన్స్‌లో సంక్రాంతి సంబరాలు

భీమవరం ఎడ్యుకేషన్,జనవరి 4 : భావితరాలకు మన సంస్కృతిని పరిచయం చేయటానికి భారతీయ విద్యాభవన్స్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు విద్యాభవన్స్ అధ్యక్షులు, జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాధరాజు తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా శనివారం జానపద కళలను, వంటకాలను, భోగిమంటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలతో పాటు బొమ్మలకొలువు, గారడీ విద్యలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలకు పట్టణ, పరిసర గ్రామాల ప్రజలందరూ ఆహ్వానితులేనన్నారు. పాఠశాల ఉపాధ్యక్షుడు విశ్వనాధరాజు, బివి శేషగిరిరావు, ప్రిన్సిపాల్ ఎల్‌వి రమాదేవి,ఉపాధ్యాయులు, పాలకవర్గ సభ్యులు కార్యక్రమాలు పర్యవేక్షిస్తారని తెలిపారు.

మార్కెట్‌లో విరిగి పడిన షెడ్ రేకులు

వీరవాసరం జనవరి 4 : వీరవాసరం మార్కెట్‌లో చేపల విక్రయాల షెడ్ పైభాగంలో ఉన్న రేకులు అకస్మాత్తుగా విరిగిపడ్డాయి. రద్దీగా ఉన్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. అయితే ఆ ప్రదేశంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. మార్కెట్ షెడ్లు ఎన్నో సంవత్సరాల కిందట నిర్మించారని ఇవి శిథిలస్థితికి చేరాయని కొను గోలుదారులు ఆందోళన వ్యక్తం చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలి

యనమదుర్రు, దిరుసుమర్రు జన్మభూమి సభల్లో ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం రూరల్, జనవరి 4 : గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి సభలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. గురువారం యనమదుర్రు, దిరుసుమర్రు, పెదగరువు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు నిర్వహించారు. యనమదుర్రులో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చేయడంతో పాటు సమస్యలను నమోదు చేసుకుని పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రహదారులు, తాగునీరు, పింఛన్లు ఇలా ఏ సమస్యలున్నా దరఖాస్తు రూపేనా అధికారులకు ఇస్తే అది ఆన్‌లైన్‌లో పొందుపరిచి సమస్య పరిష్కారానికి అధికారులు దారి చూపుతారన్నారు. అర్హులైన అందరికీ జన్మభూమి ద్వారా పింఛన్లు, రేషన్‌కార్డులు అందిస్తామని తెలిపారు. చంద్రన్న బీమా, ముఖ్యమంత్రి సహాయనిధి పేదప్రజలకు భరోసాగా నిలిచాయన్నారు. అనంతరం కొత్తగా వచ్చిన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు ఆయన అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ బండి సుజాత, ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, ఎంపీడీవో బాలాజీ, తహసీల్దార్ ప్రసాద్, మండల ఇంజనీరింగ్ అధికారి రమేష్, గ్రామ సర్పంచ్‌లు రాజేశ్వరరావు, పేరిచర్ల నరసింహరాజు, అల్లూరి నరసింహరాజు పాల్గొన్నారు.

రాతపూర్వక ఫిర్యాదు తప్పనిసరి

రాయకుదురు (వీరవాసరం) జనవరి 4 : సమస్యల పరిష్కారానికి రాతపూర్వక ఫిర్యాదు చేస్తే పరిష్కారం త్వరితగతిన జరుగుతుందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ప్రతీగ్రామంలోనూ అర్హులందరికీ రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వడమే కాకుండా గత నాలుగేళ్ళలో ఆయా గ్రామాలలో జరిగిన అభివృద్ధిని తెలియచేయడమే ఐదవ విడత జన్మభూమి ప్రధాన లక్ష్యమన్నారు. గురువారం వీరవాసరం మండలంలో నిర్వహించిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాయకుదురు, వీరవల్లిపాలెం, చింతలకోటిగరువు జన్మభూమి సభలో సర్పంచ్‌లు విప్పర్తి సౌధామణి, కడలి ఈశ్వరి, పంజావెంకన్న అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. రాయకుదురులో తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.1.58 కోట్ల అంచనాతో ప్రత్యేక ప్రతిపాదనలను రూపొందంచామని తెలియజేశారు. గతంలో 743 మందికి పింఛన్లు వస్తుండగా ఈ జన్మభూమి మరో 36 మందికి పింఛన్లు మంజూరయ్యాయని ఉగాది నుంచి వీరికి పింఛన్ సొమ్ము అందిస్తారన్నారు. మండల టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు పోలిశెట్టి సత్యనారాయణ (దాసు), వెంకటేశ్వరరావు, కోళ్ళ నాగేశ్వరరావు, కడలి నెహ్రూ, గొలగాని సత్యనారాయణ, నూకల అప్పాజి, సర్పంచ్‌లు సుబ్రహ్మణ్యంరాజు, మాణిక్యాలరావు, ప్రతినిధులు చంద్రశేఖర్, రామచంద్రయ్య పాల్గొన్నారు.


రాయకుదురు జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు

ఒక పక్కనాట్లు..మరో పక్క నారుమడులు

» ముందు.. వెనుక సాగుల్లో నెల వ్యత్యాసం

భీమవరం రూరల్, జనవరి 4 : దాళ్వా సాగులో ముందస్తు సాగు తప్పనిసరని, నీటి ఎద్దడిని అధిగమించాలంటే నారుమడులు ముందుగా పడాల్సిందే అని పదేపదే అధికారులు ప్రచారం చేసినా కొంతమంది రైతులు మాత్రం వాటిని పట్టించుకోనట్లే కనిపిస్తున్నది. మండలంలో 15వేల ఎకరాల్లో దాళ్వాసాగు సాగుతుంటే 50 శాతం మాత్రమే ముందస్తు సాగుగా నారుమడులు వేశారు.దీంతో ముందస్తు నారుమడులు వేసిన ప్రాంతాలైన గునుపూడి, తుందుర్రు, కొవ్వాడ అన్నవరంలలో నాట్లు ప్రక్రియ మొదలైంది. కరుకువాడ, బేతపూడి, గరువు ప్రాంతాల్లో ఇంకా విత్తనాలు చల్లిక కొనసాగుతుంది. నెలరోజుల పైనే ఇక్కడ తేడా కనిపిస్తుంది. ఇంత వెనుకగా నారుమడులు వేస్తే నీటిఎద్దడిని ఎలా అధిగమిస్తారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నారుమడులు ఆలస్యమవడానికి కారనమేమిటంటే రైతులు మాత్రం కోణంలో చెబుతున్నారు. నాట్లు ఆలస్యం వల్ల దిగుబడి తగ్గే అవకాశం ఉంది. గతంలో నాట్లు ఆలస్యంగా వేసిన కొన్ని దిగువ ప్రాంతాల్లో దాళ్వా పంటలోనే ఎకరానికి 30 బస్తాల లోపే దిగుబడి వచ్చిన దాఖలాలు ఉన్నాయి.మరి ఈసారి వెనుకస్తు నాట్లు ఏ విధంగా ముందుకు సాగుతాయో అన్నది చూడాలి.



గునుపూడిలో నాట్లు ... బేతపూడిలో విత్తనాలు చల్లుతున్న దృశ్యం


ఆరోగ్యకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజిబాబు

దిరుసుమర్రులో ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభం

భీమవరం రూరల్,జనవరి 4 : ఆరోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని, గ్రామ ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. దిరుసుమర్రు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామ ప్రజలకు ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలతో పాటు గ్రామగ్రామాన ఉపకేంద్రాలను కూడా ఏర్పాటు చేసిందన్నారు. ఉపకేంద్రాల్లో ఏఎన్ఎంలు వైద్యం అందిస్తారని, ఆరోగ్య సమస్యలు ఉంటే వారి ద్వారా పొందవచ్చునన్నారు. ఉచితంగా మందులు, వైద్యపరీక్షలు కూడా చేస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ సోమరాజు, సిబ్బంది, పాల్గొన్నారు.

అంగనవాడీ భవనం ప్రారంభం

వీరవాసరం,జనవరి 4 : జన్మభూమి మావూరు కార్యక్రమంలో చింతలకోటిగరువులో రూ.7 లక్షలతో నిర్మించిన అంగవాడీ భవనాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. బహిరంగ మలవిసర్జనకు ఎవరూ పాల్పడకూడదని స్వచ్ఛ గ్రామంగా చింతలకోటిగరువు తీర్చిదిద్దాలని కోరారు. సర్పంచ్ పంజా వెంకన్న, పోలిశెట్టి సత్యనారాయణ (దాసు), యిర్రింకి మాధవ పురుషోత్తం, లంకలపల్లి వెంకటేశ్వరరావు, వెంకట్రావు, శ్రీను, తహసీల్దార్ ముక్కంటి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హసీనా, కమల, అధికారులు పాల్గొన్నారు.



వీరవాసరంలో ర్యాలీ నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల, హైస్కూల్ విద్యార్థులు

వీరవాసరంలో ఆత్మగౌరవ దీక్ష ర్యాలీలు

వీరవాసరం జనవరి 4 : ఆత్మగౌరవ దీక్షా కార్యక్రమంలో భాగంగా గురువారం వీరవాసరంలో విద్యార్థులు ఆత్మగౌరవ నినాదాలతో ప్రదర్శన నిర్వహించారు. వీఈసీ జూనియర్ కళాశాల విద్యార్థులు కళాశాల నుంచి గాంధీబొమ్మ, పోలీస్‌స్టేషన్, బస్టాండ్ సెంటర్ మీదగా గ్రామంలో ర్యాలీ జరిపారు. అలాగే మద్దాల రామకృష్ణమ్మ జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ చేశారు. ర్యాలీని ప్రారంభిస్తూ ఎంఈవోతో వినాయకుడు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఇంటివద్ద నిర్మించుకున్న మరుగుదొడ్లను ఉపయోగించాలని బహిరంగ మలమూత్ర విసర్జనకు పాల్పడరాదని పిలుపునిచ్చారు. డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌వీ రంగారావు, ప్రోగ్రాం ఆఫీసర్ ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల నుంచి పశ్చిమకాలువ వరకూ నినాదాలతో ప్రదర్శన చేశారు. విద్యార్థులు చెంబు చచ్చింది..ఆత్మగౌరవం పెరిగింది...అంటూ ప్లకార్డులతో ప్రదర్శన ఇచ్చారు. కార్యక్రమాలలో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ సుబ్బలక్ష్మి, గంధం హరిప్రసాద్, రంగరాజు, సీహెచ్ ప్రభువరం ఎం.బలరాం, హెచ్ఎం ప్రభామంజరి, ఉపాధ్యాయులు పంపన సాయిబాబు, గ్రామ కార్యదర్శి జేడీవీ ప్రసాద్ , మద్దాల తాతారావు, వై.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


చింతలకోటిగరువులో తహసీల్దార్‌కి వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

దివ్యాంగులకు ఇంటిస్థలాలు ఇవ్వాలి

చింతలకోటిగరువు (వీరవాసరం)జనవరి 4 : ఇంటిస్థలాల కోసం అర్హత ఉండి ఎన్నోయేళ్ళుగా చాలామంది ఎదురు చూస్తున్నారని అందులో భాగంగా దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలని బీజేపీ నాయకులు గురువారం జన్మభూమి గ్రామసభలో అధికారులకు వినతిపత్రాలను అందచేశారు. కేంద్ర ప్రభుత్వం 2022 నాటికి హౌసింగ్‌ఫర్‌ఆల్ పథకాన్ని తీసుకువచ్చిందని స్వంత ఇంటి స్థలం ఉన్నవారికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకాల కింద ఇళ్ళు మంజూరు చేస్తుందని వీటికోసం అర్హత కలిగిన వారికి ఇంటిస్థలాలు మంజూరుచేయడంతో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.

» మాఊరు-జన్మభూమి కార్యక్రమం 13వ వార్డులో ఉదయం 9 గంటలకు శ్రీ ఉమా సోమేశ్వర మునిసిపల్ హైస్కూల్ గునుపూడి నందు, 14వ వార్డులో గంగానమ్మగుంత స్కూల్‌లో, 15వ వార్డులో 11గంటలకు పద్మశాలి కళ్యాణ మండపం లోను, 16వ వార్డులో 12 గంటలకు ఫైర్‌స్టేషన్ ఎదురుగా ఉన్న రైతుబజారు వద్ద జరుగుతాయి. ఎమ్మెల్యే రామాంజనేయులు మునిసిపల్ ఛైర్మన్

నేటి కార్యక్రమాలు

కొటికలపూడి గోవిందరావు హాజరుకానున్నారు.

» త్యాగరాజ ఆరాధనోత్సవాల్లో భాగంగా ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు శ్రీమతి స్వాతిశ్రీ కృష్ణ, చెన్నై వారిచే గాత్రం జరుగును. వయొలిన్ బిబి దుర్గాభవానీ, మృదంగం ఎన్ఎస్ కళ్యాణ్‌రామన్, ఘటం కెవి రామకృష్ణలు సహకారం..

facebook లో పట్టణం

BEST BHIMAVARAM

డిజిటల్ మీడియాలో భీమవరానికి ప్రత్యేకమైన స్థానముంది. పలు వెబ్‌సైట్లు, ఫేస్‌బుక్ పేజీలు వివిధ పేర్లతో నడుస్తున్నాయి. మూడేళ్ళుగా భీమవరానికి సంబంధించి విశేషాలను తెలియజేసే పేజీగా బెస్ట్ భీమవరం ఫేస్‌బుక్ పేజీ పేరు గాంచింది. ఇప్పటికే సుమారు ఏడువేల మంది సభ్యులు దీన్ని ఫాలో అవుతున్నారు. ఎప్పటికప్పుడు సమాచారం, చరిత్రకు సంబంధించిన విశేషాలు ఈ పేజీలో పొందుపరుస్తున్నారు. ఫుడ్, టూరిజం, ఆధ్యాత్మికం, ప్రాచీన సంప్రదాయాలను తెలియజేస్తూ సమాచారం అందిస్తోంది ఈ పేజీ. భీమవరం పట్టణంలో జరిగే వివిధ అంశాలకు సంబంధించి విశేషాలను ఈ పేజీలో పొందుపరుస్తున్నారు. భీమవరం, పరిసర ప్రాంతాల్లో జరిగే వివిధ అంశాలను ప్రజలకు చేరువ చేయడమే ఈ పేజీ ముఖ్య ఉద్దేశ్యం. రాజకీయాలకు అతీతంగా ఈ పేజీని నిర్వహిస్తున్నారు నిర్వాహకులు. రాబోయే కాలంలో ఈ పేజీ చరిత్ర, సంస్కృతితో పాటు ఆధునిక జీవనశైలి, ప్రకృతి, పర్యావరణం, టెక్నాలజీ వంటి అంశాలకు అద్దం పట్టే విశేషాలను పెంచే ప్రయత్నంలో ఉన్నారు. -భీమవరం

చిన్న ప్రయత్నం.. ఫాలోవర్స్‌ను పెంచుతోంది : కె.జయానంద్

భీమవరానికి సంబంధించిన విశేషాలు డిజిటల్‌లో పొందుపర్చాలని చేసిన చిన్న ప్రయత్నమే బెస్ట్ భీమవరం. అందుబాటులో ఉన్న సమాచారం, పట్టణానికి చెందిన విషయాలను భీమవరం వాసులకు తెలియజేయాలని ఈ పేజీ నిర్వహిస్తున్నా. సరదాగా ప్రారంభించిన ఈ పేజీకి విశేష ఆదరణ రావడంతో మరింత స్ఫూర్తినిచ్చింది. ఈ ప్రోత్సాహంతో ఈ పేజీని మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తాను. భవిష్యత్‌లో మరింత సమాచారాన్ని, పట్టణానికి చెందిన విశేషాలు, చరిత్రకు సంబంధించిన విశేషాలను బెస్ట్ భీమవరం పేజీలో పొందుపరిచి భావితరాలకు అందించాలనేదే నా భావన. ఇదే ఆదరణ భీమవరం వాసుల నుంచి వస్తుందని భావిస్తున్నాను.





ఆభరణాల ప్రదర్శన ప్రారంభించి మాట్లాడుతున్న ఇన్నర్‌వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ శ్రీదేవి



నృత్యప్రదర్శన చేస్తున్న కళాకారిణులు

మలబార్ గోల్డ్‌లో ఆభరణాల ప్రదర్శన

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 4 : మహిళలను ఆకట్టుకునే విధంగా అన్నిరకాల ఆభరణాలను మలబార్ గోల్డ్ అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని ఇన్నర్‌వీల్ క్లబ్ డిస్ట్రిక్ట్ ఛైర్మన్ శ్రీదేవి అన్నారు. గురువారం మలబార్ గోల్డ్‌లో బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. పట్టణంలోని ఇలాంటి మోడల్స్ కలిగిన ఆభరణాలు ప్రదర్శనగా పెట్టడం మహిళలకు ఉపయోగకరమన్నారు. గతంలో దూరప్రాంతాలకు వెళ్ళి ఇలాంటి ఆభరణాలు కొనుగోలు చేయవలసి వచ్చేదని, ఇప్పుడు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్‌క్లబ్ సభ్యులు ఆరేటి రాణి, గంధం శ్రీదేవి, కంబాల విజయలక్ష్మి, రత్నమాల, చీడే అమ్మాజీ, షోరూమ్ సిబ్బంది అజిత్, ఫియాజ్, చంద్రాజీ పాల్గొన్నారు.

మరుగున పడుతున్న కళలకు జీవం

» మాజీ ఎంపీ యర్రా నారాయణస్వామి
» త్యాగరాజ ఆరాధనోత్సవాలు ప్రారంభం
» అలరించిన నృత్యాలు

భీమవరం కల్చరల్, జనవరి 4 : సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ వారు నిర్వహిస్తున్న త్యాగరాజ ఆరాధనోత్సవాలు మరుగున పడిపోతున్న కళలను జీవం పోస్తున్నట్లు అవుతుందని మాజీ రాజ్యసభ సభ్యుడు యర్రా నారాయణస్వామి అన్నారు. 99వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు త్యాగరాజ భవనంలో పద్మశ్రీ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ వేదికపై గురువారం శాస్త్రీయ కూచిపూడి నృత్య ప్రదర్శనతో ప్రారంభమయ్యాయి. యర్రా నారాయణస్వామి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. యువత ప్రాచీన జానపద కళలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని, వాటితోనే సంప్రదాయాలు ఉట్టిపడతాయన్నారు. త్యాగరాజస్వామి వర్ధంతి పురస్కరించుకుని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని త్యాగరాజ మ్యూజిక్ అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు ఉద్దరాజు కాశీ విశ్వనాథరాజు, గమిని రాజులు తెలిపారు. నిర్వాహకులు చెరుకువాడ సోదరులు వెంకట్రామయ్య, రంగసాయిలు మాట్లాడుతూ పెరుమాళ్ళ గుప్త, సత్యనారాయణమూర్తి, బద్రినాథ్ సౌజన్యంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ముందుగా త్యాగరాజ భవనంలో ఉన్న త్యాగరాజ స్వామి ఆలయంలో అకాడమీ సభ్యులు ఘనంగా పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బొండా సుబ్బారావు, ఆకుల శేషారావు, తటవర్తి శ్రీరామారావు, వెంకటేశ్వరవర్మ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్యప్రదర్శన

హైదరాబాద్‌కు చెందిన పసుమర్తి రామలింగశాస్త్రి బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆహుతులను అలరించింది. గణపతి సేవింపరే సౌరాష్ట్ర రాగం, ఎందరో మహానుభావులు పంచరత్నకీర్తన, శ్రీకృష్ణతాండవం, సీతాకళ్యాణం, క్షీరసాగరమధనం, జటాయు మోక్షం వంటి రాగాలతో నాట్యకారిణులు మూడు గంటల పాటు అలరించారు. ఆకెళ్ళ సౌజన్య అందరినీ మైమరపించారు. సాహిత్య, శ్వేత, ఆర్యలు అద్భుతంగా నర్తించారు. నట్టువాంగం పసుమర్తి రామలింగశాస్త్రి, పద్మశాస్త్రి, మృదంగం చంద్రకాంత్, వయొలిన్ సుబ్రహ్మణ్యంరాజు, వేణువు మురళీలు సహకారం అందించారు.





ప్రాజెక్టుల గురించి తెలుపుతున్న విద్యార్థినులు

శ్రీవిష్ణు కళాశాలలో సోధ్-2018

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 4 : విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాన్ని సమాజానికి మేలు చేసేలా శ్రీవిష్ణు మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో విష్ణు సోధ్- 2018 వర్క్‌షాపు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజానికి మేలు చేసే కార్యక్రమాల్లో విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. మెరుగైన ప్రదర్శన చేసిన జట్లను అంతిమపోరుకు అర్హత సాధిస్తారని, విజేతలకు నగదు బహుమతి అందిస్తామన్నారు.తాము తయారు చేయబోయే వివిధ రకాల వస్తువుల గురించి విద్యార్థినులువివరించారు. వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరాజు, నిర్వాహకులు డాక్టర్ నాగరాజు, పద్మవాసవి, శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

డీఎన్ఆర్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలు

భీమవరంటౌన్, జనవరి4 : మునిసిపాల్టీ, ఈ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో డీఎన్ఆర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలను రంగసాయి ప్రారంభించారు. విద్యార్థులు బుడబుక్కలు, హరిదాసు, డూడూ బసవన్న వేషాలు వేశారు. గొబ్బిళ్ళతో నిర్వహించారు.



మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించాలి

భీమవరం అర్బన్, జనవరి 4 : క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కారుమంచి క్రాంతిబాబు డిమాండ్ చేశారు. పట్టణంలో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలు నిర్వహించారు. క్రాంతి బాబు మాట్లాడుతూ బాల్యవివాహాలకు వ్యతిరేకంగా, వితంతువులకు పునర్వివాహల్లో కీలక పాత్ర పోషించి మహిళా హక్కులపై 150 సంవత్సరాల క్రితమే పోరాడిన ధైర్యశాలి సావిత్రి బాయిు పూలే అని కొనియాడారు. స్త్రీ విద్య కోసం ప్రత్యేక పాఠశాలను ప్రారభించారన్నారు. వైసీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం మాణిక్యాలరావు, అంబేద్కర్ యూత్ ఫోర్స్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

పేదలు పండగ చేసుకోవాలన్నదే లక్ష్యం

ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం టౌన్, జనవరి 4 : పేదలు కూడా పండగలను ఆనందంగా జరుపుకోవాలనే లక్ష్యంతో చంద్రన్న కానుకలను ప్రభుత్వం అందిస్తోందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక 9,10,11,12 వార్డుల్లో జరిగిన సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 11వ వార్డులో జరిగిన సభలో క్రిస్మస్ కానుకలు నాసిరకంగా ఉన్నాయని విమర్శలు రావటంతో ఆయన పైవిధంగా స్పందించారు. సంక్రాంతి కానుకల కింద ఇచ్చే వస్తువులను ఆయన నేరుగా ప్రజలకు చూపిస్తూ నాసిరకంగా ఉన్నాయా అని ప్రశ్నించారు. మంచి కార్యక్రమాన్ని ప్రోత్సహించాలే తప్పా, విమర్శలు చేయడం తగదన్నారు. పట్టణ అభివృద్ధిలో తమకు పార్టీలు కంటే అభివృద్ధే ముఖ్యమని స్పష్టం చేశారు. మునిసిపల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు మాట్లాడుతూ వేలిముద్రలు పడని


జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజిబాబు

వారికి రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఏదైనా సమస్యపై నోటితో చెప్పటం కాదని, లిఖిత పూర్వకంగా ఇస్తే చర్యలు ఉంటాయని అన్నారు. దరఖాస్తులు సక్రమంగా పూర్తిచేయని కారణంగానే చాలా మంది పథకాలను పొందలేకపోతున్నారని అన్నారు. మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగ నరసింహారావు, తోట భోగయ్య, ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, మునిసిపల్ వైస్ చైర్మన్ ముదునూరి సూర్యనారాయణరాజు మాట్లాడారు. వార్డు కౌన్సిలర్లు వేంద్ర విజయదుర్గ, కానుబోయిన వెంకట రమణ, యర్రంశెట్టి చందు(కొండ) తదితరులు తమ వార్డుల్లోని సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. 12వ వార్డులో జరిగిన గ్రామసభలో మెప్మా బజార్ పేరిట ఏర్పాటు చేసిన బ్యానర్‌లో వేరే వార్డు కౌన్సిలర్ ఫొటో ఉండటంపై వార్డు కౌన్సిలర్ చందు అసంతృప్తిని వ్యక్తం చేశారు. దీనిపై కమిషనర్ నాగనరసింహారావుకు ఫిర్యాదు చేశారు. మునిసిపల్ చైర్మన్ చినబాబుకు, వైస్ చైర్మన్ ముదునూర్యనారాయణరాజు దృష్టికి తీసుకెళ్లారు. ఇదే వార్డులో సామూహిక సీమంతాలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషలాఫీసర్ శ్రీధర్ బాబు, పట్టణ స్పెషలాఫీసర్ సుధారాణితో పాటు మెంటే పార్థసారధి, మంతెన రామలింగరాజు, తోట భోగయ్య, నందమూరి ఆంజనేయులు, పంతం వెంకట సతీష్, చెల్లబోయిన వెంకట సుబ్బారావు, మద్దుల రాము, సీసాల రాజేశ్వరి, వేలూరి సుబ్రహ్మణ్యశర్మ, వానపల్లి సూరిబాబు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా



పేద బ్రాహ్మణులకు చేయూత

భీమవరం టౌన్, జనవరి 4 : జిల్లా గాయత్రీ బ్రాహ్మణ సంఘ యువజన విభాగం కార్యదర్శి చెరుకుపల్లి సంతోష్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం సాయంత్రం పెన్నడ గ్రామంలోని మూడు బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యవసర వస్తువులు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ యామిజాల నర్సింహమూర్తి వాటిని పంపిణీ చేశారు. పరిమి శివ, కొమ్ము శ్రీనివాస్, మదిర అయ్యప్ప, వేలూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసు నమోదుకు డిమాండ్

భీమవరం రూరల్, జనవరి 4 : మంత్రి జవహర్‌పై దుష్ప్రచారం చేస్తున్న వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని మాదిగ రిజర్వేషన్ పోరాట సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తెన్నేటి కిషోర్‌మాదిగ అన్నారు. వెంప గ్రామంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో వచ్చే నెల 28న చలో విజయవాడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.చంద్రరావు, ఉపాధ్యక్షుడు జీవరత్నం, సుగుణరావు, నెహేమియా తదితరులు పాల్గొన్నారు.



చెంబులకు శవయాత్ర

భీమవరం టౌన్, జనవరి 4 : బహిరంగ మల విసర్జన వద్దు అంటూ మునిసిపల్ పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో ఎఆర్‌కెఆర్ మునిసిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. చెంబులకు శవయాత్రగా పాడెపై ఉంచి ర్యాలీ ముందు భాగంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన వల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆర్.కాళీబాబు, ఇన్‌చార్జి హెల్త్ ఆఫీసర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు అందజేస్తున్న చిన్నారి నాచు సంతోషి

పుట్టినరోజు వేడుకల్లో మొక్కల పంపిణీ

భీమవరం అర్బన్, జనవరి 4 : అలయన్స్ ఇంటర్నేషనల్ ఉమెన్ డిస్ట్రిక్ట్ 161 ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ సెక్రటరీ నాచు శ్రీవల్లి కుమార్తె సంతోషి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని గురువారం పట్టణంలోని పలు పాఠశాలల్లో మొక్కలు పంపిణీ చేశారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ సి.సుభద్రాదేవి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అలివేలు మంగతాయరు మాట్లడుతూ పిల్లలకు మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. పీఆర్‌వో నరహరశెట్టి రూపావాణి,సభ్యులు పి.అన్నపూర్ణ, నాచు సంతోష్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు

బహిర్భూమిని నిర్మూలిద్దాం.. మరుగుదొడ్లు వాడదాం

భీమవరం ఎడ్యుకేషన్, జనవరి 4 : మరుగుదొడ్డిని వినియోగించినప్పుడే పారిశుధ్యాన్ని మెరుగుపరిచిన వారమవుతామని ఆదిత్య డిగ్రీ కళాశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు అన్నారు. కళాశాల ఎన్‌ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బహిర్భూమి నిర్మూలిద్దామంటూ కళాశాల విద్యార్థులు అవగాహన ర్యాలీని నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ బహిర్భూమి వలన వచ్చే అనర్థాలను అందరూ గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, వైస్ ప్రిన్సిపాల్ సురేష్, ఎన్‌ఎస్ఎస్ ఆఫీసర్ సత్యనారాయణ పాల్గొన్నారు.


కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

జీవో ప్రకారం జీతాలు చెల్లించాలి

భీమవరం టౌన్, జనవరి 4 : మునిసిపల్ కార్మికులకు జీవో 131 ప్రకారం పెంచిన జీతాలను అమలు చేయాలని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి బి.వాసుదేవరావు డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె ఒప్పందాలను అమలు చేయాలని కోరుతూ మునిసిపల్ కమిషనర్ సీహెచ్ నాగ నరసింహారావుకు వినతి పత్రం ఇచ్చారు. సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు గతంలో పెంచిన జీతాలు, ఏరియర్స్‌తో సహా అమలు చేయాలన్నారు. మెకానికల్ స్టాఫ్, వాటర్ వర్క్స్, డ్రైవర్స్, స్కిల్డ్ కార్మికులకు నెలకు రూ.15వేలు జీతం అమలు చేయాలన్నారు. మునిసిపల్ కార్మికులకు పెండింగ్ సమస్యలు, సబ్బులు, కొబ్బరి నూనె, చెప్పులు, ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బంగారు పెద్దిరాజు, దుర్గా ప్రసాద్, ధనలక్ష్మి, వరలక్ష్మి, సాయమ్మ, ఎం.వైకుంఠరావు, సీహెచ్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


అగ్ని ప్రమాద బాధితులకు సామాగ్రి అందజేస్తున్న దృశ్యం

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

భీమవరం టౌన్, జనవరి 4 : స్థానిక 18వ వార్డులో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వకోల్పోయిన రెండు కుంటుంబాలకు గురువారం గ్రంధి శ్రీనివాస్ మిత్ర మండలి ఆధ్వర్యంలో వంట సామగ్రి, నిత్యవసర వస్తువులు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐటీయూ డివిజన్ కార్యదర్శి బి.వాసుదేవరావు మాట్లాడుతూ బాధితులను ఆదుకోవటం అభినందనీయమన్నారు. మాజీ కౌన్సిలర్ షేక్ రబ్బాని, కోడే యుగంధర్, మాదాసు రంగబాబు, సుంకర చిన్నా, దాసరి అప్పారావు, తాతాజీ, మావుళ్ళు, హరి, అన్సారీ, గణేష్, మిత్ర మండలి సభ్యుడు నల్లం రాంబాబు పాల్గొన్నారు.